శ్రీమతే రామానుజాయ నమః

శ్రీమద్వాధూలకులతిలక శ్రీమన్మహాచార్యశిష్యులును

శ్రీగోవిందాచార్యస్వామి పుత్రులునగు

శ్రీ శ్రీనివాసాచార్యస్వామివారిచే రచింపబడిన

యతీన్ద్రమతదీపికా

*

అనువాదకులు

శ్రీ.ఉ.వే. శ్రీమాన్ శ్రీభాష్యం

వేంకటనరసింహభాష్యకారాచార్యస్వామివారు.

*

ప్రకాశకులు

శ్రీమదుభయవేదాంతాచార్యపీఠసంస్థాపకులైన

శ్రీశ్రీశ్రీ త్రిదణ్డి శ్రీమన్నారాయణరామానుజజీయర్‌స్వామివారు

1975

మూల్యం రూ. 8-00

విజ్ఞప్తి

ఈగ్రన్థము నిజముగ యతీంద్రులగు భగవద్రామానుజుల మతమును దీపికవలె ప్రకాశింపజేయునది యనుటలో సందేహము లేదు. ఇందు న్యాయప్రకరణగ్రన్థములలోవలెనే మతము ప్రత్యక్ష-అనుమాన-శబ్దప్రమాణములను వేరువేరు అవతారములనుపేరుతో వివరించి ఆపైన అచిత్తు, కాలము నిత్యవిభూతి, ధర్మభూతజ్ఞానము లను జీవ-ఈశ్వరతత్త్వములను వివరించి చివరకు గుణనిరూపణ ముతో పది యవతారములుగ విభజించి వివరింపబడినవి. ఇది రామానుజదర్శనమునను సరించి పదార్థజ్ఞానమున కెంతయో యుప కరించును.

ఇంత సరళముగను, సుబోధకముగను సమగ్రముగను శ్రీరామానుజదర్శనజ్ఞానమును అందజేయు గ్రంథము వేరొండు లేదు. అందులకే సంస్కృతవేదాంతములలో పరీక్షలనీయగోరు వారికిది ప్రప్రథమ పాఠ్యగ్రంథముగా శ్రీమదుభయవేదాంత ఆచార్య పీఠముద్వారా నిర్దేశింపబడినది. పరీక్షల నొసంగకున్నను, ఈ దర్శనమున ప్రవేశము కలుగవలెననిన నింతకు మించిన గ్రంథము వేరొండులేదు. అందుచే సంస్కృతభాషాభిజ్ఞానము లేనివారికిని యీదర్శనస్వరూపము లెస్సగతెలియవలెనని దీనిని ఆంధ్రీకరింప గోరితిమి. కీ.శే. శ్రీ.ఉ.వే. శ్రీమాన్ శ్రీభాష్యం భాష్యకారాచార్య స్వామివారు మా ప్రార్థననంగీకరించి అచిరకాలముననే దీనిని ఆవశ్యకవిషయము విమర్శనతో నందరకును బోధకమగునటుల

అనువదించి ప్రసాదించిరి. వారికి మన వైష్ణవలోకమెంతయో ఋణపడియున్నది. కాని వారు జీవించియుండగ దీనిని ముద్రించి వారికానందమునొనగూర్చ యత్నించితిమిగాని ముద్రణాలయ సౌకర్యములు సన్నగించుటచే నింత ఆలస్యమైనది.

తత్త్వజిజ్ఞాసువులందరును దీనిని చదివి పదార్థతత్త్వమును చక్కగ నెఱుంగుదురుగాక!

ప్రకాశకులు

1975.

ప్రథమావతారము

మంగళాచరణము
పదార్థవిభాగము
ప్రమాణలక్షణము
అవ్యాప్త్యాది దోషలక్షణము
కరణలక్షణము
ప్రత్యక్షలక్షణము
నిర్వికల్పక సవికల్పక ప్రత్యక్ష స్వరూపనిరూపణము
ఇంద్రియములు స్వసంబద్ధ వస్తుప్రకాశకములు
విషయేంద్రియసన్నికర్షలు
స్మృతిప్రత్యక్షములో నంతర్భవించును
సంస్కారోద్బోధకములు
ప్రత్యభిజ్ఞ ప్రత్యక్షములో నంతర్భవించును
అనుపలబ్ధియు ప్రత్యక్షములో నంతర్భవించును.
ఊహాదులును ప్రత్యక్షములో నంతర్భవించును.
సకలవిజ్ఞానములున్ను యథార్థములే
సత్ఖ్యాతినిరూపణము
స్వప్నజ్ఞాన సత్యత్వము
పిత్తమువలనపుట్టిన జ్ఞానము సత్యమే
మరీచికాజ్ఞానము సత్యము
దిగ్భ్రమయు సత్యమే
అలాతచక్రజ్ఞానము సత్యము
ద్విచంద్రజ్ఞానము సత్యము
జాతియే భేదము
వేదము అపౌరుషేయము
ఈశ్వరుడు అనుమానముచే సిద్ధింపడు

ద్వితీయావతారము

అనుమాననిరూపణము
ఉపాధినిరూపణము
ఉపాధి రెండువిధములు
పక్షాదిలక్షణములు
కేవలవ్యతిరేకి లేదు
పంచావయవములు
హేత్వాభాసలు
ఉపమానము అనుమానములో చేరును
అర్థాపత్తియు అనుమానములో చేరును
తర్కనిశ్చయవాదజల్పాదుల లక్షణములు

తృతీయావతారము

శబ్దప్రమాణ లక్షణము
వేదము ప్రమాణము
ఋగాది భేదము
మంత్ర-అర్థవాదల లక్షణములు
విధి మూడు విధములు
స్మృతికి ప్రామాణ్యము
ఇతిహాసపురాణములు
ప్రమాణములు
పురాణములలో సాత్త్వికరాజస
తామసభేదములు
పాంచరాత్రము నిఖిలమున్ను
ప్రమాణమే
ధర్మశాస్త్రాదుల ప్రమాణము
అరువదినాలుగుకళలస్వరూపము
ఆకాంక్షాది స్వరూపము
నెఱింగించుట
యోగరూఢ్యాది పదనిరూపణము
వాక్యములన్నియును సవిశేష
బోధకములే
శబ్దములన్నియు నారాయణుని
యందే పర్యవసించును

చతుర్థావతారము

ప్రమేయనిరూపణము
నైయాయికులు చెప్పెడు
కర్మను ఖండించుట
సామాన్యమను పదార్థమును
నిరసించుట
సమవాయమును నిరసించుట
విశేషమును నిరసించుట
అభావమే లేదనుట
ద్రవ్యములారే - ప్రకృతి
నిరూపణము
మహత్తత్త్వమును నిరూపించుట
అహంకారమును నిరూపించుట
ఇంద్రియలక్షణము
మనోనిరూపణము
ఇంద్రియములు అహంకారి
కములేకాని భౌతికములు కావు
విషయములతో నింద్రియము
లకు గల సంబంధము
కర్మేంద్రియ లక్షణము
ఇంద్రియములు జీవునితోనేగును
పంచతన్మాత్రలు
పంచభూతములు
వాని లక్షణములు
తమస్సు పృథివియేగాని వేరు కాదు
పంచీకరణము
సప్తీకరణము

శరీరలక్షణములు
పరమాణుకారమత్వనిరాసము
పరులుచెప్పెడు తత్త్వములను
ఖండించుట
బ్రహ్మాణ్డసన్నివేశము

పంచమావతారము

కాలలక్షణము
కాలము నిత్యము, విభువు
యుగాది నిరూపణము

షష్ఠావతారము

నిత్యవిభూతి నిరూపణము
శుద్ధసత్వమునకు అజడత్వము
నిత్యత్వమున్ను
ఈశ్వరాదుల శరీరవిచారణ

సప్తమావతారము

ధర్మభూతజ్ఞాన నిరూపణము
ధర్మభూతజ్ఞానము నిత్యమును,
స్వతఃప్రామాణ్యమును.
జ్ఞానమునకు క్షణికత్వఖండన
ఇది గుణము, ద్రవ్యమును.జీవుని
జీవుని పరిమాణమణుత్వము
జీవుడు నిత్యుడు
జీవుడు జ్ఞాత, కర్త, భోక్త
ఇది సుఖరూపమైనది
జీవుని పెక్కుగుణములు
జ్ఞానస్వరూపములే
జ్ఞానశక్త్యాదుల లక్షణము
భక్తిప్రపత్తుల స్వరూప
నిరూపణము
కర్మయోగము సంగముగాగల
జ్ఞానమే మోక్షోపాయము
కర్మయోగ నిరూపణము
జ్ఞానయోగనిరూపణమ్
భక్తియోగనిరూపణమ్
యమనియమాది నిరూపణము
వివేకాది సాధనసప్తకము
సాధనభక్తివలనబుట్టిన భక్తి
నిరూపణము
వేదాంతములలో మోక్షోపాయము
ధ్యానమేనని తెలుపుట
ఇతరులు చెప్పెడి మోక్షోపాయ
ములను ఖండించుట
సప్తభంగులు

అష్టమావతారము

జీవేశ్వరులసామాన్యలక్షణము

ప్రత్యేక జీవలక్షణము
జీవుడు దేహేంద్రియాదులకన్న
వేరైనవాడు
జీవునిగురించి బౌద్ధాదులు చెప్పు
రీతిని ఖండించుట
జీవులలో భేదములు
భక్తులు రెండువిధములు
ప్రపన్నులలో భేదములు
ముక్తునకు పరమాత్మసామ్యము
నిత్యజీవులలక్షణము

నవమావతారము

ఈశ్వరలక్షణము
ఈశ్వరుడు జగత్తుకుత్రివిధ
కారణమైనవాడు
ఉపాదానాదుల లక్షణము
చివరకు కారణమైనవాడు
నారాయణుడే
అద్వైతమతనిరసనము
భగవంతుడు విభువు
పరత్వాది పంచకము
పరత్వాదుల లక్షణములు

దశమావతారము

అద్రవ్యనిరూపణము
సత్త్వాదిగుణత్రయ
లక్షణములు
శబ్దాదివిషయముల
లక్షణములు.
సంయోగలక్షణము
విభాగలక్షణము
శక్తిలక్షణము
ఇతరగుణములీ చెప్పిన
గుణములలోనివే
ఆయాగుణములకాశ్రితములను
తెలుపుట
తత్త్వైక్యాది నిరూపణము.

శ్రీమతే రామానుజాయనమః



యతీన్ద్రమతదీపికా

ప్రథమావతారః

***

శ్లో॥ శ్రీవేఙ్కటేశం కరిశైలనాథం
శ్రీదేవరాజం ఘటికాద్రిసింహమ్।
కృష్ణేనసాకం యతిరాజమీడే
స్వప్నేచ దృష్టాన్మమదేశికేన్ద్రాన్॥

యతీశ్వరం ప్రణమ్యాహం వేదాన్తార్యం మహాగురుం।
కరోమి బాలబోధార్థం యతీన్ద్రమతదీపికామ్॥

శ్లో॥ శ్రీ శ్రీనివాసం శ్రితపారిజాతం
శ్రీభూసమేతం కరుణప్రపూర్ణమ్।
సర్వాత్మభూతం సకలార్తినాశం
కల్యాణమూర్తిం సతతం భజేహమ్॥

తిరువేంగడాంబా శ్రీ శ్రీనివాసౌ మే పితరౌ సదా।
చింతయన్ అనుకుర్వేద్య యతీంద్రమతదీపికామ్॥

శ్రీమన్నారాయణఏవ చిదచిద్విశిష్టోఽద్వైతంతత్త్వం, భక్తిప్రపత్తిభ్యాం ప్రసన్నస్సఏవోపాయః, అప్రాకృతదేశవిశిష్టస్సఏవ ప్రాప్య ఇతి వేదాన్తవాక్యైః ప్రతిపాదయతాం వ్యాసబోధాయనగుహదేవ- భారుచిబ్రహ్మనన్ది ద్రమిడాచార్య శ్రీపరాఙ్కుశనాథయామునమునియతీశ్వరప్రభృతీనాం మతానుసారేణ బాల

బోధనార్థం వేదాన్తానుసారిణీ యతీన్ద్రమతదీపికాఖ్యా శారీరకపరిభాషా మహాచార్యకృపావలమ్బినా మయా యథామతి సఙ్గ్రహేణ ప్రకాశ్యతే।

శ్రీవేంకటేశుని, హస్తిగిరినాథుడగు వరదరాజస్వామిని, ఘటికాద్రి నారసింహుని, శ్రీకృష్ణుని, యతిరాజేంద్రుడగు రామానుజాచార్యులను స్వప్నమున సాక్షాత్కరించిన యస్మదాచార్యులను వేదాన్తదేశిక మహా గురువులను సాష్టాంగముగా నమస్కరించి బాలబోధార్థము యతీంద్రమతదీపిక యను గ్రంథమును రచించుచున్నాను.

జీవుడు ప్రకృతియను చిదచిత్పదార్థముల రెండింటితో అపృథక్సిద్ధముగా నిత్యయుక్తుడయియున్న శ్రీమన్నారాయణుడే (అద్వైత) తత్త్వము. భక్తిప్రపత్తులచేఁ బ్రసన్నుడైన యాతడే మోక్షోపాయము. ప్రకృత్యతీతమగు శ్రీవైకుంఠమనఁబడు పరమపదముననుండు నాతఁడే ప్రాప్యము. అని సకలవేదాంతములును బ్రతిపాదించుచున్నవి. ఇట్లని వ్యాస, బోధాయన, గుహదేవ, భారుచి, బ్రహ్మనంది, ద్రవిడార్య, పరాంకుశ, నాథ, యామునముని యతీంద్రాదుల మతము. వారి మతముననుసరించి యుపనిషదనుసారియగు నీ యతీంద్రమతదీపిక యను శారీరకపరిభాషా గ్రంథమును ఆచార్యానుగ్రహము నాధారముగా జేసికొని సంగ్రహముగా యథాశక్తిగా రచింతును.

సర్వం పదార్థజాతం ప్రమాణప్రమేయభేదేనద్విధాభిన్నం, ప్రమాణాని త్రీణ్యేవ। ప్రమేయం ద్వివిధం - దర్వ్యాద్రవ్యభేదాత్। ద్రవ్యం ద్వివిధం - జడమజడం చేతి। జడంచ ద్వివిధం - ప్రకృతిఃకాలశ్చేతి। ప్రకృతిశ్చతుర్వింశతి తత్వాత్మికా। కాలస్తూపాధిభేదేన త్రివిధః। అజడంతు ద్వివిధం - పరాక్ప్రత్యక్చేతి। పరాగపిద్విధా - నిత్యవిభూతిర్ధర్మభూతజ్ఞానంచేతి। ప్రత్యగపి ద్వివిధః - .... బద్ధముక్తనిత్యభేదాత్। బద్ధోపి ద్వివిధః - బుభుక్షు ముముక్షు భేదాత్। బుభుక్షుర్ద్వివిధః - అర్థకామపరోధర్మపరశ్చేతి। ధర్మపరో ద్వివిధః - దేవతాన్తరపరో భగవత్పరశ్చేతి। ముముక్షుర్ద్వివిధః - కైవల్యపరోమోక్షపరశ్చేతి।

మోక్షపరోద్వివిధః - భక్తః ప్రపన్నశ్చేతి। ప్రపన్నశ్చ ద్వివిధః - ఏకాన్తీపరమైకాన్తీచేతి। పరమైకాన్తీ ద్వివిధః - దృప్తార్తభేదాత్।

సకలపదార్థములును ప్రమాణములు ప్రమేయములు నని రెండు విధములు. అందుఁ బ్రమాణములు మూడు మాత్రమే. ద్రవ్యము, అద్రవ్యము అని ప్రమేయములు రెండువిధములు. ద్రవ్యము 1. జడము, 2. అజడము అని ద్వివిధము. జడద్రవ్యము 1. ప్రకృతి, 2. కాలము, అని ద్వివిధము. ప్రకృతి ఇరువదినాల్గు తత్త్వముల రూపముననుండును. అవి "ప్రకృతి, మహత్తు, అహంకారము, మనస్సు, శ్రోత్రము, త్వక్కు, చక్షుస్సు జిహ్వ, ఘ్రాణము, వాక్పాదపాణి, పాయూపస్థములు, పంచతన్మాత్రలు, పంచభూతములు" అనునవి.

కాలమనబడు రెండవ జడద్రవ్యము భూతభవిష్యద్వర్తమానరూపమగు నుపాధిభేదముచేఁ ద్రివిధము. అజడద్రవ్యము కూడ పరాక్కు, ప్రత్యక్కు అని ద్వివిధము. అజడమగు పరాగ్ద్రవ్యముకూడ నిత్యవిభూతి, ధర్మభూతజ్ఞానము అని ద్వివిధము. అజడమగు ప్రత్యగ్ద్రవ్యము కూడ జీవుఁడు ఈశ్వరుఁడు అని ద్వివిధము. అందు జీవుఁడు బద్ధుఁడు, ముక్తుఁడు, నిత్యుఁడు నని మూఁడు విధములు. అందు బద్ధుఁడు బుభుక్షువు, ముముక్షువు నని రెండువిధములు. బుభుక్షువు అర్థకామపరుఁడు, ధర్మపరుఁడు నని రెండు విధములు. ధర్మపరుఁడును దేవతాంతరపరుఁడు, భగవత్పరుఁడు నని రెండు విధములు. ముముక్షువుకూడ కైవల్యపరుఁడు మోక్షపరుఁడునని రెండువిధములు. అందు మోక్షపరుఁడగు ముముక్షువు భక్తుఁడు, ప్రపన్నుఁడు అని రెండు విధములు. ప్రపన్నుఁడును ఐకాంతి, పరమైకాంతి అని ద్వివిధము. పరమైకాంతియు దృప్తప్రపన్నుఁడు, ఆర్తప్రపన్నుఁడు అని ద్వివిధము.

పఞ్చధావస్థిత ఈశ్వరః - పరవ్యూహవిభవాన్తర్యామ్యర్చావతార భేదాత్। పర ఏకధా, వ్యూహశ్చతుర్ధా - వాసుదేవసఙ్కర్షణ ప్రద్యుమ్నానిరుద్ధ భేదాత్। కేశవాది వ్యూహాన్తరమ్। మత్స్యాదయో విభవాః పునరనన్తాః

అన్తర్యామీ ప్రతిశరీరమవస్థితః। అర్చావతారస్తు శ్రీరఙ్గాదిషు సకలమనుజనయన విషయతాంగతో మూర్తివిశేషః।

ఈశ్వరుఁడును పరవ్యూహవిభవాన్తర్యామ్యర్చావతార రూపమున నయిదు విధములుగా నుండును. పరుఁడొక్కవిధము, వ్యూహము వాసుదేవ సంకర్షణ ప్రద్యుమ్న అనిరుద్ధభేదములచే నాల్గువిధములు. కేశవాదులును వ్యూహభేదములే. మత్స్యకూర్మాదులు విభవములు. ఇవి యనంతములు. ప్రతి శరీరమున నుండు ఈశ్వరుఁడు అంతర్యామి యనఁబడును. శ్రీరంగ, వేంకటాచల, హస్తిగిరి, యాదవాద్రి ఘటికాచలాదులందుండి సకలమానవులకును గోచరించు మూర్తివిశేషము అర్చ యనఁబడును.

అద్రవ్యంతు సత్త్వరజస్తమశ్శబ్దస్పర్శరూపరసగన్ధ సంయోగశక్తిభేదా ద్దశైవ।

ఇంక నద్రవ్యము పదివిధములు. అవి సత్త్వరజస్తమస్సులు, శబ్దస్పర్శరూపరసగంధములు, సంయోగము, శక్తి అనఁబడునవి.

ఏవముద్దేశక్రమేణ పరీక్షా క్రియతే। తత్ర ప్రమాకరణం ప్రమాణమ్। ప్రమాణం లక్ష్యమ్। ప్రమాకరణత్వం లక్షణమ్। యథావస్థితవ్యవహారాను గుణం జ్ఞానం ప్రమా। ప్రమా లక్ష్యమ్।

ఇట్లు పదార్థములను వరుసగా నామములతో నిర్దేశించి ఆవరుసనే వానికి అవ్యాప్త్యతివ్యాప్త్య- సంభవములనఁబడు దోషములులేని అసాధారణ ధర్మములనబడు లక్షణములను జెప్పి ఆ లక్షణవిచార మనఁబడు పరీక్షయును జేయుదుము. మొదట నిర్దేశించిన క్రమమునఁ బ్రమాణమనగా నెట్టిదియో వివరింపఁబడును.

యథావస్థితవ్యవహారానుగుణజ్ఞానత్వం లక్షణం, జ్ఞానం ప్రమేత్యుక్తే శక్తికాయామిదం రజతమితి జ్ఞానేऽతివ్యాప్తిః - అత ఉక్తం వ్యవహారానుగుణం జ్ఞానమితి। ఏవమపి తత్రైవాతివ్యాప్తిః - భ్రాన్తిదశాయాం ఇదం రజతమితి వ్యవహ్రియమాణత్వాత్। అతఉక్తంయథాऽవస్థితేతి। యథావస్థితపదే న సంశయాన్యథా- జ్ఞానవిపరీతజ్ఞానవ్యావృత్తిః।

ప్రమాత్మకజ్ఞానమునకు కరణమగునది ప్రమాణమనఁబడును. ప్రమ భ్రమము అని జ్ఞానము రెండు విధములుగా నుండును. అందు ప్రమయనంబడు జ్ఞానమును గలిగించునది ప్రమాణమని భావము. ప్రమాణమనగా నెట్టిదియో లక్షణముచేఁ దెలిసికొందుము. కావున ప్రమాణము లక్ష్యమగును. దానిం దెలియఁజేయునది లక్షణమగును. ప్రమాణము లక్ష్యమనఁగా లక్షణముచేఁ దెలియఁజేయఁబడునది. ప్రమాత్మకజ్ఞానకరణత్వము ప్రమాణలక్షము. ఈ లక్షణవాక్యములోని ప్రమ యనఁగా యథావస్థిత వ్యవహారానుగుణజ్ఞానము. యథావస్థిత వ్యవహారానుగుణజ్ఞానత్వము ప్రమాలక్షణమగును. యథావస్థిత వ్యవహారానుగుణజ్ఞానము ప్రమయని తాత్పర్యము. అనగా లక్ష్యము.

ఈ లక్షణవాక్యమునఁగల "యథావస్థితవ్యవహారానుగుణ' అను విశేషణమును విడచి కేవలముగా "జ్ఞానముప్రమ" అనిన లక్షణము సరిపడదు. అపుడు భ్రమముకూడ జ్ఞానమే కావున దానియందతివ్యాప్తి వచ్చును. అనగా - అదికూడ ప్రమ కావలసివచ్చును. ముత్తెపుచిప్పను జూచి "ఇది రజతము" అను జ్ఞానము కలిగినపుడు దానిని భ్రమ యందురు. అది ప్రమ కాదు. అదియు జ్ఞానమే కావున "జ్ఞానము ప్రమ" అనినచో నట్టి భ్రమముకూడ ప్రమాలక్షితమగుటచే నతివ్యాప్తియగును. కావున "జ్ఞానముప్రమ" యన్నచో లక్షణము సరిపడదు. కావున "వ్యవహారానుగుణ" పదము చేర్పఁబడెను. శుక్తియందు రజతమను వ్యవహారము లోకమున లేదు. కావున నిది వ్యవహారానుగుణము కాదు. కావున భ్రమయందతివ్యాప్తి వారించునని యాశయము. కాని లోకసామాన్యవ్యవహారము భ్రాంతిస్థలమున అనఁగా శుక్తియందు రజతమను వ్యవహారము లేకున్నను భ్రాంతిగలవాడు మాత్రము

శుక్తిని జూచి ఇది రజతమనియే వ్యవహరించును. కావున భ్రాంతిస్థలమునందలి జ్ఞానము కూడ వ్యవహారానుగుణజ్ఞానమే కావున మరల నతివ్యాప్తి వచ్చుచున్నది. దానిని వారించుటకై "యథావస్థిత" విశేషణముంజేర్చి "యథావస్థితవ్యవహారానుగుణజ్ఞానము ప్రమ" అని చెప్పఁబడెను. అవస్థిత వస్తువు శుక్తికావున దాని నతిక్రమించిన రజతము అను వ్యవహారము యథావస్థితము కాఁజాలదు. లోకమున ఏవస్తువునకెట్టి వ్యవహారము కలదో అట్టిదియే యథావస్థిత వ్యవహారమగును. రజతమును జూచి "ఇది రజతము" అను జ్ఞానమును బొందినచో నట్టి జ్ఞానమే యథావస్థితవ్యవహారానుగుణ జ్ఞానమనఁబడును. అదియే "ప్రమ" యనఁబడును. "యథావస్తితమగు వ్యవహారము" అని యథావస్థితపదమును వ్యవహారపదమునకు విశేషణముం జేయక "యథావస్థితం వ్యవహారానుగుణం జ్ఞానం" అని యథావస్థితపదమును జ్ఞానమునకు విశేషణముగాఁ గొందరన్వయింతురు. యథావస్థితమనుటచే సంశయము, అన్యథాజ్ఞానము, విపరీతజ్ఞానము నివృత్తములయ్యెను.

ధర్మిగ్రహణేమిథోవిరుద్ధానేకవిశేషస్ఫురణం సంశయః - యథా ఊర్ధ్వతావిశిష్టోస్థాణుర్వా పురుషోవేతి జ్ఞానమ్।

సంశయమనఁగా ధర్మిని గ్రహించునపుడు పరస్పరవిరుద్ధములగు ననేకవిషయములు (ధర్మములు) భాసించుట. ఒక పొడవుగానున్న వస్తువునుజూచి ఇది స్థాణువా లేక పురుషుఁడా యని పరస్పరవిరుద్ధములగు స్థాణుత్వపురుషత్వములు అను విశేషములు స్ఫురించును. ఇదియే సంశయము. పొడవుగానున్న ఒక ధర్మిని చూడగా దానియందు స్థాణుత్వపురుషత్వములు భాసించుచున్నవి. ఆధర్మములు రెండును పరస్పరవిరుద్ధములు. అనఁగా నాధర్మి స్థాణువయినచో పురుషుఁడు కారాదు. పురుషుఁడయినచో స్థాణువు కారాదు. కావున స్థాణుత్వపురుషత్వములు పరస్పరవిరుద్ధములు. ఒకచోట కలసియుండని ధర్మములని భావము.

అన్యథాజ్ఞానం నామధర్మవిపర్యాసః - యథా కర్తృత్వేన భాసమానే ఆత్మని కుయుక్తిభిః కర్తృత్వస్య భ్రాన్తత్వోపపాదనమ్।

అన్యథాజ్ఞానమనఁగా ధర్మవిపర్యాసము అనఁగా నొకధర్మియందు ఆధర్మిని సరిగా తెలిసికొన్నను ధర్మమును విపరీతముగా గ్రహించుట. అనఁగా దానియందు ఉన్న ధర్మమును లేదనుకొనుట, లేని ధర్మమును ఉన్నదనుకొనుటయును. ఆత్మయందు కర్తృత్వము భాసించుచుండగా కుయుక్తులచేఁ గర్తృత్వము లేదనియు నది భ్రాంతిసిద్ధమనియుఁ దలంచుట. ఇచట ఆత్మ అనఁబడు ధర్మిని దెలిసికొనియు దానియందుఁగల కర్తృత్వమనఁబడు ధర్మమును విపరీతముగా గ్రహించెను. గావున నిది యన్యథాజ్ఞాన మనఁబడును. ఒకవిధముగానున్న వస్తువు నింకొకవిధముగా నున్నదనుకొనుటయేకదా యన్యథాజ్ఞానము. స్వర్గమోక్షాదిసాధనా నుష్ఠానములను విధించు శాస్త్రము ఆత్మకు కర్తృత్వము లేనిచో వ్యర్థమగునుగదా! కావున నాత్మయందు కర్తృత్వము కలదనక తీరదు.

విపరీతజ్ఞానం నామ ధర్మివిపర్యాసః - యథా వస్తునో వస్త్వన్తర జ్ఞానమ్।

విపరీతజ్ఞానమనఁగా ధర్మివిపర్యాసము. ఒకవస్తువును ఇంకొక వస్తువనుకొనుట. అదియే భ్రమయనఁబడును. శుక్తిని చూచి రజతమనుకొనుట ధర్మివిపర్యాసము కావున విపరీతజ్ఞానమగుచున్నది.

ఈ మూడుజ్ఞానములును యథావస్థితములు కావు. కనుక ప్రమాణలక్షణము వీనియందు అతివ్యాప్తముకాదు.

లక్షణస్య త్రీణిదూషణాని సన్తి - అవ్యాప్తిరతివ్యాప్తిరసమ్భవశ్చేతి లక్ష్యైకదేశే లక్షణస్యావర్తనమవ్యాప్తిః।

లక్షణమునకు అవ్యాప్తి, అతివ్యాప్తి, అసంభవము అని మూడుదోషము లుండును. లక్ష్యములలో నొకచోట లక్షణము వర్తింపకపోవుట అవ్యాప్తియగును. "జీవుఁడు గుణత్రయవశ్యుఁడు" అని జీవలక్షణము చెప్పినచో నిత్యులును, ముక్తులును గుణత్రయవశ్యులు కారు కనుక జీవులలో కొందఱియందే లక్షణమవ్యాప్తమయ్యెను.

లక్ష్యాదన్యత్ర వర్తమానత్వమతివ్యాప్తిః।

లక్ష్యములందంతటను వర్తించుచు లక్ష్యము కానివానియందును వర్తించుట అతివ్యాప్తియగును. "జీవుడు జ్ఞానగుణము కలవాడు" అను జీవలక్షణమునకతివ్యాప్తికలదు. జీవులందఱియందును జ్ఞానగుణము ఉన్నను జీవుడు కాని పరమాత్మయందును జ్ఞానగుణము కలదు కావున అతివ్యాప్తి దోషము సంభవించెను. లక్ష్యము కానిదానియందు వర్తించుట అతివ్యాప్తియని చెప్పరాదు. అట్టి లక్షణము అసంభవదోషమునందును వర్తించును. కావున లక్ష్యమునందంతటను ఉండి" అను దళమును చేర్చి లక్ష్యేతరమునందు వర్తించుట యని చెప్పవలయును. కానిచో అతివ్యాప్త్యసంభవ దోషములు సంకీర్ణములు కావలసివచ్చును.

లక్ష్యైకావ్యప్యవర్తనమసమ్భవః- యథా చక్షుర్విషయో జీవ ఇత్యుక్తే అసమ్భవ ఏవ।

లక్ష్యములలో దేనియందును లక్షణము వర్తింపకపోవుట అసంభవమగును. కంటికిఁ గనఁబడువాఁడు జీవుడు" అను జీవలక్షణమున నసంభవము కలదు. ఏజీవుడును కంటికిఁగనబడడుగదా!

అత్రోక్తదూషణత్రయాభావాత్ప్రమాణలక్షణం సుస్థితమ్।

ఇట్టి దోషములు మూడింటిలో నెట్టిదియుఁ బ్రమాలక్షణమున లేదు కావున నిది సరియైన లక్షణమనఁ దగును.

సాధకతమం కరణం అతిశయితసాధకం సాధకతమమ్। యస్మిన్ సతి అవిలమ్బేనజ్ఞానముత్పద్యతే - తదతిశయితమిత్యుచ్యతే। తేన ప్రమాకరణం ప్రమాణమితి సిద్ధమ్। అనధిగతార్థగన్తృప్రమాణమిత్యాదికం తు తత్తద్వాదిభిరేవ నిరస్తత్వాదనాదరణీయమ్।

ఇంకఁ బ్రమాకరణము ప్రమాణమనుచోటఁగల కరణపదమునకర్థము చెప్పఁబడుచున్నది. కరణమనఁగా సాధకతమము. అతిశయితమగు సాధకము సాధకతమమగును.ఏసాధనమువలన అవిలంబముగ సాధ్యము (జ్ఞానము) జనియించునో, యది యతిశయితమగును. అనఁగాఁ బ్రమాణముల వలన నవిలంబముగాఁ బ్రమాత్మకజ్ఞానము జనించునుగావున నవి ప్రమాకరణము లగునని భావము.

కొందఱు (మాయావాదులు) "అనధిగతార్థగంతృప్రమాణమ్" ఇత్యాది లక్షణములను చెప్పిరి. కాని యవి కొందఱచే (నైయాయికులచే) ఖండింపఁబడి యుండుటచే ననాదరణీయములు.

అది యెట్లనిన "ఇంతకుమున్ను తెలియఁబడని దానిని తెలియఁ జేయునది ప్రమాణము" అని మాయావాదుల ప్రమాణలక్షణము. స్మృతి, పూర్వమనుభవించిన దానిని తెలుపునుగాన యిట్లనుటచే స్మృతియందు ప్రమాణలక్షణమతివ్యాప్తి చెందదు. అని వారి యాశయము. ధారావాహిక జ్ఞానమునందు ద్వితీయాది జ్ఞానములు పూర్వానుభూతవిషయకములే యనియు, నందువలన దానియందు ఆవ్యాప్తి వచ్చుననియు శంకింపరాదు. పూర్వక్షణవర్తిజ్ఞానము ద్వితీయక్షణవర్తి కాజాలదు. అట్లే ద్వితీయక్షణవర్తి జ్ఞానము తృతీయక్షణవర్తి కాజాలదు. జ్ఞానమునకు విశేషణమగు కాలముకూడ

నింద్రియగోచరమగుననియు విశేషణభేదముచే విశిష్టమునకు భేదముకల్గును గావున ధారావాహికజ్ఞానమునందలి ద్వితీయాది జ్ఞానములు భిన్నభిన్నములే కావున అనధిగతములే యగునని వారి యాశయము - కాని యది సరికాదు. విశేషణమునకుఁ గూడ నింద్రియగోచరత్వ మంగీకార్యమన్నచో "ఆకాశమున బలాకపక్షులు" అనుచోట బలాకములవలె నాకాశముకూడ చక్షురింద్రియగోచర మనవలసివచ్చును. వారి మతమున నాకాశము చక్షుర్విషయము కాదు. కనుక "అనధిగతార్థగంతృ ప్రమాణమ్" అను మాయావాదుల లక్షణము సరికాదు. (రామానుజమతమున మాత్రము ఆకాశము ప్రత్యక్షవిషయమే యగును) ధారావాహికజ్ఞానమొక్కటియే జ్ఞానము కాని మూడజ్ఞానములు కావు.

తాని ప్రమాణాని ప్రత్యక్షానుమాన శబ్దాఖ్యాని త్రీణి। తత్ర సాక్షాత్కారి ప్రమాకరణం ప్రత్యక్షమ్। అనుమానాదివ్యావృత్త్యర్థం సాక్షాత్కారీతి। దుష్టేన్ద్రియవ్యావృత్త్యర్థం ప్రమేతి।

ప్రత్యక్షము, అనుమానము -శబ్దము అని ప్రమాణములు మూఁడు మాత్రమే. అందు "సాక్షాత్కారి ప్రమాకరణము ప్రత్యక్షము" అని ప్రత్యక్షలక్షణము. ఇందు "సాక్షాత్కారి" యను పదము ప్రమాపదముతో నన్వయించును. అనఁగా సాక్షాత్కారియగు ప్రమాత్మకజ్ఞానమునకుఁ గరణము ప్రత్యక్షము అని భావము. అనుమాన శబ్దములు సాక్షాత్కారిజ్ఞానజనకములు కావు. ఇంద్రియదోషమువలనఁ గలుగు నన్యథాజ్ఞానము ప్రమాత్మకము కాదు. కావున "సాక్షాత్కారి" అను దళమువలన అనుమితియందును "ప్రమ" యనుదళమువలన నన్యథాజ్ఞానాదులందును అతివ్యాప్తి నివృత్తమయ్యెను, అనఁగా ననుమానాదిప్రమాణములును దుష్టేంద్రియములును బ్రత్యక్ష ప్రమాణ లక్షణమునకు విషయములు కావు. ఇట సాక్షాత్కారిణి యనఁగా నింద్రియ జన్యమగు ప్రమయని కొందఱు తలంచిరి అది సరికాదు. ముక్తులయొక్కయు నిత్యులయొక్కయు ఈశ్వరునియొక్కయు జ్ఞానము ఇంద్రియజన్యము కాదు. కావున దానియందు వ్యాప్తి సంభవించును. కావున లైంగికత్వ శాబ్దత్వ

స్మృతిత్వరహితమగు జ్ఞానము సాక్షాత్కారియని తెలియనగును.

తచ్చ ప్రత్యక్షం ద్వివిధం - సవికల్పక నిర్వికల్పకభేదాత్। నిర్వికల్పకం నామ గుణసంస్థానాదివిశిష్ట ప్రథమపిణ్డగ్రహణమ్। సవికల్పకంతు సప్రత్యవమర్శంగుణసంస్థానాదివిశిష్టద్వితీయాదిపిణ్డగ్రహణం। ఉభయమప్యేతద్విశిష్టవిషయమేవ - అవిశిష్టగ్రాహిణో జ్ఞానస్యానుపలమ్భాదనుపపత్తేశ్చ।

నిర్వికల్పకము సవికల్పకము అని ప్రత్యక్షము ద్వివిధము. గుణసంస్థానాదివిశిష్టప్రథమపిండ- జ్ఞానము నిర్వికల్పకము. ప్రత్యవమర్శ సహితమగు గుణసంస్థానాదివిశిష్టద్వితీయాదిపిండజ్ఞానము సవికల్పకమునన(బడును. ఈ రెండువిధములగు జ్ఞానములునుగూడ విశేషణముతో(గూడిన విశేష్యమునే సంబంధించును. అన(గా గోత్వాదివిశిష్టగోవ్యక్త్యాదికమే ప్రత్యక్షవిషయమగును. విశేషణవిశిష్టముకాని వస్తువు జ్ఞానమున గోచరింపదు. అట్లు గోచరించుటకు ఉపపత్తియును లేదు. నిర్వికల్పకజ్ఞానమునను జాతి వ్యక్తులు (గోత్వము - గోవ్యక్తి) రెండును విషయములగును. జాతియన(గా వస్తుసంస్థానమేకాని తద్భిన్నపదార్థము లేదని సిద్ధాంతము. అపుడు గోత్వవిరహితమగు అన(గా సంస్థానరహితమగు గోవ్యక్తి ఎట్లు భాసించును? సవికల్పకజ్ఞానమున విశేషణవిశేష్యములకు రెండింటికిని భావమును అందఱును అంగీకరించియేయున్నారు. అయినను ఈరెండింటికిని భేదము లేకపోలేదు. నిర్వికల్పకమున విశేషణమగు సంస్థానాదికము భాసించినను అదియే ప్రథమజ్ఞానమగుటచే ఇట్టిదింకొకటి యుండెనను అనువృత్తిజ్ఞానము కలుగదు. సవికల్పకమున నట్లుకాక ప్రథమపిండగ్రహమమున విషయమగు సంస్థానమే ఇందునుగలదని యనువృత్తిజ్ఞానమధికము.

నిర్వికల్పకజ్ఞానమున ఘటపటత్వాదులకు వైశిష్ట్యానవగాహిజ్ఞానము మాత్రము కల్గునని కొందఱనిరి. కాని జాతివ్యక్తులు నియతసంబంధులు (అపృథక్సిద్ధములు) అగుటచేతను ఏకసామగ్రీవేద్యములగుటచేతను పరస్పరసంబంధములేనివిగా భాసింపవు. సంస్థానరూపజాతిసహితముగా "నిది

యిట్టిది" అని విశేషణవిశిష్ట మగుచునే అనగా పరస్పరసంబద్ధములగుచునే నిర్వికల్పకమునందును భాసించును. సవికల్పకమునందు ఆ సంస్థానమునకే అనేకవస్తునిష్ఠత్వమధికముగా ప్రతీయమానమగుచుండును. సంస్థానమనఁబడు విశేషణ పదార్థము అనేక విశేష్యములందు (ధర్మియందు) ఉండుటచే అనేక వస్తువులకు విశేషణమగుటమాత్రము ద్వితీయాదిజ్ఞానములందు గోచరించును. కావున ద్వితీయాదిజ్ఞానములు సవికల్పకములనంబడును. సవికల్పక నిర్వికల్పకముల రెంటను జాతి భాసించుచునేయుండును. సవికల్పకము నందనువృత్తిధర్మము కూడ భాసించుట విశేషము. దీనింబట్టి యనువృత్తియు జాతియు నొక్కటియని భ్రమింపరాదు. అనువృత్తి విశిష్టసంస్థానము జాతియని తెలియనగును.

గ్రహణప్రకారస్తు, ఆత్మా మనసా సంయుజ్యతే - మన ఇన్ద్రియేణ - ఇన్ద్రియమర్థేన - ఇన్ద్రియాణాం ప్రాప్యకారిత్వనియమాత్ - అతో ఘటాది రూపార్థస్య చక్షూరూపేన్ద్రియస్యచ సన్నికర్షే సతి అయం ఘటఇతి చాక్షుష జ్ఞానం జాయతే। ఏవంస్పార్శన ప్రత్యక్షాదయోపి।

జ్ఞానము ఎట్లు కలుగుననగా - ఆత్మ మనస్సుతోడను, మనస్సు ఇంద్రియముతోడను, ఇంద్రియము ఘటపటాది విషయములతోడను సంయోగించును (సంబంధించును). అపుడు ఘటాదిజ్ఞానము కలుగును. ఇంద్రియములన్నియు "ప్రాప్యప్రకాశకారులు" అను నియమము గలదు. అనగా నింద్రియములు వస్తువులతో సంనికర్షమునుజెందియే యాసంబద్ధవస్తువులను భాసింపఁజేయునని భావము. కావున ఘటాది విషయములతో చక్షురాదీంద్రియములు సంనికర్షమును జెందినపుడే "ఇది ఘటము" ఇత్యాదిజ్ఞానము జనించును. ఇట్లే త్వగింద్రియమునకును వాయ్వాది విషయములకును సన్నికర్షముకలిగి త్వాచప్రత్యక్షము జనించును. ఇతర ప్రత్యక్షములును ఇట్లే సంనికర్షజన్యములే. త్వగింద్రియము, రసనేంద్రియమును తమతో సంయోగించిన వస్తువులనే ప్రకాశింపజేయుట స్పష్టమే.

ఘ్రాణేంద్రియముగూడ దూరస్థగంధమునయినను వాయువశమున సమీపస్థ మయి సంయుక్తమయినపుడే ప్రకాశింపఁజేయుచున్నది. చక్షురింద్రియమునకు మాత్రము సాక్షాత్తుగా విషయముతో సంయోగము లేదు. అనగా చక్షురింద్రియము చంద్రాదులను సంయోగింపకయే ప్రకాశింపఁజేయును. అనగా చక్షురింద్రియము వృత్తిద్వారాగా విషయముతో సంబంధించునని తెలియనగును. శ్రోత్రమునకును ఉత్పన్నమగు శబ్దము వాయువశమున సమీపాగతమయి సంబద్ధమగును. కావున నింద్రియములు "ప్రాప్యప్రకాశకారుల"నుట సిద్ధించెను. కావున ఆత్మ, మన, ఇంద్రియ, అర్థముల సంబంధముచేతనే జ్ఞానము కలుగును.

ద్రవ్యగ్రహణే సంయోగస్సమ్బన్ధః। ద్రవ్యగతరూపాదిగ్రహణే సమవాయానఙ్గీకారాత్సంయు- క్తాశ్రయణం సమ్బన్ధః।

ఇంద్రియము ద్రవ్యమును గ్రహించునపుడు వానికి సంయోగము సంబంధము. ద్రవ్యములయందలి రూపాదులను గ్రహించునపుడు సంయుక్తా శ్రయణము సంబంధము. సమవాయసంబంధమును మన మంగీకరింపము.

నిర్వికల్పక సవికల్పక భిన్నం ప్రత్యక్షం ద్వివిధం - అర్వాచీనమనర్వాచీనంచేతి। అర్వాచీనం పునర్ద్వివిధం - ఇన్ద్రియసాపేక్షం, తదనపేక్షంచేతి। తదనపేక్షం ద్వివిధం - స్వయంసిద్ధం దివ్యంచేతి। స్వయంసిద్ధం - యోగజన్యమ్। దివ్యం - భగవత్ప్రసాదజన్యమ్। అనర్వాచీనంతు ఇన్ద్రియానపేక్షం నిత్యముక్తేశ్వరజ్ఞానం, అనర్వాచీనం ప్రసఙ్గాదుక్తమ్। ఏవం సాక్షాత్కారిప్రమాకరణం ప్రత్యక్షమితి సిద్ధమ్।

నిర్వికల్పకము సవికల్పకము అను భేదములతోనున్న యీప్రత్యక్షము అర్వాచీనము అనర్వాచీనము అని రెండు విధములు. అందు అర్వాచీనము ఇంద్రియసాపేక్షము ఇంద్రియనిరపేక్షము అని ద్వివిధము. ఇంద్రియానపేక్ష ప్రత్యక్షము స్వయంసిద్ధము దివ్యము అని ద్వివిధము. స్వయంసిద్ధమనగా

యోగశక్తివలనఁ గలిగినది. భగవదనుగ్రహజన్యము దివ్యమనంబడును. అనర్వాచీనప్రత్యక్షము ఇంద్రియనిరపేక్షము. అది నిత్యులకును ముక్తులకును ఈశ్వరునికిని గలజ్ఞానము. ఇది యనఁగా అనర్వాచీనము ఇంద్రియసాపేక్షము కాదు కావున నీయింద్రియజన్యప్రత్యక్షనిరూపణమున ననావశ్యకమే యయినను ప్రత్యక్ష జ్ఞానప్రసంగవశమున వివరింపబడెను.

ఇట్లు **సాక్షాత్కారిప్రమాకరణము ప్రత్యక్షము** అను లక్షణము సిద్ధించెను.

నను యథావస్థితవ్యవహారానుగుణం జ్ఞానం ప్రమేత్యుక్తమ్। ఏవం చ స్మృతేరపి యథావస్థితవ్యవహారానుగుణజ్ఞానత్వేన ప్రమాణ్యాత్ స్మృతేరపి ప్రామాణ్యేన పరిగణనా। త్రీణ్యేవప్రమాణా నీతి కథం ప్రతివాద్య ఇతి చేత్। ఉచ్యతే - స్మృతేఃప్రమాణ్యాఙ్గీకారేపి సంస్కారసాపేక్షత్వా త్తస్య ప్రత్యక్ష మూలత్వాన్మూలభూతప్రత్యక్షేన్తర్భావఇతి నపృథక్ప్రమాణత్వ కల్పనమ్। అత స్త్రీణ్యేవేతి సమ్భవతి।

"యథావస్థితవ్యవహారానుగుణజ్ఞానము ప్రమయనికదా చెప్పఁబడెను. స్మృతియును యథావస్థిత వ్యవహారానుగుణజ్ఞానమే యగును. సదృశదర్శనా దులవలన యథావస్థితవ్యవహారానుగుణముగనే స్మృతియుఁ బ్రమాణములలోఁ బరిగణితమయియున్నది. కావున మూఁడే ప్రమాణములనుట యెట్లు కుదురును" అని శంకింపరాదు. స్మృతికిఁ బ్రామాణ్యము నంగీకరించినను అది ప్రత్యక్షముననే యంతర్భవించును. అనఁగాఁ బృథక్ప్రమాణముకాదు. స్మృతికి అనుభవజనితసంస్కారము మూలము. కనుక స్మృతి ప్రత్యక్షమూలకమగును. మూలభూతమగు ప్రత్యక్షముననే అంతర్భవించును. కావున స్మృతి వేరొక ప్రమాణము కాజాలదు. కావునఁ బ్రమాణములు మూఁడే యనుట సిద్ధించెను.

స్మృతిర్నామపూర్వానుభవజన్య సంస్కారమాత్రజన్యం జ్ఞానమ్।

సంస్కారోద్బోధశ్చసదృశాదృష్టచిన్తాద్యాఇత్యుక్తప్రకారేణక్వచిత్సదృశ దర్శనాత్ భవతి। క్వచిదదృష్టాత్। క్వచిచ్చిన్తయా। సదృశో యథా - దేవదత్త యజ్ఞదత్తయోస్సహానుభూతయోర్దేవదత్తదర్శనే యజ్ఞదత్తస్మృతిః। ద్వితీయో యథా - యాదృచ్ఛిక కాలాన్తరానుభూత శ్రీరఙ్గాదిదివ్యదేశస్మృతిః। తృతీయ స్తు శ్రీవేఙ్కటేశస్య కమనీయదివ్యమఙ్గళవిగ్రహస్మృతిః। సమ్యనుభూతస్య సర్వస్య స్మృతివిషయత్వనియమః। క్వచిత్కాలదైర్ఘ్యాద్వ్యాధ్యాదినావా సంస్కారస్య ప్రమోషాత్స్మృత్యభావః।

పూర్వానుభవజన్యసంస్కారమాత్రజన్యజ్ఞానము స్మృతియగును. ఒక వస్తువును అనుభవించినపుడు ఒక సంస్కారము జనించును. దానివలననే మఱియొకసమయమున ఆవస్తువు జ్ఞానవిషయమగును. అట్టిజ్ఞానమే స్మృతియని భావము. అట్టిజ్ఞానమునకు ఉద్బుద్ధమగుటకు సదృశవస్తువు అదృష్టము చిన్త మున్నగునవి కారణములు. అదియే "సదృశాదృష్టచిన్తాద్యాః స్మృతిబీజస్యబోధకాః" అని చెప్పఁబడెను. ఇందలి ఆద్యశబ్దముచే సాహచర్యము గ్రాహ్యము. కావున దానిచేతనుగూడ స్మృతి కలుగును. సమానాకారముగల దేవదత్తయజ్ఞదత్తులలో నొకరిని జూచిన నింకొకరు స్మరింపఁబడుదురు. అట్టి స్మృతి సాదృశ్యమువలనఁ గల్గెను. అప్రయత్నముగా నొక్కొక్క సమయమున నొక్కొక్కవస్తువు స్మృతివిషయమగును. అట్టిది యదృష్టజన్యస్మృతియగును. కాలాంతరమున జూచిన శ్రీరంగాదిదివ్యదేశస్మరణము ఇట్టిదే. చింతింపఁగా శ్రీవేంకటేశుని దివ్యమంగళవిగ్రహ స్మరణము కలుగుట చింతాజన్య స్మృతి యగును. సహచరితులగు రామలక్ష్మణులలో నొకరినిజూడగా రెండవవారు తలంపునకు వచ్చుట సాహచర్యజన్యస్మృతియగును. బాగుగాఁ బూర్వమనుభవింపఁబడిన సర్వపదార్థమును స్మృతివిషయ మగునని నియమము. చాలకాలము గడచుటవలననో, వ్యాధ్యాదులచేతనో అనుభవజనిత సంస్కారము పోయినచో స్మృతి కలుగదు.

యథాస్మృతేః ప్రత్యక్షేన్తర్భావః - ఏవం సోయం దేవదత్త ఇతి

ప్రకృత్యభిజ్ఞయాఅపి ప్రత్యక్షేన్తర్భావః।

"ఆదేవదత్తుడే యితఁడు" అను జ్ఞానమును ప్రత్యభిజ్ఞయందురు. ఇదియును స్మృతివలెనే ప్రత్యక్షముననే యంతర్భవించును. (ఇదియుఁ బ్రత్యక్షమూలకమేకదా)

అస్మన్మతే అభావస్య భావాన్తరరూపత్వాత్తస్యాపి ప్రత్యక్షేన్తర్భావః। ఘటప్రాగభావోనామ మృదేవ, ఘటధ్వంసశ్చ కపాలమేవ।

అనుపలబ్ధియుఁ బ్రమాణాంతరము కాదు. అనుపలబ్ధి ప్రమాణమువలన అభావము గోచరించునని కొందఱి మతము. కాని యభావము భావాంతర రూపమే యని మనమంగీకరించుటచే నది భాసించుటకు అనుపలబ్ధిప్రమాణ మనావశ్యము. అభావము భావాంతరరూపమెట్లగుననగా - ఘటమునందలి పటాభావము ఘటరూపమేకాని భిన్నముకాదు. అపుడు పటము ప్రత్యక్ష మయినట్లు ఘటరూపమేయగు పటాభావమునుఁ బ్రత్యక్షమే యగును. అనఁగా ఘటజ్ఞానమువలెనే ఘటమునందలి పటాభావజ్ఞానమును ప్రత్యక్షమేయగును. కాన ననుపలబ్ధిప్రమాణముకాఁజాలదు. పటమున ఘటాభావము, ఘటమునఁ బటాభావమును క్రమముగా పటఘటస్వరూపములే కావున నన్యోన్యాభావ మునకై యనుపలబ్ధి యంగీకార్యము కాలేదుకదా! అట్లే అత్యంతాభావమును భావాంతరరూపమే. భూతలముననున్న ఘటాత్యంతాభావము భూతల స్వరూపమే. అట్లే ఘటప్రాగభావము మృత్తేయగును. ఘటధ్వంసము కపాలరూపము. అనఁగా ప్రాగభావ ప్రధ్వంసాభావములు అవస్థాంతరస్థిత ద్రవ్యములే యని భావము. భూతలమున ఘటచాక్షుషప్రత్యక్షము చక్షురింద్రియ జన్యమే యగునుగదా. చక్షురింద్రియసన్నికర్షలేనపుడు కలుగదుకదా! అట్లే భూతలమున ఘటాభావజ్ఞానముకూడ చక్షురింద్రియసన్నికర్షమువలననే కదా కలుగును. చక్షురింద్రియసన్నికర్షము లేనపుడు కలుగదు. కావున నభావజ్ఞానము కూడ ప్రత్యక్షమేయనుట యుక్తముగానున్నది.

ఇచట నొకశంక కలుగుచున్నది. ఏదన, "గజాభావముగల

యొకప్రదేశమున గజాభావమున్నను కారణములేనందున ననుభవింపక చైత్రుడు వేరొకచోటికిఁ బోయినపుడు మైత్రునిచే నచట గజమును జూచితివాయని ప్రశ్నింపఁబడి యచట గజాభావమును నిశ్చయించును. అందులకై యనుపలబ్ధి నంగీకరింపవలయును. ఆ గజాభావనిశ్చయము ప్రత్యక్ష మనుటకు వలనుపడదు. ఆప్రదేశముల కపుడింద్రియసంనికర్షము లేదుగదా!" కాని యీశంక సరికాదు. ఆ గజాభావమనుమీయమానమగును *స్మర్తవ్య మయియు గజముకలదిగా నాప్రదేశమిపుడు స్మరింపఁబడలేదు. కావున నా ప్రదేశము గజముగలదిగా నాచే ననుభూతము కాలేదు" అను ననుమానముచే నది సిద్ధించుచున్నది. అనఁగా స్మరణములేదు కావున ననుభవములేదు. అనుభవములేదు కావున విషయములేదు కావున నభావజ్ఞానమునకై యనుపలబ్ధి ప్రమాణ మనావశ్యకము.

ప్రాయః పూరుషేణానేన భవితవ్యమిత్యేతదూహః। సంశయఉక్తః। తయోరపి ప్రత్యక్షేన్తర్భావః। పుణ్యపురుషనిష్ఠాప్రతిభాపి ప్రత్యక్షేన్తర్గతా। *యథార్థం సర్వవిజ్ఞానమితి వేదవిదాంమతమిత్యుక్తత్వాత్।

"బహుశః ఈతఁడు పురుషుఁడు కావలయును" అనునది యూహ యనఁబడును. "ఇది ఏమి పేరుగల చెట్టయియుండును?" అను అనిశ్చయ జ్ఞానము సంశయమగును. ఈ రెండునుఁబ్రత్యక్షాన్తర్భూతములే. పుణ్యపురుషు నియందుండు ప్రతిభయుఁ బ్రత్యక్షమే. ప్రతిభయనఁగా భూతభావవస్తు సాక్షాత్కారము. అన్ని జ్ఞానములును యథార్థములేయని వేదాంతవేత్తల మతము కావున నీ జ్ఞానములు ప్రత్యక్షాంతర్భూతములే యగును.

భ్రమాదిప్రత్యక్షజ్ఞానం యథార్థమేవ। అఖ్యాత్యాత్మఖ్యాత్యనిర్వచనీయ ఖ్యాత్యాన్యథాఖ్యాతివాదినో నిరస్యసత్ఖ్యాతిపక్షస్వీకారాత్।

మనము అఖ్యాతి, ఆత్మఖ్యాతి అనిర్వచనీయఖ్యాతి అన్యథాఖ్యాతి

అసత్ఖ్యాతి వాదులను నిరసించి సత్ఖ్యాతిపక్షమును స్వీకరించినవారము కావున భ్రమాది ప్రత్యక్ష జ్ఞానముగూడ యథార్థమే యగును.

అఖ్యాతియనఁగా శుక్తియందు రజతజ్ఞానము కల్గుటయును భ్రమస్థలమున "ఇది రజతము" అను జ్ఞానమున ఇదమంశము మాత్రమే ప్రతీయమానమగునుగాని రజతాంశమునకుఁ బ్రతీతియే లేదనుట ఖ్యాతి యనఁగాఁ బ్రతీతియని యర్థము. అఖ్యాతియనఁగాఁ బ్రతీతియే లేకుండుట. 'ఇది రజతము" అనుచోట రజతాంశమునకుఁ బ్రతీతియే లేదనుటను అఖ్యాతియందురు. ఇది మీమాంసకుల మతము.

ఆత్మఖ్యాతి యనఁగా బుద్ధియొక్క భాసము. ఆత్మయనఁగా బుద్ధి. బుద్ధియే విషయరూపముగా భాసించుటను ఆత్మఖ్యాతి యందురు. "ఇది రజతము" అనుచోట బుద్ధియే రజతరూపము భాసించుననియు, రజతరూపవిషయాపేక్ష లేదనియు భావము. ఇది యోగాచారులనబడు బౌద్ధులమతము.

అనిర్వచనీయఖ్యాతి యనగా శుక్తియందుఁ గలుగు రజతభ్రాంతిలో విషయమగు రజతము సత్పదార్థమనిగాని యసత్పదార్థమనిగాని చెప్పుటకు వలనుఁబడక అనిర్వచనీయఖ్యాతి యనఁబడును. ఇది మాయావాదుల మతము.

అన్యథాఖ్యాతియనఁగా ఒకవస్తువు ఇంకొక వస్తువురూపమున భాసించుట అనఁగా దేశాంతర కాలాంతరగత రజతమే శుక్తిరూపముగా గ్రహింపఁబడుట. ఇది నైయాయికమతము.

అసత్ఖ్యాతియనఁగా అసత్తయిన రజతాదికముయొక్క భావము. శుక్తియందు కలుగు "ఇది రజతము" అను జ్ఞానమున అసత్తయిన రజతమే భాసించుట యని భావము. ఇది శూన్యవాదులయిన బౌద్ధులమతము. మేము ఈ

అయిదుపక్షములను నిరసించి సఖ్యాతిపక్షమును స్వీకరించినారము.

సఖ్యాతిర్నామజ్ఞానవిషయస్య సత్యత్వమ్। తర్హి భ్రమత్వం కథమితి చేత్। విషయవ్యవహారబాధా ద్భ్రమః। తదుపపాదయామః - పఞ్చీకరణ ప్రక్రియయా పృథివ్యాదిషు సర్వత్ర సర్వభూతానాం విద్యమానత్వాత్, జ్ఞాన విషయస్య సత్యత్వమ్। తత్ర రజతాంశస్య స్వల్పత్వాత్తు న వ్యవహార ఇతి జ్ఞానం భ్రమః। శుక్త్యంశభూయస్త్వజ్ఞానాద్భ్రమనివృత్తిః।

సఖ్యాతియనఁగా జ్ఞానవిషయమునకు సత్యత్వము. అనఁగా శుక్తియందు రజతజ్ఞానము కల్గుచున్నది కదా! "ఇది రజతము" అను నీ భ్రమజ్ఞాన మునందు విషయభూతమగు రజతము సత్యమే యని భావము. అట్లయినచో రజతశకలమునందుఁగల్గు "ఇది రజతము" అను ప్రమాత్మకజ్ఞానమునకును, శుక్తియందుఁగల్గు "ఇది రజతము" అను భ్రమాత్మకజ్ఞానమునకును భేదమే లేకపో వలసివచ్చునని శంకింపరాదు. భ్రమయందు విషయమునకు వ్యవహారబాధ కల్గును. వ్యవహారానుగుణము కానందున నిది భ్రమమయ్యెను. దూరమునుండి రజ్జువును జూచి పాము అని అనుకొని దగ్గరగా జూచి పాము కాదనియుఁ దాను భ్రాంతిఁజెందితిననియుఁ దెలిసికొనును. ఇట్లు ఇది పాముకాదు రజ్జువు అను వ్యవహారమే కల్గుచున్నది. ఈవ్యవహారమునకు అనుగుణము కానందున సర్పజ్ఞానము భ్రాంతి అయ్యెను. అయినను సర్పాంశములు రజ్జువునందును నుండుటచే విషయము సత్యమేయగును. అయినను సర్పాంశములు రజ్జువునందల్పము లగుటచే సర్పమను వ్యవహారము కలుగలేదు. అందుచే నది భ్రమయయ్యెను. కాని పాము అను విషయము అసత్యము కాదు. ఏవస్తువునంశము లేవస్తువునందుండునో అదియే దానిపోలిక కలిగి యుండును. కొన్నియంశములు లేనిచో దానికది సదృశమే కాదు. కావున రజ్జువునందును సర్పాంశములు కలవని యంగీకరింపవలయును. ఈవిషయము "తదేవ సదృశం యస్య యత్తద్ద్రవ్యైకదేశభాక్" అని చెప్పఁబడియున్నది. పంచీకరణప్రక్రియచే నన్నిభూతములును ఇతర సర్వభూతములతో నల్పపరిమాణముగాఁ గలసి

యున్నవి. కావుననే పార్థివమగు శుక్తి తైజసమగు రజతముగా భాసించుటలో రజతము అసత్యము కాదు. విషయమగు రజతము సత్యమేయని సిద్ధాంతము.

స్వప్నాదిజ్ఞానంతు సత్యమేవ - తత్తత్పురుషానుభావ్యతయా తత్తత్కాలావసానాన్రథాదీన్ పరమపురుషస్సృజతీతి శ్రుత్యాఽవగమ్యతే।

స్వప్నాదిజ్ఞానముకూడ సత్యమే. "స్వప్నమందుఁగానవచ్చు పదార్థములు ఆవ్యక్తికే జాగ్రదవస్థయందుఁ గానరావు. ఇతరులకెప్పుడునుఁ గానరావు. అట్టిది సత్యమనుట యెట్లు పొసఁగును?" అని శంకింపరాదు. స్వాప్న పదార్థములను ఆ వ్యక్తిమాత్రమే ఆ కాలమునందుమాత్రమే అనుభవించుటకుఁ దగినట్లు సర్వేశ్వరుఁడు సృజించును. సత్యసంకల్పుఁడు ఆశ్చర్యశక్తియుఁ గాననట్టి పదార్థముల నాతఁడు సృజింపఁగలఁడు. అట్లని శ్రుతియే చెప్పుచున్నది. " నతత్ర రథాన రథయోగా నపన్థానో భవన్తి అథరథాన్ రథయోగాన్ పథః సృజతే ... ... సహి కర్తా" ఇది శ్రుతి. రథములుగాని, గుఱ్ఱములుకాని మార్గములుకాని లేకున్నను వానినన్నింటిని యాతఁడు సృజించును అని యీ శ్రుత్యర్థము.

పీతశ్శఙ్ఖ ఇత్యాదౌ నయనవర్తి పిత్తద్రవ్యసమ్భిన్నానాయన రశ్మయ శ్శఙ్ఖాదిభిస్సంయుజ్యన్తే - తత్ర పిత్తగత పీతిమాభిభూతశ్శఙ్ఖగత శుక్లిమా నగృహ్యతే - అతస్స్వర్ణానులిప్తశఙ్ఖవత్పీతశ్శఙ్ఖ ఇతి ప్రతీయతే। సూక్ష్మత్వాత్పీతిమాస్వనయన నిష్క్రాన్తతయా స్వేనైవ గృహ్యతే।

"పీతశ్శంఖః" అనఁగా "శంఖము పచ్చగానున్నది" అను జ్ఞానము కూడ సత్యమే. ఇటఁ గన్నులయందలి పిత్తద్రవ్యముతో సంయుక్తములయిన నేత్రకిరణములు శంఖాదులతో సంయుక్తములగుట చేతఁ బిత్తద్రవ్యమునందలి పచ్చఁదనముచేఁ శంఖమునందలి తెలుపు తిరస్కృతమై కానరాదు. అందువలన బంగారుపూతపూసిన దానివలె శంఖము పచ్చగానున్నదను జ్ఞానము కలుగును. ఈ పచ్చదనము పిత్తోపహతునికేకాని యితరులకుఁ గానరాకుండుట

యనుచితమే. ఏమన తన నయనములనుండి వెడలిన పచ్ఛ్రదనము చాల స్వల్పమగుటచేఁ దన నయనములకు మాత్రమే గోచరించును గాని ఇతరులకుఁ గానరాదు. దూరస్థశంఖమునందలి పిత్తద్రవ్యము పిత్తోపహత పురుషునికి మాత్ర మెట్లుకానవచ్చునని శంకింపరాదు. తనకంటినుండి వెడలిన పిత్తద్రవ్యమునుఁ దెలిసికొని ఆజ్ఞానమువలనఁగలిగిన సంస్కారము సహాయముగా నుండుటచే దూరముగానున్నను శంఖగతపిత్తద్రవ్యము తన నయనకిరణములచేఁ దెలిసికొనఁగలుగును. ఎట్లన - ఆకాశమున నతిదూరముననున్న పక్షి అందఱకునుఁ గానరాకున్నను మొదటినుండియు అనగా దగ్గరగా నున్నప్పటి నుండియు దూరముగాఁ బోవుచుండగాఁ జూచుచున్నవానికి మాత్రము కానవచ్చుచున్నట్లే శంఖగతపీతిమయుఁ గానవచ్చును.

జపాకుసుమసమీపవర్తిస్ఫటికమణిరపిరక్త ఇతి గృహ్యతే - తద్జ్ఞానం సత్యమేవ।

దాసనపూవునకు దగ్గరగానున్న స్ఫటికమణియు నెఱ్ఱగాఁ గాన్పించును అదియు సత్యమే. స్ఫటికాది స్వచ్ఛద్రవ్యములతోఁ గూడిన జపాకుసుమప్రభ స్ఫుటతరముగాఁ గానవచ్చును. స్వచ్ఛద్రవ్యముకాని ఘటాదులయందు జపాకుసుమప్రభ పడినను గోచరింపదు.

మరీచికాయాం జలజ్ఞానమపి పఞ్చీకరణప్రక్రియయా పూర్వోక్తవ దుపపద్యతే। పఞ్చీకరణప్రక్రియా తూత్తరత్ర వక్ష్యతే।

మరీచిక (ఎండమావి) యందు "నీరు" అను బద్ధియు పంచీకరణప్రక్రియచే సత్యమే. తేజః పృథివీ పదార్థమగు మరీచికయందు జలద్రవ్యముగూడ పంచీకరణప్రక్రియచేనుండుట సత్యమేయగును. ఇంద్రియ దోషముచేఁ దేజఃపృథివీపదార్థములు గ్రహింపబడక అదృష్టవశమున జలద్రవ్యము మాత్రము గృహీతమగుచున్నది. అదృష్టము నొకదాని

నంగీకరింపవలసియుండుట దోషము కాదు. ఆ యథార్థజ్ఞానము నంగీకరించినవారు కూడ అన్నిచోట్లను భ్రమము కలుగదు కావునఁ గొన్నిచోట్ల మాత్రమే కలుగుననుటకు అదృష్టము నంగీకరింపక తప్పదుగదా! పంచీకరణప్రక్రియ మున్ముందు వివరింపబడును. (అదృష్టము జ్ఞానరూపము)

దిగ్భ్రమోపి తథైవ - దిశిదిగన్తరస్యవిద్యమానత్వా దవచ్ఛేదకమన్త రేణ దిగితి ద్రవ్యాన్తరానఙ్గీకారాత్।

దిగ్భ్రమయు సత్యమే. ఒకదిక్కున నితరదిగంశములును గలవుగాన ఒకదిక్కున నొకదిక్కు కానవచ్చుటయు సత్యమేగదా! యథార్థముగా దిక్కు అనునది ఒక్కటియే. దిగ్భేదము ఔపాధికము. ఒక గ్రామము దానికిఁ దూర్పుననున్నవారికి పశ్చిమమనియు దానికిఁ బశ్చిమముగానున్నవారికిఁ దూర్పు అనియు వ్యవహరింపఁబడుచున్నది కదా! అంతియకాక "దిక్కు" అనునొకపదార్థమునే యంగీకరింపరు. ఆవిషయము నాల్గవ యవతారమున వివరింపఁబడును.

అలాతచక్రాదౌతు శైఘ్ర్యాత్తత్తద్దేశ సంయుక్త తద్వస్తుగ్రహణమేవ తదపి సత్యమ్।

కొరవి నొకదానిని నతిశీఘ్రముగా గిరగిరత్రిప్పినచో నది చక్రాకారముగాఁ గాన్పించును. యథార్థముగానందుఁ బ్రతిక్షణమునను నొక్కప్రదేశముననే యాకొరవియుండును గాని చక్రాకారముగా లేదుగదా! ఆ ప్రతీతి యెట్టిది? అనఁగా నాకొరవి తిరుగుటలో నతివేగమువలన భ్రమణములకు మధ్యభాగము కానరాక యాయాప్రదేశముననున్న యాయావస్తువే చక్రాకారముగాఁ గాన్పించును. అంతరాలము కానరాకయే వర్తులాకారము ప్రతీతమగును. యథార్థమగు చక్రమునందునయినను అంతరాలము కానరాకుండుటయే చక్రాకారప్రతీతికి మూలము కదా!

దర్పణాదిషు నిజముఖప్రతీతిరపి యథార్థా - దర్పణాది ప్రతిహతగతయో నాయనరశ్మయో దర్పణాదిగ్రహణపూర్వకం నిజముకాది గృహ్ణన్తీతి। తత్రాప్యతిశైఘ్ర్యాదన్తరాళాగ్రహణాత్తథా ప్రతీతిః।

అద్దము మున్నగువానియందుఁ దనముఖము కానవచ్చుటయు యథార్థమే. తనముఖము తనకభిముఖముగా లేదుకదా! అట్లు కానవచ్చుట సత్యమెట్లగును అని శంకింపరాదు. నయనకిరణములు ఎదురుగానున్న దర్పణముచే నడ్డగింపబడి దర్పణాదులను ముందుగా గ్రహించి పిమ్మట స్వముఖాదులను గ్రహించును. అచటనుగూడ దర్పణముఖముల యంతరాలము కానరాకపోవుట నయనదర్శి గమనవేగము చేతనేయని గ్రహింపనగును.

ద్విచన్ద్రజ్ఞానాదావ అఙ్గుళ్యవష్టమ్భతిమిరాదిభిర్నాయనతేజోగతిభేదేన సామగ్రీభేదాత్ సామగ్రీద్వయమన్యోన్యనిరపేక్షం ద్విచన్ద్రగ్రహణే హేతుర్భవతి - సామగ్రీద్వయం పారమార్థికం - తేన ద్విచన్ద్రజ్ఞానం భవతి।

కంటికిఁవ్రేలు అడ్డముగాఁ బెట్టినందువలనను తిమిరాది నేత్రరోగముల వలనను ఒక చంద్రుఁడిద్దరుచంద్రులవలెఁ గానవచ్చును. అది యెట్టిదనగా - వ్రేలు, తిమిరము మున్నగువానివలన నేత్రతేజస్సునకు గమనభేదము కలుగును. 'నయనతేజోగతి భేదము' అను సామగ్రీభేదమువలన నారెండు విధములగు నయనతేజస్సులను అన్యోన్యాపేక్షముగా చంద్రద్వయజ్ఞానము కలుగును.

అతస్సర్వం విజ్ఞానం సత్యం సవిశేషవిషయం - నిర్విశేషవస్తునోఽ గ్రహణాత్।

కావున సర్వజ్ఞానమును సత్యమే. అది సవిశేషవిషయకము కూడను. నిర్విశేషవస్తువు జ్ఞానగోచరమే కాదు. ఇట్టిప్రత్యక్షము ముందుగా భేదవిశిష్టమగు

దానినే గ్రహించును. నిర్విశేషమగు వస్తువునకు రూపాదులుండవు కావున ఉభయవిధప్రత్యక్షమునుగూడ రూపాదివిశేషరహితవస్తువును గ్రహింపలేదు.

ఏవమ్భూతం ప్రత్యక్షం ప్రథమతో భేదమేవ గృహ్ణాతి। భేద ఇతి వ్యవహారే తు ప్రతియోగ్యపేక్షా - న తు స్వరూపేణేతి - తేనానవస్థా ఽన్యోన్యాశ్రయదోషోఽపి నాస్తి। ఉపర్యుపర్యపేక్షాఽనవస్థా। పరస్పరాపేక్షా ఽన్యోన్యాశ్రయః।

జాతియనఁగా వస్తుసంస్థానమే కాని వేరొకవస్తువు కాదని నిర్ణయింపబడినది. అట్టి సంస్థానరూపజాతియే భేదము. సంస్థానము - జాతి - భేదము అనునవి అభిన్నములు. సంస్థానముతోఁగూడిన వస్తువే జ్ఞానవిషయమగును గావున భేదవిశిష్టమునే ప్రత్యక్షము గ్రహించును.

ఇట్లు జాతియే భేదమని యంగీకరింపక జాతికంటె భిన్నమయిన యన్యోన్యాభావరూపమగు నొక పదార్థమని యంగీకరించినచో భేదస్వరూపమును గ్రహించుటకు ("ఘటము పటముకంటె భిన్నము" అని) ప్రతియోగియగు పటాదికము అపేక్షితమగును. అంతియకాక ఘటమునందుగల భేదము ఘటముకంటె భిన్నమా లేక ఘటస్వరూపమా యను ప్రశ్నమునందు సమాధానము దుర్లభము. భేదము ఘటస్వరూపమే యన్నచో ఘటము గ్రహింపఁబడగనే "ఘటము" అను వ్యవహారమువలెనే "అన్నింటికంటె ఘటము భిన్నము" అను వ్యవహారముకూడ రావలసియుండును. భేదము ఘటస్వరూపమే యనుటవలన "ఘటము - భిన్నము" అను పదములు "హస్తము - కరము" అను పదములవలెనె పర్యాయపదములు కావలసివచ్చును. ఈచిక్కులవలన భేదము ఘటస్వరూపమనుటకు వలను పడదు. భేదము ఘటముకంటె భిన్నమనినచో మొదటి భేదమునందు ఘటప్రతియోగి కద్వితీయభేదమును గల్పింపవలయును. ఈ ద్వితీయభేదమునందు ప్రథమభేద ప్రతియోగిక తృతీయభేదమును గల్పింపవలయును. ఇట్లనంతభేదకల్పనము వలన ననవస్థాదోషము పట్టును. అంతియకాక జాత్యాదిధర్మవిశిష్ట

వస్తుగ్రహణము కల్గినంగాని భేదము గ్రాహ్యము కాదు. భేదము గృహీతము కానిదే జాత్యాది ధర్మవిశిష్టవస్తువు గ్రాహ్యము కాదు. ఇట్లన్యోన్యాశ్రయ దోషమునుబట్టును. (ఘటమందు పటభేదము గ్రహింపబడనపుడు ఇది ఘటజాతీయము అని తెలియుటకే శక్యము కాదుగదా!)

కావున భేదము జాతికంటె భిన్నమనక జాతియే భేదమని యంగీకరించుట యుచితము. అపుడు "భేదవిశిష్టమునకే ప్రత్యక్షము" అని సిద్ధించును. జాతియే భేదమన్నచో భేదమునకుఁ బ్రతియోగ్యపేక్ష లేరపోవలసివచ్చుననిన నది దోషముకాదు. ప్రతియోగ్యపేక్షలేకయే భేదము ఘటాదులయందు భాసించును. అది యిష్టమే. ఈ ఘటాదిపదార్థమునకు "భిన్నము" అను వ్యవహారమునందుమాత్రము "పటముకంటె భిన్నము - మఠముకంటె భిన్నము" ఇత్యాదిగా పటమఠాది ప్రతియోగ్యపేక్షయుండును. కేవలస్వరూపభావమునందుఁ బ్రతియోగ్యపేక్షయుండదు. అందువలన ననవస్థాన్యోన్యాశ్రయదోషము లుండవు. "మున్ముందు దాని యపేక్ష వెన్వెనుక దానికి ఆవశ్యకమగుట" యనవస్థ యనఁబడును. అనగా నెన్నింటిని గల్పించినను జాలక యనంతమగు వానిని గల్పించుచుండవలసిన యవసరమగుట యనవస్థయని భావము. "రెండు వస్తువులలో నొకదాని యపేక్ష యింకొకదానికి ఉండుటను" అన్యోన్యాశ్రయమని యందురు.

నను దశమస్త్వమసీత్యేదపి ప్రత్యక్షం కింనస్యాదితి చేన్న - త్వమిత్యేతస్య ప్రత్యక్షత్వేపి దశమోసీత్యేతస్యవాక్యజన్యత్వాత్। యది దశమోసీత్యేతస్య ప్రత్యక్షవిషయత్వం - తర్హిధర్మవాం స్త్వమిత్యేతస్యాపి ప్రత్యక్షంస్యాత్ అఙ్గీకారేఽతి ప్రసఙ్గాత్। అత ఏవ "తత్త్వమసీ"తి వాక్యస్య నాపరోక్షజ్ఞానజనకత్వం । ఏతేన ప్రత్యక్షప్రమాకరణం ప్రత్యక్ష ప్రమాణం। ప్రమాచాత్ర చైతన్యమేవ। చైతన్యం చ త్రివిధం - అన్తఃకరణావచ్ఛిన్న చైతన్యం వృత్త్యవచ్ఛిన్నచైతన్యం విషావచ్ఛిన్న చైతన్యం చేతి। యదా త్రయాణామైక్యం - తదా సాక్షాత్కారః। తదపి నిర్విశేషవిషయమేవ। అభేదమేవ గృహ్ణాతీత్యాది కుదృష్టికల్పనా నిరస్తా।

దశమస్త్వమసి" అను వాక్యార్థముకూడ ప్రత్యక్షము కాదా అని శంకించరాదు. ఈ వాక్యములలోలోని "త్వమ్:" అనుదాని యర్థము ప్రత్యక్షమే యయమినను "దశమోసి" అను పదముల యర్థజ్ఞానము వాక్యజన్యమే యగును. "దశమోసి" అను వాక్యార్థజ్ఞానము ప్రత్యక్షమేయన్నచో "ధర్మవాంస్త్వమసి" అను వాక్యార్థజ్ఞానముకూడ ప్రత్యక్షమనవలసివచ్చును. అది యంగీకార్యము కాదుకదా! కావుననే తత్త్వమసి' అను వాక్యముగూడ అపరోక్ష జ్ఞానమును గల్గించును.

ఇట్లు చెప్పుటవలన "ప్రత్యక్ష ప్రమాకరణము ప్రత్యక్ష ప్రమాణము ప్రమయు నాత్మ చైతన్యమే. చైతన్యము అంతఃకరణావచ్ఛిన్న చైతన్యము. అంతఃకరణవృత్త్యవచ్ఛిన్న చైతన్యము, విషయావచ్ఛిన్న చైతన్యము అని ముివ్విధములు. ఎప్పుడీ మూడింటికిని ఐక్యము కల్గునో అపుడు సాక్షాత్కారమగును. అదియు నిర్విశేషవిషయకమే. అభేదమునే గ్రహించును." ఇత్యాదికమగు కుదృష్టికల్పనము నిరస్తమయినదియగును.

(అంతఃకరణావచ్ఛిన్న చైతన్యమునఁ బ్రమాతృచైతన్యమనియు, అంతఃకరణవృత్త్యవచ్ఛిన్న చైతన్యమునఁ బ్రమాణచైతన్యమనియు, విషయావచ్ఛిన్న చైతన్యమును విషయచైతన్యమనియు వ్యవహరింతురు. తటాకోదకము కాలువద్వారా వెడల కేదారమునబడి కేదారాకారముగాఁ బరిణమించినట్లే అంతఃకరణము ఇంద్రియములద్వారమున ఘటాదివిషయ దేశమునుబొంది ఘటాద్యాకారముగాఁ బరిణమించును. అట్టి పరిణామమునే వృత్తియందురు. ఘటాదివిషయావచ్ఛిన్న చైతన్యమును ఘటాద్యాకారముగాఁ బరిణమించిన యంతఃకరమవృత్త్యవచ్ఛిన్న చైతన్యమును ఒక ప్రదేశమునఁ గలసియుండుటచే నారెండు చైతన్యములును ఒక్కటియేయగును. అవి రెండును ఏకప్రదేశమున నుండుటచే నభిన్నములు. అయంఘటః= ఇది ఘటము ఇత్యాది ప్రత్యక్ష స్థలమున ఘటాకారవృత్తి ఘటసంయోగి కావున ఘటావచ్ఛిన్న చైతన్యవత్తయవచ్ఛిన్న చైతన్యములు అభిన్నములగుటచే ఘటప్రత్యక్షము కల్గెను - అని మాయావాదుల మతము)

నిర్వికల్పకం నామజాత్యాదియోజనాహీనం వస్తుమాత్రావగాహి కిఞ్చిదిదమితిజ్ఞానమితి నైయాయికానాం మతమపి।

"పేరు జాతి మున్నగువాని సంబంధములేని కేవలవస్తుగ్రాహిజ్ఞానము నిర్వికల్పకము" అను నైయాయికమతము నిరస్తమయ్యెను. నిర్వికల్పకము సవిశేషవిషయకమేయనియు సవికల్పకమును నిర్వికల్పకము నందనుభూత మగు విశేషమునకు అనువృత్తిజ్ఞానము మాత్రము అధికమనియు నిర్విశేషమునకు అనువృత్తిజ్ఞానము మాత్రము అధికమనియు నిర్విశేషమునకు గ్రహణమే యసంభావ్యమనియు నిరూపింపబడియేయున్నదిగదా! గుణసంస్థానాదివిశిష్ట ప్రథమపిండగ్రహణమే నిర్వికల్పకమనబడునుగదా!

నను కాణాదం పాణినీయం చ సర్వశాస్త్రోపకారకమిత్యుక్తత్వాత్ కథం గౌతమమతనిరాస ఇతిచేత్, ఉచ్యతే - న కార్త్స్న్యేనాన్యమతనిరాసః క్రియతే - యావదిహ యుక్తియుక్తం - తావత్స్వక్రియతే - పరికల్పిత తటాకోపజీవనవత్। నఖలు తటాకస్థపఙ్కోపిస్స్వీక్రియతే। అతః పరమాణుకారణత్వం వేదపౌరుషేయత్వం, ఈశ్వరానుమానికత్వం, జీవవిభుత్వం, సామాన్యవిశేషసమవాయానం పదార్థత్వేనస్వీకారః। ఉపమానాదేః ప్రమాణత్వకల్పనం, సఙ్ఖ్యాపరిమాణపృథక్త్వపరత్వాపరత్వ గురుత్వద్రవ్యత్వాదీనాం పృథగ్గుణత్వకల్పనం, దిశోపిద్రవ్యత్వకల్పన, మిత్యాది సూత్రకారాది విరుద్ధప్రక్రియానాస్మాభిస్స్వక్రియతే - అవిరుద్ధానిస్వీక్రియన్త ఇతి నవిరోధః।

"కాణాదం పాణినీయంచ సర్వశాస్త్రోపకారకమ్" అని చెప్పబడియుండగా సర్వశాస్త్రోపకారకమగు గౌతమమునిమతమును మాత్రము నిరసించుట యెట్లని శంకింపరాదు. మేము సంపూర్ణముగా వారి మతమును నిరసింపలేదు. దానియందెతవరకు యుక్తియుక్తమో అంతవరకును గ్రహింతుము.

ఇతరమును ద్యజింతుము. పరకల్పితతటాకమునందలి జలమును బరిగ్రహింతుముగాని యందలి పంకమునుగూడ గ్రహింపముకదా! అందువలన జగత్తునకుఁ బరమాణుకారణత్వము, వేదము పురుషనిర్మితమనుట, ఈశ్వరుడు అనుమానప్రమాణసిద్ధుఁడనుట, జీవుడు విభుపదార్థమనుట, సామాన్యము, సమవాయము, విశేషము అనువానిని బ్రత్యేకపదార్థములని గ్రహించుట, ఉపమానాదులు వేరుగాఁ బ్రమాణములనుట, సంఖ్య, పరిమాణము, పృథక్త్వము, పరత్వాపరత్వములు, గురుత్వము, ద్రవ్యత్వము, మున్నగువానికి వేరుగా గుణత్వాంగీకారము, దిక్కును ద్రవ్యమనుట మున్నగు సూత్రకారవిరుద్ధప్రక్రియను మేమంగీకరింపము. కావున నిది విరుద్ధము కాదు.

వేదవాక్యము పౌరుషేయమనియును, ననుమానప్రమాణముచే గొందఱు సాధింపఁబూనుదురు. అది యిట్లు - "వేదవాక్యము కావున, అస్మదాదులవాక్యమువలెనే" అని యనుమానమును వారు చూపుదురు. కాని యీయనుమానము సరికాదు. ఈ హేతువునకనుగ్రాహకమగు ననుకూల తర్కము లేదు. అనగా వాక్యమయినంత మాత్రమున సకర్తృకము కావలయు నను నియమము లేదని భావము. కావున నీదేతువుచే ననుమానము సిద్ధింపదు. "వాచా నిరూపనిత్యయా" అను శ్రుతివిరోధమునుబట్టి యీహేతువు కాలాత్యయాపదిష్టమును అగుచున్నది. కావున వేదము పౌరుషేయము కాదు. కర్తయెవ్వరో తెలియఁ బడకపోవుటచేతఁగూడ వేదము అపౌరుషేయమగను. "జీర్ణకూపాదులకర్త తెలియబడనంతమాత్రమున నవి యకర్తృకములనరాదుగదా అట్లే వేదముల విషయమునను కర్త తెలియబడనంతమాత్రమునఁ గర్త తెలియఁబడవలసియుండఁగా దెలియఁబడలేదుకావున వేదము అపౌరుషేయమే యగును. పరమర్షులు వేదమపౌరుషేయమని చెప్పుచుండుటయు దీనికి సమర్థకము. "సర్వవేదములను భగవంతుడే సృజించియుండగా మన్వాదులు దానిని గప్పిపుచ్చిర"నుట యయుక్తము. మహాత్ములును సత్యనిష్ఠులును అగు ఋషులు భగవంతునింగూడ నపలాపము చేయుదురనుట సంభవింపదు. కావున వేదములు అపౌరుషేయములని సిద్ధించెను. ఈశ్వరుడు శబ్దప్రమాణవేద్యుండని

స్థాపింపబడుటచే ననుమానవేద్యుడనుట యంగీకరింపము. మిగిలిన జీవవిభుత్వము జీవప్రకరణమున ఖండింపబడును.

ఇతి యతీన్ద్రమతదీపికాయాం ప్రత్యక్షనిరూపణంనామ ప్రథమోవతారః॥

ఇది ప్రత్యక్షనిరూపణమనఁబడు ప్రథమావతారము.

ద్వితీయోవతారః

అథానుమానం నిరూప్యతే - వ్యాప్యస్యవ్యాప్యత్వానుసన్ధానాత్ వ్యాపకవిశేషప్రమితిరనుమతిః। తత్కరమమనుమానం। వ్యాప్యస్య - ధూమస్య అగ్నివ్యాప్యత్వానుసన్ధానాద్వ్యాపకవిశేషప్రమితిః - వహ్ని ప్రమితిః। అనధికదేశవ్యాప్యం - తత్ప్రతిసమ్బన్ధివ్యాపకమితితేన నిరుపాధికతయా నియతసమబన్ధో వ్యాప్తిరిత్యుక్తం భవతి। సేయం యత్రధూమస్తత్రవహ్నిరితి వ్యాప్తిర్భూయో దర్శనేన గృహ్యతే।

ఇంక ననుమానప్రమాణము నిరూపింపబడుచున్నది. వ్యాప్యమగు వస్తువునకు వ్యాప్యత్వముగలదని తెలిసికొనుటవలన వ్యాప్యకవిశేషమును దెలిసికొనుట యనుమితియగును. అట్టి యనుమితికి కరణమగునది యనుమానమగును. ధూమమునకు వహ్నివ్యాప్యత్వము గలదని తెలిసికొనుటవలన వ్యాపకమగు వహ్నిని ఊహించుట యనుమితియగునని భావము. అనధికదేశకాలములందు నియమితముగానుండునది వ్యాప్యమనియు, అన్యూనదేశకాలములయందు నియమితముగానుండునది వ్యాపకమనియు గ్రాహ్యము. వ్యాపకముతో అవినాభూతమగునది అనగా వ్యాపకమును విడచియుండనిది వ్యాప్యమనియు దానికిఁ బ్రతిసంబంధియగునది వ్యాపకమనియు తేలినది.

(ఒక హేతువుచే నొకసాధ్యము నూహించుట అనుమితి యగును. అందు హేతువు వ్యాప్యము, సాధ్యము వ్యాపకమును అగును. ధూమముచే నగ్నినూహించుట దీనికుదాహరణముగదా! ఇందు ధూమము హేతువు. అది వ్యాప్యయము. వహ్ని సాధ్యము. అది వ్యాపకము. సాధ్యము ఉన్నచోట్లకంటె నధికదేశమున నుండక సాధ్యము ఉన్నచోట్ల మాత్రమే యుండునది వ్యాప్యమగును. ధూమమను హేతువు సాధ్యమగు

నగ్నియున్నచోట్లనేయుండును. అగ్నిలేనిచోట యుండదు. కాన నది వ్యాప్యమగుచున్నది. సాధ్యమగు వహ్ని హేతువగు ధూమము ఉన్నచోట్ల తప్పక ఉండును. అంతియకాక ధూమములేని అయోగోలకమునందును ఉండును. కాన నగ్నివ్యాపకమగుచున్నది. కావున నధికదేశవృత్తి వ్యాపకమనియు, నల్పదేశవృత్తి వ్యాప్యమనియు జెప్పబడును. కనుకనే ధూమమున్నచో నగ్నియుండునని యూహింపబడుచున్నది.)

నిరూపాధికముగానున్న నియతసంబంధము వ్యాప్తియగును. "ఎచట ధూమమున్నచో నచట వహ్ని గలదు" అనురీతిగల యీవ్యాప్తి లోకమునఁ దఱచుగాఁ జూచుటవలనఁ దెలియఁబడుచున్నది. అగ్ని ధూమములను పలుసార్లుచూచుటవలన "అగ్నియున్నచోటనే ధూమముండును. అగ్నిలేనిచోట ధూమముండదు. కావున ధూమమున్నచో నగ్ని యుండును" అని వ్యాప్తి తెలియును.

వ్యాప్తిర్ద్వివిధా - అన్వయవ్యతిరేకభేదాత్। సాధనవిధౌ సాధ్యవిధిరూపేణ ప్రవృత్తావ్యాప్తిరన్వయ వ్యాప్తిః - యథాయోయో ధూమవాన్ - ససోఽగ్నిమానితి। సాధ్యనిషేధే సాధననిషేధరూపేణ ప్రవృత్త్యావ్యతిరేకవ్యాప్తిః - యథాయోఽనగ్నిః - సనిర్ధూమఇతి।

ఈవ్యాప్తి అన్వయవ్యాప్తి యనియు, వ్యతిరేకవ్యాప్తియనియు, రెండు విధములు. సాధనస్థితివలన సాధ్యస్థితిరూపమయిన వ్యాప్తి యన్వయవ్యాప్తి యగును. "ఏదేది ధూమము కలదియో నదియెల్ల నగ్ని కలది" అనురీతి నది యుండును. సాధ్యనిషేధము కలుగగా సాధననిషేధరూపమగు "ఏది యగ్ని లేనిదో నదియెల్ల పొగ లేనిది" అనురీతి గలది వ్యతిరేకవ్యాప్తియగును. (ఇట "ధూమములేనిదియెల్ల నగ్ని లేనిది" అను రీతిగలది వ్యతిరేకవ్యాప్తియని భ్రమపడరాదు.)

సేయముభయవిధావ్యాప్తిరుపాధిసమ్బేదుష్టా. సాధ్యవ్యాపకత్వేసతి సాధనావ్యాపక ఉపాధిః। యథావహ్నినాధూమే సాధ్యమానే ఆర్ద్రేన్ధన సంయోగ ఉపాధిః। మైత్రీతనయత్వేనశ్యామత్వే సాధ్యమానేశాకపాకజత్వ ముపాధిః।

ఈరెండు విధములగు వ్యాప్తియు "నుపాధి" గలదగుచో దోషయుక్తమగును. అనఁగా నట్టివ్యాప్తి సరియయినదికాదనియు దానివలన సరియగు ననుమితి కలుగదనియు తెలియనగును. సాధ్యవ్యాపకమయి సాధనావ్యాపకమగునది యుపాధియగును. "ఇది యగ్నికలది కావున ధూమము కలదగును" అను ననుమితియందు ఆర్ద్రేంధనసంయోగము ఉపాధియగును. ఎచ్చటనెచ్చట ధూమముండునో, అచ్చటనచ్చటనెల్ల నార్ద్రేంధనసంయోగ ముండును. కావున నిది సాధ్యవ్యాపకమయ్యెను. సాధనమగునగ్ని యున్నచోట్లనెల్ల నార్ద్రేంధనసంయోగమునకు సాధనావ్యాపకత్వమును గలదు. కావున (ధూమవాన్ - వహ్నేః) "వహ్నియున్నదికావున ధూమము కలదు" అను ననుమానమున నార్ద్రేంధనసంయోగము ఉపాధియగుచున్నది. కావున నీహేతువు ఉపాధిదుష్టమయ్యెను. ఇట్లే "వీడు మైత్రీతనయుడు కావున నల్లనివాడు" అను ననుమానమున శాకపాకజత్వముపాధియగును. శ్యామత్వమునకు శాకపాకజత్వము వ్యాపకమేయగుచు మైత్రీతనయత్వమునకు అవ్యాపకమగుచున్నందున నిదియుపాధియయ్యెను.

స చోపాధిర్ద్వివిధః - నిశ్చితశ్శఙ్కితశ్చేతి। నిశ్చితోయథా - విప్రతిపన్నా సేవా దుఃఖహేతుః - సేవాత్వాత్ - రాజసేవాదిత్యత్ర పాపారబ్ధత్వముపాధిః - అయంచేశ్వర సేవాయాం నాస్తీతి నిశ్చయాత్। శఙ్కితోయథా - విప్రతిపన్నో జీవః ఏతచ్ఛరీరావసానేముక్తిమాన్ - నిష్పన్న సమాధిత్వాత్ - శుకాదివదిత్యత్ర కర్మాత్యన్తపరిక్షయః - స చ నిష్పన్నసమాధౌ విప్రతిపన్నే జీవే అస్తినాస్తీతి సన్దిగ్ధత్వాచ్ఛఙ్కితోపాధిః। అతో నిరుపాధిక సమ్బన్ధవదావ్యాప్యమితి సిద్ధమ్।

నిశ్చితము, శంకితము అని ఆయుపాధి రెండువిధములు. ఉదా --- "సేవ దుఃఖహేతువు, సేవ కావున, రాజసేవవలె" అనుచోట బాపార్ధ్బము ఉపాధియగును. పాపార్ధ్బత్వము దుఃఖహేతుత్వమునకు వ్యాపకమగుచు సేవకు అవ్యాపకమయినది కావున నుపాధియయ్యెను. ఈ పాపార్ధ్బత్వము ఈశ్వరసేవ యందు "లేదు" అను నిశ్చయము కలది కావున నిశ్చితోపాధియగును. "జీవుడీ శరీరావసానమున ముక్తిఁ బొందును. నిష్పన్నసమాధి కావున, శుభాదులవలె" అను స్థలమున కర్మాత్యంతపరిక్షయము ఉపాధియగును. నిష్పన్నసమాధియగు జీవునియందుఁ గర్మాత్యంత పరిక్షయము ఉన్నదో లేదో నిశ్చయము లేదు కావున నిది శంకితోపాధియగును. కావున నిరుపాధికసంబంధవత్తు వ్యాప్యమగునని సిద్ధించెను.

వ్యాప్యం - సాధనం లిఙ్గమిత్యనర్థాన్తరం। తస్య ద్వేరూపే అనుమిత్యఙ్గభూతే - వ్యాప్తిః పక్షధర్మతా చేతి। పఞ్చరూపాణ్యపి సన్తి - తానిచ పక్ష ధర్మత్వం, సపక్షేసత్త్వం, విపక్షాద్వ్యావృత్తిః, అబాధితవిషయత్వం, అసత్ప్రతి పక్షత్వం, చేతి। సిషాధయితధర్మ విశిష్టో ధర్మీ పక్షః। యథాగ్నిమత్త్వాది సాధనే పర్వతాధిః। సిషాధయిషితధర్మసజాతీయవాన్ సపక్షః - యథామహానసాదిః। సాధ్యతజ్జాతీయశూన్యో విపక్షః - యథా మహాహ్రదాదిః। ప్రబలప్రమాణేన పక్షేనిశ్చిత సాధ్యాభావవత్త్వం బాధిత విషయత్వం - యథామహాహ్రదోగ్నిమా నిత్యాదిః। తదభావవత్త్వమబాధిత విషయత్వమ్। సమబలతయాప్రతీయమాన-ప్రమాణ ప్రమాణోపరోధాబావో సత్ప్రతిపక్షత్వమ్।

వ్యాప్యము సాధనమగును. లింగమన్నను, సాధనమే. సాధనశబ్దములు పర్యాయపదములని భావము. అట్టి సాధనమునకు అనుమిత్యంగభూత ములయిన వ్యాప్తి, పక్షధర్మత, యను రెండు రూపములు గలవు. 1. పక్షమునందుండుట, 2. సపక్షమునందుండుట, 3. విపక్షము లేకుండుట, 4. అబాధితవిషయత్వము, 5. అసత్ప్రతిపక్షత్వము అను నయిదురూపములును గలవు. సాధింపదలంచిన ధర్మముతోఁ గూడిన ధర్మి పక్షమనబడును.

సాధింపదలచిన ధర్మమనగా, "పర్వతో వహ్నిమాన్" ఇత్యాదులయందు వహ్న్యాదికము. దానితోగూడిన ధర్మియనఁగా పర్వాదికము. అది పక్షమనంబడును. పర్వతమునందు వహ్నిని సాధింపదలచినపుడు పక్షము పర్వతము. అట్టి వహ్ని ప్రసిద్ధముగాగల మహానసాదికము సపక్షము అగును. "సిసాధయిషిత సజాతీయధర్మవాన్ సపక్షః" అనఁగా సాధింపదలచిన వహ్నికి సజాతీయమగు వహ్నిగల మహానసాదికము సపక్షము. సాధ్యముగాని, దాని సజాతీయముగాని, లేనిది విపక్షము. వహ్నియనుసాధ్యములేని హ్రదము విపక్ష మగును. ప్రబలమగుప్రమాణముచే పక్షమునందు నిశ్చయముగా సాధ్యము లేకుండుట బాధితవిషయత్వము. హ్రదమునందగ్నిని సాధింపఁదలంచునపుడు అందగ్నిలేకుండుట ప్రబలమగు ప్రత్యక్షప్రమామసిద్ధము కావున నది బాధిత విషయత్వమగును. అట్టిది లేకుండుట అబాధితవిషయత్వ మగును. సమ బలములుగాగానవచ్చు రెండు ప్రమాణములయొక్క ఉపరోధము లేకుండుట అసత్ప్రతిపక్షత్వము. వ్యాప్యము ఇట్టి పంచరూపములు గలదియు నగును.

ఏవం భూతం వ్యాప్యం ద్వివిధం - అన్వయవ్యతిరేకి, కేవలాన్వయి భేదాత్. పూర్వోక్తపఞ్చరూపో పపన్నం వ్యాప్యమన్వయవ్యతిరేకి. యథా - పర్వతోఽగ్నిమాన్ - ధూమవత్త్వాత్ - యోయోధూమవాన్ససోగ్నిమాన్ - యథా మహానసః - యోఽనగ్నిస్సనిర్ధూమః - యథాహ్రదఇతి।

ఈవ్యాప్యము అన్వయవ్యతిరేకియనియు, కేవలాన్వయియనియు మరల రెండువిధములు. వెనుక చెప్పిన అయిదురూపములుగల వ్యాప్యము "అన్వయవ్యతిరేకి" యగును ఎట్లన (పర్వతో వహ్నిమాన్ ధూమాత్ యోయో ధూమవాన్ ససోఽగ్నిమాన్ యథా మహానసః - **యోఽనగ్ని స్సనిర్ధూమః - యథాహ్రదః**") ధూమమున్నదిగావునఁ పర్వతము వహ్ని గలది. ధూమముగలది యెల్ల వహ్నిగలది యగును, వంటయింటివలె. అగ్నిలేనిది పొగలేనిది యగును, మహాహ్రదము వలె. ఇందు పంచరూపములుగల వ్యాప్యము ధూమమగును. కావున నిది యన్వయవ్యతిరేకియగును. ఇట పక్షమగు పర్వతమునను సపక్ష

మగు మహానసమునను ధూమము గలదు. విపక్షమగు మహాహ్రదమున ధూమము లేదు. పర్వతమున నగ్నిలేదని ప్రబలప్రమాణానంతరము సూచింప లేదుగాననబాధితవిషయత్వమును గలదు. సమబలప్రమాణాంతర విరోధము లేదు. కావున నసత్ప్రతిపక్షత్వమును గలదు. ఇట్టిది పంచరూపోపపన్నమగు లింగము.

తాదృశమేవ విపక్షరహితం వ్యాప్యం కేవలాన్వయి, యథా బ్రహ్మశబ్దవాచ్యం - వస్తుత్వాత్ - ఘటవత్। విపక్షాభావాత్ కేవలాన్వయిచ తు రూపోపపన్నమ్। కేవలవ్యతిరేకిణి సాధ్యాప్రసిద్ధే- స్తద్వ్యతిరేకవ్యాప్తిర్దుర్గ్రహా। అతః కేవలవ్యతిరేకినిరాసః। కేవలాన్వయి అన్వయవ్యతిరేకిచాత్యన్తా- తీన్ద్రియార్థగోచరం నిరస్తమ్।

విపక్షరహితమగు వ్యాప్యము కేవలాన్వయి యగును. ఎట్లన "బ్రహ్మశబ్దవాచ్యము వస్తువు కావున ఘటమువలె" ఇట విపక్షము ఉండదు. శబ్దవాచ్యముకానిది ఎచటను ఉండదు కావున అగ్న్యనుమానము నందు హ్రదమువలె ఇట విపక్షము కానరాదు. కావున నిట నాల్గురూపములేయుండును. విపక్షాసత్వమున కుదాహరణము లభ్యముకదా కేవలవ్యతిరేకియను ఒకభేదము సంభవింపదు. కేవలవ్యతిరేకియందు సాధ్యము అప్రసిద్ధము కావున వ్యతిరేకవ్యాప్తి లభింపదు. కావున కేవలవ్యతిరేకియను భేదముండదు.

తదేతదనుమానంస్వార్థం పరార్థంచేతి ద్వివిధం విభజ్య కేచిదాహుః। సర్వేషామనుమానానాం స్వప్రతిసన్ధానాదిబలేన ప్రవృత్తతయా స్వవ్యవహారసూత్రహేతుత్వమితి స్వార్థానుమానమేవేత్యపరే।

ఈ యనుమానము స్వార్థము పరార్థము అని రెండువిధములని కొందఱు చెప్పుదురు. అనుమానములన్నియు తనయొక్క వ్యాప్తిజ్ఞానాదులవలననే ప్రవర్తించుటవలన స్వవ్యవహారమాత్ర హేతువులగును.

కాన స్వార్థానుమానమేకాని పరార్థానుమానములేదని మఱికొందఱందురు.

(స్వార్థానుమానము - తాను తఱచుగాఁ జూచుటచేత వహ్నిధూమములకు వ్యాప్తినిగ్రహించి పర్వతసమీపమునకుఁ బోయినపుడచట నగ్నిగలదా లేదా యని సంశయించి ధూమమునుచూచి వ్యాప్తిని స్మరించి పర్వతమున వహ్న్యనుమితిని గావించును. ఇట్లు తన వ్యాప్తిజ్ఞానము తనకు మాత్రమే వహ్నినిశ్చయమును గల్గించుట స్వార్థానుమానమగును. పరార్థానుమానము - తాను ధూమమువలన వహ్నిని అనుమానించి ఇతరులకుఁ దెలియుటకయి పంచావయవ వాక్యమును బ్రయోగించి బోధించుట పరార్థానుమాన మనంబడును. ఇందుఁబంచావయవవాక్యప్రయోగముచే నితరునికిని అగ్నిప్రతిపత్తి కల్గును.)

తదనుమానబోధకవాక్యం ప్రతిజ్ఞాహేతూదాహరణోపనయననిగమనరూప పఞ్చావయవ సంయుక్తమ్। తత్ర పక్షవచనం ప్రతిజ్ఞా - యథాఽగ్నిమానితి। లిఙ్గవచనం హేతుః - యథా ధూమవత్త్వా దితి। వ్యాప్తినిర్దేశపూర్వకం దృష్టాన్తవచనముదాహరణం, తద్ద్వివిధం - అన్వయవ్యతిరేకభేదాత్। యోయో ధూమవాన్సోగ్నిమానిత్యన్వయోదాహరణమ్। యోఽనగ్నిస్సన్నిర్ధూమఇతి వ్యతిరేకోదాహరణమ్। దృష్టాన్తావమర్శనేనవ్యాప్తతయాపక్షే హేతూపన్యాస వాక్యముపనయః। అయంచ నతథానిర్ధూమఇతి వ్యతిరేకోపనయః। హేతు పూర్వకం పక్షే సాధ్యోపసంహారవాక్యం నిగమనమ్। ఏతదపి ద్వివిధం - యథా తస్మాదగ్నిమానితి, అయం నిరగ్నిర్నభవతీతి। ఏవం పఞ్చావయవ వాదినో నైయాయికాః। ప్రతిజ్ఞాహేతూదాహరణరూప త్ర్యవయవవాదినో మీమాంసకాః। ఉదాహరణోపనయరూపావయవద్వయవాదినస్సౌగతాః।అస్మాకంత్వనియమః - క్వచిత్పఞ్చావయవాః। క్వచిత్త్రయోవయవాః। క్వచి ద్ద్వావవయవౌ - ఉదాహరణోపనయాభ్యామేవ వ్యాప్యత్వపక్షధర్మత్వయో స్సిద్ధత్వాత్తావతై వానుమిత్యుపపత్తేః। మృదుమధ్యమకఠోర ధియాం విస్తరసఙ్గ్రహాభ్యాం వ్యవహార ఉపపద్యేత ఇత్యనియమఏవ। ఏవం పఞ్చావయవయుక్త స్సద్ధేతురేవవహ్న్యనుమాపకః। సద్ధేతురిత్యుక్తత్వాత్ ధూమసదృశధూళీపటలా

న్నవహ్న్యనుమితిః।

ఈ యనుమానబోధకవాక్యము ప్రతిజ్ఞ హేతువు, ఉదాహరణము, ఉపనయము, నిగమనము అను నయిదవయవములతోఁ గూడియుండును. అందు 1. "పర్వతము వహ్ని కలది" అను సాధ్యముకలదిగా పక్షమునుఁ జెప్పువాక్యము ప్రతిజ్ఞయగును. 2. "ధూమముకలది కనుక" అనురీతిని లింగమునుజెప్పుట హేతువగును. 3. వ్యాప్తిని నిర్దేశించుచు దృష్టాంతమును జూపుట యుదాహరణమగును. అది యన్వయి - వ్యతిరేకి - యని రెండువిధములు. "ధూమముగలదెల్ల నగ్నికలదగును - మహానసమువలె" ననునది యన్వయోదాహరణము. 'మహాహ్రదమువలె నగ్నిలేనిదియెల్లఁ బొగలేకయుండును" అనునది వ్యతిరేకో- దాహరణము. దృష్టాంతమును జూపుచుఁ బక్షమునందు హేతువునుపసంహరించు వాక్యము ఉపనయ- మగును. ఇదియు నన్వయవ్యతిరేకభేదముచే రెండువిధములు. "అట్లే ఇదియు ధూమము గలది" యనుట యన్వయోపనయము. "అట్లే ఇదియు నిర్ధూమము కాదు" అనుట వ్యతిరేకోపనయము. హేతు- పూర్వకముగాఁ బక్షమునందు సాధ్యమునుపసంహరించుచుఁ జెప్పిన వాక్యము నిగమనవాక్యము. ఇదియు నట్లే రెండువిధములు. "ఆకారణముచే నిది యగ్ని కలది" యనుట యన్వయనిగమనము. "అందుచే నిది యగ్నిరహితము కాదు" అనువాక్యము వ్యతిరేకనిగమన వాక్యము. ఇట్లు నైయాయికులు పంచావయవయుక్తమగు వాక్యమే పరిపూర్ణోపదేశమని యందురు. 1. పర్వతో వహ్నిమాన్ 2. ధూమాత్, 3. యోయోధూమావాన్ సస వహ్నిమాన్ యథా మహానసః, 4. తథాయం ధూమవాన్, 5. తస్మాదయం వహ్నిమాన్ - ఇది సంస్కృతపంచావయవవాక్యము. దీనినే న్యాయమందురు.

ప్రతిజ్ఞాహేతూదాహరణములను మూఁడే యవయవములని మీమాంసకుల మతము. ఉదాహరణము ఉపనయము అను రెండే అవయవములని బౌద్ధులు పలుకుదురు. మా మతమున నవయవముల సంఖ్యానియమము లేదు. కొన్నియెడల వాక్యము పంచావయవము.

కొన్నియెడల త్ర్యవయవము, కొన్నియెడల ద్వ్యవయవము గూడ నుండును. ఉదాహరణము ఉపనయము అను రెండింటితోడనే వ్యాప్తిపక్షధర్మములు సిద్ధించునుగావున నంతమాత్రముచేతనే యనుమితి యుపపన్నమగుటచేతను ద్వ్యవయవమనుటయుఁ గుదురుచున్నది. సూక్ష్మబుద్ధులకు సంగ్రహముగను, మందబుద్ధులకకు విస్తరముగను వ్యవహారము సంభవించునుగాన నవయవ సంఖ్యానియమము లేకుండుటయు నుచితమే యగును. ఇట్లు పంచావయవసంయుక్తమగు సద్ధేతువు మాత్రమే వహ్న్యనుమాపకమగును. "సద్ధేతువ"నుటచేఁ బొగవలెఁ గానవచ్చు ధూళిసమూహమువలన నగ్న్యనుమితి సంభవింపదు.

అన్యే హేతువదవభాసమానా హేత్వాభాసాః। తేచాసిద్ధవిరుద్ధానైకాన్తిక ప్రకరణ సమకాలాత్యయాపదిష్ట భేదాత్పఞ్చ ప్రకారాః। తత్రాసిద్ధస్త్రివిధః - స్వరూపాసిద్ధ ఆశ్రయాసిద్ధో వ్యాప్యత్వాసిద్ధశ్చేతి। స్వరూపాసిద్ధోయథా-నిత్యో జీవః - చాక్షుషత్వాత్ - ఘటవత్। ఆస్రయాసిద్ధస్తు - వ్యోమారవిన్దం సురభి - అరవిన్దత్వాత్ - సరోజారవిన్దవత్। వ్యోమారవన్దమాశ్రయః - సచాసిద్ధః। వ్యాప్యత్వాసిద్ధోద్వివిధః - ఏకోవ్యాప్తిగ్రాహక ప్రమాణాభావాత్। అపరస్తు ఉపాధిసద్భావాత్। ఆద్యోయథా - యత్సత్ - తత్క్షణికమితి - క్షణికత్వ సత్త్వయోర్వ్యాప్తిగ్రాహక ప్రమాణాసిద్ధేః। ద్వితీయో యథా - అగ్నిషోమీయ హింసా అధర్మసాధికా - హింసాత్వాత్ - క్రతుబాహ్యహింసావదితి। అత్రనిషిద్ధత్వముపాధిః - అతోహింసాత్వ హేతుస్సోపాధికః।

యథార్థముగా హేతువులుకాకయు హేతువులవలెఁ గానవచ్చునని హేత్వాభాసములనఁబడునవి కొన్ని కలవు. అవి అసిద్ధము, విరుద్ధము, అనైకాంతికము, ప్రకరణసమము, కాలాత్యయాపదిష్టము అని అయిదువిధములు. అందు అసిద్ధము, విరుద్ధము అనైకాంతికము, ప్రకరణసమము, కాలాత్యయాపదిష్టము అని అయిదు విధములు. అందు అసిద్ధము స్వరూపాసిద్ధము, ఆశ్రయాసిద్ధము, వ్యాప్యత్వాసిద్ధము అని

ముివ్విధములు. ఘటమువలె జీవుఁడనిత్యుఁడు చక్షుర్విషయుఁడు కావున. (జీవః అనిత్యః - చాక్షుషత్వాత్ - ఘటవత్) అనునది స్వరూపాసిద్ధమున కుదాహరణము. ఇట జీవునియందు చాక్షుషత్వమనఁబడు హేతుస్వరూపము సిద్ధింపలేదు కావున నీహేతువు స్వరూపాసిద్ధమగును. "అరవిందము కావునఁ దటాకారవిందమువలె వ్యోమారవిందము పరిమళయుక్తము" (వ్యోమారవిన్దం సురభి అరవిన్దత్వాత్ - సరోజారవిన్దత్వాత్). ఇది యాశ్రయాసిద్ధమున కుదాహరణము. అరవిందత్వమనఁబడు హేతువునకాశ్రయమగు వ్యోమారవిన్దము అసిద్ధముకావున నీహేతువు ఆశ్రయాసిద్ధమయ్యెను. వ్యాప్యత్వాసిద్ధము రెండువిధములు. వ్యాప్తిగ్రాహకప్రమాణము లేనందున నొకచో వ్యాప్యత్వాసిద్ధము కాననగును. మఱియొకచో "నుపాధి" యుక్తమగుటచే వ్యాప్యత్వాసిద్ధమగును. ఏది సత్పదార్థమో యది క్షణికము అనుచోట మొదటి వ్యాప్యత్వాసిద్ధము గలదు. (యత్ సత్తత్ క్షణికమ్). ఇట క్షణికత్వసత్త్వములకు వ్యాప్తిగ్రాహకమగు ప్రమాణములేదు. ఇది క్షణికము - సత్తు కావున అను నీయనుమానమున "యత్రయత్ర సత్త్వం తత్రతత్ర క్షణికత్వం" అను వ్యాప్తి యప్రసిద్ధము. కాన నిది వ్యాప్యత్వాసిద్ధమగును. "క్రతుబాహ్య హింసవలె హింసకావున నగ్నీషోమీయహింసయు నధర్మసాధకయగును" (అగ్నీషోమీయ హింసా అధర్మ-సాధికా - హింసాత్వాత్ -క్రమబాహ్యహింసావత్). ఇట హేతువు ఉపాధిగ్రస్తము. ఇందు 'నిషేధ్యము"అను నుపాధిగలదు. ఈనిషేధ్యత్వము సాధ్యమగు నధర్మసాధకత్వమునకు వ్యాపకమును సాధనమగు హింసాత్వమునకు అవ్యాపకమును అగును. కావున నుపాధి యయ్యెను. కావున నుపాధిగ్రస్తవ్యాప్యత్వా- సిద్ధమునకిది యుదాహరణము.

విపరీత వ్యాప్తోహేతుర్విరుద్ధః - తద్యథా - ప్రకృతిర్నిత్యా - కృతకత్వాత్ - కాలవత్। కృతకత్వాత్ - కాలవత్। కృతకత్వహేతుస్సాధ్యాభావ వ్యాప్తః, సవ్యభిచారోఽనైకాన్తికః। సచద్వివిధః - సాధారణో ఽసాధారణ శ్చేతి। పక్షసపక్షవిపక్షవృత్తిస్సాధారణానైకాన్తికః - యథా శబ్దోనిత్యః - ప్రమేయత్వాత్ - కాలవత్। ఽసాధారణస్తు వపక్షవిపక్షాద్వ్యావృత్తః - యథాభూర్నిత్యా -

గన్ధవత్త్వాత్। ప్రకరమసమస్తసాధ్య విపరీతసాధకహేత్వన్తరవాన్ - యథా ఈశ్వరో నిత్యః - అనిత్యధర్మరహితత్వాత్, ఈశ్వరో ననిత్యః - నిత్యధర్మరహితత్వాదితి। అయమేవ సత్ప్రతిపక్షః। కాలాత్యయాపదిష్టోయథా - అగ్నిరనుష్ణః పదార్థత్వాత్ - జలవత్। అయంచ ప్రత్యక్షేణైవోష్ణత్వావధారణాద్బాధితః।

సాధ్యవిపరీత వ్యాప్తిగల హేతువు విరుద్ధమనఁబడును. కృతకము కావున కాలమువలె ప్రకృతి నిత్యము. (ప్రకృతిః నిత్యా - కృతకత్వాత్ - కాలవత్.) ఇట కృతకత్వము అను హేతువు సాధ్యాభావవ్యాప్తము. ఇట సాధ్యము నిత్యత్వము. నిత్యత్వాభావము సాధ్యాభావము. దానికి వ్యాప్తము కృతకత్వము అనగా నిత్యత్వమునకు హేతువుగాఁజెప్పఁబడిన కృతకత్వము నిత్యత్వాభావమునకు హేతువగుచున్నది. కావున నిది విరుద్ధము. అనైకాంతికమనఁగా వ్యభిచారయుక్తము. అది సాధారణము అసాధారణము అని ద్వివిధము. పక్షమునను సపక్షమునను విపక్షముననుగూడ నుండునది. సాధారణానైకాంతికము ప్రమేయమగుటవలన కాలమువలె శబ్దము నిత్యము. (శబ్దో నిత్యః - ప్రమేయత్వాత్ - కాలవత్.) ఇటఁ బ్రమేయత్వమను హేతువు పక్షమగు శబ్దమునను సపక్షమగు కాలమునను విపక్షమగు ఘటాదులయందును నుండును. కావున నిది సాధారణానైకాంతిక హేతువునకుదాహరణమయ్యెను. సపక్షమునను, విపక్షముననుగూడ నుండనిది యసాధారమానైకాంతికము గంధవతి కావున వ్యోమమువలె భూమి నిత్యము. (భూమిర్నిత్యా - గన్ధవత్త్వాత్ - వ్యోమవత్.) ఇట సపక్షమగు వ్యోమమునందును విపక్షమగు శబ్దాదుల యందునుగూడ గంధవత్త్వములేదు కావున నీహేతువు అసాధారణానైకాంతిక మయ్యెను. సాధ్యవిపరీతసాధకహేత్వంతరముకలది ప్రకరణసమమనబడును. నిత్యధర్మరహితుడగుటవలన నీశ్వరుడు అనిత్యుడు అను ప్రయోగమునకు అనిత్యధర్మరహితుడగుటవలన నీశ్వరుడు నిత్యుడు అనురీతిని ప్రయోగాంతరముగలదు. సాధ్యమగు ననిత్యత్వమునకు విపరీతమగు నిత్యత్వమును సాధించు అనిత్యధర్మరాహిత్యము అను హేత్వంతరము కలదగుటచే నిది సత్ప్రతిపక్షమను నామాంతరముగల ప్రకరణసమమను

హేత్వాభాసమయ్యెను. ప్రకరణమనఁగాఁ బక్షము. దానితో సమముకావున నీహేతువు ప్రకరణసమమయ్యెను. అనఁగా పక్షము సందిగ్ధసాధ్యకమయినట్లే యీహేతువును సాధ్యసాధనసమర్థ మగునో కాదోయని సందిగ్ధముగానుండును కావున నీహేతువు ప్రకరణసమమనఁబడెను. ఏహేతువునకు సంబంధించినపక్షము సాధ్యాభావము కలదగునో యాహేతువు కాలాత్యయాపదిష్టమగును. ఉదా: పదార్థము కావున జలమువలె నగ్ని చల్లనిది. (అగ్నిరనుష్ణః - పదార్థత్వాత్ - జలవత్) అనుచోట అగ్ని చల్లనిది కాదని ప్రత్యక్ష ప్రమామసిద్ధమగుటచే నిట పక్షము సాధ్యాభావవత్తు అయినది. కాన నీ హేతువు కాలాత్యయాపదిష్టము. దీనిని బాధయనియునందురు.

ఏవమనుమానేనిరూపితే ఉపమానాదేరనుమానాదావన్తర్భావః। యథా - అతిదేశవాక్యార్థం స్మరన్ యదాగోసాదృశ్యవిశిష్టపిణ్డం పశ్యతి - తదా తద్వాక్యార్థస్మరణ సహకృత గోసాదృశ్య విశిష్టపిణ్డజ్ఞానం జాయతే। తదుపమానమిత్యుచ్యతే। స్మరణరూపత్వాత్ప్రత్యక్షేన్తర్భావః। వ్యాప్తిగ్రహాపేక్షత్వాదనుమానేఽన్తర్భావః। వాక్యజన్యత్వాచ్ఛబ్దభేదేఽన్తర్భావ ఊహ్యః।

ఇట్లనుమానము నిరూపితమయ్యెను. ఉపమానాదులను అనుమానప్రమాణాదులందే యంతర్భవించును. ఉపమానమనఁగా అతిదేశ వాక్యార్థస్మరణసహకారముగల సాదృశ్యవిశిష్టపిండజ్ఞానము. తాను గవయ మృగము నెఱుంగకున్నను గవయము నెఱింగియున్నయొక ఆటవికునివలన "గవయము గోవువలెనుండును" అని తెలిసికొని యడవికిఁ బోయి ఆరణ్యకుడు చెప్పిన గవయము గోసదృశము అను వాక్యమును దలంచుకొనుచు గోవువంటి యొక జంతువునుజూచి ఇది గోసదృశమృగము అని దెలిసికొనును. ఆతిదేశవాక్యార్థస్మరణముతోఁ గూడిన యీగోసదృశపిండజ్ఞానమే యుపమాన మనంబడును. ఈ యుపమానమువలన "నిది గవయము" అను జ్ఞానము జనించును. దీనికే యుపమితి యందురు. ఉపమానమీ యుపమితికి కరణమని యాశయము. "గవయము గోవువలె నుండును" అను నారణ్యకుని వాక్యమును

అతిదేశవాక్యమని చెప్పుదురు. ఈ యతిదేశవాక్యములు మూడు విధములుగా నుండును. "గోసదృశము గవయము" అను వాక్యము సాధర్మ్యాతిదేశవాక్యము. "అశ్వము గోవువలె రెండుగా చీలియున్న డెక్కలు గలది కాదు" అను వాక్యము వైధర్మ్యాతిదేశవాక్యము. "పొడవగు కంఠముగలదియు వ్రేలాడు పెదవిగలదియు ముండ్లకొమ్మలను తినునదియు క్రమేలకము" ఇది అసాధారణధర్మాతిదేశ వాక్యము. ఇట్టి యతిదేశవాక్యార్థస్మరణముగలవ్యక్తి ఆయాసాదృశ్యాదులుగల మృగములను జూచి ఇది గవయము, ఇది అశ్వము, ఇది క్రమేలకము అని తెలిసికొనును - ఇదియే యుపమితి. ఈ యుపమితి కరణమగు నుపమానము అనుమానాదులలో నంతర్భవించును. ఇది స్మరణరూపము కావునఁ బ్రత్యక్షమున నంతర్భవించును. "ఏది గోసదృశమో యది గవయము" అను వ్యాప్తిజ్ఞానము నపేక్షించును గావున ననుమానమునందును అంతర్భవించును. "గోసదృశము గవయము" అనుప వాక్యమువలనఁ గలుగునది కావున శబ్దమునందును నంతర్భవించును.

అర్థాపత్తిర్నామ - దివా అభుఞ్జానస్య పురుషస్య పీనత్వదర్శనాద్రాత్రి భోజనం కల్ప్యతే। ఏతస్యా నుమానేన్తర్భావః।

అర్థాపత్తియుఁ బ్రమాణాంతరముకాదు. అది యనుమానముననే యంతర్భవించును. ఒక పురుషుడు బలిసియుండెను. కాని పగటిభోజనము చేయడు. అట్టివానిఁజూచి ఇతడు రాత్రియందు భోజనము చేయుచుండునని యూహించును. ఇది యర్థాపత్తియందురు. రాత్రి భోజనము చేయనిదే పగలు భోజనము చేయనివానికి బలిసియుండుట కుదరదుగావున రాత్రిభోజన మూహింపఁబడును. ఈ యర్థాపత్తియు ననుమానముననే యంతర్భవించును. పగలు భోజనముచేయకయు బలిసియుండుట అను హేతువుచే రాత్రిభోజనమును సాధించుట అనుమానమే యగును గదా - (దేవదత్తః రాత్రిభోజీ - దివా అభుఞ్జానసత్వే సతి పీనత్వాత్)

తర్కోనామవ్యాప్యాఙ్గీకారేణ వ్యాపకానిష్టప్రసఙ్జనమ్। తద్యథా - పర్వతో వహ్నిమాన్ - ధూమవత్త్వాదిత్యనుమానే ధూమోఽస్తు వహ్నిర్మాస్త్విత్యుక్తే - యదివహ్నిర్నస్యాత్ - తర్హిధూమోపినస్యాదితి। ఏతస్యప్రమామానుగ్రాహకత్వమ్।

"వ్యాప్యము నంగీకరించి వ్యాపకమునకుఁ బ్రసక్తిని తెచ్చుట" తర్కమగును. "యది వహ్నిర్నస్యాత్ తర్హి ధూమోపినస్యాత్" అనునది యుదాహరణము. ఇట వహ్నిభావము ధూమాభావమునకు వ్యాప్యము. వహ్న్యభావము నంగీకరించి దానిమూలమున వ్యాపకమగు ధూమాబావమునకుఁ బ్రసక్తి చెప్పఁబడెను. కావున నిది తర్కము.

ధూమముచే నగ్ని ననుమానించునపుడు "ధూమమున్నను నగ్ని లేకపోవచ్చును" అను శంకకు సమాధానముగా "అగ్ని లేనిచో ధూమమును ఉండదు." అట్లయినచో నగ్నిధూమములకుఁ గార్యకారణభావమేయుండదు అనురీతిగలవాక్యము తర్కమగును. ఇది యనుమానమునకు సాహాయ్యకారి యగును.

తర్కానుగృహీతప్రమాణపూర్వక తత్త్వావధారణం నిశ్చయః। వీతరాగకథావాదః। పక్షద్వయ సాధనవతీ విజిగీషుకథాజల్పః। స్వపక్షస్థాపనా హీనావితణ్డా। అవివక్షితశబ్దార్థారోపణం ఛలమ్। స్వవ్యాప్తదూషణం జాతిః। అసదుత్తరం జాతిరితివా। పరాజయహేతుర్నిగ్రహస్థానమ్। ఇత్యేతేషా-మనుమానాఙ్గత్వాదనుమానేన్తర్భావః।క్వచిత్క్వచిన్నైయాయికమతానుసారేణైవ వ్యవహారః - అతో నవిరోధః। ఇత్యనుమానం నిరూపితమ్।

తర్కసహకృతమగు ప్రమాణముచే తత్త్వమును నిష్కర్షచేయుట నిశ్చయమనంబడును. వీతరాగులకథ వాదమనంబడును. వీతరాగులు అనగా రాగబద్ధులుకాక ప్రమాణతర్కముల నవలంబించి తత్త్వనిర్ణయమునకై పరస్పరవిరుద్ధముగా వాదించు నిద్దరి వ్యవహారము "వాద"మనఁబడును. ఆ కథ

జల్పము, వితండమని ముప్విధములు. అందు వీతరాగకథ వాదమని వివరింపఁబడెను. పక్షద్వయమునందును సాధనసంపత్తిగల్గి జయార్థులగు వారికథ జల్పమగును. ఒకరు స్వపక్షసాధనముగల్గి యుండ రెండవవాది తనపక్షమును స్థాపించుకొనక పరపక్షదూషణము మాత్రము చేయుట "వితండ" యగును.

(స్వపక్షసాధనము, పరపక్షదూషణము, సాధనసమర్థనము, దూషణసమర్థనము, శబ్దదోషవర్జనము అను నయిదును వాదమునకంగములు. ఇవి ప్రమాణజ్ఞులకుఁ గర్తవ్యములు. ఛల, జాతి, నిగ్రహములు మాత్రము వర్జనీయములు.) వక్త యభిప్రాయమునకు విరుద్ధముగా నాతని శబ్దమున కర్థమును గల్పించి దానియందు దోషము నారోపించుట "ఛల"మనంబడును. "ఇతడు నవకంబలుడు" అని నవశబ్దమును నూతనార్థకముగా వక్తప్రయోగింపగాఁ బ్రతివాది తద్విరుద్ధముగా నవశబ్దమునకు నవసంఖ్యయని యర్థమును గల్పించి దానిపై దోషారోపణము చేయుట దీనికుదాహరణము. ప్రతివాదిపై చేసిన దోషారోపము తనకును వర్తించుట జాతియనఁబడును. లేదా - అసదుత్తరము అనగా స్వవ్యాఘాతకత్వము జాతియనియుననవచ్చును. పరాజయహేతువును విగ్రహస్థానమందురు. ఇవియన్నియు ననుమానాంగములు కావున ననుమానమునందే యంతర్భవించును. జాతి 24 విధములు. నిగ్రహము 22 విధములు. ఆభేదములు గ్రంథాంతరములనుండి గ్రాహ్యములు.

కొన్నికొన్నిచోట్ల నైయాయికమతమునననుసరించి చెప్పఁబడినది. అది దోషము కాదు. అవిరుద్ధముగానున్నచో నైయాయికాదుల మతములనుగ్రహింతమని చెప్పియున్నారము. ఇట్లనుమాన ప్రమాణము నిరూపితము.

ఇతి యతీన్ద్రమతదీపికామనుమాననిరూపణం నామ

ద్వితీయోఽవతారః।

ఇది యనుమాననిరూపణమనంబడు ద్వితీయావతారము.

తృతీయోవతారః

***

అనుమానే నిరూపితే అనన్తరం శబ్దో నిరూప్యతే - అనాప్తానుక్తవాక్యజనితవిజ్ఞానంయత్ - తత్కరణం శబ్దప్రమాణమ్। అనాప్తానుక్తేత్యుక్తత్వాద్వేదస్య పౌరుషేయత్వ నిరాసః।

ఇంక శబ్దప్రమాణమును నిరూపితము. అనాప్తానుక్త వాక్యజనిత తదర్థవిజ్ఞానము శాబ్దజ్ఞానమగును. అట్టి జ్ఞానమునకుఁ గరణము శబ్దప్రమాణము. ఆప్తులు కానివారిచేఁ బలుకఁబడని వాక్యమువలనఁ గలిగిన యర్థజ్ఞానము శాబ్దజ్ఞానమని భావము. "అనాప్తానుక్తము" అనుటకు బదులు "ఆప్తోక్తము" అని చెప్పలేదు. అట్లు చెప్పినచో వేదము ఆప్తోక్తమనవలసివచ్చును. అట్లున్నచో నది పౌరుషేయమనవలయును. అది యసమ్మతము. అందులకై అనాప్తానుక్తమని చెప్పఁబడెను. వేదము ఆప్తునిచేఁగాని యనాప్తునిచేఁగాని యుక్తమేకాదు కనుక అనాప్తానుక్తమగు వాక్యమగును. కావున నది శబ్దప్రమాణమగుటకు బాధకము లేదు.

కారణదోషబాధకప్రత్యయాభావవద్వావాక్యమ్। సర్గాదౌ భగవాన్ చతుర్ముఖాయ పూర్వపూర్వక్రమవిశిష్టాన్ వేదాన్ స్మృత్వా ఉపదిశతీతీకృత్యా వేదస్య నిత్యత్వమపౌరుషేయత్వంచ సిద్ధమితి కారమదోషబాధక ప్రత్యయాభావశ్చ। నను వేదవాక్యానాం మీమాంసకైః కార్యపరతయైవ ప్రామాణ్యస్వీకారాత్, సిద్ధబ్రహ్మపరవాక్యానాం వ్యుత్పత్త్యసమ్భవాచ్చ కథం ప్రామాణ్యమితి చేత్। ఉచ్యతే - సిద్ధబ్రహ్మపరవాక్యానామపి ఉపాసనరూపకార్యాన్వయస్వీకారాత్।

లేదా కరణదోషబాధకప్రత్యయశూన్యవాక్యము శబ్దప్రమాణము అనియయినను లక్షణము కావచ్చును. వేదము అపౌరుషేయము కావున

పురుషుని ఇంద్రియదోషములు దానికి సంభవింపవు. వేదవాక్యము బాధకమను జ్ఞానమును కలుగదు. కావున వేదవాక్యమునకు లక్షణము సరిపడును. ఇంద్రియముల దోషము లేనిదియు, ఈవాక్యము బాధించునది అను జ్ఞానములేనిదియు నగువాక్యము శబ్దప్రమాణమని తాత్పర్యము. సృష్టి ప్రారంభమున శ్రీమాన్నారాయణుండు చతుర్ముఖునకు అనాదిస్థిరములయి వచ్చుచున్న వేదములను స్మరించి యుపదేశించెను." అని చెప్పబడుటచే వేదము నిత్యమనియు నపౌరుషేయమనియు సిద్ధించుటచే కరణదోషబాధకప్రత్యయములు వేదవాక్యమునకు సంభవింపవు. వ్యాసాది మహామునులకు సూక్ష్మదృష్టిగలవారికిని వేదవాక్యముల యర్థము తెలియకపోవుటగాని సందిగ్ధముగానుండుటకాని సంభవింపదు కావున అప్రామాణ్యము వేదవాక్యమునకు సంభవింపదు.

ఒకడు "గామానయ" అను వాక్యమును బ్రయోగింపగా నింకొకడు గోవును దెచ్చును. మరల నాతఁడు "గాం నయ" అని ప్రయోగింపగా గోవును దీసికొని పోవును. మరల నాతఁడు "అశ్వమానయ" అని ప్రయోగింప నశ్వమును దెచ్చును. ఈ వాక్యములను వినుచు గవానయన గోనయనాశ్వనయనము-లనంబడు కార్యములఁ జూచుచున్న బాలుఁడు ఆవాక్యములకును, వానిలోని పదములకును అర్థబోధకశక్తిని ఊహించును. కావునఁ గార్యబోధకశబ్దములు అనంగా కుర్యాత్, కురు, కర్తవ్యమ్ మున్నగు శబ్దములుమాత్రమే శబ్దశక్తిస్ఫోరకములయి తత్తత్పదార్థబోధకములగును అని మీమాంసకుల మతము. కావున నట్టి వాక్యములే ప్రమాణములగును. కార్యరూపము కానిదియు, సిద్ధపదార్థమును అగు బ్రహ్మను బోధించు వేదశబ్దములవలన వ్యుత్పత్తి సంభవింపదు. కావున వేదవాక్యములకుఁ బ్రామాణ్యమెట్లని శంకింపరాదు. కార్యము అనఁగాఁ గ్రియానిష్పాద్యముకాని సిద్ధబ్రహ్మమునే వేదవాక్యములు బోధించుచున్నను, "ఆత్మా వా అరే ద్రష్టవ్యః" ఇత్యాదిగా నుపాసనక్రియ నిష్పాద్యముగా విధింపబడుచున్నందున నుపాసనములో కర్మగా నన్వయించునట్టి బ్రహ్మపదమునకును వ్యుత్పత్తి సంభవించును. కావున

వేదవాక్యములకుఁ బ్రామాణ్యము సంభవించును. గోవు అశ్వము మున్నగునవి సిద్ధవస్తువులే అయినను, నయ, ఆనయ, మున్నగు క్రియలతోఁ గూడి బోధవిషయములగునట్లే "ఆత్మావా అరే ద్రష్టవ్యః" ఇత్యాది వాక్యములలో "నిదిధ్యాసితవ్యః" అను ఉపాసనారూపక్రియతో నన్వయించుచున్న బ్రహ్మశబ్దార్థము బోధవిషయమగును. కావున వేదవాక్యములు ప్రమాణములేయగునని భావము. కార్యపరవాక్యములే ప్రమాణములు అను మీమాంసకమతము ననుసరించి పైసమాధానము చెప్పఁబడెను. కాని సిద్ధవస్తుబోధకవాక్యములకును బోధకత్వము కలదనియు వేదముననే కాక లోకమునను సిద్ధవస్తుపరవాక్యములు బోధకములగుచున్నవనియు సమాధానాంతరము చెప్పఁబడుచున్నది.

"పితా తే సుఖమాస్తే" ఇతి లౌకికసిద్ధపరవాక్యస్యాపి బోధకత్వ దర్శనాత్, బాలానాం లోకేమాతాపితృప్రభృతిరమ్బాతాతమాతులచన్ద్రాదీ నఙ్గుళ్యానిర్దిశ్య తదభిధాయినశ్శబ్దాన్ ప్రయుఙ్క్తానైః క్రమేణ బహుంశ శ్శిక్షితానాంతదర్థవ్యుత్పత్తిదర్శనాత్, వేదేపిపరినిష్పన్నేప్యర్థే శబ్దస్య బోధకత్వం సమ్భవతీతి నాప్రామాణ్యశఙ్కావకాశః।

"పితాతే సుఖమాస్తే" (మీ తండ్రిసుఖముగానున్నాడు" మున్నగు వాక్యములు కార్యాన్వితములు కావు. "సుఖముగానున్నాడు"అను సిద్ధవిషయమునే బోధించును. అయినను, ఈ వాక్యము అర్థబోధకమగుట లోకమునఁ గానవచ్చుచున్నది.

ఒకడు "మీ తండ్రి సుఖముగానున్నాఁడని దేవదత్తునికిఁ దెలుపుమని" యజ్ఞదత్తునికి హస్తచేష్టాదులతో సూచింపఁగా నాతఁడు దేవదత్తుని కడకుఁ బోయి "పితా తే సుఖమాస్తే" యని ప్రయోగించును. ఇదియంతయు మొదటినుండియుఁ జూచుచున్న బాలుఁడు "పితా తే సుఖమాస్తే" ్నువాక్యము నర్థమును హస్తసంజ్ఞాదులచే నెఱింగియుండుటచే దీని యర్థమిది యని గ్రహించును. కావున లోకమున సిద్ధపరవాక్యములును అర్థబోధములగుట చూచుచున్నాము.

ఇట్లు యాదృచ్ఛికముగాఁ బ్రయుక్తమగు శబ్దము నర్థమును దెలిసికొనుటయేకాక బుద్ధిపూర్వకముగాఁ గూడ సిద్ధవస్తుపరవాక్యములకు అర్థబోధకత్వము లోకమునఁ గానవచ్చుచున్నది. లోకమునఁ దల్లి తండ్రి మున్నగువారు తమపిల్లలకు ఆయావస్తువులను జేతితోఁజూపి అమ్మ, నాన్న, చందమామ, ఆవు మున్నగుశబ్దములతో బోధింతురు. ఇట్లు పలుసార్లు బోధించుటవలన నా బాలురు ఆయామాటల యర్థమును దెలిసికొందురు. అపుడు ఆవు ఏది? అమ్మ ఏది? అని ప్రశ్నించినచో ఆయావ్యక్తులను వారు చూపుచుందురు. కావున వారికి ఆపదముల యర్థము దెలిసినట్లే కదా! అవియన్నియు సిద్ధవస్తువులను బోధించుశబ్దములే కదా! కావున వేదమునను సిద్ధవస్తుపరవాక్యములకు వ్యుత్పత్తి సంభవింపదనుటయు, అందుచే నవి యప్రమాణములనుటయు సమంజసము కాదు.

తర్హి అభిచారాది ప్రతిపాదకాంశస్య కథం ప్రామాణ్యమితి న శఙ్కనీయమ్ - తస్య దృష్టఫలప్రదర్శనేన అదృష్టస్వర్గాదిఫలకసాధనాదౌ ప్రవృత్తిప్రయోజకత్వాత్। యూపాదిత్యవాక్యంతు ఆదిత్యవద్యూపప్రకాశన పరమ్। అతః కృత్స్నస్య వేదస్య ప్రామాణ్యమ్।

సరే! అర్థబోధకమగునని యంగీకరించినను, అభిచారాదిహింసా బోధకములగుచున్న "శ్యేనేనాభిచరన్యజేత" ఇత్యాదివాక్యములు ప్రమాణము లగునా యని శంకింపరాదు. శ్యేనయాగాదుల ప్రయోజనము (శత్రువధాదికము) ప్రత్యక్షము కావున అదిచూచి అదృష్టఫలకములగు స్వర్గాదిఫల-సాధనములయిన యజ్ఞాదులయందును మానవులను బ్రవర్తించునట్లు ప్రోత్సహించునుగావున శ్యేనయాగాది ప్రతిపాదకవేదవాక్యములును బ్రమాణములేయగును. కావున వేదమంతయు బ్రమాణమే యగును.

సవేదఃకర్మబ్రహ్మప్రతిపాదకపూర్వోత్తరభాగాభ్యాం ద్విధాభిన్నః। ఆరాధనకర్మప్రతిపాదకం పూర్వకాణ్డమ్। ఆరాధ్యబ్రహ్మప్రతిపాదక

ముత్తరకాణ్డమ్। అతఉభయోర్మీమాంసయోరప్యైక శాస్త్ర్యమ్॥

వేదమనఁగా నిష్టప్రాప్తికిని అనిష్టనివృత్తికిని అలౌకికమగు నుపాయములను బోధించునదియని భావము. (అలౌకికోపాయం వేదయతీతి వేదః అని వ్యుత్పత్తి) అట్టివేదము పూర్వభాగము ఉత్తరభాగము అని రెండు భాగములుగా నున్నది. అందుఁ బూర్వభాగము కర్మ ప్రతిపాదకము. అనఁగా భగవదారాధనరూపమగు కర్మను బోధించునది. ఉత్తరభాగము బ్రహ్మప్రతిపాదకము. అనఁగా నారాధ్యుడగు బ్రహ్మను బోధించునది. ఈ పూర్వోత్తరమీమాంసలు రెండును ఒకే శాస్త్రము. వేదమున రెండు భాగములును ధర్మమునే ప్రతిపాదించుచున్నవి కావున ఇది యంతయు నొక్కశాస్త్రమే యగును. ధర్మమనఁగా నలౌకికమగు శ్రేయస్సాధనముగదా! - ఆధర్మము సిద్ధము సాధ్యము నని ద్వివిధము. సాధ్యమగు క్రియారూపమయిన యాగాదిధర్మములను బూర్వభాగము ప్రతిపాదించును. సిద్ధమగు పరబ్రహ్మరూపమగు ధర్మమును ఉత్తరబాగము ప్రతిపాదించుచున్నది. "తే వదన్తి మహాత్మానం కృష్ణం ధర్మం సనాతనమ్" ఇత్యాదులలో సిద్ధవస్తువును ధర్మమనుట ప్రసిద్ధము.

భాగద్వయాత్మకో ఋగ్యజుస్సామాథర్వమణరూపేణ చతుర్ధా ఉపస్థితః। పునరనన్త ప్రకారశ్చ। ఋగాదిబహుప్రకారో వేదః మన్త్రార్థవాదవిధి రూపేణ త్రివిధః। అనుష్ఠేయార్థప్రకాశకో మన్త్రః। విధ్యధీన ప్రవృత్త్యుత్తమ్భక వాక్యవిశేషోఽర్థవాదః। హితానుశాసనరూపవాక్యమిహ విధిః।

ఈ భాగద్వయాత్మకవేదము ఋగ్యజుస్సామాథర్వరూపముగా నాల్గువిధములు. ఇంకను అనంతప్రకారములు గలదియు నగుచున్నది. (వృత్తబద్ధములగు మంత్రములు ఋక్కులు. గీతిబద్ధములగు మంత్రములు సామములు. వృత్తగీతిభిన్నములగు మంత్రములు యజుస్సులు. వీనితో సంమిశ్రితమథర్వవేదము.) ఋగ్యజురాది బహువిధములగు వేదము -

మంత్రము, విధి, అర్థవాదము అని ముప్విధములు. ఆచరింపదగిన విషయమును బోధించునది మంత్రభాగము అనగా ప్రయోగముతోగూడిన యర్థమును బోధించునది. విధిసిద్ధమయిన ప్రవృత్తిని నిషేధసిద్ధమయిన నివృత్తిని, ప్రోత్సాహపఱచునది యర్థవాదము. "వాయుర్వై క్షేపిష్ఠా దేవతా" అనునది "వాయవ్యం శ్వేతమాలభేత భూతకామః" అనువాక్యముచే విధింపబడిన శ్వేతపశ్వాలంభనమును స్తుతించును. "ఋత్విగ్భ్యోరజతం నదేయమ్" అనుదానిచే నిషేధింపబడిన రజతదానమును "సోరోదీత్" అను వాక్యము నిందించును. కనుకనివి యర్థవాదములనఁబడును. గుణవాదము, అనువాదము, భూతార్థవాదము అని యర్థవాదము మరల త్రివిధము. పరకృతి, పురాకల్పము, అనునవియుఁ దద్విశేషములే. హితమును అనుశాసించువాక్యము విధియనంబడును.

సచ త్రివిధః అపూర్వపరిసఙ్ఖ్యానియమభేదాత్। తే పునర్నిత్యనైమిత్తిక కామ్యభేదాత్ బహువిధాః। *వ్రీహీన్ ప్రోక్షతీత్యపూర్వవిధిః। మనోమయత్వా ద్యుపాసనవిధిర్విశిష్టవిధిః। *ఇమామగృభ్ణన్రశనామితివిధిః పరిసఙ్ఖ్యావిధిః। గుర్వభిగమనాదివిధిర్నియమ విధిః। సన్ధ్యోపాసనాది విధిర్నిత్యవిధిః। జాతేష్ట్యాది విధిర్నైమిత్తికవిధిః। జ్యోతిష్టోమాదివిధిః। కామ్యవిధిః।

అది అపూర్వవిధి, పరసంఖ్యావిధి, నియమవిధి యని త్రివిధము. ఆవిధులు నిత్యవిధి, నైమిత్తికవిధి, కామ్యవిధి మున్నగు భేదములు బహువిధములు. దృష్టప్రయోజనముగాని యదృష్టప్రయోజనముగాని ఏకాలమునందును బ్రాప్తింపనిదానిని బ్రాప్తింపఁజేయువిధి యపూర్వవిధి యగును. "వ్రీహీన్ ప్రోక్షతి" యనునది దీనికుదాహరణము. ఇట వ్రీహులకుఁ బ్రోక్షణము విధింపఁబడినది. ఈ ప్రోక్షణమునకు వినియోగము చప్ప ఎట్లును బ్రాప్తిలేదు. కావున నిది యపూర్వవిధియగును. మనోమయత్వాద్యుపాసనవిధి విశిష్టవిధి యగును. (ఇదియు నపూర్వవిధియేయగును. సామాన్యరూపముగాఁ బ్రాప్తించినను విశేషరూపముతోఁ బ్రాప్తిలేనిదేయగును.) పలుచోట్ల ఒక్కసారియే

బ్రాప్తించుచుండ నొక్కచోటనే, ప్రాప్తింపఁజేయుట పరిసంఖ్యావిధి యగును. "ఇమామగృభ్ణన్" అను మంత్రము సర్వసామాన్యముగా రశనాగ్రహణమున నుపయుక్తమగుట లింగమువలననే ప్రాప్తించుచున్నది. కాని ఈమంత్రమును అశ్వరశనాగ్రహణమునందే వినియుక్తమగునట్లు "అశ్వాభిధానీమాధత్తే" అనునది విధించుచున్నది. గార్దభాశ్వాదిరశనాగ్రహణాదులందు ప్రాప్తించుచుండగా నొక్క యశ్వరశనాగ్రహణమునందే యీమంత్రమునకు వినియోగమును విధించుటచే నిది పరిసంఖ్యావిధియగును. ఒకపక్షమున ప్రాప్తించుటయు, నొకపక్షమునఁ బ్రాప్తింపకపోవుటయు గలదానికి నియమముగా కర్తవ్యమగునట్లు విధించుట నియమవిధియగును. 'సగురుమేవాభిగచ్ఛేత్" అని గుర్వభిగమనమును విధించుట నియమవిధి కుదాహరణము. సంధ్యోపాసనాది విధులు నిత్యవిధులగును. జాతకర్మాదివిధి నైమిత్తికవిధియగును. జ్యోతిష్టోమాదివిధి కామ్యవిధి యగును.

ఏవంవిధ్యర్థవాదమన్త్రాత్మకస్య వేదస్యచ్ఛన్దః, కల్పః, శిక్షా, నిరుక్తం, జ్యోతిషం, వ్యాకరణ మిత్యేతాన్యఙ్గాని। ఛన్దోఽనుష్టుప్ త్రిష్టుబాది ప్రతిపాదనరూపమ్। శ్రౌతస్మార్తప్రయోగప్రతిపాదనపరః కల్పః। శిక్షా వర్ణనిర్ణయాత్మికా। నిరుక్తమపూర్వార్థకప్రతిపాదకమ్। జ్యోతిషమధ్యయన తదర్థానుష్ఠానకాలనిర్ణయాత్మకమ్। వ్యాకరణంతు సుశబ్దస్వరాదిసమర్థనపరమ్। ఏవం సాఙ్గస్య వేదస్య ప్రామాణ్యం సిద్ధమ్।

ఈ రీతిని విధ్యర్థవాదమంత్రాత్మకమగు వేదమునకు ఛందస్సు, కల్పము, శిక్ష, నిరుక్తము, జ్యోతిషము, వ్యాకరణము అను నారును అంగములు. అనుష్టుప్ త్రిష్టుప్ మున్నగు ఛందస్సులను బోధించుశాస్త్రము ఛందము. శ్రౌతస్మార్తకర్మల ప్రయోగపద్ధతిందెల్పు శాస్త్రము కల్పము. వర్ణాత్మకము శిక్ష. అర్థమును బ్రతిపాదించునది నిరుక్తము. అధ్యయనకాలమును తదర్థములనాచరించు కాలమును నిర్ణయించు శాస్త్రము జ్యోతిషము. శబ్దము స్వరము మున్నగువానిని సమర్థించునది వ్యాకరణము.

ఇట్లు సాంగమగు వేదమునకుఁ బ్రామాణ్యము సిద్ధించెను.

అథ శ్రుత్యవిరుద్ధాచార వ్యవహార ప్రాయశ్చిత్తాది ప్రతిపాదికా ఆప్తప్రణీతాస్మృతిః ప్రమాణం। హిరణ్యగర్భాదీనామాప్తత్వేపి గుణత్రయవశ్యత్వ సమ్భవాత్ తత్కర్తృకయోగకాపిలాదిస్మృతీనాం మన్వాదిస్మృత్యవిరుద్ధాంశ ఏవ ప్రామాణ్యమ్। తత్త్వవిపర్యాసాదివిరుద్ధాంశో నప్రమాణమ్। వేదోపబృమ్హణ-రూపేతిహాసపురాణయోరపి ప్రామాణ్యం స్వతస్సిద్ధమ్।

శ్రుతికి అవిరుద్ధముగా నాచారవ్యవహారప్రాయశ్చిత్తాదులను బోధించు నాప్తప్రణీతమగు స్మృతియుఁ బ్రమాణము. హిరణ్యగర్భాదులును ఆప్తులే యయినను, వారు గుణత్రయవశ్యులగుటచే వారు రచియించిన యోగస్మృతియుఁ గపిలుని సాంఖ్యస్మృతియు మున్నగునవి సంపూర్ణముగాఁ బ్రమాణములు కావు. మన్వాదిస్మృతులకు అవిరుద్ధాంశములుమాత్రమే వీని యందుఁ బ్రమాణము. తత్త్వవిరుద్ధమగుటచేత మన్వాదిస్మృతివిరుద్ధాంశము అప్రమాణమేయగును. వేదోపబృంహణరూపములయిన ఇతిహాసపురాణముల కును బ్రామాణ్యము స్వతస్సిద్ధమే. అనఁగా నందుఁజెప్పఁబడినవి శ్రుత్యవిరుద్ధములేయనియు వానికి మూలభూతమగు శ్రుతి యనుమాన ప్రమాణలభ్యమనియుఁ దాత్పర్యము.

తత్ర భారతరామాయణయోః క్వచిత్క్వచిద్విరోధభానేపి తత్త్వాంశే వేదాన్తవాక్యపదవిరోధోనేయః।

సకలవేదవేదార్థముల నెఱింగి తమయోగమాహాత్మ్యముచే వేదతత్త్వార్థసాక్షాత్కారమును బొందిన ఋషులవాక్యములచే తామెఱింగిన వేదవాక్యార్థములను వ్యక్తీకరించుట ఉపబృంహణమనంబడును. బహువేదశాఖ లందొక్కరీతిననుగతముగానుండు వేదవాక్యార్థము అల్పభాగమును దెలిసిన వారికి (ఏకైకశాఖామాత్రజ్ఞులకు) దురవగమము కావున నిశ్చయజ్ఞానమునకై

యుపబృంహణము ఆవశ్యకముకదా! అందు భారతరామాయణములలో నొక్కచోట విరోధమున్నట్లు కానవచ్చినను తత్త్వాంశమునందు వేదవాక్యమునకనుకువలెనే అవిరోధమే కలదని తెలియనగును.

సర్గాదిపఞ్చకప్రతిపాదకపురాణేష్వపి సాత్త్వికరాజసతామసభేద భిన్నేషుతత్త్వాంశే విరోధాద్విరుద్ధాంశో న ప్రమాణమ్। అన్యత్సర్వం ప్రమాణమ్। పాశుపాతాద్యాగమోపి తథైవ।

పురాణములు - సర్గము, ప్రతిసర్గము, వంశము, మన్వంతరము, వంశానుచరితము అను నయిదు విషయములను బ్రతిపాదించును. అవి సాత్త్వికములు, రాజసములు, తామసములు అని త్రివిధములు. వానికిని దత్త్వాంశమున విరోధము లేదు. అయినను, వానిలోఁ దత్త్వవిరుద్ధాంశము అప్రమాణము. అవిరుద్ధాంశము ప్రమాణము. వానిలో విష్ణు, నారద, భాగవత, గారుడ, పద్మ, వరాహ పురాణములు ఆరును సాత్త్వికములు. బ్రహ్మాండ బ్రహ్మవైవర్త, మార్కండేయ, భవిష్య, వామన, బ్రహ్మపురాణములారును రాజసములు. మత్స్యకూర్మలింగశైవస్కాందఆగ్నేయపురాణములు ఆరును తామసములు. ఈవిభాగము పద్మపురాణోక్తము.

సాత్త్వికపురాణములందు విష్ణుమాహాత్మ్యమును, రాజసములందు బ్రహ్మసరస్వతీపిత్రాదుల మాహాత్మ్యమును, తామసములందు అగ్ని శివ మాహాత్మ్యములును అధికముగాఁ బ్రతిపాదింపఁబడునని మత్స్యపురాణమున చెప్పబడెను. (కొందఱు శ్రుత్యవిరుద్ధములు కావున సాత్త్వికపురాణములే యుపాదేయములనియు శ్రుతివిరుద్ధములుకావున రాజసతామసపురాణములు అనుపాదేయములనియుఁ జెప్పుదురు) సంసారవర్ధనమునకు భగవత్ప్రేరితులయి పితామహాదులు రచించుటచే సాత్త్వికేతరపురాణముల ప్రమాణములనియు సాత్త్వికపరిగ్రాహ్యములు కావనియు వారియాశయము. పశుపతి, కపిలాది ప్రోక్త పాశుపతసాంఖ్యాద్యాగమము వేదావిరుద్ధాంశమున ఉపాదేయములును విరుద్ధాంశమున అనుపాదేయములు అగును.

ఆగమదివ్యతన్త్రాన్తరసిద్ధాన్తభేదభిన్నస్య, శ్రీపాఞ్చరాత్రాగమస్య క్వచిదపి వేదవిరోధాబావాత్ కార్‌త్స్న్యేన ప్రామాణ్యమ్। ఏవం వైఖానసాగమోపి। ధర్మశాస్త్రాణ్యపి తథైవ। శాణ్డిల్యపరాశరభారద్వాజ వసిష్ఠ హారీతాదయో ధర్మశాస్త్రప్రణేతారః। శిల్పాయుర్వేదగాన్ధర్వాదికమపియుక్తాంశే తథైవ। శిల్పోనామకర్షణాది గోపురప్రాకారాదినిర్మాణప్రతిపాదకః। ఆయుర్వేదో వైద్యమ్। గాన్ధర్వోగానాది నిరూపకః। భరతాగమోనృత్తాది విధాయకః। పునశ్చతుష్షష్టికళారూపేషు శాస్త్రేషు తత్త్వోపాయపురుషార్థోపయుక్తాని ప్రమాణాని। వకుళాభరణాదిసూరిశ్రీసూక్తయః కార్‌త్స్న్యేన ప్రమాణతరాః। శ్రీమద్రామానుజాచార్య ప్రభృతిభిః ప్రణీతాః శ్రీభాష్యాదిప్రబన్ధాః ప్రమాణతమాః।

ఆగమము దివ్యతంత్రము ఇత్యాదిభేదభిన్నమగు శ్రీపాంచరాత్రాగమమునకు ఎచ్చటను వేదవిరోధము లేదు. కావున గ్రంథమంతయుఁ బ్రమాణమే. వైఖానసాగమమును అట్లే అంతయుఁ బ్రమాణమే. ఈ రెండాగమములును సాక్షాద్భగవదుక్తములగుటచేఁ బూర్ణప్రమాణములు. ధర్మశాస్త్రములును అట్లే ప్రమాణములు. శాండిల్య, పారాశర్య, భరద్వాజ, వసిష్ఠ హారీతాదులు ధర్మశాస్త్రములను రచించినవారు. శిల్పము, ఆయుర్వేదము గాంధర్వము నాట్యశాస్త్రము మున్నగునవియు నుపయుక్తాంశమునఁ బ్రమాణములు. శిల్పమనఁగా దేవాలయనిర్మాణమునకు భూమికర్షణాది గోపురప్రాకారనిర్మాణాది విధానమునఁ దెల్పు శాస్త్రము. ఆయుర్వేదమనఁగా వైద్యశాస్త్రము. గాంధర్వమనఁగా సంగీతశాస్త్రము. భరతశాస్త్రమనఁగా నృత్యాదిబోధకము. అట్లే చతుష్షష్టి కళలలోను తత్త్వోపాయపురుషార్థములకు ఉపయుక్తమగు నంశములు ప్రమాణములు. వకుళాభరణాది దివ్యసూరుల శ్రీసూక్తులు (ద్రావిడప్రబన్ధములు) సంపూర్ణముగా నత్యంతప్రమాణములు. శ్రుతిస్మృత్యాదులకంటెను బ్రమాణములని భావము. శ్రీభగవద్రామానుజాచార్యులు, యామునాచార్యులు మున్నగువారు అనుగ్రహించిన

శ్రీభాష్యాదిగ్రంథములు అంతకంటెను ప్రమాణతమములు.

పురుషస్వాతన్త్ర్యధీన రచనావిశేషవిశిష్టం పౌరుషేయం। తేతేన కావ్యనాటకాలఙ్కారాదికమపి వ్యాఖ్యాతంస్యాత్। ఏవమాప్తేనోచ్చారితా న్యాకాఙ్క్షా యోగ్యతాపత్తిమల్లౌకికవాక్యాన్యపి ప్రమాణాని - యథా నద్యాస్తీరే పఞ్చఫలాని సన్తీత్యాదీని।

పురుషుని స్వేచ్ఛానుసారముగా రచింపఁబడిన గ్రంథములు పౌరుషేయములు. ఆకాంక్ష, యోగ్యత సన్నిధి అనునవిగల లౌకికవాక్యములును ప్రమాణములు. "నదియొడ్డున నయిదు పండ్లు గలవు" ఇత్యాది వాక్యములు అట్టివే.

ఏవం వైదికలౌకికవాక్యసాధారణం వాక్యం ద్వివిధం - ముఖ్యవృత్తి గౌణవృత్తిభేదాత్। ముఖ్యవృత్తిరభిధావృత్తిః యథాసిమ్హశబ్దస్య మృగేన్ద్రే। సాభిధావృత్తిః యోగారూఢ్యాదిభేదేన బహువిధా। ముఖ్యార్థబాధేసతి తదాసన్నవృత్తిరుపచారః। సచ ద్వివిధః - లక్షణాగౌణభేదాత్। ప్రథమో యథా - గఙ్గాయాం ఘోష ఇత్యత్రాధికరణేస్య బాధాత్తీరే లక్షణా। ద్వితీయోయథా - సిమ్హో దేవదత్త ఇత్యత్రదేవదత్తే శౌర్యాదిగుణయోగాత్।

వైదికలౌకికసాధారణమయిన యీ శబ్దము ద్వివిధమగు వృత్తిచే నర్థబోధకమగును. ఆవృత్తులు ముఖ్యవృత్తి గౌణవృత్తియని రెండు విధములు. "సింహము" అను శబ్దము ముఖ్యవృత్తిచే సింహమును బోధించును. అదియే యభిధావృత్తి యనఁబడును. అది యోగము, రూఢి, యోగరూఢి అను భేదముల వలన త్రివిధము. "పాచకుడు" అనురీతిని అవయవార్థనిరూపితమగు శక్తి యోగమనియు, "మణి" మున్నగు రీతిని సముదాయార్థనిరూపితమగుశక్తి రూఢియనియు (పంకజము మున్నగు రీతిని) తెలియనగును.

ముఖ్యార్థము బాధితమగునపుడు ముఖ్యార్థముతో సంబంధముగల యర్థమును బోధించు వృత్తి యౌపచారిక(గౌణ)వృత్తి యగును. లక్షణ, గౌణి యని అది రెండు విధములు. 'గంగాయాం ఘోషః" అను చోట "గంగయందు గొల్లపల్లె"అని యర్థమగుచున్నది. కాని గంగంయందు అనఁగా గంగాప్రవాహము నందు గొల్లపల్లెయుండుట కుదరదు. కనుక "గంగాయాం" అనుపదమునకు గంగయందు అనునర్థము బాధితమయ్యెను. అపుడు గంగాపదమునకు గంగాసామీప్యసంబంధముగల "గంగాతీరమున" అను నర్థమును బోధించు వృత్తియే లక్షణావృత్తి యనబడును. అపుడు గంగాతీరమున గొల్లపల్లె అను అబాధిత మగు నర్థము సంభవించును. అట్లే "దేవదత్తుడు సింహము" అనుచోట దేవదత్తుడు సింహమగుట సంభవింపదు. కావున "సింహము" అను పదమునకు "సింహమువంటి శౌర్యాదిగుణములు గలవాఁడు" అను నర్థము సంభవించును. అట్టియర్థమును బోధించువృత్తియే గౌణవృత్తి యగును. సాదృశ్యప్రయోజకము లైన శౌర్యాదిగుణములనుబట్టి వర్తించిన వృత్తి కావున గౌణవృత్తియయ్యెను.

ఏవం వైదికలౌకికరూపం సర్వం వాక్యజాతం సవిశేషవిషయకమ్। భేదవిషయకం చ।

లౌకికములును వైదికములును అని ద్వివిధములుగానున్న సమస్తవాక్యములును సవిశేషవస్తువునే బోధించును. అట్లు భేదమునే ప్రతిపాదించును. శబ్దము పదము వాక్యము అని ద్వివిధము. పదమునను ప్రకృతి ప్రత్యయము అని రెండు భాగములు గలవు. "పాచకః" అను పదమున పచ్ ధాతువు, ణ్వుల్ ప్రత్యయమును గలవు. అందు ధాతువునకు పచనము. ప్రత్యయమునకుఁ గర్తయు నర్థములు. ఆరెండునుగూడి "పచనకర్తా" అను అర్థమును బోధించును. పాచకశబ్దమువలన పచనకర్తృత్వము అను విశేషముతో (ధర్మముతో) గూడినయర్థమే బోధితమగుచున్నది. ఇట్లు ఒక్కపదమే సవిశేషమగు నర్థమును బోధించునపుడు పదసముదాయరూపమగు వాక్యము సవిశేషవస్తుబోధకము అనుటలో సంశయము లేదు. విశేషము - విశిష్టము అను

రెండంశములును భిన్నములుకావున భేదము అవర్జనీయముగాఁ బ్రతి పాదితమగును. సవిశేషవిషయకముఅనుటతోడనే భేదవిషయకమనియు నవగత మగుచున్నది. పచనము, తత్కర్తయను రెండంశములును భిన్నములే కదా!

శరీరవాచకశబ్దానాం యథాశరీరిణి పర్యవసానం - ఏవం భగవచ్ఛరీరభూతబ్రహ్మరుద్రాగ్నీన్ద్రాది చిద్వాచకశబ్దానాం తథా తచ్ఛరీరభూత ప్రకృతికాలాకాశప్రాణాద్యచిద్వాచకశబ్దానాం, చ శరీరిణి పరమాత్మని నారాయణపర్యవసానముపపాదయన్త్యాచార్యాః। వేదాన్తజ్ఞానాత్ వ్యుత్పత్తిః పూర్యత ఇత్యుక్తమ్।

లోకమున శబ్దములు శరీరవాచకములుగానున్నను శరీరిపర్యంతమును బోధించును. దేవోయం, మనుష్యోయం ఇత్యాదులలో దేవమనుష్యాదిశబ్దములు దేవాదిశరీరాంతర్గతజీవవాచకములుకావు. దేవమనుష్యాది శరీరవాచకములే. కేవలజీవులు అన్నిశరీరములయందును ఒక్కరీతినేయుందురు. వారికి భేదమేమియును లేదు. అందరు జీవులును జ్ఞానస్వరూపులే కావున నా శబ్దములు శరీరవాచకములని తెలియఁబడుచున్నది. దేవత్వమనుష్యత్వములు శరీరధర్మములే. అయినను, "దేవాః సుఖినః" "మనుష్యాః దుఖినః" ఇత్యాది వ్యవహారము వలన సుఖదుఃఖములు శరీరధర్మములు కావు కనుక దేవమనుష్యాది శబ్దములు కేవలశరీరవాచకములు కాక శరీరవిశిష్ట శరీరిపర్యంతాభిధానముగలవని నిశ్చయింపవలయును. శరీరికి (ఆత్మకు) శరీరము అపృథక్సిద్ధవిశేషణము కనుక "దేవోహం- మనుష్యోహం" ఇత్యాదివ్యవహారములు కుదురుచున్నవి. కావున శరీరవాచకశబ్దములకు శరీరిపర్యంతాభిధానము సమ్మతము, సముచితమును. అట్లే భగవచ్ఛరీరభూతులయిన బ్రహ్మరుద్రాగ్నీంద్రాది చిత్పదార్థములను జెప్పు శబ్దములకును అట్లే భగవచ్ఛరీరభూతములగు కాలాకాశప్రాణాద్యచిత్పదార్థ వాచకశబ్దములకును శరీరియు పరమాత్మయునగు శ్రీమన్నారాయణునియందే పర్యవసానము. అని పూర్వాచార్యులు ఉపపాదించుచున్నారు. ఇట్లు

వేదాంతజ్ఞానమువలననే శబ్దముల యర్థజ్ఞానము పూర్ణము అగుచున్నది. అనఁగా శబ్దములకు పరమాత్మ పర్యంతవాచకత్వము ముఖ్యమని తెలియఁబడును. కావుననే (వేదాన్తజ్ఞానాత్ వ్యుత్పత్తిః పూర్యతే) వేదాంత జ్ఞానమువలన వ్యుత్పత్తి పూర్ణముగా తెలియును అని చెప్పఁబడియున్నది. వ్యాకరణవ్యవహారాదులవలన శబ్దార్థజ్ఞానము సమగ్రముగాఁ గలుగదు. బాహ్యపదార్థమే తెలియఁబడును. వేదాంతజ్ఞానమువలన పదముల సంపూర్ణార్థమగు సర్వశరీరకపరమాత్మ బోధకత్వము తెలియునని భావము.

నారాయణస్య సర్వశబ్దవాచ్యత్వం సర్వశరీరకత్వమిత్యాదికం తూపరీశ్వరపరిచ్ఛేదే ప్రతిపాద- యామః।

నారాయణుఁడు సర్వశబ్దవాచ్యుఁడనియు, సర్వశరీరకుండనియు నీశ్వరనిరూపణమున నుపపాదింతుము. సర్వశబ్దములకును శరీరిపర్యంతాభిధానముకలదని చెప్పితిమి. సర్వశరీరములకును నారాయణుఁడే శరీరి(ఆత్మ) కదా! కావున సర్వశబ్దములును శరీరియగు నారాయణునే బోధించుననుట యుపపన్నమే యగును.

ఇతి యతీన్ద్రమతదీపికాయాం శబ్దనిరూపణం నామ తృతీయోవతారః।

ఇది శబ్దనిరూపణమను తృతీయావతారము.

X

చతుర్థోవతారః

ప్రకృతిః

*****

ప్రమాణనిరూపణానన్తరం ప్రమేయం నిరూప్యతే। ప్రకర్షేణ మేయం ప్రమేయమ్। తచ్చ ద్వివిధమ్ - ద్రవ్యాద్రవ్యభేదాత్। ఉపాదానం ద్రవ్యమ్। అవస్థాశ్రయ ముపాదానమ్।

ప్రమాణములను నిరూపించిన యనంతరము ప్రమేయము నిరూపింపఁబడుచున్నది. ప్రకర్షముగా మేయమగునది ప్రమేయము. ప్రమాణగ్రాహ్యము ప్రమేయమగును.

ద్రవ్యము అద్రవ్యము అని ప్రమేయము ద్వివిధము. ద్రవ్యముపాదానమగును. అవస్థాశ్రయము ఉపాదానమగును. ఘటమునకు మట్టి యుపాదానము. మట్టి పిండకపాలాద్యవస్థాభేదముల కాశ్రయ మగుచున్నది. కావున నది యుపాదానము నవస్థాశ్రయము నగును. కావున ద్రవ్యమగును. గుణాశ్రయము ద్రవ్యమని ద్రవ్యలక్షణము కావచ్చును.

నను ద్రవ్యగుణకర్మసామాన్యేత్యాదినా మతాన్తరస్తైష్షోఢాపరిగణనాత్ కథం ద్రవ్యాద్రవ్యభేదేనద్వేధా సమర్థనమ్? ఇతి చేత్। ఉచ్యతే - ఉత్క్షేపణాపక్షేపణాకుఞ్చనప్రసారణగమనభేదాత్ కర్మ పఞ్చధాఽవస్థిత మితి కల్పనే గౌరవాత్, చలనాత్మకం కర్మేత్యేకత్వైవోపపత్తేః, తస్యాపి సంయోగమాదాయోపపత్తేః।

నైయాయికాదులు ద్రవ్యము గుణము కర్మము సామాన్యము విశేషము సమవాయము అభావము అని ఏడు పదార్థములనంగీకరించియుండగా మీరు ద్రవ్యము అద్రవ్యము అని రెండే పదార్థముల నంగీకరించుట యెట్లని

శంకింపరాదు. కర్మాదిపదార్థములను బృథక్పదార్థములుగా నంగీకరింప నక్కరలేదు. ఎట్లన - కర్మ అను పదార్థము నంగీకరించి దానిని ఉత్క్షేపణము (మీదికిఁ ద్రోయుట) అవక్షేపణము (క్రిందికిఁ ద్రోయుట), ఆకుంచనము (ముడుచుకొనుట) ప్రసారము (చాచుట) గమనము (పోవుట) అని పంచవిధమని వారంగీకరించిరి. కాని యది యనావశ్యకమయిన గౌరవము (పెంపుదల). దానిని అంతను ఒక్కవిధముగాఁ జలస్వరూపము కర్మఅనియే చెప్పవచ్చును. అట్లుకాక చలనములోని దిగ్భేదముచేఁ బంచవిధత్వము నొప్పినచో దశదిక్కులనుబట్టి పదివిధములు కర్మ" యనియుఁ జెప్పవలసి వచ్చును. కనుక చలనాత్మకము కర్మ అనుట యుచితము కదా! అదియు సంయోగము అన్నను, సరిపోవుచుండఁగా కర్మయని వేరొకపదార్థము నంగీకరింప నక్కరలేదు.

కర్మవలన సంయోగము జనించునుకదా! ఆకర్మకుఁ గారణము ప్రయత్నము లేదా అదృష్టము. సంయోగమునకుఁ బ్రయత్నాదృష్టాదులే కారణమనవచ్చునుగదా! ప్రయత్నమువలనఁ గర్మ. కర్మవలన సంయోగము. అని మధ్యభాగమునఁ గర్మను గల్గించుటయే నిరర్థకము. కావున గర్మపదార్థము సంయోగముచే గతార్థము కావునఁ బ్రత్యేకపదార్థముగా నంగీకరింపఁబనిలేదు.

సంస్థానమేవ జాతిరితి సంస్థానాతిరేకి సామాన్యానఙ్గీకారాత్।

సామాన్యము అనఁగా జాతి. ఇదియు నొక పదార్థాంతరముగా నితరులంగీకరించిరి. అనేకవస్తువుల యందుండు ధర్మమును అనఁగా గోత్వఘటత్వాదులను జాతియందురు. కాని మన మతమున నవయవ సంనివేశమే (సంస్థానమే) జాతియనియు దానికంటె భిన్నమగు జాతియను పదార్థము లేదనియు సిద్ధాంతమగుటచే సామాన్యము పృథక్పదార్థము కాదు.

సమవాయే సమవాయాఙ్గీకారేఽనవస్థానాత్, తస్యాపి సంయుక్తవిశేషణతా మాదాయోపపత్తేః।

సమవాయమును వేరొకపదార్థము కాదు. ఘటఘటత్వాదుల సంబంధము సమవాయమని సప్తపదార్థవాదుల యభిప్రాయము. కాని యది సరికాదు. అపృథక్‌వస్తువులగు ఘటఘటత్వాదులకంటె భిన్నమగు సమవాయమను సంబంధమెచ్చటను గానరాదు. "ఘటము ఘటత్వవిశిష్టము" అను ప్రతీతివలన సమవాయమునకు మరియొక సమవాయము, దానికింకొక సమవాయము అనురీతి ననేకసమవాయముల నంగీకరించుటయను ననవస్థాదోషము పట్టును. కావున సంయుక్తవిశేషణత్వమే సమవాయ మనంబడును గాని యదియొక పృథక్పదార్థము కాదు.

జీవేశ్వరయోరణుత్వవిభుత్వాదివిభాజకధర్మాన్తరేణ విశేష ఇతి కిఞ్చిత్పదార్థాఙ్గీకారే గౌరవాచ్చ కర్మసామాన్యవిశేషసమవాయానాం పృథక్త్వేనానఙ్గీకారాత్ ద్రవ్యమద్రవ్యమితి ద్వివిధావిభాగ ఉపపద్యతే। ఏతేన అభావస్సప్తమపదార్థ ఇత్యపి నిరస్తమ్।

నిత్యపదార్థములకు పరస్పరభేదమును దెల్పు ధర్మము విశేషమనునది యొకపదార్థముకలదని సప్తపదార్థవాదుల మతము. జీవుఁడు ఈశ్వరుఁడు అను నిత్యపదార్థముల భేదకముగా విశేషమునొక్కదాని నంగీకరింప నక్కరలేదు. వానియందుగల అణుత్వము విభుత్వము మున్నగునవియే వానికి భేదకములగుచుండ వేరుగా విశేషమనుదానిని భేదకముగా నంగీకరింప నక్కరలేదు. సమానాకారములయి అనఁగా అణువులయియున్న జీవులలోఁ బరస్పరభేదకము విశేషము తప్ప వేరొక్కటిలేదని తలంపరాదు. అట్టివానికి దేశకాలాద్యుపాధికృతభేదము కలదు కావున విశేషము నంగీకరింపనక్కరలేదు. అనావశ్యకమగు విశేషమునంగీకరించుట గౌరవదోషయుక్తమగును.

ఇట్లు కర్మసామాన్యసమవాయవిశేషములను బృథక్పదార్థములుగా నంగీకరింపనందున ద్రవ్యము అద్రవ్యము అని రెండు విధముల విభాగము ఉపపన్నమేయగును. ఇట్లనుటచే నభావమును సప్తమపదార్థముగా నంగీకరించుటయు నిరస్తమే యగును.

అభావస్యభావాన్తరరూపత్వాత్ ప్రాగభావోనామపూర్వావస్థా, ధ్వంస ఉత్తరావస్థా। అత్యన్తాన్యోన్య- భావౌచ ధర్మ్యన్తరగతవిశేషస్వరూపావితి। ఏతస్య ప్రత్యక్షేన్తర్భావ ఉక్తః।

అభావము వేరొకభావపదార్థరూపమేకాని ప్రత్యేకపదార్థము కాదు. భూతలముననున్న ఘటాభావము భూతలరూపమేకాని వేరు కాదు. భావము అభావమెట్లగునని శంకింపరాదు. భావపదార్థము తనయొక్క అభావరూపము కాదు. కాని మరియొక భావపదార్థముయొక్క అభావరూపమగుటలో విరోధము లేదు. భూతలము ఘటాభావరూపమని చెప్పితిమేకాని భూతలాభావ స్వరూపమని చెప్పలేదు కదా! అభావము భావస్వరూపమనుట మీకును గొన్నిచోట్ల సమ్మతమే. ఘటాభావాభావము ఘటరూపమేనని మీరును అనుచున్నారు. కావున నభావము భావాంతరరూపమనుట సమంజసమే. ప్రాగభావము ఆవస్తువుయొక్క పూర్వావస్థాపరంపరయే. అట్లే ప్రధ్వంసాభావము ఉత్తరావస్థాపరంపరయగును. అత్యంతాభావమును అన్యోన్యాభావమును భావాంతర(ధర్మ్యంతర)రూపములే. (భూతలమునఁగల ఘటాత్యంతాభావము భూతలస్వరూపము. ఘటమందలి పటాభావము ఘటస్వరూపము. పటమందలి ఘటాభావము పటస్వరూపమును) అభావము భావాంతరరూపము కావున భావమువలె నభావమును బ్రత్యక్షమే.గునని చెప్పియున్నాము.

ఉపాదానం ద్రవ్యమిత్యుక్తమ్ - గుణాశ్రయో ద్రవ్యమిత్యపి సామాన్యలక్షణం సమ్భవతి।

ఉపాదానము ద్రవ్యమని చెప్పితిమి. గుణాశ్రయము ద్రవ్యము అని సామాన్యలక్షణము. (అవస్థాశ్రయత్వము ప్రకృతియందు సుప్రసిద్ధము. కాలము ఒక్కటియేయయినను ఉపాధిసంబంధముచే క్షణకలాకాష్ఠాదిభేదమును బొందును గావున నవస్థాశ్రయమగుచున్నది.

జ్ఞానము సంకోచవికాసము లనంబడు నవస్థల కాశ్రయమగును. జీవునికి శరీరద్వారా బాల్యాద్యవస్థాశ్రయత్వము కలదు. ఈశ్వరునికి స్థూలసూక్ష్మావస్థలంజెందు ప్రకృతిద్వారమున నవస్థాశ్రయముగలదు. శుద్ధసత్త్వమునకు అవస్థా- శ్రయత్వము ప్రసిద్ధమే. కావున నవస్థాశ్రయత్వము ద్రవ్యలక్షణమగుట యుపపన్నమే.

తాని ద్రవ్యాని షట్ - ప్రకృతి కాలశుద్ధసత్త్వధర్మభూతజ్ఞాన జీవేశ్వరభేదాత్। తత్ర జడాజడ- రూపయోర్విభక్తయోర్జడలక్షణముచ్యతే - అమిశ్రసత్త్వరహితం జడమితి। తద్ద్వివిధం - ప్రకృతి కాలభేదాత్। తత్ర సత్త్వరజస్తమోరూపగుణత్రయాశ్రయః ప్రకృతిః। సా నిత్యా అక్షరా విద్యా మాయాదిశబ్దవాచ్యా।

ద్రవ్యములు - జడములు అజడములు నని ద్వివిధములు. ద్రవ్యములు - ప్రకృతి, కాలము, శుద్ధసత్త్వము, ధర్మభూతజ్ఞానము, జీవుఁడు, ఈశ్వరుఁడు అని ఆరు విధములు. అందు అమిశ్రసత్త్వ రహితము జడమగును. (ప్రకృతి కాలము జడములు. మిగిలిన నాల్గు ద్రవ్యములును అజడములు.) అజడము ప్రకృతి కాలము అని ద్వివిధము. సత్త్వము, రజస్సు, తమము, అను గుణత్రయమునకాశ్రయ మగు ద్రవ్యము ప్రకృతి యనంబడును. బద్ధజీవులకు జ్ఞానానందములను గప్పిపుచ్చునదియు విపరీత జ్ఞానమును గల్గించునదియు నీ ప్రకృతియే. ఇది ఈశ్వరునికిఁ గ్రీడాసాధనము. ఇది నిత్య, అక్షర, అవిద్య, మాయ, అను శబ్దములతో వ్యవహరింపబడును. ఇది నిత్యకావున అక్షర యనఁబడుచున్నది. జ్ఞానవిరోధికావున అవిద్యయనియు, విచిత్రసృష్టికారిణి కావున మాయయనియుఁ జెప్పఁబడుట తగియున్నది.

తస్యాః భగవత్సఙ్కల్పాధీనగుణవైషమ్యాత్ కార్యోన్ముఖావస్థా అవ్యక్తశబ్దేనోచ్యతే। తస్మాత్ మహానుత్పద్యతే। సమహాన్ సాత్త్వికరాజస తామస భేదాత్త్రిధాస్థితః। మహతోఽహఙ్కార ఉత్పద్యతే। సాపి

సాత్త్వికాహఙ్కారో రాజసాహఙ్కారస్తామసాహఙ్కారశ్చేతి త్రివిధో భవతి। ఏతేషాం త్రయాణాం వైకారికస్తైజసోభూతాదిరితి నామాన్తరాణ్యపి వదన్తి। తేషు వైకారిక ఇతిప్రసిద్ధా త్తైజససంజ్ఞిక రాజసాహఙ్కార సహకృతాత్సాత్త్వికాహఙ్కారాదేకాదశేన్ద్రియాణి జాయన్తే। సాత్త్వికాహఙ్కారో పాదానద్రవ్యకమిన్ద్రియమితీన్ద్రియలక్షణమ్। ఇన్ద్రియం ద్వివిధమ్ - జ్ఞానేన్ద్రియం కర్మేన్ద్రియంచేతి। జ్ఞానప్రసరణశక్తమిన్ద్రియం జ్ఞానేన్ద్రియమ్। తత్షోఢా - మనశ్శ్రోత్రచక్షుర్ఘ్రాణరసనత్వగాఖ్యాని। స్మృత్యాదికరణమిన్ద్రియం మనః। తచ్చ హృదయప్రదేశవర్తి। బుద్ధ్యహఙ్కార చిత్తాదిశబ్దవాచ్యమ్। బన్ధమోక్ష హేతుభూతం చ। శబ్దాది పఞ్చకే శబ్దమాత్రగ్రహణశక్తమిన్ద్రియం శ్రోత్రేన్ద్రియమ్। శ్రవణకుహరవర్తి। సర్పాదేస్తు నయనవర్తి రూపమాత్ర గ్రహణశక్తమిన్ద్రియం రసనేన్ద్రియమ్। జిహ్వాగ్రవర్తి స్పర్శమాత్రగ్రహణశక్తమిన్ద్రియం త్వగిన్ద్రియమ్। సర్వశరీరవర్తి। నఖదన్తకేశాదిషుప్రాణమాన్ద్యతారతమ్యాత్ స్పర్శానుపలమ్భః। శ్రోత్రాదీన్ద్రియాణాం భౌతికత్వప్రతిపాదనం భూతాప్యాయితత్వే నౌపచారికమ్। ఏతేషాం విషయసమ్బన్ధః క్వచిత్సంయోగః - క్వచిత్సంయుక్తాశ్రయణమితి వృద్ధసమ్ప్రదాయః।

ఈ ప్రకృతియందలి గుణములు భగవత్సంకల్పము వలన వైషమ్యమునుబొంది సృష్ట్యనుకూలమగు నవస్థంబొందును. అట్టి యవస్థయే యవ్యక్తమనంబడును. దానినుండి మహత్తు జనించును. ఆమహత్తు సాత్త్వికము రాజసము తామసము అని మూఁడు విధములు. గుణత్రయాశ్రయమగు నవ్యక్తమునందు సత్త్వాదిగుణోన్మేషమువలన సాత్త్వికాదిమహత్తు జనించునని భావము. ఈ మహత్తును బుద్ధియనియు నందురు. మహత్తునుండి యహంకారము జనించును. అదియు సాత్త్విక రాజస తామసభేదముచే ముద్విధములు (దేహాత్మాభిమానాదులు దీనివలననే కలుగును.) సాత్త్వికాహంకారమునకు వైకారికమనియు తామసాహంకారమునకు భూతాదియనియు నామాంతరములు గలవు. వానిలో రాజసాహంకార సాహాయ్యముతోఁగూడిన సాత్త్వికాహంకారము నుండి జ్ఞానేంద్రియము

లయిదును గర్మేంద్రియము లయిదును మనస్సు అనఁబడు పదునొకండవ ఇంద్రియమును జనించును. సాత్త్వికాహంకార ముపాదానముగాగల ద్రవ్యము ఇంద్రియము అని యింద్రియలక్షణము. (ఇంద్రియములు జన్మించుటకు రాజసాహంకారము సహకారి కారణము మాత్రమే కాని ఉపాదానముకాదని తెలియనగును.) జ్ఞానేంద్రియములు కర్మేంద్రియములు నని యింద్రియములు రెండు విధములు. జ్ఞానమును బ్రసరింపఁజేయు సామర్థ్యముగల యింద్రియములు జ్ఞానేంద్రియములు. అవి మనస్సు, చెవి, కన్ను, ముక్కు, నాలుక, త్వక్కు అని ఆరువిధములు. తలంపు(స్మృతి) మున్నగువానికి ముఖ్యసాధనము మనస్సు. అది హృదయప్రదేశమున నుండును. దానిని బుద్ధియనియు నహంకారమమనియుఁ జిత్తమనియు వ్యవహరింతురు. (అధ్యవసాయము అభిమానము చింత అనువృత్తి భేదమువలన మనస్సునకు బుద్ధ్యాదిసంజ్ఞలు కలుగును.) జీవుని బంధమోక్షములకు ఇది హేతువు. (మనస్సువలె ఇతరేంద్రియములును హృదయప్రదేశముననే యుండును. ఆ యా స్థానాంతరములందును వానికి వృత్తి సంభవించును. అనఁగా హృదయమునందేయుండియు ఆ యా నాడులద్వారా ఆయాప్రదేశములందు సంచరించుటవలన జ్ఞానములు జనించునని గ్రహింపదగును. శబ్దమును మాత్రము గ్రహించుశక్తిగలది శ్రోత్రేంద్రియము. అది మానవులకు చెవియందుండును. పాములకుఁ గండ్లయందుండును. రూపమును మాత్రము గ్రహించు శక్తిగలది చక్షురింద్రియము. అది యన్నిజీవులకును గంటియందుండును. గంధమును మాత్రము గ్రహించు శక్తిగలది ఘ్రాణేంద్రియము. అది ముక్కుననుండును. రసమును మాత్రము గ్రహించుశక్తి గలది రసనేంద్రియము. ఇది నాలుకయందుండును. స్పర్శమును మాత్రము గ్రహించుశక్తి గలది త్వగింద్రియము. ఇది శరీరమంతటను నుండును. నఖ దంత కేశములయందు త్వగింద్రియము వర్తించియున్నను, అచట దానిశక్తి తగ్గియున్నందున స్పర్శజ్ఞానము కలుగలేదు. ఇంద్రియములు భౌతికములని కొందరనుచున్నారు. భూతములు వీని కాప్యాయనమును గల్గించుటనుబట్టి యౌపచారికముగా భౌతికములనుట తటస్థించెనే కాని యథార్థముగా నవి

భౌతికములు కావు. ఇంద్రియములు విషయములతో సంబంధించినపుడు జ్ఞానము కలుగును కదా! ఆ సంబంధము ఘటాదులయందు సంయోగమును ఘటరూపాదులందు సంయుక్తాశ్రయణమును అగునని పెద్దల యాశయము.

ఉచ్చారణాదిష్వన్యతమక్రియాశక్తత్వం కర్మేన్ద్రియ సామాన్యలక్షణమ్। తచ్చ వాక్పాణిపాద పాయూపస్థభేదాత్ పఞ్చధాఽవస్థితమ్। వర్ణోచ్చారణ కరణమిన్ద్రియం వాక్। సా చ హృత్కణ్ఠజిహ్వామూల తాలుదన్తోష్ఠనాసా మూర్ధరూపస్థానాష్టకవర్తినీ। మూకాదిష్వదృష్టవిరహాత్తదభావః। శిల్పకరణ మిన్ద్రియం పాణిః సచ మనుష్యాదీనామఙ్గుళ్యగ్రవర్తీ। సఞ్చరణకరణమిన్ద్రియం పాదః। స చ మనుష్యాదీనాం చరణవర్తీ। భుజగపతగాదీనాం ఉరఃపక్షాదివర్తీ। మలాదిత్యాగకరణమిన్ద్రియం పాయుః। సచ తత్తదవయవవర్తీ। ఆనన్దవిశేషకరణముపస్థః। స చ మేహనాదివర్తీ।

"ఉచ్చారణాదిక్రియలలో నొక క్రియయందు శక్తిగలది కర్మేంద్రియము" అని కర్మేంద్రియలక్షణము. వాక్కు, పాణి, పాదము, పాయువు, ఉపస్థ - అని అది అయిదువిధములు. వర్ణములనుచ్చరించుటకు ముఖ్యసాధనమగు నింద్రియము వాక్కు. అది హృదయమునను కంఠమునను, జిహ్వామూలమునను తాలువునందును, దంతములయందును, ఓష్ఠము లందును, నాసికయందును మూర్ధస్థానమునను ఉండును. ఈ స్థానములు ఎన్మిది. మృగాదులందదృష్టము లేనందున నీయింద్రియము లేదు. శిల్పాదులకు ముఖ్యసాధనమగు నింద్రియము పాణి. అది మనుష్యాదులకు వ్రేళ్ళు మున్నగువానియందును, ఏనుగులు మున్నగు వానికి నాసికయందును (తుండమునందును) ఉండును. సంచరణమునకు (నడచుటకు) ముఖ్యసాధనమగు నింద్రియము పాదము. అది మనుష్యాదులకు పాదములందును, పాములకు రొమ్ములయందును, పక్షులు మున్నగువానికి ఱెక్కలు మున్నగువానియందు నుండును. మలమును విసర్జించుటకు ముఖ్యసాధనము పాయువు. అది యాయా యవయవములయందు నుండును.

ఆనందవిశేష ముఖ్యసాధనమగు నింద్రియము ఉపస్థము. అది పురుషచిహ్న స్త్రీచిహ్నములగు నవయవముల యందుండును.

ఏతానీన్ద్రియాణ్యణూని। పరకాయప్రవేశలోకాన్తరగమనాదిషు జీవేన సహగచ్ఛన్తి। ఇన్ద్రియాణాం ముక్తిదశాయామ ప్రాకృతదేశగమనాసమ్భవాది హైవయావత్ప్రళయం స్థితిః। కరమవిధురైరన్యైః పరిగ్రహో వా, కర్మేన్ద్రియాణాం శరీరనాశాన్నాశ ఇతిపక్షస్తు భాష్యాదివిరోధేన హేయః। ఏతేన పురుషేన్ద్రియ స్త్రీన్ద్రియైకేన్ద్రియవాదః। త్వగిన్ద్రియైకస్వీకార, ఇత్యాది విమతపక్షా నిరస్తా।

ఇంద్రియములు అణుపదార్థములు. కావున నవి మనకు కానరావు. జీవుఁడు పరకాయ ప్రవేశము కావించినపుడును లోకాంతరములకుఁ బోయినపుడును వానితోఁగలసి యింద్రియములును బోవును. జీవుఁడు మోక్షమునకుఁ బోయినపుడు మాత్రము అవి అప్రాకృతదేశమునకుఁ బోఁజాలవు కనుక ప్రలయము వరకును ఇచ్చటనే ఉండిపోవును. ఇంద్రియము లేనివారెవ్వరయినను నితరులు పరిగ్రహించుటయు సంభవించును. కర్మేంద్రియములు మాత్రము శరీరముతోడనే నశించునను నభిప్రాయము భాష్యవిరుద్ధము. భాష్యమునఁ గర్మేంద్రియములు శరీరముతో నశించినను వాటికింద్రియత్వము లేకపోలేదని మాత్రమే చెప్పఁబడినట్లు సమన్వయించి కర్మేంద్రియములు శరీరముతోఁ గూడనశించుననియే దానిభావముగాఁ గూడఁ జెప్పవచ్చును. కనుకనే వేదాంతదీపమునఁ గర్మేంద్రియములు జీవునితోఁగలసి వెళ్ళునవియే చెప్పఁబడెను.) స్త్రీంద్రియము పురుషేంద్రియములను భేదమును కొందరంగీకరించిరి. అది సరికాదు. "పంచేంద్రియములు లేవనియు నొక్కయింద్రియమే మనస్సువలె వృత్తిభేదముచే రూపాదులను గ్రహించున"నియు మరికొందఱి యభిప్రాయము. అదియు సరికాదు. అట్లే త్వగింద్రియమొక్కటియే యింద్రియమనియు దానిచేతనే సర్వజ్ఞానములును గల్గుననియుఁజెప్పెడి మతమును సరికాదు.

రాజసాహఙ్కార సహకృతాద్భూతాది సంజ్ఞకతామసాహఙ్కారాచ్ఛబ్దాది పఞ్చతన్మాత్రాణి, ఆకాశాది పఞ్చభూతాని ఉత్పద్యన్తే। భూతానామవ్యవహిత సూక్ష్మావస్థాన విశిష్టం ద్రవ్యం తన్మాత్రం। తదేవ భూతోపాదానమ్। విశిష్టశబ్దాది విషయాధికరణం భూతమ్। తన్మాత్రాణి శబ్దతన్మాత్రం, స్పర్శతన్మాత్రం, రూపతన్మాత్రం, రసతన్మాత్రం, గన్ధతన్మాత్రమితి పఞ్చ। భూతాని చ తథా - ఆకాశం వాయుస్తేజ ఆపః పృథివీతి భేదాత్। తత్ర తామసాహఙ్కారాకాశయోర్మధ్యమావస్థా విశిష్టం శబ్దతన్మాత్రం। క్షీరదధ్నోరన్తరాళ పరిణామవత్। తస్మాదాకాశః। అస్పర్శవత్త్వేసతి విశిష్టశబ్దాధారత్వమ్। శ్రోత్రాప్యాయకత్వ మవకాశప్రదత్వ మిత్యాద్యాకాశలక్షణమ్। సచ శబ్దమాత్రగుణకః। నీలం నభ ఇతిప్రతీతేః ప్రత్యక్షః। పఞ్చీకరణ ప్రక్రియయాచ సావయవో రూపవాన్। ఏతేన ఆకాశస్య అజన్యత్వనిరాసః। సూర్యపరిస్పన్దయుక్తాకాశస్యైవ ప్రాచ్యాది వ్యవహారోపపత్తౌ దిగి తిన పృథక్కల్పనమ్। దిక్సృష్టిస్త్వన్తరిక్షాది సృష్టివదుపపద్యతే।

రాజసాహంకారసాహాయ్యముతోఁ దామసాహంకారమునుండి పంచతన్మాత్రలును బంచభూతములును జనించును. అనఁగాఁ దామసాహంకారమునుండి భూతముల కుపాదానమగు భూతావ్యవహిత సూక్ష్మావస్థావిశిష్టద్రవ్యము జనించును. అదియే తన్మాత్రము. అదియే భూతముగాఁ బరిణమించును. విశిష్టశబ్దాదివిషయాధికరణము భూతమనఁబడును. శబ్దతన్మాత్రము, స్పర్శతన్మాత్రము, రూపతన్మాత్రము, రసతన్మాత్రము, గంధతన్మాత్రము అని తన్మాత్రములు అయిదు. భూతములును అట్లే ఆకాశము, వాయువు, తేజస్సు, జలము, పృథివి అని అయిదు వానిలోఁ దామసాహంకారమునకును ఆకాశమునకును మధ్యమావస్థగల ద్రవ్యము శబ్దతన్మాత్రము. పాలు పెరుగుగా మారుటకు మధ్యనున్న యవస్థలోనున్న ద్రవ్యమువంటిదే యీశబ్దతన్మాత్రము. దానినుండి యాకాశము జనించును. స్పర్శవత్త్వము లేక విశిష్టశబ్దాధారమగుచు శ్రవణానందకరత్వము కలిగియుండునది ఆకాశము అని ఆకాశలక్షణము. (స్పర్శవత్త్వము లేనిదనుట

వలన పృథివ్యాదులయందును, విశిష్టశబ్దాధారమనుటవలన కాలమునందును అతివ్యాప్తి నివారింపఁబడెను.) అది ప్రత్యక్షము. శబ్దగుణము మాత్రము గలది, అవకాశమునకు హేతుభూతమగునదియు. ఆ"కాశము నల్లగా నున్నది" యనుటవలన రూపమును నాకాశముననున్నదనవచ్చును. సృష్టియంతయుఁ బంచీకరణమును జెందినదియే కావునఁ బృథివ్యాది సంబంధమువలన నీలరూపము గలది కావచ్చును. ఇట్లాకాశము సబ్దతన్మాత్రమునుండి జనించినదనుటచే "నాకాశమజన్యమను మతము నిరస్తమయ్యెను. పంచీకరణముచే సావయవత్వమును రూపవత్త్వమును గూడఁ గలదగుటచే నీరూపము కావున నిత్యము" అనికాని "నిరవయవము కనుక నిత్యము"ని కాని చెప్పుట కుదరదు. నైయాయికాదులు నవద్రవ్యములనిరి. వానిలో బంచభూతములను గాలమును మనము ద్రవ్యములలోఁ బరిగణింతుము. ఆత్మను జీవుడను ద్రవ్యముగా నంగీకరింతుము. ఇంక వారి నవద్రవ్యములలో దిక్కు అనునది కలదు. దానిని బృథగ్ద్రవ్యమనవలసిన పనిలేదు. అదియునాకాశభేదమే. సూర్యుని పరిస్పందము (చలనము)చే నాకాశమే తూర్పు మున్నగు వ్యవహారమును బొందుచున్నదని చెప్పుట యుపపన్నమగుచుండగా 'దిక్కు' అని వేరొకద్రవ్యము నంగీకరించుట యనావశ్యకము. ఆకాశమువలె దిక్కును భగవత్సృష్టమేయగును. కావున నిత్యమనరాదు.

ఆకాశాత్ స్పర్శతన్మాత్రమ్। ఆకాశవాయోర్మధ్యమావస్థా విశిష్టం ద్రవ్యం స్పర్శతన్మాత్రమ్। తస్మాద్వాయుః విశిష్టస్పర్శవత్త్వే సతి రూపశూన్యత్వం అస్మదాదిస్పార్శనకేన్ద్రియగ్రాహ్యద్రవ్యత్వం, అనుష్ణాశీత విశిష్టస్పర్శవత్త్వేసతి రూపశూత్యత్వ మిత్యాదికం వాయోర్లక్షణమ్। సచ నానా। సలిలాతప కుసుమాదియోగాచ్ఛీతోష్ణసౌరభాదివ్యపదేశః। త్వగిన్ద్రి-యాప్యాయకత్వేనోపకరోతి। తస్యశబ్దస్పర్శౌగుణౌ। తత్ర శరీరధారణాది హేతుర్వాయువిశేషః ప్రాణః। సచ పఞ్చప్రకారః। ప్రాణాపానవ్యానోదాన సమానభేదాత్। హృది ప్రాణః। గుదే అపానః సర్వశరీరగో వ్యానః కణ్ఠే ఉదానః-

నాభిదేశే సమానః ఇతి నియమో జఙ్గమేష్వేవ। స్థావరేషుతు ప్రాణసమ్బన్ధస్స్వల్పఏవ। వాయోస్స్పర్శనప్రత్యక్షత్వేన అనుమేయవాద నిరాసః। పాయుతేదసోర్మధ్యమావస్థావిశిష్టం ద్రవ్యం రూపతన్మాత్రమ్। తస్మాత్తేజః। ఉష్ణస్పర్శవత్త్వ భాస్వర రూపవత్త్వాదికంతు తేజసోలక్షణమ్। తస్య బహిఃపచనాదిహేతుత్వ మగ్నిసూర్యాత్మనా, అన్తర్వైశ్వానర సంజ్ఞికజాఠరాగ్నిరూపేణ, దివాభీతాది వ్యతిరిక్తానాం చాక్షుషజ్ఞానే ఆలోకద్వారా సహకారిచ భవతి। తచ్చతుర్ధా - భౌమం దివ్యమౌదర్యమాకరజంచేతి। తత్రపార్థివేన్ధనం తేజో భౌమం - దీపాది। జలమాత్రేన్ధనం దివ్యం - సూర్యాది। జలపార్థివేన్ధనమౌదర్యం - జాఠరాది। నిరిన్ధనం తేజ ఆకరజం - సువర్ణాది। సువర్ణస్య ద్రవ్యాన్తరసంసర్గాదుష్ణస్పర్శాభావః। పునస్సామాన్యేన ప్రభా ప్రభావాంశ్చేతి విభక్తమ్। ఆవరణ సదసద్భావాధీనసఙ్కోచవికాసప్రసారి తేజో విశేషః ప్రభా।సాచ ప్రభావద్భిస్సహోత్పద్యతే - సహనశ్యతి। ద్రవ్యభూతా గుణ భూతా సావయవాచ। అనేన ప్రభాయాః కేవలగుణత్వనిరాసః। ప్రభావిశిష్టం తేజః ప్రభావాన్। స చతుర్విధ ఇతి ప్రతిపాదితమ్। తత్తేజశ్శబ్ద స్పర్శరూపగుణవచ్చ। తేజస్సలిలయోర్మధ్యమావస్థా విశిష్టద్రవ్యం రస తన్మాత్రమ్। తస్మాదాపః। శీతస్పర్శవత్త్వం నిర్గన్ధత్వేసతి విశిష్టరసవత్త్వ మిత్యాద్యపాం లక్షణమ్। తాసాం శుక్లమధురశీతైక స్వభావానాం ఆశ్రయాది సంసర్గభేదాద్రూపరసస్పర్శవైచిత్ర్యారోపః। తాస్సముద్రసరిదాది రూపేణ బహుప్రకారాః। శబ్దస్పర్శరూపరసగుణాశ్చ। సేచనపిణ్డీకరణాది హేతవః।

ఆకాశమునుండి స్పర్శతన్మాత్రమును, దానినుండి వాయువును జనించెను.ఆకాశావస్థకును వాయ్వవస్థకును మధ్యమావస్థలోనున్న ద్రవ్యమును స్పర్శతన్మాత్రమందురు. విశిష్టస్పర్శము కలిగి రూపశూన్యమగునది వాయువు. అస్మదాది స్పర్శనైకేంద్రియగ్రాహ్యము వాయువు. (అనగాఁ ద్వగింద్రియమునకు మాత్రము గ్రాహ్యమగునది వాయువని యర్థము) చల్లఁదనముగాని వేడిగాని లేని విశిష్ట స్పర్శగుణము కలిగి గంధములేనిది వాయువు మున్నగునవి వాయులక్షణములు. (విశిష్టస్పర్శము కలిగి

యనుటవలన రూపాదులందతివ్యాప్తియు, రూపశూన్యమనుటవలన పృథివ్యాదులందు అతివ్యాప్తియు ప్రథమవాయులక్షణమున నివృత్తము లయ్యెను.) వాయువునకు జలసంబంధమువలన చల్లనిదనియు, ఆతపాది తేజఃపదార్థసంబంధమువలన వెచ్చనిదనియు, కుసుమాదిసుగంధద్రవ్యావయవ సంబంధముచేఁ బరిమళముగలదనియుఁ బ్రతీతి కల్గునేకాని శీతోష్ణాదులు దానియందు లేవు. అది త్వగింద్రియమునకు ఆప్యాయకమగును. వాయువునందు శబ్దము స్పర్శము అను గుణములు కలవు. అందు శరీరధారణాది హేతువగు వాయువిశేషము ప్రాణము అపానము వ్యానము ఉదానము సమానము అని అయిదు విధములుగా నుండును. వానిలో హృదయప్రదేశమునఁ బ్రాణము, గుదప్రదేశమున నపానము, సర్వశరీరమునను వ్యాపించి వ్యానము, కంఠమున ఉదానము, నాభియందు సమానమును ఉండును. జంగమములయందువలె స్థావరములయందును బ్రాణసంబంధము (ప్రాణము ఉండుట) సమానమే. వాయువు స్పర్శన ప్రత్యక్షమగును. అనుమానప్రమాణగోచరమనుమాట నిరస్తము. వాయు తేజస్సుల మధ్యమావస్థావిశిష్టమగు ద్రవ్యము రూపతన్మాత్ర మనఁబడును. దానినుండి తేజస్సు జనించును. ఉష్ణస్పర్శము గలది తేజము, లేదా భాస్వరరూపముగలది తేజము అనునవి తేజోలక్షణములు. అది బయట అగ్నిరూపమునను సూర్యరూపమునను బచనాదులకు హేతువగును. శరీరములోపల వైశ్వానరము అను పేరుగల జఠరాగ్ని రూపమునఁబచనహేతువగును. గుడ్లగూబ మున్నగువానికితప్ప ఇతరప్రాణులకు చాక్షుషజ్ఞానమునకు వెలుగురూపమున సహకరించును. ఈ తేజస్సు భౌమము దివ్యము ఔదర్యము ఆకరజము అను భేదములతో నాల్గు విధములు. వానిలో పృథక్పదార్థములగు ప్రత్తి కట్టెలు మున్నగునవి యింధనముగాఁగల తేజస్సు భౌమమనబడును. దీపము మున్నగునవి అట్టివే. జలముమాత్రము ఇంధనముగాఁ గలది దివ్యము. సూర్యాది తేజస్సు అట్టిదే. పార్థివమగు నాహారము, జలము ఇంధనముగా గలది ఔదర్యము. అది జఠరాగ్ని. ఇంధనములేని తేజము ఆకరజమగు సువర్ణాదికము. సువర్ణమునందుఁ బృథివీపదార్థము అధికముగాఁ గలసియున్నందున వేడి లేదు.

(పంచీకరణప్రక్రియచే నితరభూతములతో మిశ్రితమయిన తేజఃపదార్థమే కదా వ్యష్టిప్రపంచమునఁ గాన్పించును.) ఆ తేజస్సు సామాన్యముగాఁ బ్రభయనియుఁ, బ్రభావత్తనియు విభజింపదగును. ఆవరణము అనఁగా అడ్డు ఉండుటచే సంకోచమును, అదిలేనిచో వికాసమును బొందెడి ప్రసరణస్వభావమును గల తేజోవిశేషము ప్రభయగును. అది ప్రభావత్తులతోఁ గూడఁ బుట్టును. వానితోనే నశించును. ఇది ద్రవ్యము గుణముకూడ నగును. సావయవమును అగును. అందువలనఁ బ్రభ కేవలగుణమనుట సరికాదు. (రూపమువలె ప్రభావత్తగు వేరొక ద్రవ్యమును ఆశ్రయించియుండునది కావున గుణమగును. తనకాశ్రయద్రవ్యమగు దీపాదులను విడిచి తత్సమీపప్రదేశమున నుండుటచేతను రూపము కలుగుటచేతను అది ద్రవ్యమును అగుచున్నది.) అట్టి ప్రభతోఁగూడియున్న తేజస్సు ప్రభావత్తు అగును. తేజస్సు శబ్దస్పర్శరూపములు అను మూడుగుణములు కలిగియుండును. తేజస్సునుండి రసతన్మాత్రమును దానినుండి జలమును జనించెను. తేజస్సలిలముల మధ్యమావస్థలోనున్న ద్రవ్యమే రసతన్మాత్రమనఁబడును. చల్లని స్పర్శము కలిగియుండుట, వాసనలేకయుండి విశిష్టరసము కలిగియుండుట అనునవి జలలక్షణములు. జలమునకు సహజముగా మాధుర్యము రసము, రూపము తెలుపు, స్పర్శగుణము చల్లదనము. అయినను, ఆశ్రయాదులు సంసర్గమమున రూపరసస్పర్శములు మారుచుండును. జలము సముద్రము నదులు మున్నగు రూపములతో బహువిధము. దీనియందు శబ్దస్పర్శరూపరసములు అను నాల్గుగుణములు ఉండును. చల్లుటకును, ముద్దగాఁ జేయుటకును ఇది సాధనము.

అప్పృథివ్యోర్మధ్యమావస్థావిశిష్టం ద్రవ్యం గన్ధతన్మాత్రమ్। తస్మాత్ పృథివీ। విశిష్టగన్ధవత్త్వం, రసత్త్వేసతి అనుష్ణాశీతస్పర్శవత్త్వమిత్యాది పృథివీ లక్షణమ్। సాసురభిమధుర కృష్ణరూపానుష్ణాశీతస్పర్శవతీ। మృత్పాషాణౌషధాది బహుప్రకారవతీ। శబ్దస్పర్శరూపరసగన్ధగుణకా ధారణహేతుశ్చ।

జలమునుండి గంధతన్మాత్రమును దానినుండి పృథివియును జనించును. సలిలపృథివీపదార్థముల మధ్యమావస్థలోనున్న ద్రవ్యము గంధతన్మాత్రమనఁబడును. విశిష్టగంధవత్త్వము దాని లక్షణము; రసము కలిగియుండియు విశిష్టస్పర్శము కలిగియుండుటయు పృథివీలక్షణమగును. అది గంధము, మాధుర్యము, నలుపుమున్నగు రూపము, చల్లదనము వేడియుఁగాని స్పర్శము అను గుణములు కలిగియుండును. పృథివియందుఁ దేజస్సు యోగమునఁ గలిగిన పాకమువలన విచిత్రవర్ణములును విచిత్రరసములును గలుగును. ఇది మనస్సునకును ఘ్రాణమునకును ఆప్యాయనము కలుగుటలో నుపకరించును. ఈ పృథివియే మట్టి రాయి అన్నము ఔషధము మున్నగు రూపములలో బహువిధముగానుండును. దీనియందు శబ్దస్పర్శరూపరసగంధములను నయిదు గుణములు నుండును. ధారణమునకిది హేతువు.

తమసః పృథివ్యామన్తర్భావః - తద్గుణత్వాత్ తదవస్థాన్తరత్వాద్వా। అతఏవ ఆలోకాభావమాత్రం - న ద్రవ్యాన్తరమిత్యాదిపక్షా నిరస్తాః।

తమస్సు (చీకటి) వేరొకపదార్థమనుట సరికాదు. ఇది పృథివిగుణమగు కృష్ణరూపముకలది కనుక పృథివ్యంతర్భూతమే. పృథివియొక్క యవస్థాంతరమే యగుటచేతను నిది పృథివియే యగును. ప్రకృత్యవస్థావిశేషమే తమముకదా! దానియవస్థావిశేషములలో వాయ్వాకాశములయందు రూపములేదు కనుక నాపదార్థములలో నిది చేరదు. సలిలతేజస్సులందు నీలరూపములేదు కావున వానియందును జేరదు. నీలరూపము గలది ప్రాకృతపదార్థములలో నొక్కపృథివియే. కావునఁ దమస్సు పృథివ్యవస్థాంతరమే యనుట యుపపన్నమగును. చక్షుస్సునకుఁ బదార్థమును గ్రహించుటకు ఆలోకసహకారము మావశ్యకమే అయినను, వస్తుస్వభావవిశేషమువలనఁ దమస్సును గ్రహించుటకు మాత్రమనావశ్యకము. కావున నాలోకాభావమే తమస్సనియు, తమస్సు ద్రవ్యాంతరమనియుఁ జెప్పెడి మతములు

అనాదరణీయములు.

భూతేషు సర్వత్ర పఞ్చీకరణప్రక్రియయా గుణానాముపలమ్భః। పఞ్చీకరణ ప్రక్రియాతు భగవాన్ భూతానిసృష్ట్వా ఏకైకమేవభూతం ద్విధాకృత్వా ద్వయోర్భాగయోస్స్వభాగమేకం నిధాయభాగాన్తరం చతుర్ధా కరోతి - తాన్ భాగాన్ భూతాన్తరేషు చతుర్షుయోజయతి. ఏవం సర్వేషు క్రియమాణేషు ఏకైకస్య భూతస్యార్ధం స్వభాగః - అర్ధాన్తరం చతుర్ణాం భూతానాం భాగసముచ్చయో భవతి। తథాచ స్వభాగస్య భూయస్త్వాత్ పరభాగస్యాల్పీయస్త్వా చ్చ పృథివ్యాది వ్యపదేశః। వేదే త్రివృత్కరణోపదేశస్తు పఞ్చీకరణస్యాప్యుపలక్షణమ్। భూతైస్సాకం మహదహఙ్కారౌమిళిత్వా సప్తీకరణమిత్యప్యాహుః।

పంచీకరణప్రక్రియ యీక్రిందితీరున నుండును. భగవంతుడు ముందుఁగాఁ బంచభూతములను సృష్టించి , ఒక్కొక్కభూతమును రెండేసి సమభాగములు కావించి, ఆరెండుభాగములలో నొకభాగమును ఒకచో నుంచి రెండవ యర్ధభాగములను నాల్గేసిభాగములు కావించి, యా నాల్గుభాగములను మిగిలిన నాల్గు భూతభాగములలోనూ కలుపును. ఇట్లే అన్నిభూతములను గలుపఁగా నొక్కొక్క భూతమునఁ దనభాగము సగమున్ను మిగిలిన నాల్గుభూతముల భాగములును మిగిలిన యర్ధభాగమును అగును. అనఁగాఁ బ్రతిభూతమునందును ఎన్మిది భాగములలో నాల్గుభాగములు స్వాంశమును మిగిలిన నాల్గుభాగములును మిగిలిన నాల్గు భూతములను అయియుండునని గ్రహించునది. అన్నిభూతములును ఇట్లే ఇతరభూతములన్నింటితోఁ గలిసియున్నను అధికభాగముగల భూతముగా వ్యవహరింపఁ బడుచుండును. 'తాసాం త్రివృతం త్రివృతమేకైకాం కలవాణి" ఇత్యాదిగా వేదమునందెప్పఁబడిన త్రివృత్కరణము పంచీకరణమునకు ఉపలక్షణము. పంచభూతములతో మహదహంకారములనుగూడ కలిపి సప్తీకరణమనియుఁ జెప్పుదురు.

ఏతేషు చతుర్వింశతి సఙ్ఖ్యాకేషు పఞ్చభూతాని ప్రకృతిమహదహఙ్కారాశ్చ శరీరోత్పాదకాని। ఏకాదశేన్ద్రియాణి ప్రత్యేకం సఙ్ఖ్యాతాని ప్రతిపురుషం భిన్నాని ఆభరణార్పితరత్నానీవ శరీరమాశ్రిత్య తిష్ఠన్తి।

ఈ యిరువదినాల్గు తత్త్వములలో (ప్రకృతి, మహత్తు, అహంకారము, ఏకాదశేంద్రియములు, పంచ తన్మాత్రలు, పంచభూతములు) పంచభూతములను బ్రకృతి మహదహంకారములును శరీరమునకుపాదాన కారణములగును. ఏకాదశేంద్రియములు ఆభరణములలోఁ బొదుగబడిన రత్నములవలె శరీరమునందుఁ గూడి యుండును. ఇవి ప్రత్యేకముగా నసంఖ్యాకములు ప్రతిపురుషునికి వేర్వేరుగా నుండును.

శరీరం నామ చేతనం ప్రత్యాధేయత్వవిధేయత్వశేషత్వనియమై రపృథక్సిద్ధో ద్రవ్యవిశేష ఇత్యేకం లక్షణం - నియమేనయదాధేయత్వం- నియమేనయద్విధేయత్వం - నియమేనయచ్ఛేషత్వం తదితిలక్షణత్రయం వాయోద్యమ్।

చేతనమునకు నియతముగా నాధేయమును, విధేయమును, శేషభూతమును నగుచు నపృథక్సిద్ధమగు ద్రవ్యవిశేషము శరీరము - అని శరీరలక్షణము. అపృథక్సిద్ధమనగా ఆవస్తువు ఉన్నంతకాలము సంబంధము విడివడక యుండునది. విధేయమనంగా నియమింపబడునది. ఆధేయమనగా నాశ్రయించియుండునది. విశేషమనంగా నంగభూతమయినది. చేతనుడనగా, చైతన్యవిశిష్టుడు. అనగా జీవుడు, నీశ్వరుడును, చేతనునికి తానువసించు శరీరము తనకాధేయము. అనగా తన్నాశ్రయించి నియమముగా నుండునది. అట్లే శరీరము చేతనునికి నియామ్యము. అనగా ని.మింపదగినదియు, నంగభూతమును అగుచున్నది. ఇది శరీరమునకొక లక్షణము.

ఇదియే మూడు లక్షణములుగా విభజింపవచ్చును. అనగా,

నీలక్షణమున నాధేయత్వ విధేయత్వ శేషత్వములు మూడు ఘటితములు. వానిలో నేయొక్కదానితో ఘటితమయినను, లక్షణము సరిపోవును. అందువలన నిది మూడు లక్షణములుగా గూడ జేయవచ్చును. అనగా జేతనునికి నియతముగా నేదియాధేయమో యది శరీరము, లేదా చేతనునికి నియతముగా నేది విధేయమో యది శరీరము లేదా చేతనునికి నేది శేషభూతమో యది శరీరము అని లక్షణత్రయము సంభవించును. నియతమనగా నపృథక్సిద్ధముగా నని యర్థము. దీనివలన దేలిన నిష్కృష్టలక్షణములనిట్లు తెలియఁదగును.

1. ఏచేతనునికి ఏయవస్థగల ద్రవ్యము ఉన్నంతకాలము (ఆసంబంధానర్హమగుచు) సంబంధము విడదీయరాని దగుచు దనకు శక్యమయిన పనిలో నియమింపదగిన స్వభావము కలదయియుండునో, ఆయవస్థగల ద్రవ్యమతనికి శరీరమగును. శరీరము శరీరావస్థను విడచి భస్మాద్యవస్థం జెందినపుడు చేతనుని సంబంధమును విడుచును గావున ఆసంబంధానర్హము కాకపోవలసివచ్చును. అందులకై "ఏ యవస్థగల ద్రవ్యము" అను విశేషణము చేర్పఁబడెను. "ఉన్నంతకాలము" అనుటవలన పరకాయము, ప్రాణు మున్నగునవి శరీరములు కాఁజాలవు. పరకాయము ఈచేతనునికి ముందువెనుకలనుండవచ్చును. ప్రాణాదులును అట్లే. "తనకు శక్యమయిన పనిలో" అనుటవలన నసంభవదోషమురాదు.తనశరీరమునుగూడ గొన్ని పనులలోనే నియమింపగల్గును. అన్ని పనులలోను నియమింపసాధ్యము గాదు. మానవశరీరమాకాశగమనమున నియమింపశక్యము కాదుగదా! ఇట్లే ఏచేతనుని కేయవస్థగల ద్రవ్యము ఉన్నంతకాలము ధరింపదగియుండునో, అతనికి ఆయవస్థగల ద్రవ్యము శరీరము అని లక్షణాంతరము. లేదా ఏచేతనునికి ఏయవస్థగలద్రవ్యము ఉన్నంతకాలము శేషత్వముగలదో యాతనికది శరీరము. అని మూడవ లక్షణము అగును. శిలాకాష్ఠాదులయందును జీవుడుండును గావున అవి వానికి శరీరములగుటలో బాధకములేదు. ఈ లక్షణములన్నియు స్వరూపలక్షణములు.

ఈశ్వరతద్జ్ఞానవ్యతిరిక్తద్రవ్యమితి వా తటస్థలక్షణమ్।

దీనికిఁ దటస్థలక్షణమును గలదు. "ఈశ్వరుఁడు నాతనిజ్ఞానమును దప్ప మిగిలిన ద్రవ్యము శరీరము". ఇది తటస్థలక్షణము. జీవుఁడు, ప్రకృతి, నిత్యవిభూతి, కాలము అనునవి శరీరత్వయోగ్యములు కావున లక్షణము సరిపడును.

ఏతేనచేష్టాశ్రయశ్శరీరం, ఇన్ద్రియాశ్రయశ్శరీరం, భోగాయతనం శరీరం, శిరఃపాణిపాదాద్యవయవ సముదాయశ్శరీర మిత్యాదీని పరోక్తాని శరీరలక్షణాని నిరస్తాని।

ఇట్లనుటచేత చేష్టాశ్రయము శరీరము, ఇంద్రియాశ్రయము శరీరము, భోగాయతనము శరీరము, శిరఃపాణిపాదాదిమయము శరీరము, మున్నగు లక్షణములు సరికావని యూహింపదగును. చేష్టయనఁగా "క్రియ" అని భావించినచో నది ఘటాదులందును నుండును కావున ఘటమును శరీరము కావలసివచ్చును. కావునఁ చేష్టాశ్రయము శరీరమనుట సరిపడదు. ఇంద్రియములకు సమవాయ సంబంధముచే నాశ్రయమని చెప్పినచో ఇంద్రియావయవములుగూడ శరీరము కావలసివచ్చును. ఇంద్రియమునకును దదవయవము లకును సమవాయసంబంధము కలుగదుగదా! సంయోగసంబంధముచే నింద్రియాశ్రయమన్నచో ఘటాదులును ఇంద్రియసంయుక్తములుకావున నివికూడ శరీరములు కావలసివచ్చును. కనుక "ఇంద్రియాశ్రయము శరీరము"ను లక్షణమును కుదరదు. భోగాయతనము శరీరమను లక్షణమును భోగస్థానములగు గృహాదులందు వ్యాప్తముకావున సరిపడదు. శిరఃపాదాదిమయము శరీరము అను లక్షణము బొమ్మలయందును అతివ్యాప్తమగును. ఇట్లాయాశరీరలక్షణములు దోషగ్రస్తములు కావునఁ బరిత్యాజ్యములు.

శరీరం ద్వివిధం నిత్యమనిత్యమితి। నిత్యం త్రిగుణ ద్రవ్యకాలజీవశుభాశ్రయాదికమీశ్వరశరీరం, నిత్యసూరినాం స్వాభావిక గరుడభుజగాదిరూపం చ। అనిత్యం ద్వివిధం - అకర్మకృతం కర్మకృతం చేతి।

ప్రథమమీశ్వరస్య మహదాదిరూపం, తథాऽనన్తగరుడాదీనాం ముక్తానామీశ్వరస్యచ ఇచ్ఛాగృహీతం తత్తద్రూపం, కర్మకృతమపి ద్వివిధం - సఙ్కల్ప సహకృతకర్మకృతం, కేవలకర్మక-తం చేతి। పూర్వం మహతాం సౌభరిప్రభృతీనామ్। ఇతరదన్యేషామ్। పునస్సామాన్యేన ద్వివిధం స్థావరజఙ్గమభేదాత్। స్థావరా శ్శిలావృక్షగుల్మాదయః। జఙ్గమం చతుర్థా - దేవమనుష్యతిర్యఙ్నారకిభేదాత్। ఉద్భిజ్జస్వేదజాణ్డజ జరాయుజభేదా అపి విభాజకధర్మాః। అయోనిజ శరీరాణ్యపి సన్తి।

నిత్యము అనిత్యము అని శరీరము ద్వివిధము. అందుఁద్రిగుణద్రవ్యము కాలము జీవుఁడు శుభాశ్రయ మనఁబడు నీశ్వరశరీరమును నిత్యములు. గరుఁడుడు, శేషుఁడు మున్నగు నిత్యసూరుల శరీరమును నిత్యమే. అనిత్యశరీరమును అకర్మకృతము కర్మకృతమని ద్వివిధము. మహదహంకారాది రూపమగు నీశ్వరశరీరము అకర్మకృతమగు ననిత్యశరీరము. అనంతగరుడాదులు తమయిచ్ఛాను రూపముగా ధరించిన యాయా రూపములుకూడ ననిత్యాకర్మకృతశరీరములే. కర్మకృతశరీరమును ద్వివిధము. ఒకటి స్వసంకల్పసహకారముగల కర్మవలన నిర్మితము. రెండవది కేవల కర్మకృతము. సౌభరి మున్నగువారి శరీరము సంకల్ప సహకృత కర్మకృతము. ఇతరులశరీరములు కేవలకర్మకృతములు. మరల నిది స్థావరశరీరము జంగమశరీరము అని రెండు విధములనుండును. స్థావరములనఁగా శిలలు, చెట్లు, పొదలు, లతలు మున్నగునవి. జంగమశరీరములు నాల్గువిధములు. అవి దేవయోనులు, మనుష్యులు, తిర్యక్కులు, నారకులు అనువారిశరీరములు. (అసుర యక్ష రాక్షసాదులు దేవయోనులు. భూలోకముననుండు బ్రహ్మక్షత్రియాదులు మనుష్యులు. మృగములు పక్షులు సరీసృపములు మున్నగునవి. తిర్యక్కులు, రౌరవాదినరకములందు పాపానుభవమును బొందుచున్నవారు నారకులు.) శరీరములు ఉద్భిజ్జములు, స్వేదజములు, జరాయుడములు, అండజములు అని నాల్గు తెరగులుగా నుండును. ఉద్భిజ్జములనగా భూమిని జీల్చుకొని పుట్టునట్టి తరుగుల్మాదులు.

స్వేదజములనఁగా ఊష్మము (ఉక్క) వలన జనించు క్రిమికీటకాదులు. జరాయుజములనంగా యోనిజాతములయిన పశువులు మనుష్యులు మున్నగువారు. అండజములనఁగా గ్రుడ్డువలనఁబుట్టు పక్షులు బల్లులు మున్నగునవి. అయోనిజాతశరీరములు గలవు. బ్రహ్మమధుకైటభులు మున్నగు దేవజాతివారును, దృష్టద్యుమ్నుడు, ద్రౌపది మున్నగు మానవజాతివారును, ఐరావతము, స్వేదజములగు క్రిమికీటకాదులు తిర్యక్కులును అయోనిజములు.

(ఈ శరీరములన్నియు నీశ్వరునికి శరీరములే. ఈశ్వరునికి శరీరములగుటలోఁ గొన్ని సద్వారకములు కొన్ని యద్వారకములును. అనగా నీశ్వరునికిఁ గొన్ని సాక్షాచ్ఛరీరకములును మరికొన్ని జీవునిద్వారా శరీరములును అగును. జీవునిశరీరములయిన అస్మదాదుల హస్తపాదాదులు. ఈశ్వరునికి జీవునిద్వారమున శరీరములు. హస్తపాదాదులు జీవునికి నియామ్యములు కదా! ఆ జీవుఁడు ఈశ్వరునికి నియామ్యుఁడు. అయినను, నిద్రావస్థయందును, మూర్ఛావస్థయందును జీవునివలె జీవుని శరీరముకూడ ఈశ్వరునికి సాక్షాత్తుగా నియామ్యమే కావున సద్వారశరీరమే యగును. ఇట్లు జీవశరీరము ఈశ్వరునికి సద్వారకముగను, అద్వారకముగను గూడ శరీరమగునని కొందరి యభిప్రాయము. కాని జీవశరీరము సుషుప్త్యాదులయందును జీవద్వారకముగనే నియామ్యమగుననియు, నాకారణమున జీవశరీరమెల్లపుడును సద్వారకశరీరమే యనియుఁ గొందఱందురు. భగవద్దివ్యమంగలవిగ్రహాదుల శరీరత్వము ఎప్పుడును అద్వారకమే యగును.)

ఏవం పఞ్చీకృతానామేవాణ్డోత్పాదకత్వమ్। అణ్డోత్పాదాత్పూర్వసృష్టి స్సమష్టిసృష్టిః। అనన్తరసృష్టి ర్వ్యష్టిసృష్టిః।

వెనుకచెప్పిన తీరునఁ బంటభూతసృష్ట్యనంతరము పంచీకృతము లయిన భూతములతోడనే అండముల నీశ్వరుడు సృష్టించును. అండసృష్టికిఁ బూర్వసృష్టియంతయు సమస్తసృష్టి యందురు. అనఁగా నిరువదినాల్గు తత్త్వముల సృష్టియు సమష్టిసృష్టియే. ఆపిమ్మట పంచీకృతపంచభూతములతో

బ్రహ్మాండసృష్టి జరిగించును. అదిమొదలు జరిగిన బ్రహ్మాద్రాదులసృష్టి వ్యష్టిసృష్టియనఁబడును. ప్రత్యేక భిన్నశక్తులు గల పంచభూతములు నొకదానితో నొకటి కలియక ప్రజాసృష్టికి సమర్థములు కావు. కనుక పంచీకరణముచే భూతములను మేళవించి వానితో నండములను ఈశ్వరుడు నిర్మించును.

మహదాదీనా ముత్పత్తిర్నామ తాళపలాశ తాటఙ్కన్యాయేనా వస్థాన్తరాపత్తిరేవ। సేనా వన రాస్యాది వ్యవహారవత్పూర్వాపరావస్థావిశేష సమ్బన్ధమాత్రేణ కార్యకారణభేదవ్యవహారః। తత్ర పూర్వావస్థా ప్రహాణేన విజాతీయావస్థా ప్రాప్తౌ తత్త్వాన్తరవ్యపదేశః పృథివీపర్యన్తమేవ।

ప్రకృతినుండి మహత్తు మున్నగునవి జన్మించుటయనఁగా నవస్థాభేదమును బొందుటయే. తాటిరేకును బొమ్మగాను, కర్ణభూషణముగాను చేసినట్లే అదియే వస్తువు అవస్థాంతరమును బొందుటయే మహదాదుల యుత్పత్తి యగును. భటుల సమూహము సేనయనియు, వృక్షములనేకములున్నచో వనమనియు నొకజాతివస్తువులు అనేకములు కూడినచో రాశియనియు వ్యవహరింతుము. అట్లే మహదాదులకును నామాంతరవ్యవహారము కల్గెను. పూర్వావస్థాసంబంధముచే కారణమనియు, నుత్తరావస్థాసంబంధముచేఁ గార్యమనియుఁ గార్యకారణభావము వ్యవహృతమయ్యెను. అందుఁ బూర్వావస్థను విడచి విజాతీయమగు నవస్థాంతరము కల్గినచో వేరొకతత్త్వమని వ్యవహారము సంభవించును. అట్టివాడుక పృథివీభూతమువరకునే.

ఇత్థం ప్రకృతి మహదహఙ్కారైకాదశేన్ద్రియ తన్మాత్రపఞ్చ భూతపఞ్చక విభాగేన చతుర్వింశతి తత్త్వాని వర్ణితాని। ఏతేన న్యూనాధిక సఙ్ఖ్యాతత్త్వవాదినో బాహ్యాః పాశుపతాశ్చ నిరస్తాః। పరమాణుకారణవాదినోపి।

ఇట్లు చతుర్వింశతి తత్త్వములును వివరింపఁబడెను. ఇట్లనుటచేఁ దత్త్వములు ఇరువదియైదుకంటెఁ దక్కువయనువారును, ఎక్కువయనువారును నిరసింపఁబడిరి.

తత్త్వములసంఖ్య పలువురు పలువిధములుగాఁ జెప్పిరి. అంతయు శూన్యమే యనియుఁ గావునఁ దత్త్వము శూన్యమే యనియు బౌద్ధుల వాదము. బ్రహ్మమొక్కటియే తత్త్వమని మాయావాదులు పలుకుదురు. స్వతంత్రము, అస్వతంత్రము అని రెండే తత్త్వములని మాధ్వుల యభిప్రాయము. పృథివి, సలిలము, తేజస్సు, వాయువు అని నాల్గే తత్త్వములని చార్వాకులందురు. వెనుక చెప్పిన ఇరువదినాల్గు తత్త్వములును జీవుడును గలిసి ఇరువది యయిదు తత్త్వములని నిరీశ్వరసాంఖ్యులును, ఈశ్వరునితో గలసి ఇరువదియారు తత్త్వములని సేశ్వరసాంఖ్యులును జెప్పుదురు.

ప్రకృతి పరిణామమే జగత్తు అనుటచేఁ బరమాణు కారణత్వవాదులగు నైయాయికులు నిరస్తులయిరి.

ప్రకృత్యాదయః ఈశ్వరస్య జీవస్యచ భోగ్యభోగోపకరమ భోగస్థానాని భవన్తి। భోగ్యాని విషయాః। భోగోపకరణాని చక్షురాదికరణాని। భోగస్థానాని చతుర్దశభువనసహితాన్యణ్డాని। అణ్డం నామ కపిత్థఫలాకారం పఞ్చీకృత పఞ్చభూతారబ్ధం ప్రారబ్ధకృత ద్రవ్యమ్। తద్యథా - పద్మాకారభూః। కర్ణికాకారా మేరుః। మేరోర్దక్షిణతో భారత కింపురుష హరివర్షాణి। ఉత్తరతో రమ్యకహిరణ్యక మేరు వర్షాణి। పురతో భద్రాశ్వవర్షమ్। పశ్చాత్కేతుమాలవర్షమ్। మధ్యేత్విలావృతమ్। ఏవం నవవర్షయుక్తం జమ్బూద్వీపం లక్షయోజనవిస్తీర్ణం సమపరిమాణేన లవణసిన్ధునావృతమ్। ససిన్ధుర్ద్విగుణేన సప్తవర్షాత్మకేన ప్లక్షద్వీపేన వేష్టితః। సోపీక్షుసముద్రేణ। సోబ్ధిశ్శాల్మలీద్వీపేన। సపున స్సురాసముద్రేణ। సకుశద్వీపేన। ససర్పిస్సముద్రేణ। సోపి క్రౌఞ్చద్వీపేన। సదధ్యర్ణవేన। సోపి శాకద్వీపేన। సచ క్షీరార్ణవేన। సోపివర్షద్వయవిభాజక వలయాకారమానసోత్తరపర్వతసహితేన పుష్కరద్వీపేన। స శుద్ధజలార్ణవేన। ఏవం ద్వీపానాముత్తరోత్తర ద్వైగుణ్యం ద్రష్టవ్యమ్। ప్లక్షద్వీపాదయశ్చ

సప్తవర్షాత్మకాః।

ప్రకృతి మున్నగునవి ఈశ్వరునికిని జీవునికిని భోగ్యములు, భోగోపకరణములు, భోగస్థానములు నగును. భోగ్యములనఁగాఁ దామనుభవింపఁదగిన వస్తువులు. అట్టివి శబ్దస్పర్శాదివిషయములు. భోగోపకరణములనఁగా భోగముల ననుభవించుటకు సాధనములయిన కన్ను, చెవి మున్నగు నింద్రియములు. భోగస్థానములనఁగా ననుభవించుటకు నిర్ణీతములయిన స్థానములు. అవి పదునాల్గులోకములు. మధ్యభాగమునఁగల బ్రహ్మాండసమూహములు. పంచీకరణముంబొందిన పంచభూతములతో వెలగపండు ఆకారముతో రచించబడిన ప్రకృతివికారద్రవ్యమే అండమనబడును.

అది యెట్లన భూమి పద్మమువలె నుండును. పద్మకర్ణికవలె మధ్యభాగమున మేరువుండును. ఆమేరుపర్వతమునకు దక్షిణభాగమున భారత, కింపురుష, హరివర్షములు అను దేశములుండును. ఉత్తరభాగమున రమ్యక, హిరణ్యక, కురువర్షములుండును. తూర్పున భద్రాశ్వవర్షమును, బశ్చిమమునఁ గేతుమాలవర్షమును మధ్యభాగమున ఇలావృతవర్షమును గలవు. ఇట్లు తొమ్మిది వర్షములతోఁ గూడినది జంబూ(నేరేడు)ద్వీపము. ఇది లక్షయోజనముల విస్తారము గలది. దీనికిఁ జుట్టును లక్షయోజనముల పరిమితిగల ఉప్పుసముద్రము కలదు. ఆసముద్రమునకుఁ జుట్టును రెండులక్షల యోజనముల విస్తారముగల ప్లక్ష(జువ్వి)ద్వీపముగలదు. దానియందేడు వర్షములుండును. దాని చుట్టును చెరుకురసముగల సముద్రములుండును. దానిచుట్టును శాల్మలి(బూరుగు) ద్వీపము గలదు. దానిచుట్టును కల్లుసముద్రము కలదు. దానిచుట్టును కుశ(దర్భ)ద్వీపమును, దానిచుట్టును నేతిసముద్రమును దానిచుట్టును క్రౌంచ(పక్షివిశేషము)ద్వీపమును దానిచుట్టును పెరుగు సముద్రమును, దానిచుట్టును శాక(కూర)ద్వీపమును, దానిచుట్టును పాలసముద్రమును, దానిచుట్టును పుష్కర(తామరపూవు)ద్వీపమును నుండును. ఈద్వీపము రెండు వర్షములుగా విభజింపబడియున్నది. అందు వలయాకారముగానున్న మానసోత్తరపర్వతమును గలదు. ఆద్వీపము చుట్టును

మంచినీటి సముద్రము కలదు. ద్వీపములన్నియు వరుసగా నొకదానికంటె నొకటి రెట్టింపు విస్తారము కలది. అనగా, జంబూద్వీపము లక్షయోజనముల విస్తారము కలది కాగా, రెండులక్షలయోజనములవిస్తారము ప్లక్షద్వీపమునకు, నాల్గుయోజనములవిస్తారము శాల్మలిద్వీపమునకును, ఎనిమిది లక్షలయోజనములవిస్తారము కుశద్వీపమునకును, బదునారులక్షల యోజనములవిస్తారము క్రౌంచద్వీపమునకును, ముప్పదిరెండులక్షల యోజనముల విస్తారము శాకద్వీపమునకును, అరువదినాల్గులక్షల యోజనముల విస్తారము పుష్కరద్వీపమునకును బరిమితియని తెలియనగును. ప్లక్షద్వీపాదులయిదును ఏడేసి వర్షములు గలది. అనగా ముప్పదియయిదు వర్షములు. జంబూద్వీపమునందలి తొమ్మిది వర్షములును గలుప మొత్తము సప్తద్వీపములందును, నలువదియారు వర్షములగును.

సప్తద్వీపాత్మకోయం ద్విగుణాయాకాఞ్చనభూమ్యావృతః। కాఞ్చనభూమిస్తు లోకాలోకపర్వతేన। సపర్వతస్తమసా। తమోగర్భోదకేన। తతోణ్డకటాహః।

సప్తద్వీపాత్మకమగు నీభూమి ద్విగుణపరిమాణముగల బంగారుభూమితోఁ జుట్టబడియుండును. దానిచుట్టును లోకాలోకపర్వతమును, దానిచుట్టును గాఢాంధకారమును దానిచుట్టును గర్భోదకమునునుండును. అదియుండు కటాహముచేఁ జుట్టబడియుండును. ఇది భూమియొక్క పార్శ్వభాగవివరణము.

ఏవం భూమేరథః అతలవితలసుతలతలాతల మహాతల రసాతల పాతాళ భేదాత్ సప్తలోకాః। అధో నరకాః। తేన పాపకర్మణాం పాపానుభవభూమయోరౌరవాద్యాః ముఖ్యతయా ఏకవింశతి ప్రభేద్యాః। తతో గర్భోదకమ్। తతో అణ్డకటాహః।

ఇట్టి భూమికిఁ గ్రిందిభాగమును అతలము, వితలము, రసాతలము, తలాతలము, మహాతలము సుతలము, పాతాళము అను నేడు లోకములుండును. వీని క్రిందిభాగమున ముఖ్యముగా నిరువదియొక భేదములుగల రౌరవాది నరకములుండును. అది పాపాత్ముల పాపానుభవస్థానములు. వానిక్రింద నంధకారమును, దానిక్రింద గర్భోదకమును దానిపిమ్మట నండకటాహమును నుండును. ఇది భూమి క్రిందిభాగము వివరణము.

భూమేరుపరి లక్షయోజనాత్సూర్యమణ్డలమ్। తావద్భువర్లోకః। తదుపరి చన్ద్రమణ్డలమ్। తస్మాదుపరి నక్షత్రమణ్డలమ్। తతో బుధశుక్రమణ్డలమ్। తతోఽఙ్గారక బృహస్పతి శని సప్తఋషిమణ్డలాని। తదుపరి ధ్రువలోక ఇత్యేతత్పర్యన్తం స్వర్లోకః। తతశ్చతుర్దశలక్షోపరికోటియోజనాచ్ఛ్రాయో మహర్లోకః। తస్మాద్ద్విగుణో జనోలోకః। తతశ్చతుర్గుణస్తపోలోకః। తస్మాద్దశకోట్యుచ్ఛ్రాయస్సత్యలోకః। తతస్తమోగర్భోదక మణ్డకటాహశ్చ॥

భూమికి ఊర్ధ్వభాగమున లక్షయోజనములకుసూర్యమండలము కలదు. అదియే భువర్లోకము. దాని మీదఁ జంద్రమండలము, దానిమీద నక్షత్రమండలమును, దానిమీద బుధశుక్రాంగారకబ్రహస్పతి శనిగ్రహ మండలములును. దానిపైన సప్తర్షిమండలమును, దానిమీద ధ్రువమండలమును గలవు. సూర్యమండలము మొదలు ధ్రవలోకమువరకునున్నది స్వర్లోకము. ఆమీద నాల్గులక్షణయోజనములకుఁబయిన కోటియోజనముల ఎత్తుగలది మహర్లోకము. దానికి రెట్టింపు అనఁగా రెండుకోట్ల యోజనముల ఎత్తుగలది జనలోకము. దానికి నాల్గురెట్లు యోజనముల ఎత్తుగలది తపోలోకము. దానిమీద పంద్రెండుకోట్ల యెత్తుగలది సత్యలోకము. దానిమీద నంధకారము. ఆపైన గర్భోదకము. ఆపైన అండకటాహము ఉండును.

ఏవం తిర్యగూర్ధ్వప్రమాణేన పఞ్చాశత్కోటియోజనత్వం భూమేరుక్తం

భవతి। శతకోటియోజన విస్తీర్ణత్వవాదో మానభేదేన. అణ్డకటాహః కోటియోజనోచ్ఛ్రాయః। తదణ్డం దశోత్తరావరణైరావృతమ్। ఏతాదృశాన్యణ్డాన్యనన్తాని జలబుద్బుదవద్యుగపదీశ్వరసృష్టాని। ఈశ్వరస్య చతుర్ముఖపర్యన్తం సృష్టిరద్వారికా - అనన్తరం సద్వారికేతి విభాగః। విస్తరస్తు పురాణరత్నాదిషు ద్రష్టవ్యః। ఇతి ప్రకృతిర్నిరూపితా॥

॥ఇతి యతీన్ద్రమతదీపికాయాం ప్రకృతినిరూపణం నామ చతుర్థోఽవతారః॥

ఇట్లు అడ్డముగను, మీదుభాగమును కొలతచే ఏబదికోట్లయోజనములు భూమికిఁ బరిమాణము చెప్పఁబడెను. శతకోటి యోజనముల విస్తారము కలదనుమాట వేరొక మానముచేతనని గ్రాహ్యము. అండకటాహము మాత్రము కోటియోజనముల ఎత్తు గలది. ఆ అండము పది యుత్తరావరణములతోఁ గూడియుండును. ఇట్టి అండములు నీటిబుడగలవలె అస్థిరములు, అనంతములును. ఇవి ఒక్కసారి ఈశ్వరునిచే సృజింపబడినవి.

ఈశ్వరుడు చతుర్ముఖ సృష్టివరకును అద్వారకముగనే సృష్టించును. ఆ తరువాత సృష్టియంతయు, సద్వారకము. అనఁగా చతుర్ముఖుని ద్వారమున సృష్టించును. ఈ సృష్టివివరమునంతయు విష్ణుపురాణాదులనుండి తెలియఁదగును. ఇట్లు ప్రకృతి నిరూపింపబడెను.

ఇది ప్రకృతినిరూపణమనఁబడు చతుర్థావతారము.

***

పఞ్చమో౽వతారః

***

అథాచిద్విశేషః కాలో నిరూప్యతే - కాలో నామగుణత్రయ రహితో జడవిశేషః। స చ నిత్యో విభుః। భూతభవిష్యద్వర్తమానభేదేన త్రివిధః। యుగపత్క్షిప్రక్రమాది వ్యపదేశహేతుః। నిమేషకాష్ఠా తత్పరా వినాడీ కలాఘటికాముహూర్తదివసపక్షమాస ఋత్వయనసంవత్సరాది వ్యవహార హేతుశ్చ।

అచిద్ద్రవ్యములలో నొకటియగు ప్రకృతి వెనుకటి యవతారమున వివరింపఁబడెను. ఇంక నచిద్విశేషమగు కాలమును నిరూపింతుము.

కాలము సత్త్వరజస్తమోగుణములులేని యొక జడద్రవ్యము. అది నిత్యము. సృష్టికిపూర్వమే కాలమున్నట్లు శ్రుతి బోధించుచున్నది. "సదేవ సోమ్య ఇదమగ్ర ఆసీత్" అనుశ్రుతిలో అగ్రే అనగా "సృష్టి పూర్వకాలమున" అని వ్యవహరింపబడుటచేతను, అట్లే "నాసదాసీత్ నోసదాసీత్తదానీమ్" అను శ్రుతిలో తదానీం= అనగా సృష్టికిఁబూర్వమే కాలము కలదని స్పష్ట మగుచున్నది. కావున నది నిత్యము. "అనాదిర్భగవాన్ కాలోనాన్తోస్య ద్విజ విద్యతే" అను పరాశరోక్తివలనను అది నిత్యమని నిర్ణీతము. "విద్యా కాలో భవత్కృతౌ" ఇత్యాదులలో కాలముత్పన్నమయ్యెననుట దాని యుపాధ్యుత్పత్తినే చెప్పును కాని కాలోత్పత్తిని చెప్పదు. కావున కాలము నిత్యము. కాలము అన్నిపదార్థములతోడను గూడియుండును గావున "విభువు" నగును. గడచినది, నడచుచున్నది, రాబోవునది అని యాకాలము త్రివిధము. అనఁగా భూతభవిష్యద్వర్తమాన వ్యవదేశముకలది. ఈ కాలమునుబట్టియే వేగము, విలంబము ఒక్కసారి ఇత్యాది వ్యవహారములు సంభవించును. అంతియకాక నిమేషము (రెప్పపాటు కాలము), కాష్ఠ (15 నిమేషములు) కల (30 కాష్ఠలు) ముహూర్తము (30 కలలు) దినము, పక్షము, మాసము, ఋతువు, అయనము, సంవత్సరము మున్నగు వ్యవహారమునకు ఈ కాలమే హేతువగుచున్నది.

మనుష్యమానేన మాసః పితౄణాం దినమ్। తేషామమావస్యా మధ్యాహ్నమ్। మనుష్యమానేన సంవత్సరో దేవానాం దినమ్। తేషా ముత్తరాయణ మహః - దక్షిణాయనం రాత్రిః। ఏవం దేవమానేన ద్వాదశవర్ష సహస్రసఙ్ఖ్యాకం చతుర్యుగమిత్యుచ్యతే। తత్ర చతుస్సహస్రసఙ్ఖ్యాకం కృత యుగమ్। తత్ర పూర్ణో ధర్మః। తత్ర త్రిసహస్రసఙ్ఖ్యాకం త్రిపాదధర్మవత్త్రేతా యుగమ్। ద్విసహస్రపరిమితం ద్విపాదధర్మవద్ద్వాపరమ్। సహస్రసఙ్ఖ్యాక మేకపాదధర్మయుతం కలియుగమ్। ఏతేషాం సన్ధిర్ద్విసహస్రసఙ్ఖ్యాకః। ఏవ మ్భూత చతుర్యుగసహస్రాణి బ్రహ్మణోదివసప్రమాణమ్। ఏవం రాత్రిః।

మనుష్యులమాసము పితృదేవతల కొకదినము (అహోరాత్రములు) అమావాస్య వారికి మధ్యాహ్నసమయము. మనుష్యుల సంవత్సరము దేవతల కొకదినము (అహోరాత్రము). వారికందుత్తరాయణము పగలు. దక్షిణాయణము రాత్రి. ఇట్టి దేవమానముచే పం(డెండువేల సంవత్సరముల కాలము చతుర్యుగమనఁబడును. అందు నాల్గువేలసంవత్సరముల కాలము కృతయుగము. ఆ కాలమున ధర్మము పూర్ణముగా నుండును. మూఁడువేల సంవత్సరముల కాలము త్రేతాయుగము. అందు ధర్మము మూఁడు పాదములును ఒకపాదమధర్మమునుండును. రెండువేల సంవత్సరముల కాలము పరిమితిగలది ద్వాపరయుగము. అందొకటిన్నర పాదములు ధర్మమును రెండున్నర పాదముల ధర్మమును నుండును. ఒక వేయి సంవత్సరములు కలియుగము. ఇందొకపాదము ధర్మమును మూఁడు పాదములధర్మమును ఉండును. ఈ యుగచతుష్టయ పరిమితి ఇట్లు పదివేలసంవత్సరములు. ఈ యుగముల సంధికాలము రెండువేల సంవత్సరములు. అందు కృతయుగమునకుఁ బూర్వసంధి నాల్గువందలును బరసంధి నాల్గువందలును సంవత్సరములు. త్రేతాయుగమునకుఁ బూర్వోత్తర సంధులు (సమముగా) నారువేల సంవత్సరములు. ద్వాపరమునకు రెండు సంధులును నాల్గువేల సంవత్సరములు. కలియుగసంధికాలములు రెండువందల సంవత్సరములు. ఇట్లీ యుగసంధికాలములు రెండువేలవర్షములును గలియఁగా

జతుర్యుగకాలము పంద్రెండువేలసంవత్సరములగును. ఇట్టి చతుర్యుగములు ఒక వేయి అయినచోఁ జతుర్ముఖుని కొక పగలగును. అతని రాత్రియు నిట్లే వేయి చతుర్యుగముల కాలము.

బ్రహ్మణోఽహ్ని చతుర్దశమనవః। తథేన్ద్రాస్సప్తర్షయశ్చ। ఏకైకమనోరేక సప్తతి చతుర్యుగపరిమాణకాలః। ఏవం బ్రహ్మమానేన బ్రహ్మణశ్శతవర్షజీవిత్వమ్। ఏతత్సర్వం కాలాధీనమ్। ఏవం నిత్యనైమిత్తిక ప్రాకృతాదిప్రళయాఽపి కాలాధీనాః।

చతుర్ముఖుని యొకపగటికాలమునఁ బదునల్గురు మనువులు జనింతురు. ఇంద్రులును సప్తర్షులును గూడఁ బదునల్గురేసి జనింతురు. ఒక్కొక్క మనువు డెబ్బదియొక్క చతుర్యుగములకాలము జీవించుచుందురు. బ్రహ్మ యాయుర్దాయము కూడ బ్రహ్మమానముననుసరించి నూరు సంవత్సరముల కాలము. ఇది యంతయుఁ గాలాధీనము. ఇట్లే నిత్యప్రళయములు, నైమిత్తికప్రళయములు, ప్రాకృతప్రళయములును గూడఁ గాలాధీనములే.

కాలస్య స్వకార్యం ప్రతి స్వస్యోపాదానత్వమ్। అఖణ్డకాలో నిత్యః। ఖణ్డకాలాః పునరనిత్యాః। ఏవం భూతః కాలః ఈశ్వరస్య క్రీడాపరికరో భవతి। లీలావిభూతావీశ్వరః కాలాధీన ఏవ కార్యం కరోతి - నిత్యవిభూతౌతు కాలస్య విద్యమానత్వేపిస్వాతన్త్ర్యేణ। కేచిత్కాల ఏవ నాస్తీతి వదన్తి। అన్యేతు తామసో మహాన్ కాల ఇతి। ఉభయేషామాగమబాధః ప్రత్యక్షబాధశ్చ।

అఖండకాలము నిత్యము. నిమేషకలాకాష్ఠాదిరూపమయినకాలము కార్యమనంబడును. దీనికి అఖండకాలము ఉపాదానమగును. (కనుకనే కాలమునకు ద్రవ్యత్వము సంభవించుచున్నది.) ఈనిమేషాదికార్యసంజ్ఞకమగు కాలమనిత్యము. ఇట్టికాల మీశ్వరునికిఁ దనక్రీడలకు సాధనవిశేషము. లీలలకు సహకారి కారణమగును. సత్యసంకల్పుఁడగు నీశ్వరుఁడు లీలావిభూతియందు సృష్టిస్థితి

సంహారాదులగు తనలీలలను తానునిర్ణయించిన కాలపరిమాణాదుల ననుసరించి యే కావించును. కాన నీశ్వరునికీకాలము క్రీడాపరికరమగుటయు, నీశ్వరునికిఁ గాలాధీనత్వమును సిద్ధించుచున్నదని యూహింపనగును. లీలావిభూతిలో నీశ్వరుడు కాలాధీనుడయిసృష్టికావించుచున్నను, నిత్యవిభూతియందు మాత్రము కాలము ఉన్నను దానికి స్వాతంత్ర్యము లేదు. "నకాలస్తత్రవై ప్రభుః" అని చెప్పబడియున్నది. కొందఱు నిత్యవిభూతియందుఁ గాలము లేదని యందురు. మరికొందఱు మహత్తత్త్వములోని తామసరూపము కాలమని చెప్పుదురు. ఈరెండుపక్షములును శాస్త్రవిరుద్ధములును బ్రత్యక్షబాధితములు నగును.

షడిన్ద్రియవేద్యః కాలఇత్యాచార్యాః। తేన అనుమేయవాది నిరాసః। ఇతి కాలో నిరూపితః।

।।ఇతి యతీన్ద్రమతదీపికాయాం కాలనిరూపణం నామ పఞ్చమోవతారః।।

కొందఱు కాలమారింద్రియములకును గ్రాహ్యమగునని యందురు. అనగాఁ గాలము ప్రత్యక్షమని భావము. కాలమింద్రియగోచరపదార్థములకు విశేషణముగా భాసించుచున్నది. విశేష్యమింద్రియగోచరమయినపుడు విశేషణ మును ఇంద్రియగోచరమనుటలో సంశయము లేదు. "ఈ ఘటము క్షణకాలము ఉన్నది" అను ప్రతీతి ప్రత్యక్షముకదా! ఈ ఘటప్రత్యక్షమున ఘటవిశేషణమగు రూపము (రూపరహితమయినను) ప్రత్యక్షమే కదా! అట్లే ఘటవిశేషణమగు కాలమును బ్రత్యక్షమేయగును. ఏతత్కాలీనఘటము అనునపుడు కాలము విశేషణమగుచున్నదిగదా! "ఇది యిపుడు సృజింపబడుచున్నది" "ఇది యిపుడు వినఁబడుచున్నది" ఇత్యాదిరీతిగాఁ ద్వక్శ్రోత్రాది ప్రత్యక్షవిషయమును అగును. కొంఱు కాలమనుమేయమనిరి. అది సరికాదు. మీదఁజెప్పిన తీరునఁ బ్రత్యక్షమగుచుండగా ననుమేయమనుట కుదరదు. ప్రత్యక్ష ప్రతీతిలో విశేషణ మగు కాలము అనుమేయమన్నచోఁ బ్రత్యక్షవిషయములగు ఘటాదులును అను మేయము లనవలసివచ్చును. వహ్నిని ధూమముచే ననుమానించినపుడు "వహ్నిమాన్ పర్వతః" అను ప్రతీతి ప్రత్యక్షము కాజాలదుగదా! కావునఁ గాల

మనుమేయమనుట కుదరదు. ఇట్లు కాలము నిరూపితము.

ఇది కాలనిరూపణమనఁబడు పంచమావతారము.

షష్ఠోవతారః

*****

అథ నిత్యవిభూతిర్నిరూప్యతే। శుద్ధసత్త్వధర్మభూతజ్ఞాన జీవేశ్వర సాధారణం లక్షణమజడత్వమ్। అజడత్వంనామ స్వయంప్రకాశత్వమ్। తత్ర శుద్ధ సత్త్వధర్మభూతజ్ఞానసాధారణం, పరాక్త్వే సత్యజడత్వమ్। తత్త్వంనామ స్వయం ప్రకాశత్వేసతి పరస్మా ఏవ భాసమానత్వమ్।

ఇఁక నిత్యవిభూతిని నిరూపింతుము. ప్రకృతి, కాలము జడములని నిరూపించితిమి. శేషించిన నాల్గు ద్రవ్యములును అనఁగా శుద్ధసత్త్వము, ధర్మ భూతజ్ఞానము, జీవుఁడు, ఈశ్వరుఁడును అజడములు. స్వయముగాఁ బ్రకాశించునవి అజడములు. శుద్ధమగు (రజస్తమస్సంబంధములేని) సత్త్వము కలది కావున శుద్ధసత్త్వమని నిత్యవిభూతిని వ్యవహరింతురు. శుద్ధసత్త్వము, ధర్మభూతజ్ఞానమును పరాక్కులగుచు నజడములగును. పరులకుమాత్రమే భాసించుట పరాక్త్వము. స్వయంప్రకాశములగుచుఁ బరులకు మాత్రమే భాసించు నవి యని భావము. ధర్మభూతజ్ఞానముకూడ నిత్యవిభూతివలె పరులకు మాత్రమే భాసించునది. జ్ఞానము జ్ఞానాశ్రయమునకు మాత్రమే భాసించును. తనకుఁ దాను భాసింపదుగదా! త్రిగుణప్రకృతి యెట్లు జడమో శుద్ధసత్త్వవత్తమగు నిత్య విభూతియు జడమేకావలయునని కొందఱనిరి. కాని అది సరికాదు. నిత్యవిభూతి భగవత్స్వరూపము కావున, భగవత్స్వరూపము జ్ఞానాత్మకముకావున, నిత్య విభూతియు జ్ఞానాత్మకమే యగుటచే నజడపదార్థమేయగును. మఱికొందరిది నిరుపాధికజ్ఞానవికాసస్థానమగుటచేతను నిశ్శేషావిద్యానివృత్తిహేతువగుటచేతను జడమే అయినను ఔపచారికముగా నజడమని వ్యవహరింపఁబడుచున్నదని చెప్పుచున్నారు.

శుద్ధసత్త్వత్వంనామ త్రిగుణద్రవ్యవ్యతిరిక్తత్వే సతి సత్త్వవత్త్వమ్। నిశ్శేషావిద్యానివృత్తిదేశవిజాతీయాన్యత్వం వా। సావిభూతిరూర్ధ్వప్రదేశే నానన్తా అధఃప్రదేశేన పరిచ్ఛిన్నా అచేతనా స్వయంప్రకాశాచ। ఆనన్దావహత్వాదానన్ద

నామికా। పఞ్చోపనిషన్మన్త్ర ప్రతిపాద్యతయా పఞ్చోపనిషదాత్మికా, అప్రాకృత పఞ్చశక్తిమత్తయా పఞ్చశక్తిమయీ తినిగద్యతే।

శుద్ధసత్త్వమనఁగాఁ త్రిగుణద్రవ్యాతిరిక్తమగు సత్త్వవద్ద్రవ్యము. అనఁగా నిశ్శేషావిద్యానివృత్తిదేశము. (శుద్ధం సత్త్వం యత్ర తచ్ఛుద్ధసత్త్వం అని విగ్రహము) ఆ నిత్యవిభూతి ఊర్ధ్వభాగమున నంతములేనిదియు నధోభాగమునఁ బరిచ్ఛిన్నమును. తమోరహితమగుచు సత్త్వముగలది, రజోరహితమగుచు సత్త్వముగలది, అను లక్షణములును దీనికి సరిపడును. దీనికిఁ బ్రమాణములును గలవు. (ఆదిత్యవర్ణం తమసఃపరస్తాత్, యోస్యాధ్యక్షః పరమేవ్యోనమ్ ఇత్యాది శ్రుతులు, 'తచ్ఛాశ్వతం సనాతనమ్" అను రామాయణము, "దివ్యం స్థానమజరం చాప్రమేయమ్" అని భారతమును.) ఇది అచేతనము, స్వయంప్రకాశమును. కొందఱు ఇది నిరతిశయదీప్తికలది కావున స్వయంప్రకాశమను వ్యవహారము కలిగెనందురు. ఆనందమును గలిగించునది కావున నానందనామముకలది. పంచోపనిషన్మంత్రములచేఁ బ్రతిపాద్యమగుట పంచోపనిషదాత్మకమనియు అప్రాకృతమగు పంచశక్తులు కలది కావున పంచశక్తిమయమనియుఁ జెప్పబడు చున్నది. (పరమేష్ఠిశక్తి, పురుషశక్తి, విశ్వశక్తి, నివృత్తిశక్తి, సర్వశక్తి ఇవిపంచశక్తులు)

సావిభూతిరీశ్వరస్య నిత్యానాం ముక్తానాం చేశ్వర సఙ్కల్పాత్ భోగ్య భోగోపకరణ భోగస్థానరూపాచ భవతి। భోగ్యాన్యైశ్వర్యాదీని. భోగోపకరణాని చన్దనకుసుమవస్త్రవధూభూషణాయుధాదీని। భోగస్థానానితు గోపురప్రాకార మణ్డపవిమానోద్యానపద్మిన్యాదీని। తత్రేశ్వరస్య నిత్యముక్తానాంచ శరీరాణి భగవ న్నిత్యేచ్ఛాసిద్ధాని ముక్తానాం శరీరాణి। తేషాం పిత్రాదిసృష్టిః, యుగపదనేకశరీర పరిగ్రహ ఇత్యాదీని భగవత్సఙ్కల్పా దేవ భవన్తి।

అట్టి నిత్యవిభూతి ఈశ్వరునికిని నిత్యులకును, ముక్తులకును ఈశ్వరుని సంకల్పవశమున భోగ్యముగను, భోగోపకరణముగను భోగస్థానముగను గూడ నగుచుండును. అనఁగా శబ్దాదివిషయరూపభోగ్యముగను శరీరేంద్రియరూప

భోగోపకరణముగను గోపురమంటపాది భోగస్థానరూపముగను గూడ భగవత్సంకల్పమువలన నుపయుక్తమగుచుండును. ఈశ్వరశరీరాదికము భోగ్యము. చందనకుసుమవస్త్రభూషణాయుధాదులును భోగోపకరణములు. గోపురములు పురములు ప్రాకారములు మండపములు మున్నగునవి భోగస్థానములు. వానిలో నీశ్వరునియొక్కయు నిత్యులయొక్కయు శరీరములు భగవన్నిత్యేచ్ఛాసిద్ధములు ముక్తులయొక్క శరీరములును వారికి తండ్రి మున్నగువారి సృష్టియు ఒక్కసారి యనేకశరీరములను ధరించుట మున్నగునవి భగవత్సంకల్పమువలననే యగును.

భగవతోవ్యూహ విభవర్చావతారశరీరాణ్యప్రాకృతమయాని। అర్చావతారేషు ప్రతిష్ఠానన్తరం ప్రసాదోన్ముఖ భగవత్సఙ్కల్పాధీనమప్రాకృతశరీరమత్రావిర్భవతి। ప్రాకృతాప్రాకృత సంసర్గః కథమితినశఙ్కనీయమ్। రామకృష్ణాద్యవతారశరీరవదితి ప్రమాణానుసారేణ పరిహారో ద్రష్టవ్యః।

భగవంతుని వ్యూహరూపములగు సంకర్షణాదిరూప శరీరములును రామకృష్ణాద్యవతారశరీరములును శ్రీరంగనాథ శ్రీనివాసాద్యర్చాశరీరములునుగూడ నప్రాకృతములే. అర్చావతారములయందు శాస్త్రోక్తరీతినిఁ బ్రతిష్ఠయయిన పిమ్మట భగవంతుఁడు ప్రసన్నుఁడై తనసంకల్పముచే నప్రాకృతశరీరము నావిర్భవింపఁజేయును. ప్రాకృతములగు శిలాలోహాదులచే నిర్మితములగు నర్చావిగ్రహములందు అప్రాకృతశరీరమావిర్భవించుట యనబడు ప్రాకృతాప్రాకృత శరీరసంసర్గమెట్లు కలుగునని శంకింపరాదు. రామకృష్ణాద్యవతారశరీరములందటులనే ప్రాకృతాప్రాకృతశరీరసంసర్గము కలిగెను గదా! ప్రమాణములట్లు చెప్పుచున్నవి కావున విరోధము లేదు.

ముక్తానాం శరీరాదిపరిగ్రహస్తు వసన్తోత్సవవేషపరిగ్రహవత్ స్వామినో ముఖవికాసహేతుత్వాత్తత్కైఙ్కర్యార్థమేవ। ఈశ్వరశరీరస్య షాడ్గుణ్యప్రకాశకత్వాత్ షాడ్గుణ్యమితి వ్యవహారః। నిత్యనిరవద్యనిరతిశయౌజ్జ్వల్యసౌన్దర్యసౌగన్ధ్యసౌకుమార్యలావణ్యయౌవనమార్దవాదయో దివ్యమఙ్గళవిగ్రహగుణాః।

ముక్తులు శరీరమునుఁ బరిగ్రహించుట వసంతోత్సవాదులయందు వేషధారణమువలె భగవన్ముఖవికాసహేతువగుచున్నందున భగవత్కైంకర్యమే. (నిత్యులును ముక్తులును భగవదభిమతకైంకర్యరూపభోగమునకే శరీరమును ధరింతురు. భగవంతుని శరీరధారణము తమకు శేషభూతులగు నిత్యులను ముక్తులను ఆనందింపఁజేయుటకును ముముక్షువులగువారికి ఉపాస్యుడగుటకును అగును.) ఈశ్వరుని శరీరము షాడ్గుణ్యప్రకాశకమగుటచే షాడ్గుణ్యమనుచున్నారు. భగవంతుని దివ్యమంగళవిగ్రహమునకు అనేకసుగుణములుగలవు. నిత్యములును నిరతిశయములు నిరవద్యములునగు నాగుణములు ఔజ్జ్వల్యము సౌందర్యము మంచివాసన, సౌకుమార్యము, లావణ్యము యౌవనము, మార్దవము ఆర్జవము మున్నగునవి. (భగవంతుని శరీరపరిగ్రహము తనసంకల్పమువలననే యగును. నిత్యులయు ముక్తులయు శరీరపరిగ్రహము ఒకప్పుడు పరమపురుషుని సంకల్పముచేతను, నొకప్పుడు భగవత్సంకల్పానుసారియగు తమసంకల్పము చేతను నగును.)

తస్య వ్యాపకత్వం గీతాసుప్రసిద్ధమ్। ముక్తస్యశరీరాదికం నాస్తీతి వచనం తు కర్మకృతశరీరాభావపరమ్। తత్రేన్ద్రియాణాం నిత్యత్వాదతఏవ కార్యకారణ భావాభావాత్ప్రాకృతవన్న తత్త్వాన్తరవ్యపదేశః। ఏతేన తత్ర శరీరాదికం నాస్తీతి మతనిరాసః। *తమసఃపరస్తాదిత్యుక్త్యా ప్రకృత్యేకదేశవాదనిరాసః। అప్రాకృతశబ్ద స్పర్శరూపరసగన్ధాశ్రయత్వాదాకాశవ్యావృత్తిః। జ్ఞానాత్మకత్వప్రతిపాదనాత్ జడమితిమతనిరాసః।

ఆ భగవచ్ఛరీరము వ్యాపకమని గీతాదులయందుఁ బ్రోక్తము. ముక్తునికి శరీరములేదని చెప్పుట, కర్మకృతశరీరము లేదని చెప్పుటయే. కర్మకృతశరీరమే అయినచో నదియు నిత్యము కావలసియుండును. అచటనున్న ఇంద్రియములు నిత్యములు. ఈ శరీరము దేనికిని గార్యముకాదు. దేనికిని గారణమునుకాదు. అందుచేతనే దీనికిఁ బ్రాకృతపదార్థమువలె వేరొకతత్త్వమని వ్యవహారము లేదు. ఇట్లనుటచే నిత్యవిభూతిలో శరీరాదులు లేవను మతము నిరస్తమయ్యెను. నిత్య

విభూతియనునదియుఁ బ్రకృతిలోని యొకభాగమే యనువాదమును నిరస్తమే. "తమసః పరస్తాత్" తమోగుణమునకతీతము అని శ్రుతిచెప్పుచుండగా ప్రకృత్యేక దేశమెట్లగును? అదియు ప్రాకృతములగు శబ్దస్పర్శాదిగుణములకాశ్రయము కావున ప్రాకృతమగునాకాశాదులలో భాగమనుటకు వలనుపడదు. ఆ ప్రసిద్ధాకాశాదులు ప్రాకృతగుణాశ్రయములేకాని యప్రాకృతగుణాశ్రయములు కావు. అది జ్ఞానాత్మకము అనఁగా స్వయంప్రకాశము కావున జడమనుటయుఁ గుదరదు.

భగవతోఽప్రాకృతదివ్యమఙ్గళవిగ్రహస్యాస్త్రభూషణాధ్యాయోక్త్యం సర్వాపాశ్రయత్వమ్। తద్యథా - పురుషస్య కౌస్తుభాకారత్వమ్। ప్రకృతేః శ్రీవత్స రూపత్వమ్। మహతోగదారూపత్వమ్। సాత్త్వికాహఙ్కారస్య శఙ్ఖ రూపత్వమ్। తామసాహఙ్కారస్య శార్ఙ్గరూపత్వమ్। జ్ఞానస్యాపి రూపత్వమ్। అజ్ఞానస్య తదావారకరూపత్వం మనసశ్చక్రత్వమ్। జ్ఞానేన్ద్రియకర్మేన్ద్రియాణాం శర రూపత్వమ్। సూక్ష్మస్థూలభూతానాం వనమాలాకారత్వమ్। అత్ర*చేతశ్చక్రతి చేతనాసిరమతిస్తత్సంవృతిర్మాలికాభూతాని స్వగుణైరహఙ్కృతియుగం శబ్దేన శార్ఙ్గాయతే। బాణాఃఖానిదశాపికౌస్తుభమణిర్దీపః ప్రధానం పునఃశ్రీవత్సం కమలాపతేతవగదామాహంర్మహాన్తంబుధాః" ఇతి సఙ్గ్రహేణోక్తం పద్యమను సన్ధేయమ్। సావిభూతిరామోదప్రమోదసమ్మోదవైకుణ్ఠాఖ్యరూపేణ చతుర్విధా। పునరనన్తా, త్రిపాద్విభూతిః పరమపదపరమవ్యోమపరమాకాశామృతనాకాప్రాకృత లోకానన్దలోకవైకుణ్ఠాయోధ్యాదిశబ్దవాచ్యాచ। తస్యాం విభూతౌ ద్వాదశావరణోపేతమనేకగోపురప్రాకారైరావృతం వైకుణ్ఠంనామ నగరమ్। తత్రానన్దనామకోదివ్యాలయః। తదన్తః రత్నమయానేకస్తమ్భసహస్రైర్విరచితా మహామణిమణ్డపాఖ్యసభా। తస్యాం సహస్రఫణామణితేజోవిరాజితోనన్తః। తస్మిన్ ధర్మాధిమయదివ్యసిమ్హాసనమ్। తదుపరిచామరహస్తాభిర్విమలాదిభిస్సేవ్య మానమష్టదళాత్మకం పద్మమ్। తదుపరి ప్రకృష్టవిజ్ఞానధామా శేషః। ఉపరివాచః పరం మహద్భూతమ్। ఏవం నిత్యవిభూతిస్సఙ్గ్రహేణ నిరూపితా।

॥ఇతి యతీన్ద్రమతదీపికాయాం నిత్యవిభూతినిరూపణోనామ షష్ఠోవతారః॥

భగవంతుని యప్రాకృతదివ్యమంగళవిగ్రహము అస్త్రభూషణాధ్యాయ

మునఁజెప్పినట్లు అలంకారరూపముగను ఆయుధరూపముగను నుండు సర్వ తత్త్వములకును ఆశ్రయమగుచున్నది. అదియెట్లన పురుషుండు (జీవుడు) కౌస్తుభము, ప్రకృతి శ్రీవత్సము, మహత్తు (తత్త్వమును బద్ధియనియు వ్యవహరింతురు) గద, ఇంద్రియకారణమగు సాత్త్వికాహంకారము శంఖము, భూతాదియగు తామసాహంకారము శార్ఙ్గము, జ్ఞానము ఖడ్గము, అజ్ఞానము దానియావరకము (అనగా ఒర). మనస్సు చక్రము, జ్ఞానేంద్రియములును గర్మేంద్రియములు బాణములు. పంచతన్మాత్రలు, పంచభూతములు వనమాలయు నయ్యెను. ఈ విషయ మీశ్లోకమున నిట్లు సంగ్రహింపబడెను-

శ్లో. చేతశ్చక్రతి, చేతనాసి, రమతిస్తత్సంవృతిర్మాలికా
భూతాని స్వగుణైరహంకృతి యుగం శంఖేన శార్ఙ్గాయతే।
బాణాః ఖానిదశాపి కౌస్తుభమణిర్జీవః ప్రధానం పునః
శ్రీవత్సం కమలాపతే! తవగదామాహుర్మహాన్తం బుధాః॥

అట్టి నిత్యవిభూతి ఆమోదము ప్రమోదము సంమోదము వైకుంఠము అని నాల్గువిధములును ననంతమును. అది త్రిపాద్విభూతి, పరమపదము, పరమవ్యోమము,పరమాకాశము, అమృతము, నాకము, అప్రాకృతలోకము, ఆనందలోకము, వైకుంఠము, అయోధ్య మున్నగు శబ్దములతో వ్యవహరింపబడును. ఈ విభూతిలోఁ బండ్రెండు ఆవరణములతోఁగూడిన యనేకములగు గోపురములతోను, అనేకప్రాకారములతోను గూడియున్న వైకుంఠమను నగరము కలదు. అందానందమను పేరుగల దివ్యాలయము కలదు. అందు రత్నమయము లగు అనేకసహస్రసంఖ్యాకములగు స్తంభములతోగూడిన మహామణిమంటపమను పేరుగల సభాభవనము కలదు. దానిలో వేయిపడగలయందలి మణికాంతులతో విరాజిల్లు ననంతుని దివ్యశరీరము. దానియందు ధర్మాదిరూపమగు సింహాసనము గలదు. దానిపై చామరములను వీచుచున్న విమలాదులచే సేవింపబడుచున్న అష్టదళపద్మమును దానిమీద ప్రకృష్టవిజ్ఞానస్థానమగు శేషుడును నాతనిపై నాగగోచరాద్భుతరూపముగల శ్రీమన్నారాయణుండు ఉండును. ఇది నిత్యవిభూతి నిరూపణము.

ఇది నిత్యవిభూతినరూపణమనంబడు నారవ యవతారము.

సప్తమోవతారః

(బుద్ధిపరిచ్ఛేదః)

***

అథ క్రమప్రాప్తం ధర్మభూతజ్ఞానం నిరూప్యతే - స్వయంప్రకాశాచేతన ద్రవ్యత్వేసతి సవిషయత్వం, విభుత్వేసతి ప్రభావద్ద్రవ్యగుణాత్మకత్వం అర్థప్రకాశో, బుద్ధిరిత్యాదితల్లక్షణమ్। ధర్మభూతజ్ఞానం ఈశ్వరస్య నిత్యానాంచ సర్వదానిత్యమేవవిభుచ। బద్ధానాం తిరోహితమ్। ముక్తానాం పూర్వం తిరోహిత మనన్తరమావిర్భూతమ్।

ద్రవ్యములను నిరూపించు వరుసలో నిత్యవిభూతినురూపణాననన్తరము ధర్మభూతజ్ఞానమును నిరూపింతుము. స్వయంప్రకాశాచేతనద్రవ్యమగుచు స విషయమగునది ధర్మభూతజ్ఞానము అని దీని లక్షణము. అట్లే ప్రభవలె ద్రవ్యమును గుణమునుగూడ నయ్యేడి విభుపదార్థము ధర్మభూతజ్ఞానము. అర్థప్రకాశ మగుబుద్ధి ధర్మభూతజ్ఞానము. ఇత్యాది లక్షణములు జ్ఞేయములు. (జ్ఞానము రూపాదివిషయములను బ్రకాశింపఁజేయునపుడు జ్ఞానమునకాశ్రయమగు నాత్మకు స్వయముగా భాసించును. అన్యపురుషగతజ్ఞానము అనుమానాదులకు విషయమగును. కాలాంతరజ్ఞానమయినచో స్మృతివిషయమగును. ఈశ్వరాదులు సర్వజ్ఞులు కావున వారికి ప్రత్యక్షమే యగును.)

ఆ ధర్మభూతజ్ఞానము ఈశ్వరునికిని, నిత్యులకును ఎల్లపుడును నిత్యమే యగును. విభువుకూడనగును. బద్ధులకుమాత్రము ఆచ్ఛాదికము. ముక్తులకుఁ బూర్వము తిరోహితమును ముక్తిఁజెందిన పిమ్మట యావిర్భూతమునగును. ఈ జ్ఞానము నిత్యమని "న విజ్ఞాతుర్విజ్ఞాతేర్విపరిలోపోవిద్యతే" ఇత్యాది శ్రుతులును, తథాహేయగుణధ్వంసాదవబోధాదయోగుణాః। ప్రకాశ్యన్తే నజన్యన్తే నిత్యాఏవా ఽఽత్మనోహితే" ఇత్యాది స్మృతులును జెప్పుచున్నవి.

నను జ్ఞానస్య నిత్యత్వే జ్ఞానముత్పన్నం నష్టమితి వ్యవహారః కథమితి చేత్, తదుచ్యతే - జ్ఞానస్య సజ్కోచవికాసార్హతయా తత్సమ్భవాత్। దృతేఃపాదా

దృథోదకమిత్థం జ్ఞానమపీన్ద్రియద్వారా ప్రసృత్యార్థేనసన్నికృష్యతే। అహికుణ్డల వత్సఙ్కోచవికాసౌ।

జ్ఞానము నిత్యమన్నచో "జ్ఞానము కలిగెను - జ్ఞానము పోయెను" ఇత్యాది వ్యవహారమెట్లు - అని శంకింపరాదు. జ్ఞానము సంకోచవికాసములనుబొందును గావున నాయవస్థలనుబట్టియే యట్టివ్యవహారము సంభవించుచున్నది.

తిత్తిలోనుండి దానిగొట్టముద్వారా ఉదకమెట్లు జారునో, అట్లే జ్ఞానమును ఇంద్రియములద్వారా స్రవించి పదార్థములతోఁ (విషయములతో) గలియును. పాము చుట్టచుట్టుకొనియుండుటయుఁ దిన్నగా సాగియుండుటయునను నవస్థల వలెనే జ్ఞానమునకును సంకోచవికాసావస్థలు కలుగును. జ్ఞానమునకును ఇంద్రియ ములు ప్రసారద్వారములు మాత్రమేయగును. "ప్రసరించుటయనునది క్రియగదా గుణమగు జ్ఞానమునందుఁ గ్రియయెట్లు సంభవించును?" అని శంకింపరాదు. జ్ఞానము గుణమయినను ద్రవ్యముకూడనగును గావున దానికిఁ బ్రసారక్రియ విరుద్ధము కాదు.

సర్వం జ్ఞానం స్వతఏవ ప్రమాణమ్। స్వయమ్ప్రకాశఞ్చ। విప్రతిపన్నా సంవిత్ స్వగతవ్యవహారం ప్రతిస్వాధీనకిఞ్చిత్కారా - స్వసజాతీయసమ్బన్ధాన పేక్షవ్యవహారహేతుత్వాత్ - అర్థేన్ద్రియదీపాదివత్। నచచక్షురాలోకయోస్సజాతీ యత్వం - అహఙ్కారికతైజసయోర్భేదాభేదః। అనేనజ్ఞానస్య క్షణికత్వం, త్రిక్షణా వస్థాయిత్వం, ప్రాతిభాసికవద్వ్యావహారికస్యాపిమిథ్యాత్వం, పరతః ప్రామాణ్యం, జ్ఞానస్యైవాత్మత్వ మిత్యాదిపక్షా నిరస్తా।

జ్ఞానము స్వయంప్రమాణము. అనఁగాఁదనంతతానే ప్రమాణము స్వయంప్రకాశము కూడను. "ఘటోస్తి" ఘటము ఉన్నది అను జ్ఞానమున ఘటము ఉండుటయే ప్రామాణ్యము. అట్టి ఘటాస్తిత్వము జ్ఞానముచేతనే తెలియఁబడును గదా! కావున జ్ఞానము స్వయంబ్రమాణమగుచున్నది. ఇందు అనుమానప్రమాణ మును గలదు. 'జ్ఞానము జ్ఞానమను వ్యవహారమును గురించి స్వాధీనప్రయత్నము

గలదియగును. స్వసజాతీయముయొక్క సంబంధమును అపేక్షింపకయే వ్యవహారహేతువు అగుచున్నది కావున అర్థేంద్రియదీపతుల్యముగా' చక్షురా-లోకములు సజాతీయములు కావుగదా; ఆహంకారికతైజసభేదమువలన నవి భిన్న జాతీయములు.

జ్ఞానము నిత్యమని నిరూపించియుండుటచే నదిక్షణికమగుటయు, లేదా త్రిక్షణావస్థాయి యనుటయు నిరస్తమయ్యెను. జ్ఞానము సత్యమని నిరూపించి యుండుటచే శుక్తియందు రజితమువలెఁ బ్రాతిభాషికమనుటయు, జ్ఞానవ్యవహార ముమిథ్యయనుటయు నిరస్తము. స్వతఃప్రమాణము జ్ఞానమనుటచేఁ బరతః ప్రమాణమను మతమును, జ్ఞానముగలదియాత్మయనుటచే జ్ఞానమేయాత్మయను పక్షమును నిరస్తములయ్యెను.

స్తమ్భః స్తమ్భఇత్యాది ధారావాహికజ్ఞానం త్వేకమేవ। నను ఆగమబలా ద్జ్ఞానస్యనిత్యత్వాఙ్గీకారేకథం జాగరసుషుప్త్యాదిభేదసిద్ధిరితిచేన్న దాహకస్య వహ్నేర్దాహ్యసన్నిధౌ మణ్యాదిప్రతిబన్ధకాద్దాహాభావః తద్వద్జ్ఞానతిరోధాయక తమోవిశేషసన్నిధానాసన్నిధానాభ్యాం స్వాపాదిసిద్ధిః। పుంస్త్వాదివచ్చ - పుంస్త్వాదికంతుబాల్యేతిరోహితం యౌవనే ఆవిర్భవతి। విశేషణాదివత్।

ఏకవిషయమును అవిచ్ఛిన్నమును అనుజ్ఞానమును ధారావాహిక మందురు. స్తంభము స్తంభము స్తంభమని అవిచ్ఛిన్నముగాఁగల్గు స్తంభవిషయక జ్ఞానము ధారావాహికమగుచున్నది. ఇట్టిజ్ఞానము ఏకరూపమగుటచే నొక్కటియే గాని యనేకములుకావని మామతము. 'జ్ఞానము నిత్యమని శాస్త్రబలమువలన నంగీకరించినచో జాగరణము (మేల్కొనుట) సుషుప్తి (నిద్రించుట) మున్నగు నవస్థాభేదమెట్లు సిద్ధించును? అనగా జ్ఞానాభావరూపమయిన సుషుప్తిచే జ్ఞానమునకు విచ్ఛేదమెట్లు సంభవించును?" అని శంకింపరాదు. అగ్నియందలి దాహకత్వము ప్రతిబంధకమగు మణిసన్నిధానముచే తిరోహితమయి యట్టి మణిని తీసివేసినచో మరలఁబ్రవర్తించునుగదా! అచటనగ్నికి దాహకత్వము నశింపలేదుకదా! అట్లే జ్ఞానము నశింపకున్నను, దానికి తిరోధాయకమగు

తమోవిశేషముయొక్క సన్నిధివలన సుషుప్తియు ఆతమోవిశేషము పోవగనే స్వాపము పోవుటయు సంభవించును. పుంస్త్వాదులవలె నభివ్యక్త్యనభివ్యక్తులు మాత్రమే జ్ఞానమునకుఁగల్గును కాని జ్ఞానాభావము మాత్రము కలుగదు.

శరీరమునకు సప్తధాతుమయత్వము సహజమని ప్రమాణసిద్ధము అందు బుంస్త్వాద్యసాధారణమగు నొకధాతువు బాల్యాద్యవస్థలయందెల్లప్పుడును పురుషునికి ఉండును. అయినను బాల్యమునందు ఆ ధాతువు అనభివ్యక్తమయి (తిరోభావమయి) యౌవనావస్థయందభివ్యక్తమగును. అట్లే జ్ఞానమును అభివ్యక్తమును, అనభివ్యక్తమును. అనభివ్యక్తమును జాగ్రత్సుషుప్తులయంద గునేకాని ఎన్నడును నశింపదు. కావున జ్ఞానము స్వరూపానుబంధిధర్మమే యగును.

యో యదాశ్రితస్వభావః - స తస్యగుణఇతి గుణలక్షణలక్షితత్వాద్ జ్ఞానం గుణః, యతః సఙ్కోచవికాసావస్థావత్ - అతో ద్రవ్య మపి భవతి। ఆత్మ గుణభూతస్య జ్ఞానస్య ద్రవ్యత్వం కథమితి న శఙ్కనీయమ్। ప్రభావదేకస్యైవ ద్రవ్యత్వగుణత్వయోర్విరోధాభావాత్।

"ఏది దేనినాశ్రయించిచుండు స్వభావముగలదో, యది దానికి గుణము" అనిగదా గుణలక్షణము. ఈ లక్షణము జ్ఞానమునందును గలదు. ఇది యాత్మ నాశ్రయించియుండు స్వభావము గలది. కావున జ్ఞానము విశేషణాదులవలెనే గుణమగుచున్నది. గుణలక్షణము వైశేషికాదులవలె మనకు "ఇవియే గుణములు" అని పారిభాషికము కాదు. ఒకదానినాశ్రయించియుండు స్వభావముగలది యెల్ల గుణమే.గును. అది ద్రవ్యము కాఁగూడదను నిర్బంధమును లేదు. కొన్ని ద్రవ్యాత్మకగుణములును కొన్ని కేవలగుణములు నగుచుండును. ఈ జ్ఞానము సంకోచము, వికాసము అను నవస్థలు కలదగుటచే ద్రవ్యమునుఅగును. "అవస్థాశ్రయోద్రవ్యమ్" అని ద్రవ్యలక్షణముకదా! "ఆత్మకు గుణమగు జ్ఞానము ద్రవ్యమెట్లగును" అని శంకింపరాదు. ప్రభవలె నొక్కవస్తువే ద్రవ్యమును గుణమును గూడ నగుటలో విరోధము లేదు. ద్రవ్యలక్షణముకలది కావున ద్రవ్యమును గుణ

లక్షణముకలది కావున గుణమును గూడ నగును.

అవస్థాశ్రయో ద్రవ్యమితి ద్రవ్యలక్షణం। స్వాశ్రయాదన్యత్ర వర్తమానత్వ మపి - ప్రభావదుపపత్తేః। ప్రయోగశ్చ - గుణభూతా బుద్ధిర్ద్రవ్యం - ప్రసరణాది మత్త్వాత్ - ప్రభావత్। జ్ఞానం ద్రవ్యం సంయోగాదృష్టాన్యత్వేసతి భావనా కారణత్వాత్ - ఆత్మవదితి। ఉక్తజ్ఞానస్య యుగపదనన్తదేశసంయోగో నయన సూర్యాది తేజోవత్సమ్భవతి। జ్ఞానం మతిః ప్రజ్ఞాసంవిద్ధిషణాధీర్మనీషా శేముషీ మేధాబుద్ధిరిత్యేవమేవమాదయశ్శబ్దాః జ్ఞానపర్యాయాః। బుద్ధిరేవ ఉపాధి భేదా త్సుఖదుఃఖేచ్ఛాద్వేష ప్రయత్నరూపా - సుఖాదేర్జనకతయాఽభ్యుపగత జ్ఞానా తిరేకే ప్రమాణాభావాత్, ఇచ్ఛామిద్వేష్మీతి వ్యవహారస్య స్మరామీత్యాదివద్జ్ఞాన విశేషేణోపపత్తేః।

జ్ఞానము స్వాశ్రయమును విడచి ఇతరస్థలమునందు (విషయభూత పదార్థములందు) వర్తించుటయుఁ బ్రభవలెనే యుపపన్నమేయగును. (ప్రభ స్వాశ్రయమగు దీపాదికమును విడచిఘటాదులయందు వర్తించును గదా!) ఇందుకుఁ బ్రయోగమునుగలదు. గుణమగు బద్ధి ప్రసరణాదికముకలది కావునఁ బ్రభవలె ద్రవ్యమగును. లేదా, సంయోగాదృష్టములకంటె భిన్నమయి భావనా కారణమగుటవలన జ్ఞానము ఆత్మవలె ద్రవ్యమగును అనియుఁ బ్రయోగాంతరము జూపవచ్చును. ముక్తుని జ్ఞానమునకు ఒక్కసారిగా అనంతదేశములతో సంయోగించుట నయనతేజస్సు, సూర్యతేజస్సు మున్నగువానికివలెనే సంభవించును. (ఏకకాలమున బహుదేశసంయోగము జ్ఞానమునందలి వేగాతిశయముచేతనే కలుగునని భావము) జ్ఞానాదిగుణములు ద్రవ్యాత్మక గుణములు. సత్త్వాదిగుణములు కేవలగుణములునని భేదము తెలియనగును.

జ్ఞానము మతి ప్రజ్ఞ సంవత్తు ధిషణ ధీ మనీష, శేముషి, మేధ, బుద్ధి ఇత్యాదులు పర్యాయపదములు. బుద్ధియే ఉపాధిభేదమువలన సుఖము, దుఃఖము, ఇచ్ఛ, ద్వేషము, ప్రయత్నము అను రూపములతోనుండును. జ్ఞానము కంటె నితరమగునది సుఖాదిజనకముగాఁ బ్రమాణమెద్దియు గానరాదు. (స్మరామి)

స్మరించుచున్నాను" మున్నగువానివలె ఇచ్ఛయించుచున్నాను ద్వేషించు చున్నాను అను వ్యవహారము జ్ఞానవిశేషములనుటయే ఉపపన్నమగుచున్నది.

నను *కామస్సఙ్కల్పోవిచికిత్సాశ్రద్ధాఽశ్రద్ధాధృతిరధృతి, హ్రీర్ధీర్భీరిత్యేతత్సర్వం మనఏవేత్యుక్తానాం జ్ఞానరూపత్వం కథమితిచేత్। జ్ఞానస్య మనస్సహకారిత్వనియమాత్ మన ఏవోపచారాదుక్తమితి న విరోధః। ఏవం ప్రత్యక్షానుమానాగమస్మృతిసంశయనిర్ణయవిపర్యయ భ్రమవివేకవ్యవసాయమోహరాగ-ద్వేష మదమాత్సర్యచాపల్యదమ్భలోభక్రోధదర్పస్తమ్భద్రోహాభినివేశనిర్వేదా-నన్దాదయః, సుమతిదుర్మతిప్రీతితుష్ట్యతుష్ట్యున్నతిశ్రాన్తికీర్తివిరక్తిరతిమైత్రిదయాముముక్షా లజ్జాతితిక్షావిచారణావిజిగీషామృదుతాక్షమాచికీర్షాజుగుప్సాభావనాకుహనాఅసూయాజిఘాంసాతృష్ణాదురాశావాసనాదుర్వాసనాచర్చా భక్తిప్రపత్తిభూత్యాదయశ్చ జీవాత్మగుణా అనన్తాః ధర్మభూతజ్ఞానావస్థా విశేషా ఏవ। ఏవం జ్ఞానశక్తిబలైశ్వర్యవీర్యతేజస్సౌశీల్యవాత్సల్యమార్దవార్జవ సౌహార్దసామ్యకారుణ్య-మాధుర్యగామ్భీర్యౌదార్యచాతుర్యస్థైర్యధైర్యశౌర్యపరాక్రమాదయో భగవతోఽనన్తకల్యాణగుణాః జ్ఞానశక్త్యోర్వితతిభూతాః।

*కామము, సంకల్పము, విచికిత్స శ్రద్ధ, అశ్రద్ధ, ధృతి, అధృతి, హ్రీ, ధీ, భయము ఇవియన్నియు మనస్సే" అని చెప్పబడియుండగా నివి జ్ఞానరూపము లనుట యెట్లు పొసగును? అని శంకింపరాదు. జ్ఞానము మనస్సహకారియగుటచే జ్ఞానమును మనస్సే అనుట ఔపచారికమేగాని ముఖ్యముకాదు. కనుక విరోధము లేదు.

ఇట్లే ప్రత్యక్షము, అనుమానము, ఆగమము, స్మృతి, సంశయము, విపర్యయము (అన్యథాజ్ఞానము) భ్రమము, వివేకము, వ్యవసాయము, మోహము, రాగము, ద్వేషము, మదము, మాత్సర్యము, ధైర్యము, చాపల్యము, దంభము, లోభము, క్రోధము, దర్పము, స్తంభము, ద్రోహము, అభినివేశము, నర్వేదము, ఆనందము, సుమతి, దుర్మతి, ప్రీతి, తుష్టి, ఉన్నతి, శాంతి, విరక్తి, రతి, మైత్రి, దయ, ముముక్ష, లజ్జ, తితిక్ష,విచారము, జిగీష, ముదిత, క్షమ, చికీర్ష,

జుగుప్స, భావన, కుహన, అసూయ, జిఘాంస, తృష్ణ, దురాశ, వాసన, చర్చ, శ్రద్ధ, భక్తి, ప్రపత్తి మున్నగు అనంతములయిన జీవగుణములు ఈ ధర్మభూత-జ్ఞానముయొక్క అవస్థావిశేషములే.

(వెనుక అనుభవించునది తలంపుకువచ్చుట స్మృతి. నిశ్చయములేని జ్ఞానము సంశయము. ఒకధర్మముకలదాని నింకొకవిధముగా భావించుట విపర్యయము. ఒకవస్తువు నింకొకవస్తువుగా ననుకొనుట భ్రమము. సందేహము పోయినపిమ్మట కలిగిన ఊహ వివేకము. వ్యవసాయము అనఁగా ఉద్యమము. భయాదులవలన వస్తుతత్త్వమును దెలిసికొనలేకపోవుట మోహము. అభినివేశ మనఁగాఁ బట్టుదల. విషయమునందనిచ్ఛ నిర్వేదము. ఉన్నతియనఁగా యుత్సాహము. రతియనఁగాఁ బ్రేమ. తితిక్షయన నోర్పు. చేయదలంచుట చికీర్ష. ఏవగింపు జుగుప్స. కుహన అనగా మోసము. జిఘాంస యనఁగాఁ జంపఁ దలంచుట. వాసన యనఁగా సంస్కారవిశేషము.)

ఇట్లే జ్ఞానము, శక్తి, బలము,ఐశ్వర్యము, వీర్యము, తేజస్సు, సౌశీల్యము, వాత్సల్యము, మార్దవము, ఆర్జవము, సౌహార్దము, ధైర్యము, సామ్యము, కారుణ్యము, మాధుర్యము, గాంభీర్యము, ఔదార్యము, స్థైర్యము, పరాక్రమము మున్నగు భగవంతుని అనంతకల్యాణగుణములు. జ్ఞానము, శక్తి అను గుణములు విస్తృతిరూపములు.

జ్ఞానంనామ - సర్వసాక్షాత్కారరూపమ్। శక్తిః - అఘటితఘటనాసామర్థ్యమ్। బలం - ధారణసామర్థ్యమ్। ఐశ్వర్యం - నియమనసామర్థ్యమ్। వీర్యం - అవికారిత్వమ్। తేజః - పరాభిభవనసామర్థ్యమ్। మహతో మన్దైస్సహ నీరన్ధ్రేణసంశ్లేషస్సౌశీల్యమ్। వాత్సల్యం - దోషేపిగుణత్వబుద్ధిః। దోషాదర్శిత్వం వా। ఆశ్రితవిరహాసహత్వం మార్దవమ్। మనోవాక్కాయైకరూపత్వ మార్జవమ్। స్వసత్తానపేక్ష తద్రక్షాపరత్వం సౌహార్దమ్। అభిజనవృత్తగుణాద్యనపేక్షయా సర్వాశ్రయణీయత్వం సామ్యమ్। స్వార్థానపేక్షపరదుఃఖనిరాచికీర్షా కారుణ్యమ్। పరదుఃఖాసహిష్ణుత్వంవా। క్షీరవదుపాయభావేపి స్వాదుత్వం మాధుర్యమ్। భక్తానుగ్రహవదాన్యత్వాదేరామూలతో దురవగాహత్వం గామ్భీర్యమ్।

అపరిమితం దత్వాప్యతృప్తత్వ మౌదార్యమ్। ఆశ్రితదోషగోపనం చాతుర్యమ్। అకమ్పనీయత్వం స్థైర్యమ్। అభగ్నప్రతిజ్ఞత్వం ధైర్యమ్। పరబలప్రవేశసామర్థ్యం శౌర్యమ్। తన్నిరాకరణం పరాక్రమః। ఇత్యాద్యూహ్యమ్।

జ్ఞానమనగా సర్వవస్తువులను సాక్షాత్కరించుట. అఘటితఘటనా సామర్థ్యము శక్తి. ధరింపఁగల్గుట బలము. నియమింపఁగల్గుట యైశ్వర్యము. వికారమును జెందకుండుట వీర్యము. ఇతరులను దిరస్కరింపఁగల్గుట తేజస్సు. గొప్పవారు తక్కువవారితో బాగుగాఁగలసియుండు స్వభావము సౌశీల్యము. దోష ములందును గుణబుద్ధి, లేదా దోషములను జూడకుండు స్వభావము వాత్స ల్యము. ఆశ్రితులను విడచియుండలేకపోవుట మార్దవము. త్రికరణముల వ్యాపార మొక్కవిధముగానుండుట యార్జవము. తనయునికిని జూచుకొనకయే పరుని రక్షణమునందాసక్తుఁడగుట సౌహార్దము. జాతి, జ్ఞానము, నడువడి, గుణములు వీనిని జూడకయే అందఱచేతను నాశ్రయింపఁదగియుండుట సామ్యము. ఆశ్రితుల దోషమును గప్పిపుచ్చుట చాతుర్యము. ఎవ్వరిచేతను గదల్పబడ కుండుట స్థైర్యము. చేసినప్రతిజ్ఞను విడనాడకుండుట ధైర్యము. పర సైన్య మధ్యమునఁబ్రవేశింపగఁల సామర్థ్యము శౌర్యము. పరబలమును నిరాకరించుట పరాక్రమము. తనకేమియుఁబ్రయోజనము లేకయే పరుల దుఃఖమును బోగొట్ట దలంచుట దయ లేదా పరులదుఃఖమునుజూచి, తాను దుఃఖించుట. ఉపాధి లేకున్నను పాలవలె స్వాదువుగా నుండుట మాధుర్యము. తనకు భక్తుల యందుఁ గల అనుగ్రహము దాతృత్వము. ఎంతపరిమితిగలదో ఎట్టిదో ఆలోచింప శక్యముకా కుండుట గాంభీర్యము. తానెంతయిచ్చినను అల్పమేయిచ్చితినని తృప్తిలేక యుండుట ఔదార్యము. వదాన్యతయన్నను నిదియే. ఇట్లే తక్కినవియు నూహ్యములు.

జ్ఞానవిశేషభూతయోర్భక్తిప్రపత్త్యోస్స్వరూపం కిఞ్చిదుచ్యతే - భక్తి ప్రపత్తీ వ్యాజీకృత్యేశ్వరఏవ మోక్షం దదాతి। అతస్తయోర్మోక్షోపాయత్వమ్। భక్త్య పృథక్సిద్ధానాం మోక్షోపాయత్వేనోక్తానాం కర్మయోగజ్ఞానయోగప్రభృతీనాం

తత్తత్పురుషవివక్షయోపాయత్వమ్।

ఇక జ్ఞానవిశేషములగు భక్తిప్రపత్తుల స్వరూపము కొంత చెప్పఁబడు చున్నది. భక్తిప్రపత్తులచేఁ బ్రసన్నుఁడయిన యీశ్వరుడే మోక్షమునిచ్చును. అందు వలన ననఁగా మోక్షసాధనమయిన భగవంతుని ప్రసన్నతకు భక్తిప్రపత్తులు కారణ ములు కావున - ఆ భక్తిప్రపత్తులే మోక్షసాధనములు. మోక్షసాధనములుగాఁ జెప్పబడిన కర్మయోగజ్ఞానయోగములును భక్తిద్వారముగనే మోక్షసాధనము లగును. (భక్తియోగము పరమపురుషప్రాప్త్యుపాయము, అందశక్తులగువారికి అది సిద్ధించుటకు ఆత్మావలోకనము ముందుగానపేక్షితము. దానికి జ్ఞానయోగకర్మ యోగములు ఉపాయములు. అందును జ్ఞానయోగ మంతరంగోపాయము. అయినను అది ముందుగా దుష్కరము. అందశక్తుడగువాడు కర్మయోగము నాచరింపవలెను. జ్ఞానయోగశక్తుఁడయినను లోకసంగ్రహార్థము కర్మయోగము నాచరింపవలసినదే. కర్మయోగమే జ్ఞానయోగశక్తినిచ్చును)

కర్మయోగో నామ - ఉపదేశాజ్జీవపరయాథార్థ్యజ్ఞానవతా శక్త్యనుసారేణ ఫలసఙ్గరహితానిషిద్ధకామ్యనిత్యనైమిత్తికరూపపరిగృహీత కర్మవిశేషః। సతు దేవా ర్చనాతపస్తీర్థయాత్రాదానయజ్ఞాదిభేదభిన్నః। అయంతు జీవగతకల్మషాపనయన ద్వారా జ్ఞానయోగముత్పాద్యతద్ద్వారావా సాక్షాద్వా భక్త్యుత్పాదకో భవతి।

ఆచార్యోపదేశమువలన జీవునియొక్కయు పరమాత్మయొక్కయు యాథాత్మ్యమును దెలిసికొని తమశక్తిననుసరించి ఫలమునందాసక్తిని విడచి నిషిద్ధములుకానట్టి నిత్యనైమిత్తికకామ్యకర్మల నాచరించుటయే కర్మయోగము. అది దేవతార్చనము, తపస్సు, తీర్థయాత్ర, దానము, యజ్ఞము మున్నగు భేదము లతో బహువిధము. ఈ కర్మయోగము జీవునియందలి కల్మషములను బోఁగొట్టి జ్ఞానయోగమును గలిగించి దానిద్వారముగగాని లేదా తానే సాక్షాత్తుగా గాని భక్తిని గలిగించును.

జ్ఞానయోగోనామ కర్మయోగాన్నిర్మలాన్తఃకరణస్యేశ్వరశేషత్వేనప్రకృతి వియుక్తస్వాత్మచిన్తనవిశేషః। తస్య సాక్షాద్భక్త్యుపయోగః ఏవం సాధనాన్తరాణా మపి స్వాతన్త్ర్యంభక్త్యుపయోగిత్వంచ యథాప్రమాణమూహ్యమ్।

జ్ఞానయోగమనఁగాఁ గర్మయోగమువలన నంతఃకరణము నిర్మలమై తానీశ్వరశేషభూతుండను జ్ఞానముతోఁ బ్రకృతినియుక్తమగు స్వాత్మయొక్క చింతనము. ఇది సాక్షాత్తుగా భక్తికి ఉపయోగించును. అనఁగా వానికి భక్త్యుత్పత్తి ద్వారముగనే ఉపయోగముకాని సాక్షాత్సాధనములు కావు.

భక్తియోగోనామ యమనియమాసనప్రాణాయామప్రత్యాహారధారణా ధ్యానసమాధిరూపాష్టాఙ్గయుక్త తైలధారావదవిచ్ఛిన్నస్మృతిసన్తానరూపః।

భక్తియోగమనఁగా యమనియమాసనప్రాణాయామప్రత్యాహారధారణా ధ్యానసమాధులనఁబడు నెనిమిదియంగములు గలదియై నూనెధారవలె నెడతెగని స్మృతిసముదాయము. అందు యమనియమాదులస్వరూపము యోగసూత్రాదుల వలన విస్తరముగాఁ దెలియనగును.

అహింస, సత్యము, అస్తేయము, బ్రహ్మచర్యము, అపరిగ్రహము ఇవి యమమనఁబడును. శౌచము, సంతోషము, తపస్సు, స్వాధ్యాయము, ఈశ్వర ప్రణిధానము - ఇవి నియమము. స్థిరమును సుఖకరమునగు పద్మాసనాదులు ఆసనము. శ్వాసప్రశ్వాసమును బంధించుట ప్రాణాయామము. ఇంద్రియములను దమదమవిషయములనుండి మరలించుట ప్రత్యాహారము. ధ్యేయమునందు మనసును నిలువఁబెట్టుట ధారణయగును. ధ్యేయమునందు జ్ఞానమును నిరంతర ముగా నుత్పన్నముగావించుట ధ్యానము. ధ్యేయమునందు మనస్సును ఏకాగ్రముకావించుట సమాధియగును.

సచ వివేకవిమోకాభ్యాసక్రియాకల్యాణానవసాదానుద్ధర్షరూప సాధన సప్తకజన్యః। తత్ర వివేకోనామ జాత్యాశ్రయనిమిత్తాదుష్టాదన్నాత్కాయశుద్ధిః।

విమోకః కామానభిష్వఙ్గః। అభ్యాసః పునఃపునరాలమ్బనసంశీలనమ్। శక్తితః పఞ్చమహాయజ్ఞాద్యనుష్ఠానం క్రియా। సత్యార్జవదయాదానాహింసానభిధ్యాః కల్యాణాని। అనవసాదః దైన్యాభావః। అనుద్ధర్షః తుష్ట్యభావః అతిసన్తోషశ్చ విరోధీత్యర్థః।

భక్తియోగము వివేక, విమోక, అభ్యాస, క్రియా, కల్యాణ, అనవసాద, అనుద్ధర్షములనఁబడు నేడుసాధనములవలన జనించును. వివేకమనఁగా దోష శూన్యమగు నాహారమువలన శరీరశోధనము. ఆహారపదార్థములకు జాతివలనను, ఆశ్రయమువలనను, నిమిత్తమువలనను మూఁడువిధములగు దోషములుకల్గును. ఉల్లిమొదలగునవి జాతిదుష్టములు. పతితులుమున్నగువారియొద్దనున్న పదార్థ మాశ్రయదుష్టము. శునకము ముట్టినది, ఎంగిలి మున్నగునవి నిమిత్తదుష్టములు. ఇట్టియాహారమును తినరాదు. విమోకమనగాఁ గామమునకు వశము కాకుండుట. అభ్యాసమనఁగా మరలమరల ధ్యానమునకాలంబనమగు భగవద్విగ్రహమును బరి శీలించుట. క్రియయనఁగా యథాశక్తిగా బంచమహాయజ్ఞాదులనాచరించుట. సత్యము, ఆర్జవము, దయ, దానము, అహింసమున్నగునవి కల్యాణములు. దైన్యము లేకుండుట అనవసాదము. అతిసంతోషమును బొందకుండుట అను- ద్ధర్షము. ఉద్ధర్షమనగా నతిసంతోషము. అతిసంతోషముకూడ విరోధియే యగును.

ఏవం సాధనసప్తకానుగృహీతా భక్తిర్దర్శనసమానాకారా అన్తిమప్రత్య యావధికాచ భవతి। సచాన్తిమప్రత్యయః ఏతచ్ఛరీరావసానేవా శరీరాన్తరావసానే వా భవతి। వేదనధ్యానోపాసనశబ్దవాచ్యా చ భక్తిః పరభక్తిపరజ్ఞానపరమభక్తిరూప క్రమవతీ, ప్రపత్త్యఙ్గికాచ। సా ద్వివిధా - సాధనభక్తి ఫలభక్తిభేదాత్। సాధనజన్యా సాధనభక్తిః। ఫలభక్తిస్తు ఈశ్వరకృపాదజన్యపరాఙ్కుశనాథాదినిష్ఠా। మద్భక్తజన వాత్సల్యమిత్యాదిషు స్తుతినమస్కారాదిషు చ భక్తిశబ్దప్రయోగ ఔపచారికః।

సాధనసప్తకానుగృహీతమగు నీభక్తి దర్శనసమానాకారమయి అంతిమ జ్ఞానపర్యంతము నాచరింపదగియుండును. ధ్యానగోచరుండగు భగవంతుడు దర్శింపబడుచున్నట్లు మనస్సునకు సాక్షాత్కరింపబడుటయే దర్శనసమానాకార

త్త్వమనబడును. "వృక్షే వృక్షే చ పశ్యామి"అన్నట్లు ధ్యానాతిశయమువలన దర్శన సమానాకారత ప్రాప్తించును. అంతిమప్రత్యయము ఈశరీరావసానమునంగాని మరియొకశరీరావసానమునంగాని యగును. అంతవరకును ప్రతిదినమును భక్తినా చరింపవలయును. భక్తియే వేదనము, ధ్యానము, ఉపాసనము మున్నగుశబ్దముల చే వ్యవహరింపఁబడును. అది పరభక్తి, పరజ్ఞానము, పరమభక్తి అను రూపములతో క్రమవృద్ధిచెందును. దీనికి ప్రపత్తియంగమును అగును. లేదా యిది ప్రపత్తికి అంగమగును.

అది సాధనభక్తి ఫలభక్తియని ద్వివిధము. వెనుకజెప్పినరీతి సాధనముల వలనఁ గల్గినభక్తి సాధనభక్తియగును. సాధనములవలనఁగాక భగవత్కృపాజన్య మగు భక్తి పరభక్తియగును. ఇది శ్రీపరాంకుశ నాథాదులయందు గలిగియుండెను. భక్తి అష్టవిధమని కొన్నిచోట్ల చెప్పబడియున్నది. "మద్భక్తజనవాత్సల్యం, పూజా యాంచానుమోదనమ్। స్వయమభ్యర్చనంచైవ మదర్థేదమ్భవర్జనమ్। మత్కథా శ్రవణేభక్తిః సర్వనేత్రాంగవిక్రియా। మమానుస్మరణం నిత్యం యచ్చమాం నోప జీవతి" అని చెప్పబడిన భక్తజనవాత్సల్యము మున్నగువానియందును భక్తియని వ్యవహరించుట యౌపచారికమేకాని ముఖ్యముకాదు.

నను వేదాన్తేషుశ్రవణమననయోరపి విధానాత్కథం ధ్యానమేవవిధీయత ఇతిచేత్। ఉచ్యతే - అధీతసాఙ్గవేదః పురుషః ప్రయోజనవదర్థావబోధిత్వదర్శనాత్ తన్నిర్ణయాయస్వయమేవ శ్రవణే ప్రవర్తతఇతి శ్రవణస్య ప్రాప్తత్వాదనువాదః। శ్రవణప్రతిష్ఠార్థత్వాన్మననస్యాప్యనువాదః। తస్మాద్ధ్యానమేవ విధీయత ఇతి న విరోధః। ధ్యానశబ్దవాచ్యాభక్తిర్విద్యాభేదాద్బహువిధా భవతి। తాశ్చ విద్యా ద్వివిధాః - ఐహికఫలాముక్తిఫలాశ్చేతి। తత్రైహికఫలా ఉద్గీథవిద్యాదయః। ముక్తి ఫలాస్తు అన్తరక్షివిద్యాన్తరాదిత్యవిద్యా దహరవిద్యా భూమవిద్యా సద్విద్యా మధువిద్యో పకోసలవిద్యా శాణ్డిల్యవిద్యా పురుషవిద్యా ప్రతర్దనవిద్యా వైశ్వానర విద్యా పఞ్చాగ్నివిద్యాదికాః బ్రహ్మవిద్యాః।

వేదాంతములయందు "శ్రోతవ్యో మన్తవ్యో నిదిధ్యాసితవ్యః" అని శ్రవణ

మననములుకూడ విధింపఁబడియుండగా ధ్యానముమాత్రమే విధింపఁబడినదనుట యెట్లు? అని శంకింపరాదు. ఉపనిషత్తునందు శ్రవణమననములు అనువదింపబడి నవేకాని నూతనముగా విధింపబడలేదు. ధ్యానమొక్కటియే విధింపఁబడెను. సాంగ వేదాధ్యయనముచేసిన పురుషుడు తానధ్యయనముగావించిన వేదము స్వభావముచేతనే ప్రయోజనవంతమయిన యర్థమునే బోధించునని తెలిసికొని యదినిర్ణయించుకొనుటకు శాస్త్రవిధానమక్కరలేకయే శ్రవణమునకు బ్రవర్తించును. శ్రవణము ప్రాప్తించియేయుండుటచే దానికి అనువాదమేకాని విధానము కాదు. వినినది స్థిరపరచుకొనుటకే మననము కావున నదియుఁ బ్రాప్తించియేయుండుటంబట్టి అనువదింపబడినదియేకాని విహితము కాదు. ఆచార్యులవలన వినినయర్థమును దనలోఁదాను ఈ యీ కారణములచే నిదియే యుక్తమని స్థిరపరచుకొనుటయే మననము. కావుననిదియు ననువాదమే. కావున ధ్యానమొక్కటియే విధింపఁబడినదనుట యుక్తమే. (పరభక్తియనఁగా సాక్షాత్కారాభినివేశము. పరజ్ఞానమనఁగా సాక్షాత్కారము. పరమభక్తియనఁగా అనుభవాభినివేశము)

ధ్యానము అని చెప్పఁబడుచున్న యీ భక్తి విద్యానామములతో బహువిధముగానున్నది. అంతరక్షివిద్య, అంతరాదిత్యవిద్య, దహరవిద్య, భూమవిద్య, సద్విద్య, మధువిద్య, ఉపకోసలవిద్య, శాండిల్యవిద్య, ఉద్గీథవిద్య, పురుషవిద్య, ప్రతర్దనవిద్య, వైశ్వానరవిద్య మున్నగు బ్రహ్మవిద్యలు భక్తిభేదములే.

న్యాసవిద్యా ప్రపత్తిః సా చ *అనన్యసాధ్యేస్వాభీష్టే మహావిశ్వాసపూర్వకం। తదేకోపాయతాయాఞ్చా ప్రపత్తిశ్శరణాగతిరిత్యుక్తా, ఏతద్దేహావసానే మోక్షప్రదా, అన్తిమప్రత్యయ నిరపేక్షా, సకృత్కర్తవ్యా న్యాసశ్శరణాగతిరిత్యాదిశబ్దవాచ్యా, జ్ఞానవిశేషరూపా। ఏషారహస్యాదిశాస్త్రేషు సత్సమ్ప్రదాయపూర్వకం జ్ఞాతవ్యేతీహ బాలబోధనార్థప్రవృత్తగ్రన్థేన ప్రకాశ్యేతి విరమ్యతే।

న్యాసవిద్య ప్రపత్తియనఁబడును. ప్రపత్తి అయిదు అంగములతోఁగూడి యున్నది. ఆనుకూల్యసంకల్పము, ప్రాతికూల్యవర్జనము, రక్షించుననను

విశ్వాసము, గోప్తృత్వవరణము, ఆత్మనిక్షేపకార్పణ్యము అనునయిదును అంగములు. ఈ ప్రపత్తి జ్ఞానవిశేషరూపము. ఇది యాచరింపఁదగినది ఇది న్యాసము, శరణాగతి మున్నగుశబ్దములచే వ్యవహరింపబడును. ఈ ప్రపత్తి ఆచార్యులవలన రహస్యశాస్త్రములయందు సంప్రదాయానుసారముగాఁ దెలిసికొనదగినది. కావున బాలబోధనమునకై రచియింపఁబడిన యీగ్రంథమునఁ వివరింపఁబడలేదు.

సాధ్యభక్తి సాధనభక్తియని భక్తిమరల ద్వివిధము. భగవత్ప్రాప్తికి భగవానుడే యుపాయమను స్థిరబుద్ధి సాధ్యభక్తియగును. భగవత్ప్రాప్తికి భగవద్భక్తియే సాధనము అను బుద్ధిసాధనభక్తియగును. వీనిలో సాధ్యభక్తియే గొప్పది. అదియే ప్రపత్తి. అది ప్రారబ్ధకర్మలనుగూడ నశింపఁజేయును. విశేషములు ప్రపత్తిశాస్త్రమందు దెలియనగును.

భక్తిప్రపత్త్యోరేవ మోక్షసాధనత్వేన స్వీకారాత్ ప్రోక్తోపాయనిరాసః। వేద బాహ్యానాం మధ్యేకేషాం చిన్మతే దేహాతిరిక్తాత్మనోఽనఙ్గీకారాన్మోక్షప్రవృత్తిరేవ న సమ్భవతి। సన్తానస్యేతిచేన్న - అన్యం ప్రత్యన్యేనహియత్నోనకార్యః। ఇతి న ప్రవృత్తిః। అపరేషాంమతే సత్త్వాసత్త్వాది సప్తభఙ్గీరిత్యనైకాన్తవాదాన్న ప్రవృత్తిః। వైశేషికాదిపక్షే పాషాణకల్పమోక్షే ప్రవృత్తిః కస్యాపి నసమ్భవతి। సాఙ్ఖ్యాది పక్షేష్వీశ్వరాఙ్గీకారాత్పురుషస్యవా ప్రకృతేర్వామోక్ష ఇతిసంశయాన్నప్రవృత్తిః। మాయిమతే వ్యావహారికవాక్యస్య పారమార్థికాభేదజ్ఞానాజనకత్వాన్నప్రవృత్తిః। భాస్కరయాదవోక్తకర్మజ్ఞానసముచ్చయవాదోప్యుక్తన్యాయేన నిరస్తః। శైవమతేతు పశుపతేః ప్రాప్యత్వస్వీకారాద్వేదవిరుద్ధ భస్మధారణాదేస్సాధనత్వేనస్వీకారాచ్చ తన్నిరాసః। ఏవం మతిర్నిరూపితా।

॥ ఇతి యతీన్ద్రమతదీపికాయాం ధర్మభూతజ్ఞాననిరూపణంనామ సప్తమోఽవతారః॥

భక్తిప్రపత్తులేమోక్షసాధనములనుటచే నితరులుచెప్పిన ఉపాయములు సరికావని తెలియఁబడుచున్నది. వేదప్రామాణ్యము నంగీకరింపనివారిలో కొందఱ

(చార్వాకుల) మతమున దేహాతిరిక్తముగ ఆత్మయే అంగీకరింపబడనందున మోక్షము విషయమునఁ బ్రకృతియే లేదు. మఱికొందఱి(బౌద్ధుల)మతమున జ్ఞానమే ఆత్మయగుటచేతను, జ్ఞానము క్షణికమగుటచేతను మోక్షమునుగుఱించి యెవ్వరు ప్రవర్తింతురు? ఆత్మ క్షణములో నశించునుగదా! క్షణికమయిన అట్టి జ్ఞానములయొక్కపరంపరయే ప్రవర్తించుననుటకును వలనుపడదు. ఒకయాత్మ మోక్షముగురించి యింకొకయాత్మ ప్రవర్తించుట కుదరదుగదా! మఱికొందఱి (జైనుల)మతమున నంతటను అనిశ్చయబుద్ధియేయుండుటచేఁ బ్రవృత్తియుండదు వైశేషికాదులపక్షమున మోక్షము పాషాణకల్పకమగుటచే దానికొరకెవ్వరును యత్నింపరు. సాంఖ్యాదులపక్షమున నీశ్వరుడు లేనందున మోక్షము పురుషునకా ప్రకృతికా అని సంశయము కావునఁ బ్రవృత్తియుండదు. మాయావాదుల మతమున వ్యావహారికసత్యమగు తత్త్వమస్యాదివాక్యము పారమార్థికసత్యమగు నభేదజ్ఞానమును గల్గింపదు కావునఁ బ్రవృత్తియుండదు. వ్యావహారికసత్యమగు విషము ప్రాతిభాసికసర్పమువలన గలుగదుకదా! అట్లే వ్యావహారికసత్యమగు తత్త్వమస్యాదివాక్యము పారమార్థికసత్యమగు నభేదజ్ఞానమును గలిగింపలేదు.

భాస్కరయాదవులమతమునఁ గర్మజ్ఞానసముచ్చయము మోక్షసాధన మనుటయు సరిపడదు. భక్తియొక్కటియే మోక్షసాధనమని నిరూపితము. శైవ మతమునఁ బశుపతియే ప్రాప్యమని తలంచుటచేతను వేదవిరుద్ధములగు భస్మ ధారణాదులను సాధనముగా స్వీకరించుటచేతను ఆ మతమును అయుక్తమే. ఇట్లు ధర్మభూతజ్ఞానము నిరూపితము.

ఇది బుద్ధినిరూపణమనఁబడు సప్తమావతారము.

అష్టమోవతారః

****

అథ జీవో నిరూప్యతే -ప్రత్యక్త్వచేతనత్వాత్మత్వకర్తృత్వాదీని ఈశ్వర జీవసాధారణానిలక్షణాని। ప్రత్యక్త్వంనామ స్వస్మై స్వయమేవభాసమానత్వమ్। చేతనత్వంనామ జ్ఞానాశ్రయత్వమ్। ఆత్మత్వం శరీరప్రతిసమ్బన్ధిత్వమ్। కర్తృత్వం సఙ్కల్పజ్ఞానాశ్రయత్వమ్। ఏవం సామాన్యలక్షణలక్షితస్య జీవస్య విశేష లక్షణాన్యుచ్యన్తే।

ఇంక జీవస్వరూపము నిరూపింపబడును. ప్రత్యక్త్వము, చేతనత్వము, ఆత్మత్వము, కర్తృత్వము మున్నగు లక్షణములు జీవునియందును ఈశ్వరుని యందునుగూడ నుండునవి. ప్రత్యక్త్వమనగా దనంతతాను తనకు భాసించుట. చేతనత్వమనగా జ్ఞానము కలిగియుండుట. ఆత్మత్వమనగా శరీరప్రతిసంబంధియగుట. అనగా శరీరము దేనికి సంబంధించినదో యదియనిభావము. కర్తృత్వమనగా సంకల్పజ్ఞానాశ్రయత్వము. ఇవి సామాన్యలక్షణములు. ఇంక జీవునివిశేష లక్షణములు చెప్పబడును.

అణుత్వేసతి చేతనత్వం, స్వతశ్శేషత్వేసతి చేతనత్వమ్। ఏవమాధేయ త్వవిధేయత్వపరతన్త్రకర్తృత్వపారతన్త్ర్యాదికమప్యూహ్యమ్। స చ దేహేన్ద్రియ మనఃప్రాణధీభ్యో విలక్షణః। యథా - మమశరీరమితిప్రతీత్యా దేహాద్వ్యావృత్తః।

అణుత్వముగల చేతనుడు జీవుడు. శేషత్వముగల చేతనుడు జీవుడు. శేషత్వమనగా యథేచ్ఛగా నుపయోగించుకొనదగియుండుట. పరమాత్మకు జీవుడు స్వేచ్ఛగా వినియోగించుకొనదగినవాడు కావున లక్షణము సరిపడు చున్నది. ఇట్లే ఆధేయత్వముగల చేతనత్వము, విధేయత్వముగల చేతనత్వము. పరాధీనకర్తృత్వముగల చేతనత్వము, పరతంత్రత్వముగల చేతనత్వమును జీవ లక్షణములగును. ఆధేయత్వమనగా నొకదాని నాశ్రయించియుండుట. విధేయత్వ మనగా నియమింపదగియుండుట. జీవుడు పరమాత్మకు ఆధేయమును

విధేయమును గావున లక్షణము సరిపడును.

జీవుడు దేహముకంటెను ఇంద్రియములకంటెను మనస్సుకంటెను ప్రాణముకంటెను భిన్నమగు పదార్థము. అదియెట్లన - "ఇది నాశరీరము" అని ప్రతీతియుండుటచే శరీరము వేరనియు 'నా'శబ్దార్థము వేరనియు తెలియబడు చున్నది.

(చార్వాకులు దేహమే ఆత్మయనియు దేహముకంటె వేరుగానాత్మ లేదనియు నందుచేతనే దేహము జన్మింపకముందుగాని దేహనాశానంతరము గాని యాత్మలేదనియు చెప్పుదురు. కావుననే 'స్థూలోహమ్' 'కృశోహమ్' అనగా నేను స్థూలముగానున్నాను, నేను కృశించియున్నాను అని వ్యవహరింప బడుచున్నది. స్థూలత్వకృశత్వములు దేహమునకేకదా సంభవించును. కావున దేహమే ఆత్మఅని వారందురు. అది సరికాదు. ఇది నాశరీరము అనుచోట 'నా' శబ్దార్థమును 'ఇది' శబ్దార్థమునుగూడ నొక్కటికారాదు. అది శాస్త్రవిరుద్ధము. "న ఖల్వహమిదం కారావేకస్యైకత్రవస్తుని" అని శాస్త్రము. 'స్థూలోహం'ఇత్యాది ప్రయోగము లాక్షణికమేకాని ముఖ్యముకాదు. అంతియేకాక దేహమునకు భూతములు కారణముగదా' కారణమయిన భూతములందులేని చైతన్యము దేహ మునందెట్లు సంభవించును? విశేషగుణములు కారణగుణపూర్వకములుగదా. 'ఉత్పత్తి కలది కనుక దేహమాత్మకాదు'అనురీతి ననుమానముచేతను దేహమాత్మకాదని తెలియబడుచున్నదో। ఈవాదవిశేషములు గ్రంథాంతరముల నుండి తెలిసికొనవలయును.)

చక్షుషా పశ్యామి- శ్రోత్రేన్ద్రియేణ శృణోమి - వాచావదామీత్యాది ప్రత్య యాద్బాహ్యేన్ద్రియేభ్యో వ్యావృత్తః మనసఃకరణత్వప్రతీతే ర్మమప్రాణ ఇతి వ్యతిరేకోక్త్యా, జానామ్యహమితి ప్రతీత్యాచ మనః ప్రాణజ్ఞానేభ్యో వ్యావృత్తః।

"కంటితో చూచుచున్నాను చెవితో వినుచున్నాను, ఇత్యాది ప్రతీతుల వలన బాహ్యేంద్రియములు ఆత్మ కావని తెలియనగును. చూచునది వేరు, చూచుటకు సాధనమగు కన్ను వేరు అని యిచ్చట భాసించుచున్నదికదా!

"మనస్సుచే దెలిసికొనుచున్నాను" అను ప్రతీతివలన మనస్సు ఆత్మకాదని తెలియుచున్నది. "నా ప్రాణములు" అని తాను వేరు ప్రాణములు వేరు అని భాసించుటచేత బ్రాణమాత్మకాదు. "నేను తెలిసికొనుచున్నాను" అని ప్రతీతి కలదు. తెలిసికొనుచున్నాను అనగా జ్ఞానమునకు ఆశ్రయమగుచున్నాను అని కదా యర్థము! అనగా జ్ఞానమువేరు, జ్ఞానముగలవస్తువు వేరు అని అంగీకరింపక తప్పదు. అందువలన జ్ఞానమాత్మకాదనియు, నది కలదిమాత్రమే ఆత్మయనియు దెలియబడుచున్నది. కావున దేహము, ఇంద్రియములు మనస్సు, ప్రాణము, జ్ఞానము కూడ నాత్మ కాదు. అంతకంటె భిన్నమగు నాత్మకలదు అని నిశ్చితము. అదియే జీవశబ్దవాచ్యము.

స చాణుపరిమాణః- ఉత్క్రాన్త్యాదిశ్రవణాత్, ప్రమాణానుసారాచ్చ। అణుత్వే సతియుగపదనేకవిషయానుభవః కథమితి న శఙ్కనీయం - ధర్మభూత జ్ఞానవ్యాప్త్యోపపత్తేః। ఏతేన సౌభరిప్రభృతీనాం ముక్తానాంచ అనేకశరీరపరిగ్రహో ఽపి సమ్భవతి।

అట్టి జీవుడు అణుపరిమాణుడు. జీవునికి శరీరమునుండి యుత్క్రాన్తియు దమనము, ఆగమనము శ్రుతులవలన దెలియబడుచున్నది. "తేనప్రద్యోతేనైష ఆత్మానిష్క్రమతి చక్షుషోవామూర్ధ్నోవా ఆస్యేభ్యోవా శరీర దేశేభ్యః", "యేవైకేచాస్మాల్లోకాత్ప్రయన్తి చన్ద్రమసమేవతే సర్వే గచ్ఛన్తి" "తస్మాల్లోకాత్పునరేత్య స్మైలోకాయ కర్మణే" అను శ్రుతులవలన ఉత్క్రాంతియు, గమనము, ఆగమనము వరుసగా బోధింపబడుచున్నవి. కావున విభువనుటకు వలనుపడదు. "వాలాగ్రశతభాగస్య శతధాకల్పితస్య చ। భాగోజీవ స్సవిజ్ఞేయః" ఇత్యాదిప్రమాణములననుసరించి జీవుడణుపరిమాణుడనియు విభువుకాదనియు దెలియబడుచున్నది.

"జీవుడణువయినచో ననేకేంద్రియములతో నొక్కమారు కలయిక సంభవింపదుకదా! ఒక్కసారి యనేకవిషయముల యనుభవము కానవచ్చు చున్నదికదా! సుగంధముగలతీయని చల్లనిపానీయమును ద్రాగుచున్నపుడు

ఘ్రాణరసనాత్వగింద్రియములవలన గంధరసస్పర్శములొక్కసారిగా ననుభూత ములగుచున్నవి. ఆత్మ అణువయినచో అనేకవిషయముల అనుభవమొక్కసారి కల్గుట కుదరదు" అని శంకింపరాదు. ఆత్మ అణువయినను ధర్మభూతజ్ఞానమన్ని యింద్రియములతోను సంబంధించును కావున ననేకవిషయానుభవమొక్కసారి యుపపన్నమేయగును. ఈ ధర్మభూతజ్ఞానముచేతనే సౌభరిమున్నగు యోగులును, ముక్తులును ఒక్కసారియనేకశరీరములను పరిగ్రహించుట యుప పన్నమగుచున్నది.

సచ నిత్యః - పూర్వానుభూతార్థప్రతిసన్ధానాత్। నిత్యశ్చేజ్జీవః - ఉత్పన్నో నష్ట ఇతి ప్రతీతిః। కథమితి చేన్న - జీవస్య దేహసమ్బన్ధాదుత్పత్తిః - తద్వియోగాన్నాశ ఇతి ప్రతిపాదనాత్ జీవస్వరూపం నిత్యమేవ।

అట్టి జీవుడు పూర్వమనుభవించిన యర్థమును స్మరించుచుండుటవలన నిత్యుడని నిశ్చయము. కానిచో ననుభవకాలముననున్న జీవుడు స్మరణ కాలమున లేనందున స్మరణమే కుదరదు.

అంతియకాక "నజాయతే మ్రియతే వా విపశ్చిత్" "జ్ఞాజ్ఞౌద్వావజా వీశనీశౌ" ఇత్యాది శ్రుతులును జీవుడు నిత్యుడనుటలో ప్రమాణములు. జీవుడ నిత్యుడేయయినచో జేసినకర్మలఫలమనుభవించుట కుదరదు. చేయని కర్మల ఫలమనుభవింపవలసియువచ్చును. కర్మలు చేయునప్పటికి ఉన్న జీవుడు వేరు. అనుభవించుచున్నప్పటికున్న జీవుడు వేరును కావున నిత్యుడనవలయును. జీవుడు నిత్యుడయినచో "జీవుడుద్భవించెను, జీవుడు నశించెను" ఇత్యాది ప్రతీతులు ఎట్లు ఉపపన్నమగునని శంకింపరాదు. జీవుడు నిత్యుండేయయినను, అతనికి దేహసంబంధమును ఉత్పత్తియనియు, దేహవియోగము వినాశమనియు బ్రతిపాదించుటచేత జీవస్వరూపము నిత్యమేయగును.

ప్రతిశరీరం భిన్నః। ఏకపరిమాణేషు స్వర్ణఘటేష్వేకోఘట ఇతి ప్రతీతివత్ వ్రీహిరాశౌచైకో వ్రీహిరితి ప్రతీతివ, చ్ఛజ్ఞానైకాకారతయా ఏకత్వవ్యవహారః। న

తు స్వరూపైక్యం - ప్రమాణవిరోధాత్।

ఒక్కొక్క శరీరము నందొక్కొక్క జీవుడుండును. అనగా ప్రతిశరీరము నందును ఉండు జీవులు భిన్నులని తెలియనగును. నిత్యోనిత్యానాం చేతనశ్చేతనానామేకో బహూనాం" అను శ్రుతియు జీవబహుత్వమునే చెప్పుచున్నది. "భోక్తాభోగ్యం ప్రేరితారంచమత్వా" అను శ్రుతి జీవుని యేకత్వమునే ప్రతిపాదించుచున్నట్లు కానవచ్చినను జీవులన్నియు జ్ఞానైకాకారులగుటచే నేకత్వవ్యవహారము కల్గెనే కాని స్వరూపైక్యముచేత మాత్రముకాదు. సమానపరిమాణముగల యనేకసువర్ణఘటములందు ఒక్కఘటమనియు, వ్రీహిరాశియందు వ్రీహియనియు, ప్రతీతివలె నీప్రతీతియు నాకారసామ్యముచేతనే యనుట యుపపన్నమగును. ప్రమాణములకు విరుద్ధముగా జీవస్వరూపైక్యము మాత్రము ఉపపన్నముకాదు.

స్వతస్సుఖీ ఉపాధివశాత్సంసారః। అయంచ కర్తాభోక్తాశరీరీశరీరం చ భవతి। ప్రకృత్యపేక్షయాశరీరం చ। అస్యప్రత్యక్షశ్రుతిభ్యాం। స్వయంప్రకాశత్వం చ సిద్ధం, ప్రయోగశ్చ ఆత్మా స్వయమ్ప్రకాశః జ్ఞానత్వాత్ ధర్మభూత జ్ఞానవదితి।

జీవుడు సహజముగా సుఖి. ఉపాధివలన ననగా నచిత్సంబంధమువలన సంసారము కలుగును. కర్తయు గర్మఫలాదులకు భోక్తయు శరీరము కలవాడును, శరీరముగూడనగును. ప్రకృతివికారమగు పాంచభౌతికశరీరమునుబట్టి శరీరియు ఈశ్వరునింబట్టి శరీరమును అగును. "యస్యాత్మా శరీరమ్" అనుశ్రుతి పరమాత్మకు జీవుడు శరీరమగుటకు ప్రమాణము. ఈ ఆత్మకు "అహమ్" అని స్వయంప్రకాశత్వము ప్రత్యక్షసిద్ధము. (తనకుదాను భాసించుట స్వయం ప్రకాశత్వం) "అత్రాయం పురుషః స్వయంజ్యోతిర్భవతి" ఇత్యాది శ్రుతులచేతనుగూడ స్వయంప్రకాశత్వము సిద్ధించును. "ధర్మభూతజ్ఞానమువలె జ్ఞానస్వరూపుడు కావున జీవుడు స్వయంప్రకాశుడు" అని

యనుమానముచేతను స్వయంప్రకాశత్వము సిద్ధించుచున్నది. స్వయం ప్రకాశత్వమనగా ననన్యాధీనప్రకాశత్వము. ఇదియే అజడత్వము.

జ్ఞానత్వామలత్వాదయః ఏతస్యస్వరూపనిరూపకధర్మాః। ఏతేన జ్ఞానస్య క్షణికత్వాత్ క్షణికసన్తానరూప ఆత్మేతి బౌద్ధపక్షః। భూతచతుష్టయాత్మక త్వాద్దేహస్య దేహావధికఆత్మేతి చార్వాకపక్షః, గజదేహే గజపరిమాణః - పిపీలికాదేహే పిపీలికాపరిమాణ ఇతి జైనపక్షః। కర్తృత్వభోక్తృత్వాదికం ప్రకృతేరేవన పురుషస్యేతి సాఙ్ఖ్యపక్షః, బ్రహ్మాంశోజీవ ఇతి యాదవపక్షః, సోపాధికబ్రహ్మఖణ్డో జీవఇతి భాస్కరపక్షః, అవిద్యాపరికల్పితైకజీవవాదపక్షః, అన్తఃకరణావచ్ఛిన్న అనేక జీవవాదపక్షః, ఇత్యేవమాదయోవిరుద్ధపక్షాశ్చ నిరస్తాః, విభుత్వవాదపక్షోఽపి। ననుజీవస్య విభుత్వానఙ్గీకారేదృష్టజనితదేశాన్తరఫలోపలబ్ధిః కథమితిచేన్న - జీవస్య సమ్బన్ధాభావేపి అదృష్టవశాదుపపద్యతే। అదృష్టంనామ భగవత్ప్రీతిజనకకర్మవిశేషజన్యో జ్ఞానవిశేషః న విశేషో భగవత్సఙ్కల్పఏవ విభుస్వరూపం భగవన్తమాశ్రితః అతః ఫలోపలబ్ధిరితి న విరోధః।

జ్ఞానత్వము అణుత్వము అమలత్వము మున్నగునవి యీజీవునికి స్వరూపమును నిరూపించు ధర్మములు.

ఇట్లు జీవస్వరూపము నిశ్చయింపబడుటచే నేతద్విరుద్ధము బౌద్ధచార్వాకాదుల పక్షములు నిరస్తములగుచున్నవి. బౌద్ధులు జ్ఞానము క్షణికమనియు నట్టి జ్ఞానపరంపరయే యాత్మయనియు జెప్పుదురు. ఆత్మ నిత్యమనుటచే నీబౌద్ధపక్షము సరికాదు.

దేహము పృథివ్యాదిచతుర్భూతాత్మకము కావున దేహమున్నంత కాలము ఆత్మయుండుననియు జెప్పెడి చార్వాకపక్షమును ఆత్మనిత్యమనుట చేతనే నిరస్తము. "ఆత్మ ఏశరీరమునోనుండునో ఆశరీరము నంతపరిమాణము గలది, గజదేహమున నాత్మ గజపరిమాణకము చీమయందలి ఆత్మ చీమయంత పరిమాణముగలదియునగు" నను జైనులపక్షమును ఆత్మ అణుపరిమాణకమని నిరూపించుటచే నిరస్తమే. కర్తృత్వభోక్తృత్వములు జీవుని ధర్మములని

స్థాపించుటచే "గర్తృత్వభోక్తృత్వములు ప్రకృతిధర్మములేకాని పురుషునివి కావు." అను సాంఖ్యులపక్షమును నిలువదు. బ్రహ్మాంశమే జీవుడను యాదవపక్షమును బ్రహ్మకంటే జీవుడు భిన్నుడని నిరూపించుటచే సరికాదు. ఇంక నీపక్షమున ననేక దోషములు కలవు. ఉపాధిసహితమగు బ్రహ్మఖండమే జీవుడను భాస్కరపక్షమును భేదనిరూపణముచేతనే త్రోసివేయబడెను.

" అవిద్యాశబలమగు బ్రహ్మయే జీవుడు అతడును అన్నిశరీరము లందును నొక్కడే" అని శాంకరాద్వైతులు చెప్పుదురు. జీవబ్రహ్మలకును జీవులకుఁ బరస్పరమును, భేదమే ప్రమాణికమని నిరూపితమగుటచే శాంకర మతమును అనుపపన్నము.

అంతఃకరణావచ్ఛిన్నచైతన్యము జీవుడనియు అంతఃకరణభేదముచే ననేకజీవులు సిద్ధింతురనియు జెప్పెడి మతమును సరికాదు. అంతఃకరణము కల్పాంతమును నశించును. మరల గల్పాదిని అంతఃకరణాంతరము జనించును. దానింబట్టి యంతఃకరణము కల్పాంతమున నశించును. మరలగల్పాదిని అంతఃకరణాంతరము జనించును. దానింబట్టి అంతఃకరమభేదముచే జీవభేదమును నీమతమున ననివార్యము. ఇదియు జీవనిత్యత్వవిరోధికావున అనంగీకార్యము. జీవుని అణుత్వప్రతిపాదనమువలన విభుత్వమును జెప్పెడి పక్షమును అపాస్తమే. జీవుడు విభువుకానిచో నదృష్టవశమున దేశాంతరమున జన్మించిన ఫలమెట్లు లబ్ధమగునను శంక యక్కరలేదు. జీవునికి దేశాంతరసంబంధము లేకున్నను అదృష్టవశముననే యుపపన్నమగును. అదృష్టమనగా భగవత్సంకల్పమే కావున నాసంకల్పమువలననే ఫలప్రాప్తి కలుగునని తెలియవలెను. భగవంతునికి బ్రీతిగాని యప్రీతిగాని కల్గించెడి జీవుడు చేయుకర్మవలన జనించినయొక జ్ఞానవిశేషము అదృష్టము. అది భగవత్సంకల్పమే అది విభుస్వరూపుడైన భగవంతుని నాశ్రయించియుండును కావున జీవునికి దేశాంతరఫలలబ్ధియగుటలో విరోధమేమియులేదు.

సజీవస్త్రివిధః బద్ధముక్తనిత్యభేదాత్। తత్ర బద్ధోనామ- అనువృత్తసంసా రాశ్చతుర్దశభువనాణ్డకటాహవర్తినో బ్రహ్మదికీటపర్యన్తాశ్చేతన విశేషాః శ్రీమతో

నారాయణస్య నాభికమలాదుత్పన్నో బ్రహ్మా, బ్రహ్మణో రుద్రః। పునర్బ్రహ్మణః సనకాదియోగినో నారదాది దేవర్షయో వసిష్ఠాదిబ్రహ్మర్షయః, పులస్త్యమరీచిదక్ష కశ్యపాదినవప్రజాపతయో బభూవుః తేభ్యోదేవా, దిక్పాలకా శ్చతుర్దశమనవో అసురాః పితరఃస్సిద్ధగన్ధర్వకిన్నరకిమ్పురుషవిద్యాధరాదయో, వసవో, రుద్రా ఆదిత్యా, అశ్వినౌ చదానవ యక్షరాక్షసపిశాచగుహ్యకాదయః, ఏవం దేవ యోనయో బహువిధాః మనుష్యా అపి బ్రాహ్మణక్షత్రియవైశ్యశూద్రాదిభేదా ద్బహువిధాః, తిర్యఞ్చోపి పశుమృగపక్షిసరీసృపపతఙ్గకీటకాదిభేదాద్బహువిధాః స్థావరాఅపి వృక్షగుల్మలతావీరుత్తృణాదిభేదాద్బహువిధాః, వృక్షాదీనాం జలాహరణాద్యుపయుక్త కిఞ్చిద్జ్ఞానసమ్బన్ధోద్భిజ్జస్వేదజాశ్చభవన్తి। దేవమనుష్యా జరాయుజాః। తేషు బ్రహ్మరుద్రాదయస్సనకాదయశ్చసీతా ద్రౌపదీధృష్టద్యుమ్నప్రభృతయో, భూతభేతాళాదయశ్చాయోనిజాః। తిర్యగాద యశ్చజరాయుజా అణ్డజాస్స్వేదజాశ్చ భవన్తి స్థావరాదయ ఉద్భిజ్జాః। ఏవమ్భూతాబద్ధాబీజాఙ్కురన్యాయేన విషమప్రవాహతయాఽనాదికాల ప్రవృత్తా విద్యాకర్మవాసనారుచిప్రకృతిసమ్బన్ధైశ్చక్రవత్పరివర్తమానైర్గర్భజన్మబాల్య యౌవ నజాగరస్వప్నసుషుప్తిమూర్ఛాజరామరణస్వర్గనరకగమనాదిషు వివిధవిచిత్రా వస్థావనోనన్తప్రకారాతిదుస్సహతాపత్రయాభితప్తా స్స్వతఃప్రాప్తభగవదనుభవ విచ్ఛేదవన్తశ్చ।

బద్ధులు ముక్తులు నిత్యులు నని జీవులు మూడువిధములు. సంసారము నునుండువారు బద్ధులు. చతుర్దశలోకములతోఁ గూడియున్న యండకటాహము నందున్నబ్రహ్మమొదలు కీటకములవరసునున్న సమస్తచేతనులును బద్ధుల గుదురు.

శ్రీమన్నారాయణుని నాభికమలమునుండి బ్రహ్మ జనించెను. అతని నుండి రుద్రుడు జన్మించెను. అంతియకాక బ్రహ్మనుండి సనకుడు మున్నగు యోగులు నారదుడు మున్నగు దేవర్షులు వసిష్ఠుడు భృగువు మున్నగు బ్రహ్మర్షులు, పులస్త్యుడు మరీచి దక్షుణు కశ్యపుడు మున్నగు తొమ్మండుగురు ప్రజాపతులునుగూడ జనించిరి. వారినుండి దేవతలు, దిక్పాలురు

పదునల్గురింద్రులు పదునల్గురు మనువులు అసురులు పితరులు సిద్ధులు గంధర్వులు కింనరులు, కింపురుషులు, విద్యాధరాదులు వసువులు, రుద్రులు, ఆదిత్యులు అశ్వినీదేవతలు దానవయక్షరాక్షసపిశాచగుహ్యకాదులును జనించిరి. ఇట్లు దేవయోనులు జనించిరి. బ్రాహ్మణక్షత్రియవైశ్యశూద్రాది జాతిభేదమువలన బహువిధములు మఱ్ఱి మొదలగు వృక్షములు, పొదలు, ద్రాక్షాదిలతలు దొండ మున్నగు వీరుత్తులు (కోసివేసినను వివిధముగా చిగుళ్ళు పెట్టి మొలుచు తిప్పతీగె మున్నగునవి వీరుత్తులనబడును.) తృణములు మున్నగు స్థావరములు బహువిధములు. వృక్షాదులకును ఇంచుకజ్ఞానసంబంధముకలదు. అట్టి జ్ఞానముచేతనే యవి నీటిని పీల్చుచున్నవి. "అప్రాణవత్సుస్వల్పాసా" అని చెప్పబడుటచే వృక్షాదులయందును ఇంచుక జ్ఞానసంబంధము కలదనుట సప్రమాణము.

కావున బద్ధులు దేవతలు మనుష్యులు తిర్యక్కులు స్థావరములు అను భేదములు గలవారు. అంతియకాక జరాయుజములు, అండజములు, ఉద్భిజ్జములు స్వేదజములు అనియు బద్ధజీవుల భేదములు అని చెప్పవచ్చును. అందు దేవతలు మనుష్యులు జరాయుజములు. వారిలోగూడ బ్రహ్మరుద్రాదులు సనకాదులును, సీతాద్రౌపదీదృష్టద్యుమ్నాదులు, భూతభేతాళాదులును అయోనిజులు. తిర్యగాదులు - జరాయుజములు, అండజములు, స్వేదజములు గూడ నగును. స్థావరాదులు ఉద్భిజ్జములు.

ఇట్టి బద్ధులు బీజాంకురన్యాయమున అనాదికాలమునుండి వచ్చుచున్న అవిద్య, కర్మవాసన, రుచి ప్రకృతిసంబంధము అనునవి విషమముగా బ్రవహించుచు జక్రమువలె బరిభ్రమించుచుండుటచేత గర్భవాసము, పుట్టుక బాల్యము, యౌవనము మేల్కొనుట నిద్రించుట స్వప్నము మూర్ఛ ముసలితనము, చావు స్వర్గగమనము నరకగమనము మున్నగు పలురకములును విచిత్రములునగు నవస్థలుగలవారై అనాదియు అత్యంతము సహింపరానిదియు నగు నాధ్యాత్మికాధిభౌతికాధిదైవికములనబడు తాపత్రయముచే బీడితులై స్వతోలబ్ధమయియున్నభగవదనుభవమునకు సంసారముచే విచ్ఛేదము కలవారై యుందురు.

తేచ ద్వివిధాః - శాస్త్రవశ్యాస్తదవశ్యాశ్చ। తయోర్మధ్యే కరణాయత్త తత్తద్జ్ఞానానాం బద్ధానాం శాస్త్రవశ్యతాస్తి తిర్యక్స్థావరాదీనాం నాస్తి శాస్త్రవశ్యా ద్వివిధాః - బుభుక్షువో ముముక్షువశ్చేతి తత్ర బుభుక్షవః - త్రైవర్గికపురుషార్థ నిష్ఠాః। తే ద్వివిధాః - అర్థకామపరాధర్మపరాశ్చేతి। కేవలార్థకామపరా దేహాత్మాభిమానినః। ధర్మపరాశ్చ అలౌకికశ్రేయస్సాధనం ధర్మః, *చోదనాలక్షణోఽర్థో ధర్మ, ఇతి ధర్మలక్షణలక్షిత యజ్ఞాదిదానతపస్తీర్థయాత్రాదినిష్ఠాః। దేవతాన్తరపరా భగవత్పరాశ్చేతి। దేవతాన్తరపరాబ్రహ్మరుద్రాద్యారాధనపరాః। భగవత్పరాస్తు *ఆర్తోజిజ్ఞాసురర్థార్థీత్యుక్తాధికారిణః। ఆర్తః - భ్రష్టైశ్వర్యకామః, అర్థార్థీ - అపూర్వైశ్వర్యకామః।

వారు శాస్త్రవశ్యులు, శాస్త్రావశ్యులునని రెండు విధములు. వారిలో నింద్రియాధీనజ్ఞానులగు బద్ధులకు శాస్త్రవశ్యత్వము కలదు. తిర్యక్కులకును స్థావరాదులకును శాస్త్రవశ్యత్వము లేదు.

శాస్త్రవశ్యులను - బుభుక్షువులు, ముముక్షువులు నని రెండువిధములు. వారిలో బుభుక్షువులు ధర్మార్థకామములనంబడు పురుషార్థములు మూడింటి యందును నాసక్తులగువారు, వారును అర్థకామాసక్తులు ధర్మకామాసక్తులునని మరల రెండు విధములు. అర్థకామపరులు దేహాత్మాభిమానము కలిగియుందురు. ధర్మపరులు - యజ్ఞము, దానము, తపస్సు తీర్థయాత్రమున్నగు ధర్మము లందాసక్తి కలిగియుందురు. ధర్మమనగా నలౌకికమగు శ్రేయస్సును సాధించునట్టి పని. "వేదచోదితములగునవి ధర్మముల"నియుఁ జెప్పవచ్చును. వీరు దేహాతిరిక్తమగు నాత్మ కలదనియు దానికి పరలోకము గలదనియుఁ దెలిసినవారు. ధర్మపరులును - దేవతాంతరపరులు, భగవత్పరులు నని రెండు విధములు. బ్రహ్మ రుద్రుడు ఇంద్రుడు అగ్ని మున్నగువారి నారాధించువారు దేవతాంతరపరులు. "ఆర్తో జిజ్ఞాసురర్థార్థీ" యని భగదవద్గీతలోఁ జెప్పినట్లు భగవత్పరులును త్రివిధాధికారులు. ఆర్తుడనగాఁబోయిన యైశ్వర్యమును గోరువాడు. అర్థార్థియనఁగా నూతనైశ్వర్యమును గోరువాడు. జిజ్ఞాసువనగాఁ

ప్రకృతివియుక్తాత్మస్వరూపమును బొందఁగోరువాడు. జ్ఞానియనఁగా భగవత్ప్రాప్తిని గోరువాడు.

ముముక్షవో ద్వివిధాః - కైవల్యపరా మోక్షపరాశ్చేతి। కైవల్యంనామ జ్ఞానయోగాత్ప్రకృతివియుక్తాత్మానుభవరూపమ్। సోఽనుభవోఽర్చిరాదిమార్గేణ పరమపదంగతవత ఏవక్వచిత్కోణేపతివియుక్తపత్నీన్యాయేన భగవదనుభవ వ్యతిరిక్త స్వానుభవ ఇత్యాహుః। అర్చిరాదిమార్గేణగతస్యాపునరావృత్తిశ్రవణాత్। ప్రకృతిమణ్డల ఏవ స్వచిద్దేశేస్వాత్మానుభవ ఇత్యప్యాహుః।

ముముక్షువులును - గైవల్యపరులు మోక్షపరులునని రెండువిధములు. జ్ఞానయోగమునవలంబించి ప్రకృతిబంధమునుండి విడివడిన యాత్మస్వరూపా నుభవము కైవల్యమనబడును. ఈయనుభవముగలవాడు కైవల్యపరుడు. - ఇతఁడును ర్చిరాదిమార్గముననేపోయి పరమపదమునుబొంది యటనొకమూల భర్తవిడచిన భార్యవలె భగవదనుభవములేక యాత్మానుభవమును బొందుచుండునని చెప్పుదురు.

మోక్షపరాశ్చ ద్వివిధాః -భక్తాః ప్రపన్నాశ్చేతి। భక్తాః పునరధీతసాఙ్గ సశిరస్కవేదాః। పూర్వోత్తరమీమాంసాపరిచయాచ్చిదచిద్విలక్షణానవధికాతి శయానన్దస్వరూపం నిఖిలహేయప్రత్యనీకం సమస్తకల్యాణగుణాత్మకం బ్రహ్మ వధార్య తత్ప్రాప్త్యుపాయ భూతాం భక్తిం స్వీకృత్యతయా మోక్షం ప్రాప్తు కామాః। భక్తావధికారః త్రైవర్ణికానామేవ। దేవాదీనామప్యస్తి-అర్థిత్వసామర్థ్యయో స్సమ్భవాత్। న శూద్రాణామధికారః -అపశూద్రాధికరణవిరోధాత్। భక్తిస్వరూపం తు బుద్ధిపరిచ్ఛేదే ప్రతిపాదితమ్।

మోక్షపరులును భక్తులు ప్రపన్నులు నని రెండు విధములు. అందముల తోడను ఉపనిషత్తులతోడనుగూడిన వేదములనధ్యయనము కావించి బూర్వోత్తర మీమాంసాశాస్త్రముల పరిచయమువలనఁ జిదచిత్తులకంటె విలక్షణమును

నత్యంతానందస్వరూపమును నిఖిలహేయములు లేనిదియు సమస్తకల్యాణ గుణాత్మకమునగు బ్రహ్మస్వరూపమును దెలిసికొని దానిని బొందుటకు ఉపాయమగు సాంగమగు భక్తిని స్వీకరించి దానితో మోక్షమును బొందగోరువారు భక్తులు. భక్తిచేయుటకు బ్రహ్మక్షత్రియవైశ్యులకు మాత్రమే యధికారము కలదు. భక్తి చేయు సామర్థ్యమును దానియందభిలాషయు నుండుటకవకాశమున్నది. కావున దేవతలకును అధికారము కలదు. అపశూద్రాధికరణవిరోధమువలన శూద్రులకధికారము లేదు. భక్తిస్వరూపము బుద్ధిపరిచ్ఛేదమున నిరూపితము.

భక్తాద్వివిధాః - సాధనభక్తినిష్ఠాస్సాధ్యభక్తినిష్ఠాశ్చేతి। సాధనభక్తినిష్ఠా వ్యాసాదయః। సాధ్యభక్తినిష్ఠానాథాదయః।

సాధనభక్తినిష్ఠులు, సాధ్యభక్తినిష్ఠులు అని భక్తులును రెండు విధములు. వ్యాసాదులు సాధనభక్తినిష్ఠులు. పరాంకుశాదులు(నమ్మాళ్వారు) సాధ్యభక్తి నిష్ఠులు. సాధ్యభక్తినే ఫలభక్తియందురు.

ఆకిఞ్చన్యానన్యగతిత్వధర్మవిశిష్టో భగవన్తమాశ్రితః ప్రపన్నః। సద్వివిధః - త్రైవర్ణికపరో మోక్షపరశ్చేతి। త్రైవర్ణికపరోనామ భగవతఏవధర్మార్థకామా- భిలాషీ। మోక్షపరస్తు సత్సఙ్గత్యాయోనిత్యానిత్యపరావరవస్తువివేకేసతి సంసార వైరాగ్యే ఉత్పన్నే మోక్షేచ్ఛాయాం జాతాయాం తత్సిద్ధ్యర్థం *ఆచార్యో వేదసమ్పన్న ఇత్యాద్యాచార్యలక్షణలక్షితం గురుం సంశ్రిత్య తద్ద్వారా పురుషకార భూతాం శ్రియం ప్రపద్యభక్త్యాద్యుపాయాన్తరేష్వశక్తోఽతఏవాకిఞ్చనోఽనన్య గతిః శ్రీమన్నారాయణచరణావేవోపాయత్వేన స్వీకరోతి - స ప్రపన్నః। ప్రపత్తి స్సర్వాధికారా।

ఆకించన్యము, అనన్యగతికత్వము అను ధర్మములుగల్గి భగవంతు నాశ్రయించినవాడు ప్రపన్నుఁడు. అనఁగా సాధనాంతరదేవతాంతరాశ్రయణ ములు లేక భగవంతునాశ్రయించినవాఁడని భావము. ఆప్రపన్నుఁడును -

త్రైవర్ణికపరుఁడు మోక్షపరుఁడునని రెండువిధములు. త్రైవర్ణికపరుఁడు భగవంతునివలననే ధర్మార్థకామముల నభిలషించువాడు. ఏమోక్షపరుఁడు సజ్జనసహవాసమువలన నిది నిత్యము, ఇది యనిత్యము అను వివేకముకలిగి సంసారమునందలి నిర్వేదముచే వైరాగ్యము కలిగి మోక్షవాంఛకలుగగా నది సిద్ధించుటకు సదాచార్యలక్షణములుగల గురువునాశ్రయించి యాతనిద్వారా పురుషకారభూతురాలగు లక్ష్మీదేవినాశ్రయించి భక్త్యాద్యుపాయము లందశక్తుఁడయి యందుచేతనే యకించనుఁడును ననన్యగతియునయి శ్రీమన్నారాయణ చరణములనే యుపాయముగా స్వీకరించునో యాతడు ప్రపన్నుడు. ఈ ప్రపత్తి అన్నివర్ణములవారును స్త్రీపురుషులునుగూడఁ జేయవచ్చును.

ప్రపన్నో ద్వివిధః - ఏకాన్తీపరమైకాన్తీచేతి। యోమోక్షఫలేనసాకం ఫలాన్తరాణ్యపి భగవతఏవేచ్ఛతి - స ఏకాన్తీ। దేవతాన్తరశూన్య ఇత్యర్థః। భక్తిజ్ఞానాభ్యామన్యత్ఫలం భగవతోపినేచ్ఛతియః - సపరమైకాన్తీ। సద్వివిధః - దృప్తార్తభేదాత్। *అవశ్యమనుభోక్తవ్యమితి ప్రారబ్ధకర్మానుభవన్నేత ద్దేహావసాన సమయే మోక్షమపేక్షమాణో దృప్తః। జాజ్వల్యమానోగ్నిమధ్యస్థితేరివ సంసార స్థితేరతి దుస్సహత్వాత్ప్రపత్త్యుత్తరక్షణ ఏవ మోక్షకామఆర్తః।

అతఁడు ఏకాంతి, పరమైకాంతి యని రెండువిధములు. ఎవఁడు మోక్షముతోఁగూడ నితరఫలములనుగూడ శ్రీమన్నారాయణునివలననే లభింప గోరునో యాతఁడేకాంతి, దేవతాంతరశూన్యుఁడని తాత్పర్యము. భక్తిజ్ఞానములకంటె వేరొకఫలమును భగవంతునినుండియయినను గోరనివాఁడు పరమైకాంతియగును. ఆప్రపన్నుఁడు దృప్తుఁడు ఆర్తుఁడునని రెండు విధములు. చేసినకర్మతప్పక యనుభవింపవలయునను భావనతోఁ బ్రారబ్ధకర్మము ననుభవించుచు దేహావసానసమయమును నిరీక్షించువాడు దృప్తప్రపన్నుఁడు. ఘోరముగా మండుచున్న యగ్నిమధ్యముననున్నట్లు సంసారముననుండుట భరింపలేక ప్రపత్తిక్షణముననే మోక్షము కావలయునని కోరువాఁడార్తప్రపన్నుఁడు.

ముక్తోనామ - ఉపాయపరిగ్రహానన్తరం నిత్యనైమిత్తికభగవదాజ్ఞానుజ్ఞా కైఙ్కర్యరూపాణికర్మాణి స్వయంప్రయోజనతయా కుర్వన్, భగవద్భాగవతాచార్యాపచారాంశ్చ వర్జయన్, దేహావసానే సుకృతదుష్కృతే మిత్రామిత్రయోర్నిక్షిపన్, *వాఙ్మనసీత్యాదిప్రకారేణ హార్దేపరమాత్మని విశ్రమ్య ముక్తిద్వారభూతసుషుమ్నానాడీం ప్రవిశ్యతయా బ్రహ్మరన్ధ్రాన్నిష్క్రమ్య హార్దేన సాకం సూర్యకిరణద్వారా అగ్నిలోకం గత్వాదినపూర్వపక్షోత్తరాయణసంవత్సరాద్యభిమాని దేవతాభిర్వాయునాచపథి సత్కృతః, సూర్యమణ్డలంభిత్వా రథచక్రద్వారా నభోరన్ధ్రద్వారా సూర్యలోకంగత్వానంతరం చన్ద్రవిద్యుద్వరుణేన్ద్ర ప్రజాపతిభిర్మార్గదర్శిభిరాతివాహికైర్గణైస్సహసోపచారంతత్తల్లోకానతీత్య ప్రకృతివైకుణ్ఠసీమాపరిచ్ఛేదికాం విరజాం తీర్త్వా సూక్ష్మశరీరం విహాయ అమానవకరస్పర్శాదప్రాకృతదివ్యవిగ్రహయుక్తశ్చతుర్భుజో, బ్రహ్మలఙ్కారేణాలఙ్కృతః। ఇన్ద్రప్రజాపతిసంజ్ఞికనగరద్వారపాలాభ్యనుజ్ఞయా శ్రీవైకుణ్ఠదివ్యనగరం ప్రవిశ్యపతాకాలఙ్కృతదీర్ఘప్రాకారసహితగోపురమతీత్య ఐరమ్మదాఖ్యామృతసరసోమసవనాఖ్యాశ్వత్థంచ దృష్ట్వా *శతం మాలాహస్తా ఇత్యాద్యుక్తపఞ్చశతాప్సరోగణైరుపచరితో, బ్రహ్మగన్ధాదిభిరలఙ్కృత స్తత్రానన్తగరుడవిష్వక్సేనాదీన్ ప్రణమ్య తైర్బహుమతో మహామణిమణ్టపమాసాద్య పర్యఙ్కసమీపే స్వాచార్యాన్ ప్రణమ్య పర్యఙ్కసమీపం గత్వా,

భక్తిప్రపత్తులను బరిగ్రహించి నిత్యనైమిత్తికములనంబడు భగవదాజ్ఞా కైంకర్యములను నిష్కాముఁడై చేయుచు భగవద్భాగవతాపరాధములను జేయక దేహావసానకాలమునఁ దనపుణ్యపాపములను మిత్రామిత్రులయందు సంక్రమింపఁజేసి "వాఙ్మనసిసంపద్యతే" ఇత్యాదిరీతిగా బరమాత్మయందు మనస్సును విశ్రమింపఁజేసి ముక్తిద్వారమనఁదగిన సుషుమ్న" యను నాడియందుఁ బ్రవేశించి బ్రహ్మరంధ్రమునుండి వెడలివచ్చి రథచక్రములతో నభోమార్గమున సూర్యకిరణములద్వారా నగ్నిలోకమునకు వెడలి దినము, శుక్లపక్షము, ఉత్తరాయణము, సంవత్సరము అను కాలముల అభిమానిదేవతలచేత సత్కరింపబడి సూర్యమండలమును భేదించుకొని యాకాశరంధ్రముద్వారా సూర్య

లోకమునకుఁ బోయి చంద్రుఁడు విద్యుత్తు వరుణుఁడు ఇంద్రుఁడు ప్రజాపతి అను మార్గదర్శకులగు నాతివాహికులతోఁగూడి యాయాలోకములను వారివారిచే సత్కరింపఁబడుచు నాలోకములను దాటి ప్రకృతికిని వైకుంఠమునకును హద్దుగా నున్న విరజానదినిదాటి సూక్ష్మశరీరమును విడచి యమానవపురుషునియొక్క హస్తస్పర్శముచేత దివ్యమంగళశరీరముగలవాడై నాల్గుభుజములతోఁగూడి బ్రహ్మాలంకారమునుబొంది ఇంద్రనగరము, ప్రజాపతినగరము అను పేర్లుగల పట్టణముల ద్వారపాలకులచే ననుమతింపబడి శ్రీవైకుంఠము అనునగరమును బ్రవేశించి గరుడునితోడను, అనంతునితోడను గూడియున్న పతాకములతో నలంకరింపఁబడిన దీర్ఘప్రాకారసహితగోపురమునతిక్రమించి ఐరంమదమను పేరుగల యమృతసరస్సును, సోమసవనమను పేరుగల యశ్వత్థవృక్షమును జూచి "శతం మాలాహస్తాః" అని చెప్పినరీతిని అయిదువందలమంది దివ్యాప్సరసల గణములచే నుపచారములను బొంది బ్రహ్మగంధము (దివ్యచందనము) మున్నగువానిచే నలంకృతుడయి యచటనున్న యనంత గరుడ విష్వక్సేనాదులను నమస్కరించివారిచే గౌరవింపబడి మహామణిమండప మనఁబడు సభాభవనమునుజేరి పర్యంకసమీపముననున్న స్వాచార్యులకు నమస్కరించి పర్యంకసమీపమునకుఁ బోయి

తత్ర ధర్మాధిపీఠోపరికమలే అనన్తే విమలాదిభిశ్చామరహస్తాభిస్సేవ్య మానం శ్రీభూనీళాసమేతం శఙ్ఖచక్రాదిదివ్యాయుధోపేతం జాజ్వల్యమానకిరీట మకుటచూడావతంసమకరకుణ్డలగ్రైవేయకహారకేయూరకటక శ్రీవత్సకౌస్తుభ-ముక్తాదామోదరబన్ధనపీతామ్బరకాఞ్చీగుణనూపురాద్యపరిమిత దివ్యభూషణై ర్భూషిత మపరిమితగుణోదారసాగరం భగవన్తం దృష్ట్వా పాదేన పర్యఙ్క మారుహ్య తేన స్వాఙ్కేస్థాపితః కోసీతిపృష్టో బ్రహ్మప్రకారోస్మీత్యుక్త్వా తేన కటాక్షితః, తదనుభవజనితప్రహర్షప్రకర్షాత్సర్వదేశసర్వకాలసర్వావస్థోచిత సర్వ కైఙ్కర్యరతిరావిర్భూతగుణాష్టకః, ఉత్తరావధిరహితబ్రహ్మానుభవాన్, సయుక్త ఇత్యుచ్యతే।

ధర్మాధిపీఠమునుపరిభాగమునఁ గమలమునందలి యనంతునియందు విమల మున్నగుచామరగ్రాహిణులచే సేవింపబడుచున్నట్టియు శ్రీభూనీళలచే సేవంపబడుచున్నట్టియు, శంఖచక్రాదిదివ్యాయుధములను ధరించి మిక్కిలిగాఁ బ్రకాశించుచున్న కిరీటము, మకరకుండలములు కంఠభూషణము, హారములు, భుజకీర్తులు హస్తభూషణములు, శ్రీవత్సమనుపుట్టుమచ్చయు, కౌస్తుభమణియు ముత్తెములహారములు, మొలకట్టుపీతాంబరము మొలత్రాడు, పాదభూషణములు మున్నగు నపరిమితదివ్యాలంకారములతో భూషితుఁడయినట్టియు నపరిమితము లగు కళ్యాణగుణములకు సముద్రుడయినట్టియు భగవంతుని దర్శించి ఆతని పాద పద్మములకు శిరస్సుతోఁ బ్రణమిల్లి తనకాలితోఁ బర్యంకమునెక్కి యాస్వామిచే తనయంకమునఁ గూర్చుండబెట్టుకొనఁబడి నీవెవ్వరని యాతఁడడుగ బ్రహ్మశేషభూషితుఁడననిపల్కి యాతని కరుణాకటాక్షమునకు గురియయి, యాతనిననుభవించుటచేఁ గల్గిన సంతోషాతిశయముతో సర్వదేశములకును, సర్వకాలములకును సర్వావస్థలకును ఉచితములగుసర్వవిధభగవత్కైంకర్యము లందును ఆసక్తుఁడై సంసారదశయందు మరుగుపడిన సహజములగు నెన్మిది గుణములును (అపహతపాప్మత్వాదులు) మరల నావిర్భవింపఁగా నుత్తరావధి రహితపరబ్రహ్మానుభవముగలవాఁడు ముక్తుఁడనంబడును.

ముక్తస్య బ్రహ్మసామ్యాపత్తిస్తు భోగసామ్యాపత్తిమాత్రమ్। జగద్వ్యాపార వర్జత్వస్యప్రతిపాదనాత్। తస్యనానాత్వం సర్వలోకసఞ్చరణం చ సమ్భవతి। నను ముక్తస్యానావృత్తిప్రతిపాదనాదస్మిల్లోకేసఞ్చారః కథమితిచేన్న - కర్మకృత స్యైవనిషేధాత్ స్వేచ్ఛయాసఞ్చరణస్యోపపత్తేః। అతో ముక్తో భగవత్సఙ్కల్పా యత్తః స్వేచ్ఛయాచ సర్వత్ర సఞ్చరతి। నిత్యానామకదాచిదపి భగవదభిమత విరుద్ధాచరణాభావేన జ్ఞానసఙ్కోచప్రసఙ్గరహితాః అనన్తగరుడవిష్వక్సేనాదయః। తేషామధికారవిశేషా ఈశ్వరస్య నిత్యేచ్ఛయైవ అనాదిత్వేనవ్యవస్థితాః తేషా మవతారస్తు భగవదవతారవత్స్వేచ్ఛయైవ। ఏవం బద్ధముక్తనిత్యభేదభిన్నో జీవో నిరూపితః।

॥ఇతి యతీన్ద్రమతదీపికాయాం జీవనిరూపణంనామ

ముక్తునికి బ్రహ్మసామ్యమును జెప్పెడి "నిరంజనః పరమం సామ్య ముపైతి" అను శ్రుతి భోగసామ్యమునే చెప్పును.అనఁగా ముక్తునికి బ్రహ్మతో సమానమగు భోగము అనగా నానందానుభవముండునని యాశ్రుతికిఁ దాత్పర్యము. జగత్సృష్ట్యాదివ్యాపారము మాత్రము ముక్తునికి నిషేధించుటవలన భోగసామ్యము విహితమని తెలియఁబడుచున్నది. (మోక్షమనగా సాయుజ్యము. సాయుజ్యమనఁగా బ్రహ్మతో సమానమగు భోగానుభవమని యర్థము. (సమానో యుక్ - యోగో యస్య స - సయుక్- తస్యభావః సాయుజ్యమ్। సమానో యోగో- భోగసంబంధో- యస్య స సయుక్ ఇతి।) సాలోక్యము, సామీప్యము, సారూప్యము అనునవి స్వర్గాదులవలె ఫలాంతరములు. సాయుజ్యమే మోక్షము.) "మమ సాధర్మ్యమాగతాః" అనుదానికిని యిదియే యర్థము. "లోకేషు విష్ణోర్నివసన్తి కేచిత్సమీపమృచ్ఛన్తి చకేచిదన్యే। అన్యేతు రూపం సదృశం భజన్తే సాయుజ్యమన్యే సతుమోక్షఉక్తః" అను శ్లోకమును సాయుజ్యమునే మోక్షమని చెప్పుచున్నది.

ఆ ముక్తుడు బహుంశరీరధారణమును, సర్వలోకసంచరణమునుగూడ గలిగియుండును. ముక్తునికి "అనావృత్తిశ్శబ్దా" దిత్యాదులవలన మరలనీలోకము నకు వచ్చుటయుండదని పునరావృత్తి నిషిద్ధమైయుండగా నీలోకమున ముక్తుడు సంచరించుటయెట్లని శంకింపరాదు. కర్మకృతపునరావృత్తి సంభవింపదనిమాత్రమే దాని తాత్పర్యము కావున స్వేచ్ఛాసంచారమునకు విరోధము లేదు. అందువలన ముక్తుడు భగవత్సంకల్పమునను సరించి స్వేచ్ఛతో నంతటను సంచరించును.

ఎప్పుడును భగవంతునికి అనభిమతగుణాచరణములను జేయక జ్ఞాన సంకోచమునుబొందు ప్రసంగమేలేకయుండెడి అనంతుఁడు, గరుత్మంతుఁడు, విష్వక్సేనుఁడు మున్నగువారు నిత్యులనఁబడుదురు. వారివారియధికారములు భగవంతుని నిత్యేచ్ఛననుసరించి యనాదిగా నియమింపఁబడినవి. ఈ నిత్యుల యవతారములును భగవంతుని యవతారములవలె స్వేచ్ఛచే సంభవించినవే

గాని కర్మకృతములు కావు.

ఇట్లు బద్ధులు ముక్తులు నిత్యులు అనుభేదములుగల జీవుని స్వరూపము నిరూపితము.

ఇది జీవనిరూపణమనంబడు నష్టమావతారము.

*****

నవమోవతారః

(ఈశ్వరనిరూపణమ్)

అథేశ్వరో నిరూప్యతే। సర్వేశ్వరత్వం, సర్వశేషిత్వం సర్వకర్మ సమారాధ్యత్వం, సర్వఫలప్రదత్వం, సర్వాధారత్వం, సర్వకార్యోత్పాదకత్వం, సర్వశబ్దవాచ్యత్వం, సర్వజ్ఞానవిషయత్వం, స్వస్వజ్ఞానేతర సమస్తద్రవ్యశరీరిత్వ, మిత్యాదీనీశ్వరలక్షణాని।

ఇంక నీశ్వరస్వరూపము వివరించఁబడుచున్నది. ఈశ్వరుఁడనఁగా సర్వమును నియమించువాఁడు. ఈశ్వరత్వము, సర్వశేషిత్వము (సర్వమును ఈతనికి యథేష్టముగా వినియోగింపఁదగియుండుటచే శేషభూతమగును. శేషత్వమునకుఁ బ్రతిసంబంధిత్వమే శేషిత్వము) సర్వకర్మలచేతను ఆరాధింపఁ దగియుండుట, అన్నిఫలములను ఇచ్చుట, సర్వమునకు నాధారుఁడగుట, అన్ని కార్యవస్తువులను బుట్టించుట, తనజ్ఞానము, తానునుదప్ప నితరములగు ద్రవ్యము లన్నియు శరీరముగాఁ గల్గియుండుట మున్నగునవి ఈశ్వరలక్షణములు. వ్యాపకత్వయుక్తచేతనత్వము, వ్యాపక్తవయుక్త సత్యసంకల్పత్వముగూడ నీశ్వర లక్షణములగును.

అయమీశ్వరసూక్ష్మచిదచిద్విశిష్టవేషణ జగదుపాదానకారణం, సఙ్కల్ప విశిష్టవేషణ నిమిత్తకారణం, కాలాద్యన్తర్యామివేషణ సహకారికారణం చ। కార్య రూపేణవికారయోగ్యం వస్తూపాదానకారణమ్। కార్యతయా పరిణామయితృ నిమిత్తకారణమ్। కార్యోత్పత్త్యుపకరణం వస్తుసహకారి - యద్వా - ఉత్తరోత్తరావస్థా విశిష్టస్వరూపాపేక్షయా తదనుగుణనియత- పూర్వావస్థావిశిష్టం యత్తదుపాదానమ్। యథాఘటితావస్థావిశిష్టమృద్ద్రవ్యాపేక్షయా పిణ్డత్వావస్థా విశిష్టం తదేవద్రవ్యం పరిణామవ్యతిరిక్తాకారేణాపేక్షితం కారణం నిమిత్తమ్। అస్మిన్పక్షే సహకారికారణస్య నిమిత్తేన్తర్భావః। త్రివిధకారణపక్షే కారణద్వయపక్షే చ కారణలక్షణ లక్షితత్వాదఖిలజగత్కారణత్వం భగవతో నారాయణస్యైవ సమ్భవతి। నను కథం నారాయణే కారణత్వపర్యవసానమితిచేత్। ఉచ్యతే -

న్యాయసహితవేదాన్తవాక్య విచారేణైవం పర్యవస్యతి తద్యథా।

ఈశ్వరుడే జగత్తునకుఁ ద్రివిధకారణమునగును. సూక్ష్మచిదచిత్తులతోఁ గూడియుండు రూపముతో నుపాదానకారణమగును. సూక్ష్మరూపమే స్థూల రూపముగాఁ బరిణమించును కావున నుపాదానమగును. కార్యరూపముగా వికారమును బొందునట్టి వస్తువు ఉపాదానమనంబడును. సూక్ష్మచిదచిద్విశిష్ట భగవత్స్వరూపము స్థూలచిదచిద్విశిష్టముగా మారుచున్నదికనుక ఉపాదానకారణ మగును. సత్యసంకల్పుఁడగుచు జగత్సృష్టిని నియమించుటచే నిమిత్తకారణము నగును. మృత్తికను ఘటముగా మార్చునట్లు ఈశ్వరుడు సూక్ష్మచిదచిత్తులను స్థూల చిదచిద్రూపమగు జగత్తుగా తన సత్యసంకల్పముచేఁ బరిణమింపఁజేయును. గావున నిమిత్తకారణమగుట సరిపడుచున్నది. ఈశ్వరుడు కాలాదులందతర్యామిగానుండి సృష్టి చేయునుగావున సహకారికారణము నగును. కులాలుఁడు మృత్తికను ఘటముగాఁ బరిణమింపజేయుటకు దండచక్రాదులెట్లుపకరణములగునో అట్లే పరమపురుషుఁడు స్థూలజగత్తును సృష్టించుటకు కాలము సహకారియగును. అనఁగాఁ గాలాంతర్యామిగానుండి సహకారికారణమును అగును. (భగవానుడు కాలముననుసరించియే సృష్టికార్యములు కావించునుగదా!

కారణలక్షణమింకొక విధముగను చెప్పవచ్చును. "ఉత్తరోత్తరావస్థావిశిష్ట స్వరూపమునకుఁ దదనుగుణమగు పూర్వపూర్వావస్థావిశిష్టమగు ద్రవ్యము ఉపాదానము" అని యుపాదానలక్షణము. ఘటత్వావస్థావిశిష్టమగు మృద్ద్రవ్య మునకు తదనుగుణమగు పూర్వపూర్వావస్థావిశిష్టమగుమృత్తికాదులే ఉపాదాన మగును. "పరిణామౌన్ముఖ్యముకంటె నతిరిక్తాకారమున నపేక్షితమగునది నిమిత్త కారణము" అని నిమిత్తకారణమునకు లక్షణము. అనఁగా నుపాదానేతరకారణము నిమిత్తకారణమని తాత్పర్యము. ఈపక్షమున సహకారికారణమును నిమిత్త కారణములలోనే చేరును. ఇట్లు కారణములు మూఁడువిధములన్నపక్షముననను రెండేవిధములన్నపక్షముననుగూడ నఖిలకారణములును శ్రీమన్నారాయణుని యందే వర్తించుటచేత సర్వవిధజగత్కారణమును నాతఁడేయగును.

అయినను, నారాయణునియందు జగత్కారణత్వమెట్లు పర్యవసానముంజెందును? అని శంకింపరాదు. న్యాయసహితముగా వేదాంత వాక్యములను విమర్శించినచో నీవిషయము స్పష్టపడును చూడుడు -

ఆదౌ తావత్ప్రకృతేర్జగత్కారణత్వం నోపపద్యతే - ఈక్షత్యాద్యభావాత్।

ముందు ప్రకృతి జగత్కారణమనుటకు వలనుపడదు. "స ఐక్షత ప్రజాంను సృజా ఇతి" ఇత్యాదిశ్రుతులు జగత్కారణమునకు ఈక్షణము (సంకల్పము) అను చేతనధర్మమును జెప్పుచున్నవి. అచేతనమగు ప్రకృతియందు ఈక్షణము సంభవింపదు కనుక ప్రకృతి జగత్కారణమనుట సరిపడదు.

ఛాన్దోగ్యేతావత్ సదాకాశప్రాణశబ్దవాచ్యానాం జగత్కారణత్వం ప్రతీయతే వాజసనేయకే బ్రహ్మశబ్దవాచ్యస్య కారణత్వం ప్రతీయతే - సర్వశాఖాప్రత్యయ న్యాయేన కారణవాక్యానామేకవిషయత్వే ప్రతిపాదయితవ్యే ఛాగపశున్యాయేన సామాన్యవాచకానాం సదాదిశబ్దానాం విశేషే బ్రహ్మణి పర్యవసానం వక్తవ్యమ్।

ఛాందోగ్యమున "సదేవ సోమ్య ఇదమగ్ర ఆసీత్" "సర్వాణి హవా ఇమాని భూతాని ఆకాశాదేవ సముత్పద్యన్తే", "సర్వాణి హవా ఇమాని భూతాని ప్రాణమేవాభిసంవిశన్తి ప్రాణమభ్యుజ్జిహతే" ఇత్యాదివాక్యములచే సత్తు ఆకాశము ప్రాణము అను శబ్దములతోఁ జెప్పబడునది జగత్కారణముగాఁ దెలియఁబడు చున్నది. వాజసనేయకమున "బ్రహ్మవా ఇదమేక ఏవాగ్ర ఆసీత్" అని బ్రహ్మ శబ్దముచే జగత్కారణము చెప్పఁబడినది. వాజసనేయచ్ఛాందోగ్యములయందలి కారణత్వమును జెప్పు శబ్దములకు సర్వశాఖాప్రత్యయన్యాయముచే ఏకార్థము చెప్పవలయును. సర్వశాఖాప్రత్యయన్యాయమనఁగా నన్నిశాఖలయందు చెప్పఁ బడిన జ్ఞానమును ఏకరూపముగానుండవలయు ననుట. ఈ

న్యాయముచే శ్రుతివాక్యములన్నియు నేకార్థమును బ్రతిపాదించునని చెప్పవలసియున్నది. ఏకవిషయత్వమునెట్లు ప్రతిపాదించుట యనఁగా ఛాగపశున్యాయము నాశ్రయింప వలెను. సామాన్యవాచక విశేషవాచకమలగు శబ్దములకేకార్థకత్వమును జెప్పవలసి నపుడు సామాన్యవాచకశబ్దములకు విశేషార్థమునందుఁ బర్యవసానము చెప్పుట ఛాగపశున్యాయమగును. ఛాగ పశు శబ్దములకేకార్థకత్వము చెప్పవలసియుండగా తిర్యక్సామాన్యవాచకమగు పశుశబ్దమునకు పశువిశేషమగు ఛాగమునందు బర్యవ సానముచెప్పి ఛాగరూపపశువని యర్థముజెప్పుదురు. అట్లే సామాన్య వాచకము లయిన సదాదిశబ్దములకు బ్రహ్మరూపవిశేషార్థమునందుఁ బర్యవసానము చెప్పి ఛాందోగ్యవాజసనేయములకు ఏకార్థకత్వమును సర్వశాఖాప్రత్యయన్యాయము ననుసరించి చెప్పవలయును. సదాదిశబ్దములు బృహత్త్వగుణము కలదియు లేనిదియు గూడనగు దానింజెప్పుచున్నవి. బ్రహ్మశబ్దము బృహత్త్వగుణము కల దానినిమాత్రమే చెప్పును. కావున సదాదిశబ్దములు సామాన్యవాచకములు కావున వీనికి విశేషవాచకమగు బ్రహ్మశబ్దార్థమునందే పర్యవసానము చెప్పవలయును. ప్రాణయతీతి ప్రాణః ఆసమన్తాత్ కాశతే ఇతి ఆకాశః అను యౌగికార్థములు వివక్షితములయి బ్రహ్మశబ్దార్థమునే బోధించును. ఇట్టి ఛాగపశున్యాయముచేతనే "అంతః ప్రవిష్టః శాస్తాజనానాగ్ం సర్వాత్మా" అను తైత్తిరీయోక్త ఆత్మశబ్దార్థము నందు బ్రహ్మశబ్దార్థమునకు బర్యవసానము జెప్పవలయును. బ్రహ్మశబ్దార్థము చేతనాచేతనసాధారణమగు బృహత్త్వదార్థమునుజెప్పును కావున నిది సామాన్య వాచకము. ఆత్మశబ్దము చేతనబోధకమగుటచే విశేషవాచకము కావున నాత్మ శబ్దార్థమునందు బ్రహ్మశబ్దార్థము పర్యవసానముఁ జెందును.

ఏవముక్తన్యాయేన బ్రహ్మశబ్దవాచ్యస్య ఐతరేయోక్త ఆత్మశబ్దవాచ్యే పర్యవసానే ఆత్మశబ్దవాచ్యః ఇత్యాకాఙ్క్షాయాం శ్రుతిప్రసిద్ధఇన్ద్రోవా - తథా ప్రసిద్ధోగ్నిర్వా - ఉపాస్యత్వేన ప్రసిద్ధసూర్యోవా - కారణత్వేనోక్తసోమోవా - అభీష్టప్రదత్వేనోక్తః కుబేరోవా - యమోవా- వరుణోవేతి సంశయే ఏతేషాం

కర్మవైశ్యత్వపరిచ్ఛిన్నైశ్వర్యత్వసంహార్యత్వ శ్రవణాన్నైతే జగత్కారణభూతాః। కిన్తు శ్వేతాశ్వతరేశివస్య కారణత్వం భాసతే - ఏవమధర్వశిఖాయాం శమ్భుశబ్దవాచ్యస్య ధ్యేయత్వం కారణత్వం చ భాసతే - తత్రైవ అధర్వశిరసి రుద్రశబ్దవాచ్యస్య సర్వాత్మకత్వముచ్యతే - తైత్తిరీయో హిరణ్యగర్భస్య జగత్కారణత్వం ప్రతీయతే।

పిమ్మట నట్టి జగత్కారణమయిన యాత్మశబ్దవాచ్యము ఏది? అను ప్రశ్న కలిగెను. అపుడు శ్రుతులలోఁ బ్రసిద్ధుఁడగు నింద్రుఁడా లేక అగ్నియా? ఉపాస్యుఁడుగా శ్రుతిప్రసిద్ధుఁడయిన సూర్యుఁడా కారణముగాఁ జెప్పఁబడిన సోముడా అబీష్టఫలప్రదుఁడుగా జెప్పఁబడిన కుబేరుఁడా యముఁడా వరుణుఁడా యని సందేహము కలుగుచున్నది. కాని వీరు కర్మవశ్యులుగాను బరిమితమగు నైశ్వర్యము కలవారుగను సంహారకర్తలుగాను శ్రుతులవలనఁ దెలియఁబడుటచే వీరు జగత్కారణభూతులగుటకు వలను పడదు. అయినను, "యదా తమస్తన్నదివా నరాత్రిః నసన్నచాసచ్ఛివ ఏవ కేవలః" అను శ్వేతాశ్వతరవాక్యముచే శివునికిఁ గారణత్వముగలదన్నట్లు తోఁచుచున్నది. అధర్వశిఖోపనిషత్తునందలి "కారణంతు ధ్యేయః సర్వైశ్వర్యసంపన్న సర్వేశ్వరః శంభురాకాశమధ్యే ధ్యేయః" అను వాక్యమువలన శంభుశబ్దవాచ్యునకుఁ గారణత్వధ్యేయత్వములు కానవచ్చు చున్నవి. అట్లే అధర్వశిఖోపనిషత్తునందు రుద్రశబ్దవాచ్యునకు (స ఏకో రుద్రః స ఈశానం స భగవాన్ స మహేశ్వరః) సర్వాత్మకత్వము చెప్పబడెను. అట్లే తైత్తిరీయమునందు "హిరణ్యగర్భస్సమవర్తతాగ్రే" అని హిరణ్యగర్భునికి జగత్కారణత్వము కానవచ్చుచున్నది. ఇచ్చటఁగూడ శివ, శంభు రుద్రాదిసామాన్యవాచక శబ్దములకు ఛాగపశున్యాయముచే హిరణ్యగర్భశబ్దార్థమునందుఁ బర్యవసానము చెప్పవలయును. శివ, శంభు రుద్ర శబ్దములు సామాన్యవాచకములుగాఁ బ్రసిద్ధము లయియున్నవి. "శివమస్తు సర్వజగతామ్" ఇత్యాదిగా శివశబ్దమునకు మంగళవాచక త్వము ప్రసిద్ధము. ఇట్లే "స్వస్తి శివం కర్మోస్తు, సన్థానస్సన్తుతే శివాః" ఇత్యాది వాక్యములును శివశబ్దమునకు మంగళవాచకత్వమునకుఁ

ప్రమాణములు. అట్లే రుద్రశబ్దము "రుద్రోవా ఏషయదగ్నిః" ఇత్యాదిశ్రుతులలో అగ్నివాచకముగాఁ బ్రసిద్ధము. ఇట్లే మహేశ్వరశంభ్వాది సామాన్యశబ్దములును అవయవశక్తిచేఁ హిరణ్యగర్భశబ్దవాచ్యవిశేషమగు(చతుర్ముఖునియందుఁ బర్యవసన్నమగుచున్నవి.)

అత్రాపి సామాన్యవిశేషన్యాయాత్ శివశమ్భురుద్రశబ్దానాం హిరణ్యగర్భ శబ్దవాచ్యే విశేషే పర్యవసానం యుజ్యతే। శివశబ్దస్య "శివమస్తు సర్వజగతాం", "శివం కర్మాస్తు", "శివాస్తే సన్తు పన్థాన" ఇత్యాదిభిర్మఙ్గళ వాచిత్వం, రుద్రశబ్దస్యాగ్ని వాచకత్వం - ఏవం మహేశ్వరశమ్భ్వాది సామాన్య శబ్దా అప్యవయవశక్త్యా చతుర్ముఖే పర్యవస్యన్తి। కారణవాచిశివాది శబ్దానాం ముఖ్యవృత్త్యా రుద్రపరత్వం కిం నస్యాదితినశఙ్కనీయం - రుద్రస్య చతుర్ముఖా దుత్పత్తిశ్రవణా దనపహతపాప్మ త్వశ్రవణాచ్చనరుద్రస్య కారణత్వమ్। అతో హిరణ్యగర్భప్రజాపతిస్వయంభ్వాది శబ్దవాచ్యే చతుర్ముఖే శివాదిశబ్దాః పర్యవస్యన్తి। ఏవం మహోపనిషన్నారాయణోపనిషత్సుబాలోపనిషన్మైత్రా యణీ యపురుషసూక్తనారాయణానువాకాన్తర్యామిబ్రాహ్మణాదిషు నారాయణస్యైవ పరమకారణత్వసర్వశబ్దవాచ్యత్వమోక్షప్రదత్వజగచ్ఛరీరకత్వాది ప్రతిపాదనాత్ స్వయమ్భుహిరణ్యగర్భప్రజాపతిశబ్దానాం నారాయణే పర్యవసానం యుక్తమితి నారాయణఏవాఖిలజగత్కారణం సర్వవిద్యా వేద్యశ్చ।

కాని "కారణవాచకముల శివాదిశబ్దములకు రూఢిశక్తిచేత రుద్రపరత్వమేల చెప్పరాదు" అని శంకింపరాదు. రుద్రునికి చతుర్ముఖునినుండి పుట్టుక శ్రుతులయందుఁ జెప్పఁహడుటచేతను, అనపహతపాప్మత్వము వినవచ్చు చుండుట చేతను గారణత్వము చెప్పరాదు. కావున హిరణ్యగర్భప్రజాపతి స్వయంభ్వాదిశబ్దములచేఁ జెప్పఁబడుచున్న చతుర్ముఖునియందే శివాది శబ్దములు పర్యవసించును.

ఇంకను విమర్శింపఁగా స్వయంభూహిరణ్యగర్భప్రజాపతిశబ్దములకుఁ జతుర్ముఖునియందుఁగాక నారాయణునందే పర్యవసానము సిద్ధించుచున్నది.

ఏమన - మహోపనిషత్తు (ఏకోహ వై నారాయణ ఆసీన్నబ్రహ్మేశానః), నారాయణోపనిషత్తు, సుబాలోపనిషత్తు, మైత్రావరుణీయము, పురుషసూక్తము, నారాయణానువాకము అంతర్యామిబ్రాహ్మణము మున్నగు శ్రుతులు నారాయణునకే పరమకారణత్వము సర్వశబ్దవాచ్యత్వము మోక్షప్రదత్వము, జగచ్ఛరీరకత్వము మున్నగు వానిని బ్రతిపాదించుటచే హిరణ్యగర్భాది శబ్దములకు యోగశక్తిచే నారాయణునియందే పర్యవసానము యుక్తము. (స్వయం భవతీతి స్వయంభూః = అనన్యాధారః। ప్రజానాం పతిః ప్రజానాం శేషీ। హిరణ్యాని (= కల్యాణగుణాః) గర్భే యస్య సః) కావున నారాయణుఁడే జగత్కారణమును, సర్వవిద్యావేద్యుఁడు నగును.

నను అన్తరాదిత్యవిద్యా రుద్రపరేతిశఙ్కా నకర్తవ్యా - తస్యాః విష్ణు పరత్వస్యైవబహుప్రమాణసిద్ధత్వాత్, భర్గశ్శబ్దస్య సకారాన్తత్వ ప్రతిపాదనాచ్చ। తర్హి దహరవిద్యాయాం ఆకాశశబ్దవాచ్య నారాయణా న్తర్యామితయా రుద్రస్య ప్రతిపాదనాద్దహరవిద్యారుద్రపరేతి న శఙ్కనీయా - నారాయణాన్తర్వర్తి గుణజాతస్యైవోపాస్యత్వే నతత్రాభిధానాత్। ఏవం సర్వవిద్యాస్వప్యూహ్యమ్।

అంతరాదిత్యవిద్య రుద్రపరమని శంకింపరాదు. అనేకప్రమాణములచేత నది నారాయణపరమని నిరూపింపఁబడియున్నది. అందలి భర్గశబ్దము అకారాంత మయినచో రుద్రబోధకమను శంకకునైన నవకాశముండునేమోకాని యది సకారాంతమని నిరూపింపఁబడుటచే నారాయణపరమేయని నిశ్చితము.అట్లే దహరవిద్యయు (దహరోస్మిన్నంతర ఆకాశః తస్మిన్యదన్తః తదన్వేష్టవ్యమ్) శివపరముకాదు.అందలి యాకాశశబ్దవాచ్యుడగు నారాయణునికి అంతర్యామిగా రుద్రుని ప్రతిపాదించుటకు వలనుపడదు. నారాయణునిలోనున్న గుణసమూహమే ఉపాస్యముగా నచటఁ జెప్పబడియున్నది. ఇట్లే సర్వవిద్యలును నారాయణపరములే యని ఊహింపనగును.

అతః సమస్తకల్యాణగుణాత్మకః ప్రకృతిపురుషాభ్యాం భిన్నస్తద్విశిష్టః

పరంబ్రహ్మ నారాయణో జగత్కారణమ్।

కావున సమస్తకల్యాణగుణాత్మకుఁడును ప్రకృతిపురుషులకంటె భిన్నుఁడును వానితోఁ గూడియున్నవాఁడును పరబ్రహ్మయునగు శ్రీమన్నారాయణుఁడే జగత్కారణము.

నను అద్వైతశ్రుత్యాబ్రహ్మైకమేవసత్యం నిర్గుణం చ, తదన్యద్జ్ఞాతృత్వ జ్ఞేయత్వాదికం తస్మిన్నేవపరికల్పితం సర్వం మిథ్యా, బ్రహ్మ అవిద్యయా సంసరతి *తత్త్వమసీత్యాద్యభేదజ్ఞానం తన్నివర్తకం, తస్మాన్నిర్విశేషచిన్మాత్రే బ్రహ్మణి వేదాన్తానాం తాత్పర్యమితి మతాన్తరస్థైః ప్రతిపాదనాత్ కథం నారాయణే తాత్పర్యమ్? తస్య సమస్తకల్యామగుణాత్మకత్వాది కథనం చేతిచేత్। ఉచ్యతే - కారణత్వప్రతిపాదకశ్రుతిభిర్నారాయణస్య కారణత్వేసిద్ధే, భేదాభేద శ్రుత్యోర్ఘటకశ్రుత్యావిషయభేదేన విరోధేపరిహృతే, నిర్గుణప్రతిపాదక శ్రుతీనాం హేయగుణనిషేధకత్వాత్, జ్ఞాతృజ్ఞేయాదికల్పకావిద్యయా ఏవాప్రామాణ్యా ద్బ్రహ్మ కార్యస్య సత్యత్వాత్, అవిద్యయా సంసారేజీవగతదోషాణాం బ్రహ్మణ్యపి సమ్భవాత్, తన్నివర్తకాన్తరస్య వక్తుమశక్యత్వాత్, అతోఽద్వైతవాదస్యాసమ్భవాత్ న నిర్విశేషచిన్మాత్రబ్రహ్మసిద్ధిః।

"తత్త్వమసీ"త్యాదిశ్రుతులచే బ్రహ్మైక్యమే ప్రతిపాదితమగుచున్నది. బ్రహ్మమొక్కటియే సత్యము. అది నిర్గుణము. దానికంటె భిన్నమగు జ్ఞాత, జ్ఞేయము మున్నగునవి యాబ్రహ్మమునందే పరికల్పితములు. అవియన్నియును మిథ్యయే. అవిద్యచే బ్రహ్మమే సంసారమును బొందును. తత్త్వమసీత్యాదులవలన నభేదజ్ఞానము కలిగినచో సంసారము నివర్తించును. కావున నిర్విశేషమగు చిన్మాత్రబ్రహ్మమునందే వేదాంతవాక్యములకుఁ దాత్పర్యము" అని మాయా వాదులు ప్రతిపాదించియుండగా నారాయణునియందు వేదాంతవాక్యములకుఁ దాత్పర్యమనియు నాతఁడు సమస్తకల్యాణగుణాకరుఁడనియుఁ జెప్పుట యెట్లు పొసగును? అని

శంకింపరాదు. కారణత్వమును జెప్పుచున్న శ్రుతులు నారాయణునికే కారణత్వమును జెప్పుట వెనుక నిరూపింపఁబడెను. భేదశ్రుతుల కును అభేదశ్రుతులకును విరోధమును లేదు. వానికి ఘటకశ్రుతులు విషయ భేదమును నిరూపించి అవిరోధమును జెప్పుచున్నవి. (అనగా "యస్యాత్మా శరీరం, యస్యపృథివీ శరీరమ్" మున్నగు శ్రుతులు జగద్బ్రహ్మలకు శరీరశరీరిభావమును శరీరము శరీరి యను రెండువస్తువులు కనుక భేదశ్రుతులకు విరోధము లేదనియు, జీవబ్రహ్మలు అపృథక్సిద్ధసంబంధముచే నవినాభూతములు కనుక నైక్యవ్యవహార మును ఉపపన్నమేయనియు ననఁగా శరీరాత్మభావకృతమే యభేదవ్యవహార మనియు సూచించుటచే నభేదశ్రుతులకును విరోధము లేదనియు దెలియఁబడు చున్నది.) అట్లే సగుణనిర్గుణశ్రుతులకును విషయభేదముచేతనే విరోధము పరిహృతమయ్యెను. సగుణశ్రుతులు పరమాత్మ కల్యాణగుణవిశిష్టుఁడనియు, నిర్గుణశ్రుతులు హేయగుణరహితుఁడనియు బ్రతిపాదించుచున్నవి. జ్ఞాతృజ్ఞేయా దులనుగల్పించు నవిద్యయుఁ బ్రమాణసిద్ధముకాదు. బ్రహ్మమే జగద్రూప కార్యముగాఁ బరిణమించుట ప్రమాణసిద్ధము కావున జగత్తు సత్యమే యగును. ఁవిద్యచే సంసారము కల్గినదన్నచో జీవునియందుండు దోషములన్నియు బ్రహ్మయందు సంభవించవలసివచ్చును. అవిద్యను నివర్తింపజేయునది వేరొక్కటి కలదని చెప్పుటయు అసాధ్యమగును. కావున అద్వైతవాదము సంభవింపదు. కావుననే నిర్విశేషచిన్మాత్రబ్రహ్మము సిద్ధింపదు.

అతో నారాయణస్యైవ జగత్కారణత్వ మోక్షప్రదత్వాదిగుణయోగ స్సమ్భవతీతి సవిశేషం బ్రహ్మ। సూక్ష్మచిదచిద్విశిష్టమేవ బ్రహ్మకారణమ్। స్థూలచిదచిద్విశిష్టబ్రహ్మమేవ కార్యమితి విశిష్టాద్వైతవేదాన్తినాం కార్యాదనన్యత్కారణమితి సమ్ప్రదాయః।

నారాయణునికే జగత్కారణత్వము, మోక్షప్రదత్వము మున్నగు గుణములు సంభవించుచున్నవి కనుక బ్రహ్మము సవిశేషమే యగును.

కారణము నకును, గార్యమునకును అభేదమును విశిష్టాద్వైతమున సిద్ధించు చున్నది. సూక్ష్మచిదచిద్విశిష్టబ్రహ్మ కారణమును, స్థూలచిదచిద్విశిష్టబ్రహ్మ కార్యమును అగుటచే నభేదము సిద్ధించుచున్నది. ఇది విశిష్టాద్వైతవేదాంతుల సంప్రదాయము.

ఏవమీశ్వరాఙ్గీకారాత్ నిరీశ్వరసాఙ్ఖ్యమీమాంసకాదిమతనిరాసః। ఏతస్యైవో పాదానత్వస్వీకారాత్ యోగపాశుపతనైయాయికమతనిరాసః। తైర్నిమిత్తకారణ మాత్రేశ్వరాఙ్గీకారాత్। ఈశ్వరస్యకార్యం ప్రత్యుపాదానత్వ నిమిత్తత్వవత్ కర్తృత్వప్రేరకత్వనియన్తృత్వప్రకాశయితృత్వానుమన్తృత్వ సహ కారి త్వోదాసీనత్వాదిక ముపపద్యతే। బాల్యయౌవనావస్థాదయో దోషా యథా శరీరగతానతు శరీరిణిజీవే ఏవం చిదచిచ్ఛరీరిణః పరమాత్మనోపీతి ననిర్వికార శ్రుతివిరోధః నియమేన తదాధేయత్వ విధేయత్వ శేషత్వాదే శ్శరీరలక్షణస్య జగతివిద్యమానత్వాజ్జగచ్ఛరీర ఈశ్వరస్తద్గతదోషై రసంస్పృష్టశ్చ।

ఈమతమున నిట్లీశ్వరుడు నంగీరించుటచే నిరీశ్వరసాంఖ్యమును, మీమాంసకమతమును నిరాకృతములు. ఈశ్వరుఁడే జగదుపాదానమనుటచే నీశ్వరుఁడు నిమిత్తకారణముమాత్రమేయని తలంచుచున్న యోగ, పాశుపత, నైయాయికమతములు ఖండింపఁబడినవి. ఈశ్వరునికి ఉపాదానకారణత్వము, నిమిత్తకారణత్వము జగత్తునకు కర్తృత్వము, ప్రేరకత్వము, నియంతృత్వము, ప్రశాసకత్వము, సహకారిత్వము, ఉదాసీనత్వము, మున్నగు నవియు నుపపన్నములే యగును. బాల్యము, యౌవనము, కౌమారము, మున్నగు నవస్థలు మొదలగు దోషములు శరీరగతములేకాని జీవునియందుండవు గదా! అట్లే చిదచిత్తులయందలి వికారములు తచ్ఛరీరియగు పరమాత్మకును సంభవింపవు. కావున బ్రహ్మము నిర్వికారమనెడి శ్రుతులకును విరోధము లేదు. నియమముగా నాధేయము, విధేయము శేషభూతము అగునది శరీరము అని చెప్పిన శరీరలక్షణము జగత్తునకును సంభవించును. కావున నది ఈశ్వరునికి శరీరమగును. దానియందున్న దోషములును ఈశ్వరుని స్పృశింపవు.

న చ ఈశ్వరో విభుస్వరూపశ్చ। విభుత్వం నామ వ్యాపకత్వమ్। తత్త్రిధా - స్వరూపతో, ధర్మభూతజ్ఞానతో విగ్రహతశ్చ। స చానన్త ఇత్యుచ్యతే। అనన్తో నామ త్రివిధపరిచ్ఛేదరహితః। త్రివిధపరిచ్ఛేదస్తు దేశతఃకాలతోవస్తుతః।

అట్టి యీశ్వరుఁడు విభుస్వరూపుఁడు. విభువనఁగా వ్యాపకము. అట్టి వ్యాపకత్వము ఈశ్వరునియందు స్వరూపముచేతను శరీరముచేతను, జ్ఞానము చేతను ముప్విధములుగను వర్తించును. అతఁడనంతుఁడనియుఁ జెప్పఁబడును. మూఁడువిధములగు పరిచ్ఛేదములును లేనివాఁడని యర్థము. దేశముచే పరిచ్ఛేదము లేకుండుటయనగా నిక్కడనున్నాడు అక్కడ లేడు అని చెప్పుటకు వీలులేకుండనంతటనుండుట. కాలపరిచ్ఛేదము లేకుండుటయనఁగా నీకాలమున నున్నాడు ఆకాలమున లేడు అని చెప్పుటకు వీలులేకుండ నన్నికాలములయందు నుండుట. వస్తుపరిచ్ఛేదరాహిత్యమనగా నీవస్తువుననున్నాడు ఆవస్తువున లేడు అనుటకు వీలులేనట్లు అన్నివస్తువులందును నంతర్యామిగనుండుట.

సత్యత్వామలత్వానన్తాదయ ఈశ్వరస్య స్వరూపమిరూపకధర్మాః। జ్ఞానశక్త్యాదయస్తన్నిరూపితస్వరూపధర్మాః। సర్వజ్ఞత్వసర్వశక్తిత్వాదయః సృష్ట్యుపయుక్తధర్మాః। వాత్సల్యసౌశీల్యసౌలభ్యాదయః ఆశ్రయణోపయుక్త ధర్మాః। కారుణ్యాదయో రక్షణోపయుక్తధర్మాః। ఏతేషాం స్వరూపం బుద్ధిపరిచ్ఛేదే నిరూపితమితి నేహ ప్రపఞ్చ్యతే।

సత్యత్వము జ్ఞానత్వము ఆనందత్వము అనంతత్వము అమలత్వము మున్నగునవి నిరూపితమగు స్వరూపముయొక్క ధర్మములు. సర్వజ్ఞత్వము సర్వశక్తిత్వము మున్నగునవి సృష్టికి ఉపయోగించు గుణములు. వాత్సల్యసౌలభ్య సౌశీల్యాదులు భక్తులాశ్రయించుట కుపయోగించు ధర్మములు. కారుణ్యము మున్నగునవి భక్తులను రక్షించుటకుపయోగించు ధర్మములు. ఈగుణముల స్వరూపము బుద్ధిపరిచ్ఛేదమున నిరూపించితిమి.

అయమీశ్వరః అణ్డసృష్ట్యనన్తరం చతుర్ముఖదక్షకాలాదిష్వన్తర్యామితయా స్థిత్వా సృష్టిం కరోతి - విష్ణ్వవతారరూపేణ మనుకాలాద్యన్తర్యామితయా స్వరూపేణ చ స్థిత్వా రక్షకో భవతి - రుద్రకాలాన్తకాదీనామన్తర్యామితయా సంహారమపి కరోతి - అతస్సృష్టిస్థితిసంహారకర్తాచేతి।

ఈశ్వరుడు ముందుఁగా నండమును సృష్టించి పిమ్మట చతుర్ముఖదక్షాదులందును కాలమునందును నంతర్యామిగానుండి సృష్టిచేయును. విష్ణ్వవతార రూపముగను మనుకాలాదులందంతర్యామిగనునుండి రక్షణము చేయుచుండును. రుద్రకాలాంతకాదుల యందంతర్యామిగనుండి సంహారము చేయును. అందువలన సృష్టిస్థితిసంహారకర్తయగు చున్నాడు.

ఏవంప్రకారఈశ్వరః పరవ్యూహవిభవాన్తర్యామ్యర్చావతారరూపేణ పఞ్చ ప్రకారః। తత్రపరోనామ త్రిపాద్విభూతౌ కుముదకుముదాక్షపుణ్డరీకవామనశఙ్కుకర్ణ సర్పనేత్రసుముఖసుప్రతిష్ఠాదిభిః దివ్యాయుధభూషణపరిజనపరిచ్ఛదాన్వితైర్దివ్య నగరపాలకైః పరిరక్షితే శ్రీమద్వైకుణ్ఠాఖ్యేపురే చణ్డప్రచణ్డభద్రసుభద్రజయవిజయ ధాతృవిధాతృప్రభృతభిర్ద్వాలపాలకైరుపేతే శ్రీమద్దివ్యాలయే శ్రీమహామణిమణ్టపే ధర్మాద్యష్టపాదవిరచితసిమ్హాసనే శేషపర్యఙ్కే చతుర్భుజదివ్యమఙ్గళవిగ్రహవిశిష్టః శ్రీభూనీళాదిసహిత శ్శఙ్ఖచక్రాదిదివ్యాయుధోపేతః, కిరీటాదిదివ్యభూషణభూషితో నన్తగరుడవిష్వక్సేనాదిభిర్నిత్యైః సామగానపరై ర్న్యైర్ముక్తైశ్చానుభూయమానో జ్ఞానశక్త్యాద్యనన్త కల్యాణగుణవిశిష్టః పరబ్రహ్మది వాసుదేవాది శబ్దవాచ్యో, నారాయణః।

ఇట్టి యీశ్వరుఁడు పర వ్యూహ విభవ అంతర్యామి అర్చారూపముగా నయిదు విధములయియుండును. త్రిపాద్విభూతియందు వైకుంఠమను పురమందు దివ్యాలయమునదివ్యమహామణిమండపమున సింహాసనమున శేషపర్యంకమున వసించు నారాయణుఁడు పరుఁడనంబడును. త్రిపాద్విభూతియందు కుముద కుముదాక్ష పుండరీక వామన శంకుకర్ణ సర్పనేత్ర సుముఖ సుప్రతిష్ఠాదులు, దివ్యా

యుధదివ్యభూషణదివ్యపరిజన దివ్యపరిచ్ఛేదములతోఁగూడిన నగరపాలకులచే రక్షితమగుచు నా వైకుంఠపురముండును. అందలి దివ్యాలయ చండ, ప్రచండ, భద్ర సుభద్ర, జయవిజయ,ధాతృవిధాత్రాదులగు ద్వారపాలకులచే రక్షితమగుచుండును. అందలి సింహాసనమునకు ధర్మాద్యష్టపాదములుండును.అందలి నారాయణుఁడు దివ్యమంగళవిగ్రహవిశిష్టుఁడును చతుర్భుజుడును శ్రీభూనీళాసమేతుఁడును శంఖచక్రాదిదివ్యాయుధములతో గూడియున్నవాఁడును శ్రీమత్కిరీటాదిదివ్యభూష ణములతో నలంకరింపఁబడినవాఁడును నిత్యులగు ననంతగరుడవిష్వక్సేనాదుల చేతను సామగానముచేయుచున్న ముక్తులచేతను అనుభవింపఁబడుచున్న వాఁడును జ్ఞానము శక్తి మున్నగు ననంతకల్యాణగుణములతోఁ గూడియున్న వాఁడును పరబ్రహ్మము, పరవాసుదేవుండు మున్నగు శబ్దములతోఁ జెప్పఁబడువాడును అయియుండును.

వ్యూహోనామ - ఏవమేవ ఉపాసనార్థం జగత్సృష్ట్యాద్యర్థం చ వాసుదేవ సఙ్కర్షణ ప్రద్యుమ్నానిరుద్ధభేదేన చతుర్ధాఽవస్థితః। తత్ర షాడ్గుణ్యపరిపూర్ణో వాసు దేవః - జ్ఞానబలాభ్యాం సఙ్కర్షణః - ఐశ్వర్యవీర్యాభ్యాం ప్రద్యుమ్నః- శక్తితేజోభ్యా మనిరుద్ధ ఇతి గుణవిభాగః।

పరుఁడే వాసుదేవసంకర్షణప్రద్యుమనానిరుద్ధభేదములతో జగత్సృష్టి చేయుటకును, ఉపాసనోపయోగమునకును నాల్గువిధములుగా నుండువాఁడు వ్యూహమనంబడును. వారిలో వాసుదేవునియందు జ్ఞానశక్త్యాది షడ్గుణము లుండును. సంకర్షణునియందు జ్ఞానబలములును, బ్రద్యుమ్నునియందు ఐశ్వర్య వీర్యములును అనిరుద్ధునియందు శక్తితేజస్సులును అను రెండేసి గుణము లుండును. అన్ని వ్యూహరూపములందును ఆరుగుణములున్నను, రెండేసి గుణములు మాత్రము ప్రకాశితములగునని గ్రహింపఁదగును.

ఏతేషు చతుర్షు ప్రత్యేకం యతయస్త్రయోవర్ణాః। కేశవాదయో వ్యూహాన్తరాణి ద్వాదశ - ద్వాదశమాసానాం ద్వాదశాదిత్యానామధిదైవతాని।

ఊర్ధ్వపుణ్డ్రేషు చ తేషామవస్థాపనం విధీయతే।

(జ్ఞానమనఁగా సర్వదా సర్వవిషయప్రకాశకమును స్వప్రకాశమునగు గుణము. శక్తియనఁగా జగత్ప్రకృతిత్వము లేదా అఘటితఘటనాసామర్థ్యము. బలమనఁగా జగత్కారణత్వప్రయుక్తశ్రమము లేకుండుట. లేదా సమస్తవస్తు ధారణసామర్థ్యము. ఐశ్వర్యమనఁగాఁ గర్తృత్వలక్షణస్వాతంత్ర్యము. లేదా సమస్త వస్తునియమనసామర్థ్యము. వీర్యమనఁగా జగదుపాదానమయినను, స్వరూప వికారము లేకుండుట. తేజస్సనఁగా సహకారినపేక్షింపకుండుట లేదా పరాభిభవన సామర్థ్యము.

వారిలో సంకర్షణుఁడు శాస్త్రప్రవర్తనము, సంహారమును చేయును. ప్రద్యుమ్నుఁడు ధర్మోపదేశమును సృష్టిని జేయును. అనిరుద్ధుఁడు తత్త్వజ్ఞానమును రక్షణమును గావించును.)

ఈ నాల్గువ్యూహరూపములలో నొక్కొక్కరినుండి మూఁడేసి వ్యూహాంతరము లవతరించినవి. అవియే కేశవాదిద్వాదశరూపములు. వాసుదేవ రూపమునుండి కేశవ నారాయణ మాధవరూపములును, సంకర్షణరూపమునుండి గోవిందవిష్ణు మధుసూదన రూపములును, ప్రద్యుమ్నరూపమునుండి త్రివిక్రమ వామన శ్రీధరరూపములును వ్యూహాంతరములు అవతరించెను. ఇవి పంద్రెండు మాసములకు పన్నిద్దరు సూర్యులకును వరుసగా నధిదైవములు. ద్వాదశోర్ధ్వ పుండ్రములందును ఈకేశవాదులకు స్థానము విధింపబడెను.

తత్రకనకప్రభశ్చతుశ్చక్రధరః కేశవః। శ్యామో నారాయణశ్చతుశ్శఙ్ఖధరః। మణిభఙ్గాభో మాధవశ్చతుర్గదః। చన్ద్రాభో గోవిన్దశ్చతుశ్శార్ఙ్గః। పద్మకిఞ్జల్క సన్నిభో విష్ణుశ్చతుర్హలః। అబ్జాభో మధుసూదనశ్చతుర్ముసలః। అగ్నివర్ణస్త్రివిక్రమః చతుఃఖడ్గః। బాలసూర్యాభో వామనశ్చతుర్ముసలధరః। సూర్యాభః పద్మనాభః పఞ్చాయుధధరః। ఇన్ద్రగోపనిభో దామోదరశ్చతుష్పాశధరః।

వారిలోఁ గేశవమూర్తి బంగారురంగురలదియు నాల్గుచక్రాయుధములను

ధరించునదియు, నారాయణుఁడు నల్లనివాఁడును నాల్గుశంఖములు ధరించువాఁడును, మాధవుఁడింద్రనీలమణివంటి కాంతిగలవాఁడును, నాల్గు గదలను ధరించువాఁడును, గోవిందుఁడు చంద్రునివంటి కాంతిగలవాఁడును, నాల్గు శార్ఙ్గములను ధరించువాఁడును, విష్ణువు పద్మకింజల్కములవంటి కాంతి గలవాడును, నాల్గు హలములను (నాగళ్ళను) ధరించువాఁడును, మధుసూదనుండు తామరపూవవంటి కాంతికలిగి నాల్గు ముసలములను (రోకళ్ళను) ధరించువాఁడును, త్రివిక్రముఁడు అగ్నివంటి రంగుగలిగి నాల్గు ఖడ్గములను ధరించువాఁడును, వామనుఁడు బాలసూర్యకాంతికలిగి నాల్గు వజ్రాయుధములను ధరించువాఁడును, శ్రీధరుడు పుండరీకమువంటి కాంతిగల్గి నాల్గు పట్టిశములను ధరించువాఁడును, హృషీకేశుఁడు మెరుపువంటి కాంతి కలిగి నాల్గు ముద్గరాయుధములను ధరించువాఁడును, పద్మనాభుఁడు సూర్యునివంటి కాంతికలిగి పంచాయుధములను ధరించువాఁడును, దామోదరుఁడార్ద్రపురుగువంటి కాంతికలిగి నాల్గుపాశములను ధరించువాఁడుగను నుందురు.

విభవోనామతత్తత్సజాతీయరూపేణావిర్భావః। సప్రసిద్ధిప్రాధాన్యేన దశధా - తేచమత్స్యకూర్మాదయోఽవతారవశేషాః తత్రవేదాపహారిదైత్యనిరాసపూర్వకం బ్రహ్మణే ప్రమాణప్రదానార్థమవతీర్ణో మత్స్యావతారః। జీవానా మజరామరణహేతుభూతామృతోత్పాదనమన్దరాధారత్వేనావతీర్ణః కూర్మావతారః। సంసారనిమగ్నజనోద్ధరణకామః స్వమహిషీముద్ధర్తుమవతీర్ణో వరాహావతారః। ఆశ్రితరక్షణార్థం మహాసురం హన్తుం స్తమభోద్భూతో నారసిమ్హావతారః। త్రివిక్రమోభూత్వాస్వపాదారవిన్దోద్భవేన జలేన జగద్రక్షణార్థమవతీర్ణో వామనావతారః। దుష్టక్షత్రియనిరసనార్థమవతీర్ణః పరశురామావతారః। ధర్మసంస్థాపనార్థమవతీర్ణో రామావతారః। ప్రలమ్బాదినిరసనార్థమవతీర్ణో బలభద్రరామావతారః। చరమోపాయప్రదానార్థమవతీర్ణః కృష్ణావతారః। అధర్మిష్ఠాన్నిరస్య పూర్ణధర్మప్రవర్తనార్థః కల్క్యవతారః। ఏవం దశావతారేష్వప్యేకైకావతారోఽనన్తప్రకారః। పద్మనాభాదయోపి షట్త్రింశదవతారాస్సన్తి।

విభవరూపమనఁగా మనుజాదులతో సమానరూపమున నావిర్భవించిన రామాదిరూపములు. అవి పదివిధములుగా మత్స్యకూర్మాదిరూపముననుండును. అందు వేదములనపహరించిన సోమకాసురునిఁజంపి బ్రహ్మదేవునికిఁ బ్రమాణములగు నావేదముల నిచ్చుటకు ధరించిన మత్స్యరూపము ఒక అవతారము. దేవతలకు జరామరణములు లేకుండఁజేయు నమృతమును జనింపఁజేయుటకు మందరపర్వతమును ధరించుటకు ధరించిన రూపము కూర్మావతారము. సంసారసాగరమున మునిఁగిన జనులనుద్ధరించుటకై తనభార్యయగు భూదేవిని సముద్రమునుండి యుద్ధరించుటకు ధరించిన రూపము వరాహావతారము. ఆశ్రిత రక్షణార్థము హిరణ్యకశిపునియింట స్తంభమున నవతరించిన రూపము నరసింహావతారము త్రివిక్రముండై జగత్పాపమును తనపాదారవందజలముతోఁబోగొట్టి జగద్రక్షణమునకై యవతరించినరూపము వామనావతారము. దుష్టక్షత్రియులను సంహరించుటకు ధరించినరూపము పరశురామావతారము. శరణాగతరక్షణార్థమును ధర్మస్థాపనార్థమును నవతరించినరూపము బలభద్రావతారము. మోక్షోపాయము ననుగ్రహించుటకు ధరించినరూపము శ్రీకృష్ణావతారము. అధార్మికులను సంహరించి పూర్ణధర్మమును జనింపఁజేయుటకును కలినిర్మోచనమునకు నవతరించిన రూపము కల్క్యవతారము. ఇట్లొక్కొక్క యవతారమున ననేక విధములుగా నుండెను. ముప్పదియారువిధములయిన పద్మనాభాదులును నవతారభేదములే.

(ఈ యవతారములు ముఖ్యములు గౌణములు నని రెండు విధములు. సాక్షాదవతారములుముఖ్యములు. ఆవేశావతారములు గౌణములు. ఆవేశావతారములుకూడ స్వరూపావేశము శక్త్యావేశమువలన ద్వివిధములు. పరశురామావతారాదులు స్వరూపావేశిములు గలవి. విధిశివాదులందుఁ గార్యకాలమున నావేశము శక్త్యావశమగును)

పునర్ద్ధిభక్త హయగ్రీవనరనారాయణాదయోపి ఏవమేతేముఖ్యగౌణపూర్ణాంశావేశాఖ్యావాన్తరభేదేన చ సప్రకారాః తేషూపాస్యానుపాస్యవిబాగో ద్రష్టవ్యః।

ఇట్లే దధిభక్త హయగ్రీవ నరనారాయణాదులును నవతారవిశేషములే. ఇవి ముఖ్యములు గౌణములు పూర్ణములు అంశావేశము మున్నగు తీరుల బహువిధములు. వీటిలోఁ గొన్ని యుపాసనార్హములు కొన్ని యుపాసనానర్హములు. ముఖ్యావతారములగు రామకృష్ణాదులుపాస్యులు. విధిశివపావకవ్యాసాదులు గౌణములు. అహంకారయుక్తజీవునియందధిష్ఠించినవి కావున నివి ముముక్షువుల కనుపాస్యములు.

అవతారాణామిచ్ఛైవ హేతుః- న తు కర్మ। ప్రయోజనంతు దుష్టవినాశ పూర్వక సాధుపరిత్రాణమేవ।

అవతారములకు భగవదిచ్ఛయే కారణముకాని కర్మకాదు. వీనికిఁ బ్రయోజనము దుష్టజనసంహారపూర్వకముగా సాధుజన సంరక్షణము.

అన్తర్యామిత్వం నామ స్వర్గ నరకాద్యనుభవదశాయామపి జీవాత్మన స్సుహృత్త్వేన, యోగిభిర్ద్రష్టవ్యతయా, హృదయప్రదేశావస్థితరూపమ్। జీవేనసాకం విద్యమానోపి తద్గతదోషైరసంస్పృష్టోవర్తతే।

జీవనియందు స్వర్గనరకాదులందుఁ గర్మానుభవమును బొందుచున్నపుడు గూడ సుహృద్ధర్మముతో యోగులకుమాత్రము చూడఁదగియుండు రూపముతో హృదయదేశమున వసియించియుండు రూపము అంతర్యామి యనంబడును. జీవునితోఁగూడియున్నను జీవగతదోషములు మాత్రము అంతర్యామిరూపుని స్పృశించవు.

అర్చావతారో నామ దేశకాలవిప్రకర్షరహితః ఆశ్రితాభిమత ద్రవ్యం శరీరతయా స్వీకృత్యతస్మిన్నప్రాకృతశరీరవిశిష్టస్సన్నర్చకపరాధీనస్నానభోజనా సనశయనస్థితిస్సర్వసహిష్ణుః పరిపూర్ణోగృహగ్రామనగరప్రశస్తశైలాదిషు వర్తమానో మూర్తివిశేషః। సచస్వయంవ్యక్తదైవసైద్ధమానుషభేదాచ్చతుర్విధః। ఏవముక్త

పఞ్చావస్థాస్వపి శ్రీవిశిష్టఏవ భగవాన్వర్తత ఇతి శ్రుత్యాదిప్రమాణసిద్ధోఽర్థః। ఏతే నైకాయనోక్తనిశ్శ్రీకవాదనిరాసః। ఏవమీశ్వరో నిరపితః।

। ఇతి యతీన్ద్రమతదీపికాయాం ఈశ్వరనిరూపణం నామ నవమోవతారః।

ఆశ్రితులకిష్టమయిన ద్రవ్యమును లోహము, శిల దారువు ఇత్యాదులను) శరీరముగా స్వీకరించి యా ప్రతిమయందు అప్రాకృతము, దివయమునగు శరీరముతోఁ గూడియుండి యర్చకునికధీనుఁడై యాతని యిచ్ఛానుసారముగా స్నానము, భోజనము ఆసనము, శయనము స్థితియు గలవాఁడగుచు సర్వమును సహించుచు గృహగ్రామనగరశైలాది ప్రదేశములందుండి పరిపూర్ణుఁడగు వాని రూపము అర్చారూపమనంబడును. ఈ రూపమునకు దేశకాలనియమములు లేక సర్వదేశములయందును స్థితి సంభవించును. పరవ్యూహములు దేశవిప్రకృష్ట ములు. విభవములు కాలవిప్రకృష్టములు ననగా నన్నికాలములయందు నుండు నవి కావు. అంతర్యామి సామాన్యులకగోచరము. అర్చారూపమట్లుకాక యన్నికాలములందును, అన్నిప్రదేశములందును అందఱకును సులభము.

అది స్వయంవ్యక్తము, దైవము, సైద్ధము, మానుషము అని నాల్గువిధములు. ఈ యర్చావతారము షడ్గుణపూర్ణము.

ఈ విధమయిన పరవ్యూహాదిపంచరూపములయందును లక్ష్మీదేవితోఁ గూడియే భగవంతుడు ఉండును. ఈవిషయము ప్రమాణసిద్ధము. "నిత్యైవైషా జగన్మాతా విష్ణోః శ్రీరనపాయినీ" ఇత్యాదులు ప్రమాణములు. ఇట్లనుటచేత నేకాయనులు చెప్పిన నిశ్శ్రీకవాదము అప్రమాణమని తేలినది. (ఉపాసకునికి ముందుగా నర్చావతారమునుపాసించుటకధికారము గలదు. తర్వాతఁ గ్రమముగా విభవ, వ్యూహ, పర అంతర్యాముల నర్చింప నధికారము కల్గునట) ఇట్లీశ్వర నిరూపణము గావంపఁబడెను.

ఇది యీశ్వరనిరూపణమనఁబడు నవమావతారము.

దశమోవతారః

(అద్రవ్యనిరూపణమ్)

ఏవం ద్రవ్యనిరూపణానన్తరమద్రవ్యం నిరూప్యతే।అద్రవ్యం సత్త్వరజస్తమాంసి శబ్దస్పర్శరూపరసగన్ధాస్సంయోగశ్శక్తిరితి దశప్రకారమేవ। ప్రకాశసుఖలాఘవాదినిదానమతీన్ద్రియం శక్త్యాద్యతిరిక్తమద్రవ్యం సత్త్వమ్।

ఇట్లు ద్రవ్యములను నిరూపించినపిమ్మట నావరుసలో వివరింపవలసి వచ్చిన యద్రవ్యములను నిరూపించుచున్నాము. సంయోగము ద్రవ్యములకోగాని యితరములకు ఉండదుకావున "సంయోగరహితమగునది యద్రవ్యము" అని యద్రవ్యలక్షణము.

ఆ యద్రవ్యములు "సత్త్వరజస్తమస్సులు, శబ్దము స్పర్శము రూపము రసము గంధము సంయోగము శక్తి"యని పదివిధములుగానుండును. సత్త్వరజస్తమస్సులు ద్రవ్యములు కావు. ఇవి గుణములనియే వ్యవహారమున్నది. అనగా ద్రవ్యధర్మములు. అటులనే శ్రీభాష్యాదులయందు నిరూపితము.

సత్త్వమనగా "ప్రకాశము సుఖము, లాఘవము మున్నగువానికి మూలకారణమును అతీంద్రియమును శక్త్యాద్యతిరిక్తమును అగు నద్రవ్యము" ప్రకాశసుఖాదులు రజస్తమోగుణమూలకములు కావుగనుక నా రెండుగుణములకును ప్రథమవిశేషణముచే వ్యావృత్తి కలుగును. అతీంద్రియమనుటచే శబ్దస్పర్శాదులును శక్త్యాద్యతిరిక్తములనుటచే శక్త్యాదులును వ్యావృత్తములగును. ప్రకాశమనగా వస్తుయాథాత్మ్యజ్ఞానము.

తద్ద్వివిధం - శుద్ధసత్త్వం మిశ్రసత్త్వం చేతి। రజస్తమోశూన్య ద్రవ్యవృత్తి సత్త్వం శుద్ధసత్త్వమ్। తన్నిత్యవిభూతౌ, ఉపచారాత్తత్ప్రవర్తకేశ్వరే చ రజస్తమస్సహవృత్తిసత్త్వం మిశ్రసత్త్వం। త్రిగుణే తత్సమ్బన్ధిజీవేచోపచారాత్।

ఆ సత్త్వము శుద్ధసత్త్వము మిశ్రసత్త్వము అని ద్వివిధము. రజస్తమస్సులు

లేని ద్రవ్యమునందుండునది శుద్ధసత్త్వము. అట్టిది నిత్యవిభూతియందును దానిని బ్రవర్తింపఁజేయు నీశ్వరునియందు ఔపచారికముగను నుండును. రజస్తమస్సులతోఁ గూడియుండునది మిశ్రసత్త్వము. అది త్రిగుణద్రవ్యమగు ప్రకృతియందును దానితో సంబంధించిన జీవునియందును నుండును. (జీవునియందౌపచారికము) దీనినే యశుద్ధసత్త్వమనియు నందురు.

రాగతృష్ణాలోభప్రవృత్త్యాదినిదానమతీన్ద్రియం శక్త్యాద్యతిరిక్తమద్రవ్యం రజః।

"లోభము, ప్రవృత్తి, మున్నగువానికి మూలకారణమును అతీంద్రియ మును శక్త్యాద్యతిరిక్తమునగు నద్రవ్యము రజస్సు" లోభము = తనద్రవ్యము నొరులకీయకుండు స్వభావము. పిసినిగొట్టతనము. ఇది యారంభము, అశాంతి, స్పృహ మున్నగువానిని గల్గించును.

మోహప్రమాదాప్రవృత్త్యాదినిదానమతీన్ద్రియం శక్త్యాద్యతిరిక్తమద్రవ్యం తమః।

ప్రమాదము మోహము మున్నగువానికి మూలకారణమును అతీంద్రియమును శక్త్యాద్యతిరిక్తమునగు నద్రవ్యము తమస్సు" ఇది యప్రకాశము అప్రవృత్తి యనఁగా స్తబ్ధత మున్నగువానింగూడ జనింపజేటయును.

త్రీణ్యప్యేతానియావత్ప్రకృతివ్యాప్తాని, ప్రకృతివశ్యపురుషసమ్బద్ధా న్యనిత్యాని, నిత్యసన్తానాని। ప్రళయదశాయాం సమాని, సృష్టిదశాయాం విషమాణి, సృష్టిస్థితిసంహారోపయుక్తా నీశ్వరసఙ్కల్పభేదాత్పరస్పరాభిభవోద్భవ కారణానీత్యేతాని సాధారణాని।

ఈగుణములు ప్రకృతియందంతటను వ్యాపించియుండును. ప్రకృతివశుఁ

డగు పురుషునియందును సంబంధించియుండును. అనిత్యములు ప్రవాహాతో నిత్యములు. ప్రలయకాలమున సమముగానుండి సృష్టికాలమున విషమముగా నుండునవి. అనఁగా నీమూడుగుణములును హెచ్చుతగ్గులుగానుండి సృష్టిస్థితిసంహారముల కుపయుక్తమగును. ఈశ్వరసంకల్పము మున్నగు సహకారులవలన నొకగుణమున కొకగుణము తిరస్కారమును ఉద్భవమును జేయుచుండును. ఈ గుణములు దీనికి సమానములు.

సత్త్వగుణస్తు సమ్యగ్జ్ఞానరూపసుఖాదిహేతుర్మోక్షప్రదశ్చ। రజోగుణస్తు రాగాద్యాత్మకకర్మసఙ్గదుఃఖాదిహేతుస్స్వర్గనరకాద్యాముష్మికప్రదశ్చ తమోగుణ స్త్వజ్ఞానాలస్యాదిహేతుర్నరకప్రదశ్చ। అతస్సత్త్వాదయోగుణాః నద్రవ్యరూపాః।

సత్త్వగుణము సమ్యక్జ్ఞానరూపము. సుఖమును మోక్షమును గలిగించును. రజోగుణము రాగాద్యాత్మకము కర్మసంగమును దుఃఖాదులను గలిగించును. స్వర్గాద్యాముష్మికఫరములనిచ్చును. తమోగుణము అజ్ఞానరూపము. ఆలస్యాదులను కలిగించును. నరకమునకు హేతువు. కావున సత్త్వాదులు ద్రవ్యరూపములు కావు.

అస్మదాదిశ్రోత్రగ్రాహ్యః పఞ్చభూతవర్తీ శబ్దః। సచ ద్వివిధః - వర్ణాత్మకో ఽవర్ణాత్మకశ్చేతి।అకచటతపయాది పఞ్చాశదక్షరాత్మకో వర్ణాత్మకః। సఃదేవమను ష్యాది తాల్వాదివ్యఙ్గ్యః। నభేర్యాదిజన్యోఽవర్ణాత్మకః। ఏనమ్భూతశ్శబ్దశ్శ్రోత్రే న్ద్రియేణ గృహ్యతే। శ్రోత్రేన్ద్రియగమనాద్వా వ్యఞ్జకవాయుగమనాద్వా శబ్దగ్రహః।

"అస్మదాదులకు శ్రోత్రగ్రాహ్యమును పంచభూతములయందుండు నదియు శబ్దము" "మేఘము గర్జించుచున్నది. శంఖము ధ్వనించుచున్నది. ఇత్యాది వ్యవహారమువలన నిదిపంచభూతవర్తియని గమ్యమానమగుచున్నది. వాయువునకే తాల్వాదిస్థానసంబంధమువలన శబ్దరూపముగాఁ బరిణామము సంభవించుట ప్రసిద్ధము. కావున శబ్దము ఆకాశమునందేకాక యితరభూతము

లందును నుండునని తెలియఁబడును.

శబ్దము వర్ణాత్మకము, అవర్ణాత్మకము అని రెండు విధములు. అ, క, చ, ట, త, ప, య, మున్నగు పంచాశ(50)దక్షరరూపమగు శబ్దము వర్ణాత్మకము. (అకారాద్యచ్చులు పదునారు. కకారాదిస్పర్శలు ఇరువదియైదు. అంతస్థములు నాలుగు, ఊష్మములు నాలుగు ఏబదియవ అక్షరము క్షకారమని చెప్పుదురు. అది మాతృకాపాఠమున పఠితము. కొందరు ళకారమనియుఁ జెప్పుదురు.) ఈవర్ణాత్మక శబ్దము దేవమనుష్యాదుల తాల్వాద్యవయవములచే వ్యక్తమగుచుండును. భేర్యాదులవలన జనించిన శబ్దమవర్ణాత్మకము. ఇట్టిశబ్దము శ్రోత్రేంద్రియముచే గ్రాహ్యము. "శబ్దము శ్రోత్రేంద్రియమున్న స్థలమునకతిదూరముగాఁ బుట్టుచున్నను గ్రాహ్యమగుచున్నదే. శబ్దమునకు శ్రోత్రేంద్రియముతో సన్నికర్షమెట్లు సంభవించును? అని శంకింపరాదు. "శబ్దము దూరమునుండి వచ్చుచున్నది. సమీపముననుండి వచ్చుచున్నది, తూర్పుదిక్కునుండి వచ్చుచున్నది మున్నగు ప్రతీతులు కలుగుచున్నవి. కావున శ్రోత్రేంద్రియమే శబ్దోత్పత్తి స్థానమునకుఁ బోయి శబ్దముతోఁ గలియుచున్నది" అని కొందరు చెప్పుదురు. శ్రోత్రేంద్రియము శబ్దోత్పత్తిస్థానమునకుఁ బోవుటచేతనే ఆస్థానము తెలియఁబడుచున్నది. కావున శ్రోత్రేంద్రియముపోయి శబ్దమును గ్రహించును. లేదా శబ్దమును వ్యక్తముచేయు తదాధారవాయువు శ్రోత్రేంద్రియమునొద్దకు వచ్చుటవలనఁగాని విషయేంద్రియముల సంనికర్షము సిద్ధించును.

నను శ్రుత్యాశబ్దస్య ద్రవ్యత్వం ప్రతీయతే - అద్రవ్యత్వం కథమితి చేన్న అకారాదేః ప్రణవోత్పాదకత్వం వాచ్యద్వారా సమ్భవతీతి పరిహారాదద్రవ్యత్వ ముపపద్యతే।

"శబ్దము అద్రవ్యమనుట కుదరదు - అద్రవ్యమయినచో దేనికిని ఉపాదానకారణము కారాదు, అకారోకారమకారములు అను వర్ణాత్మకశబ్దములు ప్రణవమునకు ఉపాదానకారణమగుట వేదసిద్ధము. అకారోకారమకారములే ఓంకారమయ్యెనని "తేభ్యోభితప్తేభ్యస్త్రయోవర్ణా అజాయన్త! అకారఉకారోమకార

ఇతి। తానేకధాసమభరత్ తదేతదోమితి" ఈశ్రుతివలన నూహ్యము. కావున శబ్దమద్రవ్యమగుటయెట్లు అని శంక కలుగుచున్నది. ఇచ్చట అకారాదిశబ్దములు ప్రణవమునకుఁ గారణములని యాశ్రుతికిఁ దాత్పర్యము కాదు. అకారాదిశబ్దములకు వాచ్యములయిన ద్రవ్యములచే బ్రణవముత్పన్నమయ్యెనని తాత్పర్యము. శబ్దము వేరు అర్థము వేరుకదా! ఇచట శబ్దము కాక దానియర్థములే యుపాదానములయ్యెనని భావము. కావున శబ్దమునకు ఉపాదానత్వమును దన్మూలమయిన ద్రవ్యత్వమును సంభవింపవు. కాన శబ్దము అద్రవ్యమనుటకు విరోధము లేదు. ఇట్లు శబ్దము నిరూపితము.

అస్మదాదిస్పర్శనేన్ద్రియగ్రాహ్యవిజాతీయవ్యావృత్తోఽద్రవ్యం స్పర్శః। సచ త్రివిధః - శీతోష్ణానుభయాత్మకభేదాత్। అప్సు శీతస్పర్శః। తేజస్యుష్ణస్పర్శః। క్షితిపవనయోరనుష్ణాశీతస్పర్శః। పునర్ద్వివిధః - పాకజోఽపాకజశ్చేతి। పృథివ్యాం పూర్వః ఇతరేషుత్రిషు పరః। తత్రామృతగరళముక్తాఫలదుకూలోపలగోబ్రాహ్మణ చణ్డాలాదిస్పర్శవిశేషాః పాకజభేదాః।

అస్మదాదిస్పర్శనేంద్రియగ్రాహ్యవిజాతీయవ్యావృత్తమగు నద్రవ్యము స్పర్శము అని స్పర్శలక్షణము. స్పర్శనేంద్రియమునకు మాత్రమే గ్రాహ్యమగు వస్తువునకు విజాతీయముకాని యద్రవ్యమని భావము. స్పర్శనేంద్రియమునకు మాత్రమే గ్రాహ్యమగు నద్రవ్యము ఘటపటాదుల స్పర్శము. దీనికి విజాతీయములగునవి శబ్దరూపాదులు. సజాతీయములగునవి యఖిలవస్తునిష్ఠ స్పర్శములే యగును. సూక్ష్మావస్థలోనున్న స్పర్శము అనుద్భూతస్పర్శ మనఁబడును. ఇట్టి సూక్ష్మరూపములును అనుద్భూతరూపాదులగును. అవి యింద్రియగ్రాహ్యములుకావు. స్పర్శనేంద్రియగ్రాహ్యము స్పర్శమన్నచో అనుద్భూతస్పర్శము స్పర్శనేంద్రియగ్రాహ్యముకాదుగనుక దానియందు స్పర్శ లక్షణమవ్యాప్తమగును. కావున విజాతీయవ్యావృత్తమను దళము చేర్పఁబడెను. అనుద్భూతస్పర్శము స్పర్శనేంద్రియగ్రాహ్యము కాకున్నను దత్సజాతీయమే యగును. కావున లక్షణము సరిపడును. అద్రవ్యమనుటవలన ఘటాదులు

వ్యావృత్తములయ్యెను.

అది శీతస్పర్శము, ఉష్ణస్పర్శము, అనుభయస్పర్శము అని మువ్విధము. జలములందు శీతస్పర్శము. తేజమునందుష్ణస్పర్శము. పృథివీవాయువులయందు అనుష్ణాశీతస్పర్శము. ఆస్పర్శము మరల పాకజము, అపాకజము అని ద్వివిధము. పృథివియందు పాకజము జలతేయోవాయువులయందపాకజస్పర్శము. అమృత గరళములయొక్కయు, తూలోపలములయొక్కయు గోబ్రాహ్మణచండాలాదుల యొక్కయు భిన్నభిన్నస్పర్శవిశేషములు పాకజములేయగును. (అమృతగరళ స్పర్శములు సుఖదుఃఖహేతువు, తూలోపలముల స్పర్శము మృదుకఠినరూపము. బ్రాహ్మణచండాలులస్పర్శము శుద్ధ్యశుద్ధిభేదభిన్నము అని గ్రాహ్యము. మృదుత్వ కఠినత్వాదులును స్పర్శనేంద్రియగ్రాహ్యములే కావున స్పర్శవిశేషములే. చక్షు రింద్రియములచే నవి గ్రహింపబడవు. కాని మృదుత్వవ్యాప్తమగు రూపవిశేషముచే ననుమితములగును.

అస్మదాది చక్షురిన్ద్రియైకగ్రాహ్యవిజాతీయవ్యావృత్తమద్రవ్యం రూపమ్।

అస్మదాదిచక్షురింద్రియైకగ్రాహ్యవిజాతీయవ్యావృత్తమగు నద్రవ్యము రూపము" అని రూపలక్షణము. చక్షురింద్రియమునకు మాత్రమే గ్రాహ్యమగు వస్తువునకు విజాతీయముకాని యద్రవ్యము అని భావము. చక్షురింద్రియమునకు మాత్రమే గ్రాహ్యమగు వస్తువు ఘటపటాదులయందలి రూపము. దీనికి విజాతీయ ములగునవి శబ్దస్పర్శాదులు సజాతీయములు అఖిలవస్తునిష్ఠములగు రూపములే యగును. సూక్ష్మావస్థలోనున్న రూపాదులను అనుద్భూతరూపము, అనుద్భూత శబ్దము మున్నగు రీతిని వ్యవహరింతురు. అవి సూక్ష్మములగుటచే చక్షురాదీంద్రి యములకు గ్రాహ్యములు కావు. "చక్షురింద్రియగ్రాహ్యము రూపము" అన్నచో అనుద్భూతరూపమును జక్షురింద్రియము గ్రహింపలేదు కనుక దానియందు రూపలక్షణము అవ్యాప్తమగును. కావున "విజాతీయవ్యావృత్తము" అను దళము వేయఁబడెను. అనుద్భూతరూపము చక్షుర్గ్రాహ్యము కాకున్నను తత్సజాతీయమే యగును కావున లక్షణము సరిగానుండును. అద్రవ్యమనుటవలన ఘటములు

వ్యావృత్తములు. ఇట్లే ఇతరగుణలక్షణముల దళసార్థక్యమును ఊహించునది. వెనుక చెప్పఁబడిన శబ్దలక్షణమును ఇట్లే ఊహ్యము అనఁగా శ్రవణైకగ్రాహ్య విజాతీయ వ్యావృత్తమగు నద్రవ్యము అని భావము.

తచ్చతుర్ధా - సితరక్తపీతకృష్ణభేదాత్। తత్రకలధౌతశఙ్ఖశుక్తిశశాఙ్కాదీనాం రూపవిశేషాస్సితభేదాః। హంతవహజపాదాడిమబన్ధుజీవవిద్రుమ పద్మరాగాదీనాం రూపవిశేషాః రక్తభేదాః। కాఞ్చనహరితాళహరిద్రాణాం రూపవిశేషాః పీతభేదాః। మరకతమధుకరజలధరతిమిరతమాలదూర్వాదీనాం రూపవిశేషాః కృష్ణభేదాః। పీతిమానమపి రక్తావాన్తరభేదం కేచిదిచ్ఛన్తి - శ్రుత్యనుసారాత్। ప్రకారాన్తరేణరూపం ద్వివిధం - భాస్వరాభాస్వరభేదాత్। తేజోగతం భాస్వరమ్। అక్షిసలిలాదిగతమ భాస్వరమ్। ఏవం చత్వార్యేవ రూపాణి. ఏతేన చిత్రంనామ పఞ్చమం రూపమితి మతనిరాసః। అతఏవ చిత్రగన్ధస్పర్శరసానామపి నిరాసః।

ఆ రూపము నాల్గువిధములు. తెలుపు, ఎరుపు, పచ్చరంగు నలుపు అని భేదములు. జలము, రజతము, శంఖము, ముత్తెపుచిప్ప, చంద్రుఁడు మున్నగువాని రూపములు శ్వేతరూపములు. అగ్ని, దాసనపూవు, దానిమ్మగింజ మంకెనపూవు, పగడము, పద్మరాగము మున్నగువానివి రక్తరూపములు. బంగారము, హరితాలము (అరిదళము) పసుబు - మున్నగువానివి పీతరూపములు. "యదగ్నే రోహితం రూపం తేజసస్తద్రూపం యచ్ఛుక్లంతదపాం యత్కృష్ణంతదన్నస్య" అనుశ్రుతివలన మూఁడే రూపములనియుఁ బీతవర్ణముకూడ రక్తావాంతరభేదమేయనియుఁ గొందరు తలంతురు. మరియొకవిధముగా రూపము రెండువిధములు. భాస్వర రూపము, అభాస్వరరూపము అని యాభేదములు తేజస్సునందు భాస్వరము, పృథివీసలిలములంద భాస్వరమును నుండును. ఇట్లు రూపములు నాల్గేయనుటచేఁ జిత్రరూపమను పంచమవిధమును నిరసించినట్లే. చిత్రరూపము ప్రత్యేకరూపము కాదని భావము. కనుక చిత్రగంధము, చిత్రరసము, చిత్రస్పర్శము అను గుణములును నిరస్తములు. ఇది రూపనిరూపణము.

(మంత్రశాస్త్రమునందు పంచభూతములకు పీతశ్వేతరక్తధూమ్రములు అను నయిదు వర్ణములు చెప్పఁబడినవి. అట్లయినచో "యదగ్నే రోహితం"ఇత్యాది శ్రుతివిరోధము సంభవించును. కావున ధ్యానమునకైయందు వర్ణములు ప్రోక్తములే కాని వానిభేదములను జెప్పుట కాదని తలంపవలయును)

అస్మదాదిరసనేన్ద్రియగ్రాహ్యవిజాతీయేతరోరసః। సషోఢా - మధురామ్ల లవణకటుతిక్తకటుకషాయభేదాత్। తత్రేక్షుక్షీరగుడాదిరసాః మధురభేదాః। చూత చిఞ్చామలకాదిరసా అమ్లభేదాః। సైన్ధవోషరవికారాదిరసాః లవణభేదాః। కిమ్పాక నిమ్బాదిరసాస్తిక్తభేదాః శుణ్ఠీమరీచసర్షపాదిరసాః కటుభేదాః। హరీతకీవిభీతకీ చూతాఙ్కురాదిరసాః కషాయభేదాః।

"అస్మదాదిజిహ్వైకగ్రాహ్యవిజాతీయేతరము రసము" అనునది రస లక్షణము - దీని వివరణము వెనుకటిలక్షణములవలె నూహ్యము. అది - మధురము (తీయన) ఆమ్లము (పులుపు) లవణము (ఉప్పఁదనము) కటు(కారము) కషాయము (ఒగరు) తిక్తము (చేదు) అని ఆరు విధములు. వానిలో చెరుకు, పాలు, బెల్లము మున్నగువాని రసములు మధురభేదములు. మామిడికాయ, చింతపండు, (ఆమలకము - ఉసిరికాయ) మున్నగునవి యామ్లరసభేదములు. ఉప్పు చవిటి మన్ను మున్నగునవి లవణరసభేదములు. కింపాకము (కాంజీరమను వృక్షము ఫలము) వేపరసము మున్నగునవి తిక్తరసభేదములు. హరీతకీ(కరకకాయ) విభీతకము(తాండ్రకాయ) మామిడిచిగురు మున్నగునవి కషాయభేదములు. సొంఠి, మిరియాలు, ఆవగింజ మున్నగునవి కటుభేదములు. ఇది రసనిరూపణము.

అస్మదాదిఘ్రాణగ్రాహ్యవిజాతీయేతరో గన్ధః। సద్వివిధః - సురభి రసురభిశ్చ। పాటీరమృగమదఘుసృణచమ్పకాదిగన్ధాస్సురభిభేదాః। తదన్యే ష్వసురభిగన్ధాః। అయంచగన్ధః పృథివ్యేకవర్తీపాకభేదాద్భిన్నః। పవనసలిలాదిషు గన్ధోపలబ్ధిః। పార్థివసంసర్గాత్ అయోదహతీతివదౌపచారికీ। పఞ్చీకరణప్రక్రియయా సర్వభూతేషు సర్వగుణానాం విద్యమానత్వేపి ప్రాధాన్యాభిప్రాయేణోక్తమితిన

విరోధః। పాకాద్గుణాన్తరోత్పత్తి స్స్వాశ్రయే। స్వాశ్రయనాశాభావాదేవోపపత్తేః పీలుపాకాదిమతనిరాసః।

అస్మదాదిఘ్రాణగ్రాహ్యవిజాతీయేతరమగు నద్రవ్యము గంధము. అది సురభిగంధము అసురభిగంధము నని ద్వివిధము. చందనము, కస్తూరి, కుంకుమ పూవు, సంపంగిపూవు మున్నగువాని గంధములు సురభిగంధములు. ఈగంధము పృథివియందుమాత్రమే యుండును. పాకభేదమువలన వివిధము. గాలియందును నీటియందును గంధము కానవచ్చుట పృథివీసంయోగమువలననేకాని సహజము కాదు. "అయోదహతి" ఇనుము కాలుచున్నది అను వ్యవహారమున అయస్సునకు (ఇనుముకు)దాహకత్వము అగ్నిసంబంధమువలననేకదా కలిగెను. అట్లే పార్థివ సంయోగముననే వాయుజలాదులకు గంధవత్త్వముకల్గును. పంచీకరణప్రక్రియచేత నన్నిభూతములును బరస్పరమిశ్రితములే యయియుండుటచే నన్నిభూతముల యందును అన్నిభూతములగుణములు ఉన్నను ప్రధానభూతమునుబట్టి యాయా గుణములు చెప్పఁబడినవికావున విరోధము లేదు. పాకమువలన గుణములు మారుచున్నవి. అట్టిమార్పు ఆగుణమునకాశ్రయభూతమగు ద్రవ్యము నశింపకయే జరుగును. ఘటాదులయందు భావమువలన గుణములు మార్చుటకు అవి పరమాణుపర్యంతము నశించు పరమాణువులయందు గుణములుమారి ్వయవియందు భాసించునని వైశేషికుల మతము. పీలువు= పరమాణువు. దానియందే పాకము సంభవించునని వైశేషికులు పీలుపాకవాదులు. అవయవి నశింపకయే పాకమువలన గుణముమారునని మనమంగీకరించుటవలనను పరమాణుకారణత్వము నిరస్తమగుటచేతను వైశేషికమతము నిరస్తమయ్యెను. నైయాయికులు పిఠరపాకవాదులు. పిఠరమనఁగా ఘటము. అనగా నవయవి యందును పాకము సంభవించుననువారు నైయాయికులు. అవయవములకంటె నతిరిక్తముగా నవయవిని మనమందీకరింపము కావున నవయవియందు బాకము నంగీకరించు నైయాయికులును నిరస్తులే. మనము విభక్తావయవములందును, సంయుక్తావయవములందునుగూడ యథాసంభవముగాఁ బాకమునంగీకరింతుము. ఇది గంధనిరూపణము.

సంయుక్తప్రత్యయనిమిత్తం సంయోగః। సచసామాన్యగుణః షడ్ద్రవ్యవర్తీ। అస్యచ స్వాభావసాదేశ్యముపలభ్యమానమంశ భేదప్రయుక్తతయా నవిరోధావహమ్।

"ఇవి రెండును గలసియున్నవి" అను జ్ఞానము దేనివలన కలుగునో యది సంయోగము. అది సామాన్యగుణము. అనఁగా గంధాదులవలె నొక్కదానియందే నియతముగా నుండునది కాదు. అనఁగా నది ఆరుద్రవ్యములయందునుండును. ఇది దానియభావముతోఁ గూడ నొక యధికరణముననే యుండును. అనఁగా నొకవస్తువునందే సంయోగము, సంయోగాభావముకూడ నుండును. అట్లు రెండునుగలసియుండుట అంశ భేదముచే సంభవించును. అనఁగా నొకభాగమున సంయోగమును, మరియొకభాగమున సంయోగాభావమును నుండును. కనుకనే వానిసామానాధికరణ్యము విరుద్ధము కాదు. ఒక వృక్షమునఁ గోతియున్నపుడు ఆచెట్టునకు కపిసంయోగము కలదందుము. కాని ఆచెట్టుననే మరియొక భాగమున కపిసంయోగము లేకుండుటయుగల్గును. కావున సంయోగాసంయోగములు సమానాధికరణములగుట విరుద్ధము కాదు.

సచ కార్యాకార్యభేదాద్ద్వివిధః- పూర్వః పరిమితానాం ఉభయప్రేరణాన్వేషయోః-క్వచిదన్యతరప్రేరణాత్ స్థాణుశ్యేనయోస్సంయోగః। కేచిత్సంయోగజ సంయోగమపి వదన్తి। హస్తపుస్తకసంయోగఇతి తన్న - హస్తపుస్తక సంయోగే నైవోపపత్తేః ఏతే సవిభాగజవిభాగోపి నిరస్తః। విభాగః పిణ్డసంయోగాభావ ఏవ, నపృథగ్గుణః।

ఆసంయోగము కార్యము అకార్యము అనిద్వివిధము. కార్యసంయోగము కొన్ని వస్తువులలో రెండింటియొక్క ప్రయత్నమువలనను జరుగును. రెండు గొఱ్ఱెలును, ఇద్దరు మల్లులును యుద్ధమునకుగలియుట యట్టిదే. కొన్నిచోట్ల రెండింటిలో నొకదాని ప్రేరణమువలన జరుగును. ఒకకొయ్యమీద డేగవాలుట

యిట్టిదే. ఇట దేగప్రయత్నమేకాని కొయ్యప్రయత్నమేమియును లేదు. కార్యసంయోగమనిత్యమనియు, అకార్యసంయోగము నిత్యమనియు దెలియునది. కొందరు సంయోగజసంయోగమని యొకభేదము కలదందురు. అదెట్లన హస్తపుస్తక సంయోగమువలన కాయపుస్తకసంయోగము కల్గుట కానియదికాదు. అవయవము కంటెనవయవి వేరుగా లేదు. కనుక హస్తసంయోగమువలననే కాయ సంయోగమును సిద్ధించుచున్నది కనుక అది భిన్నము కాదు.

అవయవములకంటె నవయవి భిన్నమని యంగీకరించినను హస్త సంయోగముకంటె సాయసంయోగము భిన్నముకాదు. హస్తపుస్తకసంయోగము నకును దేవదత్తపుస్తకసంయోగమునకును ఆనంతర్యము అనఁగా క్రమము భాసింపలేదు. కావున నవిరెండును నొక్కటియేయగును. ఇట్లనుటవలన విభాగజ విభాగముకూడ నిరస్తమయ్యెను. విభాగమనునది సంయోగాభావమేకాని వేరొక గుణముకాదు.

అకార్యసంయోగస్తు విభుద్రవ్యయోః। అజద్రవ్యసంయోగః శ్రుత్యాజ్ఞీ క్రియతే। అనుమానాదప్యజద్రవ్యసంయోగసిద్ధిః యథా-విభుద్రవ్యం విభుద్రవ్య సంయోగవత్- ద్రవ్యత్వాత్- ఘటవత్ తథా- వగీతమీశ్వరసంయుక్తం- ద్రవ్యత్వాత్ - ఘటవత్। ఈశ్వరః కాలాదిసంయుక్తః- ద్రవ్యత్వాత్- ఘటవత్। ఇత్యాదిభిర్విభు సంయోగస్సిద్ధః।

విభుద్రవ్యముల సంయోగము అకార్యసంయోగము. అజ(నిత్య) ద్రవ్యముల సంయోగము "సర్వవ్యాపీచ భగవాన్" "అంతర్బహిశ్చతత్సర్వం వ్యాప్యనారాయణఃస్థితః" ఇత్యాదిశ్రుతులవలన సిద్ధించుచున్నది. అనుమాన ప్రమాణమువలనను ఈ సంయోగము సిద్ధించుచున్నది. ఎట్లన- విభుద్రవ్యము ద్రవ్యమేకావున ఘటాదులవలె విభుద్రవ్యసంయోగము కలది. ఇట్లే విభుద్రవ్యము ద్రవ్యముకావున ఘటాదులవలె నీశ్వరసంయుక్తము. ఇట్లే - ఈశ్వరుడు ద్రవ్యముకావున ఘటాదులవలె కాలాదిసంయుక్తుడు ఇత్యాదిరీతిగా విభుద్రవ్య సంయోగ మనుమానసిద్ధము.

అథశక్తిస్సర్వకారణానాం కారణత్వనిర్వాహకః కశ్చిదద్రవ్యవిశేషః। తర్కాగమాభ్యాంతత్సిద్ధిః - ప్రతిబన్ధకమణిమన్త్రాదిసన్నిధౌ స్వరూపసహకారివైకల్యాభావేపియదుపరోధాద్దహనోనదహతి - సాహ్యతీన్ద్రియాశక్తిః। అయస్కాన్తాదిషు తత్ప్రసిద్ధిః సాశక్తిషడ్ద్రవ్యవర్తినీ। భగవన్నిష్ఠత్వం పురాణరత్నాదిషు ప్రసిద్ధమ్। ఏవం సర్వత్రాపిశక్తినామక ధర్మవిశేషసిద్ధిః।

సర్వకారణములకును గారణత్వమును నిర్వహించునట్టి యొకయద్రవ్య విశేషమే శక్తియనఁబడును. శక్తికలదనుటకు తర్కమును ఆగమమును బ్రమాణములు. అగ్నికి దాహకత్వము అనఁగా దహనకారణత్వముకలదు. అట్టి దాహకత్వము ప్రతిబంధకములగు మణిమంత్రము మున్నగువానిసన్నిధిలో కానరాదు. అపుడు అగ్నియొక్కస్వరూపమునకుఁగాని సహకారులకుఁగాని లోపములేదు. అయినను దాహకత్వము కలుగకుండుటకొక కారణము ఉండి యుండవలయును. అది యేదనగా, శక్త్యభావము కావున శక్తియున్ననే దాహకత్వము కల్గును. అదిలేనిచోఁ గలుగదు. కావున శక్తియను నొకగుణము (అద్రవ్యము) కలదని నిశ్చితమగుచున్నది. "మణ్యాదులచే శక్తి నిరోధింపబడి యుండనిచో నగ్నికి దాహకత్వమే యుండును" అను తర్కము దాహకత్వకారణ మగు శక్తికిఁ బ్రమాణమగుచున్నది. "శక్తయస్సర్వభూతానామచిన్త్యా అపృథక్స్థితాః అను శాస్త్రమును ఈవిషయమునం బ్రమాణము. ఆశక్తి అతీంద్రియము. అయస్కాన్తాదులందు ఆశక్తి సుప్రసిద్ధముగానున్నది. శక్తి ఆరుద్రవ్యములందును ఉండును. శక్తి భగవంతునియందును ఉండుననుట విష్ణుపురాణాదులందుఁ బ్రసిద్ధము -

శక్తయస్సర్వభావానామచిన్త్యజ్ఞానగోచరాః।।
యతోతో బ్రహ్మణస్యాస్తు సర్గాద్యాభావశక్తయః।
భవన్తి తపతాంశ్రేష్ఠ! పావకస్యవథోష్ణతా।।

అని విష్ణుపురాణము - ఇట్లే యంతటను శక్తియను ధర్మవిశేషము సిద్ధించెను.

ననుచతుర్వింశతిప్రకారాగుణా ఇత్యుక్తత్వాత్కథందశైచేతి నిర్దిశ్యతే ఇతిచేత్, ఉచ్యతే - జీవాత్మగుణవిశేషాణాం బుద్ధిసుఖదుఃఖేచ్ఛాద్వేష ప్రయత్నానాం షణ్ణాం జ్ఞానవిశేషరూపత్వేన జ్ఞానేన్తర్భావస్యోక్తత్వాత్, ధర్మా ధర్మయోరపీశ్వరప్రీత్యప్రీతిరూపత్వేనేశ్వరజ్ఞానేన్తర్భావాత్, భావనాఖ్య సంస్కారస్య జ్ఞానవిశేషరూపత్వాత్, వేగోత్పాదకహేతోరేవవేగాఖ్యసంస్కారోపపత్తేః। సంయోగమాదాయస్థితస్థాపకస్యాపి సమ్భవాత్। శబ్దస్పర్శరూపరసగన్ధానాం పఞ్చానాం ప్రత్యక్షసిద్ధత్వేనాఙ్గీకారాత్, విభాగపృథక్త్వయోరపి సంయోగాభావమాదాయోపపత్తేః, పరత్వాపరత్వయోర్దేశకాలవిశేషమాదాయోపపత్తేః, సఙ్ఖ్యాపరిమాణద్రవ్యత్వస్నేహానాంతత్తద్ద్రవ్యస్వరూపామాదాయోపపత్తేః, గురుత్వస్యశక్త్యన్తర్భావస్య వక్తుముచితత్వాచ్చ దశైవేతిసుష్టూక్తమ్।

"అద్రవ్యములు అనఁగా గుణములు ఇరువదినాలుగని ఇతరశాస్త్రముల యందుఁ బ్రసిద్ధియుండఁగాఁ బదియేయని చెప్పుట యెట్లు కుదురును" అని శంకకలుగుచున్నది. కాని యది సరికాదు.

ఆ గుణములలో జీవాత్మవిశేషగుణములకు బుద్ధిసుఖదుఃఖేచ్ఛాద్వేష ప్రయత్నములనఁబడు నారును జ్ఞానవిశేషరూపములే యగుటచే జ్ఞానమునందు వానికిఅంతర్భావమగుటచే నవి పృథగ్గుణములుకావు. వీనికి జ్ఞానాంతర్భావము ధర్మభూతజ్ఞాననిరూపణమునఁజెప్పఁబడెను.

ధర్మము అధర్మము అను ద్వైవిధ్యముగల యదృష్టమును గొందరంగీకరించిరి. యాగాదులవలన స్వర్గాదిఫలములు కలుగును. కాని యాగము నశించినపిమ్మట కాలాంతరమున స్వర్గము కలుగును. యాగము నశించినను ఫలమగు స్వర్గమును సాధించుటకు మధ్యైకయదృష్టమను ద్వారముంవలయునని కొందరంగీకరించిరి. ఈద్వారమును అంతఃకరణపరిణామమని కొందరు మనోవాసనయని కొందరు పురధర్మమని కొందరు ఇట్లు బహువిధములుగాఁ దలంచిరి. కాని యాయాకర్మలనాచరించుటవలన పరిణతమగు నీశ్వరబుద్ధియే యదృష్టమనుట యుచితము. యాగాదులవలన భగవంతునికింప్రీత్యాదులు కలిగి స్వర్గాదిఫలప్రదములు అగును కావున భగవంతుని ప్రీత్యప్రీతులే ధర్మాధర్మములు

అవియే అదృష్టమనంబడును. కావుననే "స ఏనం ప్రీతః ప్రీణాతి", "స ఏవైనం భూతం గమయతి", "ఏషహ్యేవసాధుకర్మ కారయతి" "క్షిపామ్యజస్రమశుభాన్" ఇత్యాదులు ఈశ్వరుని ప్రీతికోపములవలననే ఫలప్రాప్తిని జెప్పుచున్నవి. కనుక అదృష్టము భగవంతుని జ్ఞానమునందే యంతర్భవించును. ప్రత్యేకగుణము కాఁజాలదు.

ఇంక సంస్కారమును కొందరు గుణాంతరముగాఁ జెప్పిరి. ఈ సంస్కారము వేగము, స్థితిస్థాపకము, భావన యని మువ్విధములు. అందు భావన యనఁగా స్మృతికి ప్రత్యభిజ్ఞకును గారణభూతమును నిశ్చయజ్ఞానమువలనఁ గలుగునదియునగు సంస్కారమని వారి యాశయము. ఈ సంస్కారము ధర్మభూత జ్ఞానముయొక్క అవస్థాభేదమే యగుటచే జ్ఞానమునందే యంతర్భవించును. కావున పృథగ్గుణము కాజాలదు. ధర్మభూతజ్ఞానము ద్రవ్యముకావున వ్యవస్థా శ్రయమగుట విరుద్ధము కాదు. కావున స్మృతి యట్లు జ్ఞానావస్థాభేదమో భావనాఖ్యసంస్కారమును అట్లే జ్ఞానమవిశేషముయగుట యుపపన్న మగు చున్నది.

వేగమను సంస్కారమును భిన్నగుణము కాదు. వేగమును కలిగించు కర్మభేదమే వేగసంస్కారముకాని యతిరిక్తము కాదు. (కర్మ సంయోగవిశేషమే కావున వేగము సంయోగముననే యంతర్భూతమగునని తాత్పర్యము.

స్థితిస్థాపకమను సంస్కారభేదముకూడసంయోగముననే యంతర్భవిం చును. (శాఖాదులను లాగి వదలివేసినపుడు మరలనవి స్వస్థానమును జెందుటకు కారణమగు సంస్కారమును స్థితిస్థాపనమనియందురు. ఇది సంయోగముననే యంతర్భూతమగును.)

శబ్దస్పర్శరూపరసగంధములను గుణములుగానంగీకరించియేయున్నాము. అవి ప్రత్యక్షసిద్ధములే యగును.

విభాగము, పృథక్త్వము అను రెండు గుణములు ఇతరులచే నంగీకృతములు. అందు సంయోగనిరూపణమున సంయోగాభావమే వియోగము కాని యతరముకాదని నిరూపితము. పృథక్త్వముకూడ సంయోగప్రత్యర్థియేకావున నిదియు సంయోగాభావమేకాని ప్రత్యేకగుణము కాదు. (కొందరు పృథక్త్వమును

సర్వవస్తువులయొక్కయు పరస్పరవ్యావర్తకాసాధారణధర్మమే యనియు ననఁగానది భేదమేయనియుఁ జెప్పిరి.)

పరత్వము అపరత్వము అని రెండు గుణములను ఇతరులంగీకరించిరి. అవి దైశికము కాలికము అని ప్రత్యేకము ద్వివిధములు. విజయనగరమునకు కాంచీపురముకంటె శ్రీరంగము పరము. విజయనగరమునకు కాంచీపురముకంటె తిరుమల అపరము అనుచోట్ల పరత్వాపరత్వములు పరము అపరము అను వ్యవహారమునకుఁ గారణభూతములు. ఇవి దైశికపరత్వాపరత్వముల కుదాహరణములు. ఇట్లే దేవదత్తునికంటె యజ్ఞదత్తుడు జ్యేష్ఠుడు. యజ్ఞదత్తునికంటె దేవదత్తుడు కనిష్ఠుఁడు అను వ్యవహారములు కాలికపరత్వాపరత్వములవలనం గలిగినవి." అని యితరులయభిప్రాయము. కాని అవి దిక్కాలసంయోగము విశేషములే యగుటచేఁ బృథగ్గుణములు కావు. దిక్కాలములప్రత్యక్షములుకావునఁ దత్సంయోగరూపములగు పరత్వాపరత్వాదులును అప్రత్యక్షములేయగునని శంకింపరాదు. దిక్కు ాకాశవిశేషమే యగుటచేఁ బ్రత్యక్షమే. కాలమును బ్రత్యక్షమేయని నిరూపించితిమి.

సంఖ్య, పరిమాణము, ద్రవత్వము, స్నేహము, అనుగుణములు వానికాశ్రయభూతములనుచున్న ద్రవ్యస్వరూపములేకాని భిన్నములుకావు.

"గురుత్వము" అను గుణము శక్తియందే యంతర్భవించుటవలనఁ బ్రత్యేక గుణమనరాదు. (నైయాయికులు వస్తువునకు బతనహేతువగునది గురుత్వమని తలంచిరి. అన్నికారణములకునుఁ గారణత్వమును నిర్వహించునది శక్తియని యంగీకరించుటంజేసి గురుత్వము శక్తియేగాని యన్యముకాదని భావము. ఇట్లు పదియే గుణములని తేలినది.

నైయాయికులు:- 1. రూప 2. రస 3.గంధ 4.స్పర్శ 5.శబ్దములు 6.సంఖ్యా 7.పరిమాణ 8.పృథక్త్వ 9.సంయోగ 10.వియోగ 11.పరత్వ 12.అపరత్వ 13.బుద్ధి 14.సుఖ 15.దుఃఖ 16.ఇచ్ఛా 17.ద్వేష 18.ప్రయత్న 19.గురుత్వ 20.ద్రవత్వ 21.స్నేహ 22.సంస్కార 23.ధర్మ 24.అధర్మములు అను గుణములనంగీకరించిరి. వానిలో శబ్దస్పర్శరసరూపగంధములు, సంయోగము అనువానిని మనము అంగీకరించితిమి. మిగిలినవానిలో సంఖ్యా, పరిమాణములు ద్రవ్యస్వరూపములే

యగుటను బుద్ధి సుఖదుఃఖేచ్ఛాద్వేషప్రయత్నములు జ్ఞానవిశేషములే యగుటను గురుత్వము శక్తియందరర్భూతమగుటచేతను, ద్రవత్వస్నేహములు ద్రవ్యస్వరూప ములేయగుటను అవి పృథగ్గుణములుగా నంగీకరింపఁబడలేదని నిశ్చితమగుచున్నది. ఈ ఇరువదినాల్గుగుణములలోనివి యారును, సత్త్వరజస్తమ శ్శక్తులను నాల్గుగుణములును గలసి పదిగుణములని చెప్పఁబడెను.

తత్ర సత్త్వరజస్తమాంసి ప్రకృతిగుణాః తత్సమ్బన్ధి జీవగుణాశ్చ। సత్త్వ రూపం జ్ఞానం - సాత్త్వికః కాలఇత్యాది ప్రతీతిరుపాధివశాదౌపచారికీ। శబ్దాదయః పఞ్చప్రాకృతికాః పఞ్చమహాభూతగుణత్వేన ప్రసిద్ధాః। శుద్ధసత్త్వంతు త్రిపాద్వి భూత్యాం తత్ప్రవర్తకేశ్వరేచ। సంయోగశక్తిరూపౌగుణౌ షడ్ద్రవ్యసాధారణమితి వివేకః। ఇత్యద్రవ్యం నిరూపితమ్।

॥ఇతి యతీన్ద్రమతదీపికాయాం అద్రవ్యనిరూపణంనామ దశమోవతారః॥

సత్త్వరజస్తమస్సులు ప్రకృతిగుణములు. ప్రకృతిసంబంధియగు జీవుని గుణములునగును. "జ్ఞానము సత్త్వరూపము, కాలము సాత్త్వికము" అను వ్యవహా రము ఔపాధికము. అనఁగా జ్ఞానమునందుగాని కాలమునందుఁగాని సత్త్వగుణము ఉండదు. శబ్దాదిపంచగుణములును ప్రకృతికార్యములగు పంచమహాభూతముల గుణములుగాఁ బ్రసిద్ధములు. శుద్ధసత్త్వముమాత్రము త్రిపాద్విభూతియందును దానిబ్రవర్తింపఁజేయు నీశ్వరునియందు నుండును. సంయోగము శక్తియను గుణములు ఆరుద్రవ్యములకును సాధారణములు. ఇది వీని విభాగము. ఇట్లు అద్రవ్యము నిరూపితము.

ఇది యద్రవ్యనిరూపణమనంబడు దశమావతారము.

*****

ఉపసంహారగ్రన్థః

***

ఏవం ద్రమిడభాష్యన్యాయసిద్ధి సిద్ధిత్రయశ్రీభాష్యదీపసారసఙ్గ్రహభాష్య వివరణసఙ్గతిమాలాషడర్థసఙ్క్షేపశ్రుతప్రకాశికా తత్త్వరత్నాకర ప్రజ్ఞాపరిత్రాణ ప్రమేయసఙ్గ్రహ న్యాయకులిశ న్యాయసుదర్శన దర్శనయాథాత్మ్యనిర్ణయ న్యాయసారతత్త్వదీపతత్త్వనిర్ణయసర్వార్థసిద్ధిన్యాయపరిశుద్ధిన్యాయసిద్ధాఞ్జన పరమతభఙ్గ తత్త్వత్రయ చుళుకతత్త్వనిరూపణ తత్త్వత్రయవ్యాఖ్యాన చణ్డమారుత వేదాన్తవిజయ పారాశర్యవిజయాది పూర్వాచార్యప్రబన్ధానుసారేణ జ్ఞాతవ్యాన్ సఙ్గృహ్యబాలబోధనార్థం యతీన్ద్రమతదీపికాఖ్యశారీరకపరిభాషాయామస్యామేతే ఽర్థాః ప్రతిపాదితాః।

ఇట్లు ద్రవిడభాష్య, న్యాయతత్త్వ, సిద్ధిత్రయ, శ్రీభాష్య, దీప, సార వేదార్థసంగ్రహ, భాష్యవివరణ, సంగతిమాలా షడర్థసంక్షేప శ్రుతప్రకాశికా తత్త్వరత్నాకర ప్రజ్ఞాపరిత్రాణ ప్రమేయసంగ్రహ న్యాయకులిశ న్యాయసుదర్శన మానయాథాత్మ్యనిర్ణయ న్యాయసార తత్త్వదీపన తత్త్వనిర్ణయ సర్వార్థసిద్ధి న్యాయపరిశుద్ధి న్యాయసిద్ధాంజన పరమతభంగ వేదాంతవిజయ పారాశర్యవిజయాది పూర్వాచార్యప్రబంధములననుసరించి తెలియఁదగిన యర్థములను సంగ్రహించి బాలబోధమునకై యతీంద్రమతదీపికయను నీశారీరకపరిభాషయందవి నిరూపింపఁబడెను.

ఆధ్యాత్మశాస్త్రాణాం తత్త్వహితపురుషార్థప్రతిపాదకత్వాత్ తత్సారేఽస్మిన్నపి ప్రకృతిజీవేశ్వరపరిచ్ఛేదైః తత్త్వస్య నిరూపితత్వాత్ బుద్ధిపరిచ్ఛేదే ఉపాయస్యనిరూపణాత్ నిత్యవిభూతిపరిచ్ఛేదేచ పురుషార్థనిరూపణాచ్చ తత్త్వహితపురుషార్థా నిరూపితా ఇతి నిరవద్యమ్।

అధ్యాత్మశాస్త్రములు తత్త్వ, హిత, పురుషార్థములనుఁ బ్రతిపాదించును

గావునఁ దత్సారభూతమగు నీ గ్రంథమునందును ప్రకృతిజీవేశ్వరపరిచ్ఛేదము లయందుఁ దత్త్వమును, బుద్ధిపరిచ్ఛేదమున నుపాయమును నిత్యవిభూతి పరిచ్ఛేదముననను బురుషార్థమును నిరూపించుటచేఁ దత్త్వోపాయపురుషార్థములు నిరూపితములయినవి. కావున నిరవద్యముగానున్నవి.

ఏకం తత్త్వమితి ప్రతిపాదయన్తి సూరయః ఆత్మానాత్మేతిద్వేధావిభజ్య నిరూపయన్తి ఋషయః। శ్రుత్యనుసారాద్భోగ్యభోక్తృనియన్తృరూపం తత్త్వత్రయ మితిప్రతిపాదయన్త్యాచార్యాః హేయం-తస్యనివర్తకం-ఉపాదేయం-తస్యోపాయ ఇతి చతుర్ధావిభజ్యానుసన్దధతే కేచిదాచార్యాః। ప్రాప్యం-ప్రాప్తాఉపాయః-ఫలం విరోధీతి పఞ్చధాకథయన్త్యపరేదేశికాః। అర్థపఞ్చకమేవ సమ్బన్ధేనసాకం షోఢాపరిగణ య్యవర్ణయన్త్యన్యే గురవః।

ఒక్కటియే తత్త్వమని సూరివర్యులు ప్రతిపాదింతురు. ఆత్మ, అనాత్మ అని రెండు తత్త్వమునుగా విభజించి ఋషులు నిరూపించుచున్నారు. "భోక్తా భోగ్యం ప్రేరితారంచమత్వా" ఇత్యాదిశ్రుతులననుసరించి భోక్తభోగ్యము నియంతయని మూఁడుతత్త్వములని పూర్వాచార్యులు ప్రతిపాదించుచున్నారు. త్యాజ్యము, నివర్తకము, ఉపాదేయము, ఉపాయమని నాల్గుతత్త్వములుగాఁ గొందఱాచార్యులు దలంచుచున్నారు. ప్రాప్యము, ప్రాప్త(పొందువాడు) ఉపాయము, ఫలము, విరోధి అని యయిదువిధములుగా మరికొందఱాచార్యులు నిరూపించుచున్నారు. అర్థపంచకమునకు సంబంధమునుగూడఁజేర్చి యారుతత్త్వములుగాఁ గొందఱాచార్యులు వర్ణించుచున్నారు.

తేషాం తత్త్వద్విభాజకధర్మపురస్కారేణ తథోపన్యాసోనార్థభేదక ఇతి సర్వమవదాతమ్।

ఆయాయాచార్యులు ఆయావిభాజకధర్మములనుబట్టి ఆయాతత్త్వముల విభాగమును గావించుట సమంజసముగనేయున్నది.

వస్తుతస్తు వేదాన్తానాం చిదచిద్విశిష్టాద్వైతంతత్త్వమేకమేవబ్రహ్మేతి తాత్పర్యమ్। అతఏవ చిదచిద్విశిష్టం బ్రహ్మైకమితిమత్వా భగవాన్ బాదరాయణః "అథాతో బ్రహ్మజిజ్ఞాసే"త్యుపక్రమ్య తదేవ సప్రకారం నిరూపితవాన్।

॥ఇతి

శ్రీవాధూలకులతిలక శ్రీమన్మహాచార్యస్య ప్రథమదాసేన

శ్రీనివాసదాసేన విరచితా యతీన్ద్రమతదీపికాఖ్యా

శారీరకపరిభాషా సమాప్తా॥

యథార్థముగా చిదచిద్విశిష్టాభిన్నబ్రహ్మతత్త్వము ఒక్కటియేనని ఉపనిషత్తుల తాత్పర్యము. కనుకనే చిదచిద్విశిష్టమగు బ్రహ్మ ఒక్కటియే యని తలంచి భగవద్బాదరాయణులు "అథాతో బ్రహ్మజిజ్ఞాసా" అని యారంభించి యట్టితీరునే నిరూపించిరి.

అతశ్చిదచిద్విశిష్టోబ్రహ్మశబ్దవాచ్యో విష్ణ్వాఖ్యః పరవాసుదేవో నారాయణ ఏకైకం తత్త్వమితి విశిష్టాద్వైతవాదినాం దర్శనమితి సిద్ధమ్।

కనుకనే చిదచిద్విశిష్టుఁడును బ్రహ్మయని చెప్పఁబడు వాఁడును విష్ణువను పేరుగల పరవాసుదేవుఁడను నారాయణుఁడే ఏకతత్త్వమని విశిష్టాద్వైతవాదుల దర్శనమని సిద్ధించెను.

ఇది శ్రీగోవిందాచార్యసూను శ్రీనివాసదాసవిరచిత

యతీంద్రమతదీపిక యను శారీరకపరిభాష సమాప్తము.

***